ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ

తెలుగు జాతీయ దినపత్రిక
# వార్త
epaper.vaartha.com WWW.VAARTHA.COM
గుంటూరు : fb.com/vaartha
PUBLISHED FROM GUNTUR, VIJAYAWADA, HYDERABAD, VISAKHAPATNAM, RAJAHMUNDRY, KADAPA, NIZAMABAD, ONGOLE, WARANGAL, TIRUPATHI, ANANTAPUR, KURNOOL, KARIMNAGAR, MAHABUBNAGAR, KHAMMAM, NELLORE, NALGONDA, TADEPALLIGUDEM,SRIKAKULAM
23-8-2023 బుధవారం సంపుటి : 29 సంచిక : 204, పేజీలు : 12 వెల : 6.50

## 29న మణిపూర్ అసెంబ్లీ సమావేశాలు
9లో

## రెండు రోజుల్లో నన్ను అరెస్టు చేస్తారు: ట్రంప్

జాబిల్లి దక్షిణ ధ్రువాన్ని చంద్రయాన్ ముద్దాడే వేళ..
సాయంత్రం 6.04 గంటలకు ముహూర్తం
**అగ్ర దేశాలకు సాధ్యం కాని అద్భుతం..**
సక్సెస్ సాధిస్తే అమెరికా, రష్యా, చైనా తర్వాత మనమే
**ఎంతో ఆసక్తితో ఎదురుచూస్తున్న నాసా, ఈసా, ప్రపంచ అంతరిక్ష పరిశోధన సంస్థలు**



# అదిగదిగదిగో.. మన చందమామ!

రోదసిలో భారత్ కొత్త చరిత్ర

**శ్రీహరికోట (తడ), ఆగస్టు 22 ప్రభాతవార్త:** అంతరిక్ష పరిశోధనలో అగ్రరాజ్యాలకు ధీటుగా భారత శాస్త్ర వేత్తలు చంద్రయాన్-3 పరిశోధనలకు శ్రీకా రంచుట్టే సమయం వచ్చేసింది. ఇప్పటికి ఎవరూ టచ్ చేయని జాబిల్లి దక్షిణధ్రువంపై భారత శాస్త్ర వేత్తలు ప్రయో గించిన చంద్రయాన్-3 ఉపగ్రహం బుధవారం సాయంత్రం 6.04గంటలకు సాఫ్ట్ ల్యాం డింగ్ కానుంది. ఈ క్షణంకోసం 140 కోట్ల మంది భారతీయులు ఆసక్తిగా ఎదురు చూస్తున్నారు. ప్రపంచం లోని నాసా, ఈసా వంటి కొమ్ములు తిరిగిన అం తరిక్ష పరిశోధన సం స్థలు కూడా ఇటువైపు దృష్టి మళ్లిం చాయి. ఇటీవలే రష్యా ప్రయో గించిన లూనా-25 ఉపగ్రహం చం ద్రునిపై కుప్పకూలడంతో ఆ ప్రభావం మన చంద్రయాన్-3పై ఉంటుం దేమో అని కొందరు సందేహం వ్యక్తం చేస్తు న్నప్పటికీ ఇస్రోశాస్త్రవేత్తలు మాత్రం ధీమాగాఉన్నారు. జూలై 14న శ్రీహరికోటలోని ≫2



## ఎన్నికల సంఘం నేషనల్ ఐకాన్‌గా సచిన్ టెండూల్కర్
**ఓటింగ్‌పై అవగాహనకు ప్రచారం**

**న్యూఢిల్లీ, ఆగస్టు 22:** క్రికెట్ దిగ్గజం సచిన్ టెండూల్కర్‌ను ఎన్నికల సంఘం నేషనల్ ఐకాన్‌గా నియమించింది. ఎన్నికల్లో ఓటర్ల భాగస్వామ్యం పెంచే దిశగా సచిన్ టెండూల్కర్ అవగాహన కల్పిస్తారని, ఎన్నికల ప్రక్రియపై సచిన్ సమగ్ర అవగాహన కల్పిస్తారని ఎన్నికల సంఘంప్రకటించింది. ఇందుకు సంబంధించి ఎన్నికల సంఘం, టెండూల్కర్‌ల మధ్య అవగాహన ఏర్పడింది. మూడేళ్ల పాటు ఈ ఒప్పందం అమలులో ఉంటుంది. ఓటర్లలో చైతన్యం, అవగాహన పెంచేందుకు వీలుగా సచిన్ కృషిచేస్తారని ఎన్నికల సంఘం ప్రకటించింది. రానున్న లోక్‌సభ ఎన్నికల్లో ఓటర్లభాగస్వామ్యం మరింతగా పెంచేదిశగా ఎన్నికల సంఘం కృషిచేస్తున్న సంగతి తెలిసిందే. ఓటింగ్‌పట్ల అర్బన్ యువత విముఖత ఎక్కువగా ఉం ≫2

# ప్రపంచ స్థాయిలో వ్యవ'సాయం'



### 175 చోట్ల హైటెక్ హైవాల్యూం ఫామ్ మెకనైజేషన్ హబ్స్
**ఆక్వా, హార్టికల్చర్, పశుసంవర్ధక, ఆహారశుద్ధికేంద్రాల అభివృద్ధికి ప్రాధాన్యత**
ఆక్వా హబ్‌లకు దాదాపు రూ646.90 కోట్లు వ్యయం
రైతు భరోసా కేంద్రా (అర్బీకే)ల వద్ద ఎంపిఎఫ్‌సిలు: సిఎం జగన్

**విజయవాడ,ఆగస్టు22,ప్రభాతవార్తప్రతినిధి:** ప్రపంచదృష్టిని ఆకర్షించేదిశలో రాష్ట్రంలో వ్యవసాయ రంగాన్ని అభివృద్ధి చేస్తున్నామని ఏపీ సీఎం జగన్ స్పష్టంచేసారు. ఇందులో భాగంగా రైతుల ప్రయోజనాల కోసం వ్యవసాయరంగంలో పలు ప్రాజెక్టులను ఏపీ ప్రభుత్వం అందుబాటులోకి తీసుకుని వస్తోందని వివరించారు. ఇందులో భాగంగా వ్యవసాయ అనుబంధ రంగాల్లోను ప్రభుత్వం పలు నూతన సాంకేతిక విధానాలతో పాటుగా కీలక సంస్కరణలు చేపడుతుంది. వ్యవసాయ, సమాచార, సీఎంవో శాఖల ద్వారా లభించిన వివరాలను అనుసరించి ఆయా ప్రాజెక్టులపై విస్తృత ప్రచారం చేయాలని అధికార యంత్రాంగాన్ని సీఎం జగన్మోహనరెడ్డి ఆదేశించారు. అగ్రి ఇన్‌ఫ్రా ఫండ్ (ఎఐఎఫ్) ప్రాజెక్టులు, వ్యవసాయం, వ్యవసాయ అనుబంధ మార్కెటింగ్, ఆంధ్రప్రదేశ్ పాడి పరిశ్రమాభివృద్ధి సహకార సమాఖ్య (ఏపిడిడిసిఎఫ్), మత్స్యశాఖ, ఫుడ్ ప్రాసెసింగ్ సొసైటీ, పశు సంవర్ధక విభాగాల్లో మౌలిక సదుపాయాల కల్పన, అభివృద్ధి ప్రాజెక్టులపై పూర్తి స్థాయిలో దృష్టిని కేంద్రీకరించాలని సీఎం జగన్మోహనరెడ్డి అధికారులను ఆదేశించారు. ఈ ప్రాజెక్టులన్నీ నిర్ణీత సమయంలో పూర్తిస్థాయిలో అమలులోకి రావాలని అవశ్యతను సీఎం జగన్ అధికారులకు ఆదేశించారు. గ్రామ సచివాలయాలు, అర్బీకేల మధ్య అనుసంధానం సమర్ధవంతంగా ఉండాలి. ఉపాధి హామీ పనులను వేగవంతం చేయాలి. అనుకున్న సమయానికి అన్ని ప్రాజెక్టులు ఏర్పాటు కావాలి. పనుల ప్రగతిని ఎప్పటి కప్పుడు పర్యవేక్షించాలి. ప్రతి 15రోజుల కొకసారి సమీక్ష సమావేశాన్ని ఏర్పాటు చేయాలి. అధికారుల స్థాయిలో ప్రతి ఆదివారం సమీక్ష చేయాలి. కాకినాడ ఫిషింగ్ హార్బర్‌పై దృష్టి ప్రకాశం జిల్లా కొత్తపట్నంలో ఫిష్‌ల్యాండింగ్ సెంటర్ ఏర్పాటుతో పాటు, కాకినాడ ఫిషింగ్ హార్బర్ అభివృద్ధికి సంబంధించి కార్యాచరణ తయారు చేయాలని సిఎం వైఎస్ జగన్ ఆదేశించారు. విశాఖపట్నం ఫిషింగ్ హార్బర్ అభివృ ద్ధిపైన ప్రత్యేక దృష్టి పెట్టాలని ఆయన నిర్దేశించారు అగ్రి ఇన్‌ఫ్రాఫండ్ (ఎఐఎఫ్) ప్రాజెక్టులకు సంబంధించి ఆయా రంగాలు, విభాగాల్లో వివిధ ప్రాజెక్టుల, పనుల పురోగతిని సమావేశంలో అధికారులు వివరించారు. ఆ ప్రాజెక్టుల మొత్తం అంచనా వ్యయం రూ.15,743 కోట్లు. మల్టీపర్పస్ ఫెసిలిటీ కేంద్రాలు (ఎంపిఎఫ్‌సి) రైతులకు అన్ని విధాలుగా అండగా ఉండే విధంగా రైతు భరోసా కేంద్రా (అర్బీకే) వద్ద ఎంపిఎఫ్‌సిలు- డ్రైస్టోర్జేఈ -డ్రైయింగ్ ప్లాట్‌ఫా మ్‌లు, ప్రజా పంపిణీ వ్యవస్థ (పిడిఎస్) గోదా ములు, ఎస్సెయింగ్ ఎక్విప్‌మెంట్, జనతాబ జార్లు మొదలు ఫుడ్ ప్రాసెసింగ్ ఇన్‌ఫ్రా, పశు సంవర్ధక మౌలిక సదుపాయాల వరకు దాదాపు 16 రకాల ప్రాజెక్టులు. ఆ మేరకు 4,277 డ్రై స్టోరేజిలు, డ్రైయింగ్ ప్లాట్‌ఫామ్‌లు, పిడిఎస్ కోసం 60 గోదాములు, 1,483 సేకరణ కేంద్రాలు, కోల్డ్ రూమ్స్, టర్మరిక్ బాయిలర్లు, టర్మరిక్ పాలిషర్లు. ఇంకా 7,950 ప్రైమరీ ప్రాసెసింగ్ ఎక్విప్‌మెంట్, 10,678 ఎస్సెయింగ్ ఎక్విప్‌మెంట్, అలాగే 10,678 సేకరణ కేంద్రాల ఎక్విప్‌మెంట్‌ల ఏర్పాటు. రాష్ట్ర వ్యాప్తంగా 9,899 బల్క్ మిల్లింగ్ కూలింగ్ యూనిట్లు (బిఎంసిఉ), 8,051 ఆటోమేటిక్ పాల సేకరణ కేంద్రాల (ఎఎంసియు) నిర్మాణం. బిఎంసియుల నిర్మాణానికి రూ.1,885.76 కోట్లు, ఎఎంసియుల నిర్మాణానికి రూ.942.77 కోట్ల వ్యయం అంచనాలు. రాష్ట్రంలో ఇప్పటికే 9,051 చోట్ల బిఎంసియుల కోసం భూమి గుర్తించగా, 6,252 యూనిట్ల నిర్మాణం ఇప్పటికే మొదలైంది. ఈ ఏడదాది సెప్టెంబరు 30నాటికి మొత్తం బిఎంసియుల నిర్మాణం పూర్తి చేయాలని లక్ష్యంగా పెట్టుకున్నారు. మత్స్యకారులు, ఆక్వా రైతుల సంక్షేమం, ఆభివృద్ధి కోసం 10 ప్రాసెసింగ్ యూనిట్లు, 23 ప్రాసెసింగ్ యూనిట్లతోపాటు, 100 ఆక్వా హబ్‌లు ఏర్పాటు చేయనున్నారు. 100 ఆక్వాహబ్‌లలో ఇప్పటికే 25 హబ్‌లు మంజూరుకాగా, ఈ నెలలోనే వాటి పనులు మొదలు పెట్టనున్నారు. మొత్తం 133 ప్రాసెసింగ్, ప్రిప్రాసెసింగ్ యూనిట్లు, ఆక్వా హబ్‌లకు దాదాపు రూ646.90 కోట్లు వ్యయం అవుతుందని అంచనా తొలి దశలో 4 ఫిషింగ్ హార్బర్లు. ఉప్పాడ (తూ.గో), నిజాంపట్నం(గుంటూరు), మచిలీపట్నం (కృష్ణా), జువ్వలదిన్నె (నెల్లూరు)లో వచ్చే ఏడాది (2022) డిసెంబరు నాటికి పూర్తి చేయాలని లక్ష్యం. రెండో దశలో శ్రీకాకుళం జిల్లా బుడగట్లపాలెం. విశాఖజిల్లా పూడిమడక, పశ్చిమగోదావరిజిల్లా బియ్యపుతిప్ప, ప్రకాశం ≫2



## 'బ్రిక్స్' సమావేశాలకు ప్రధాని మోడీ

**జోహాన్స్‌బర్గ్, ఆగస్టు 22:** దక్షిణాదిప్రపంచం సమస్యలను చర్చించుకుని పరిష్కరించుకునేందుకు బ్రిక్స్ అనువైన వేదిక అని ప్రధాని నరేంద్రమోడీ అన్నారు. ఐదుదేశాల సమ్మిళిత కూటమి బ్రిక్స్ 15వ సమావేశాల్లో పాల్గొనేందుకు ప్రధాని దక్షిణాఫ్రికాలోని జోహాన్స్‌బర్గ్‌కు చేరుకున్నారు. బ్రెజిల్, రష్యా, ఇండియా, చైనా, దక్షిణాఫ్రికా దేశాలు 2019 నుంచి ఏకైక కూటమిగా పనిచేస్తున్నాయి. భవిష్యత్తులో పరస్పర సహకారంకు అనువైన రంగాలను కూడా గుర్తించడంతోపాటు సంస్థాగత అభివృద్ధిపైనా సమీక్షించుకునేందుకు ఈసమావేశం దోహదంచేస్తుందన్నారు. దక్షిణాది ప్రపంచం ఎదుర్కొంటున్న మొత్తం అన్ని సవాళ్లను చర్చించేందుకు ఇదే సరైన వేదిక అన్నారు. ఈసదస్సులో భాగంగానే మోడీ బ్రిక్స్ ఆఫ్రికా ఔట్‌రీచ్, బ్రిక్స్ ప్లస్ డైలాగ్ కార్యక్రమాల్లోకూడా పాల్గొంటారు. ఐదుదేశాల నేతలతో ప్రధాని ద్వైపాక్షిక సమావేశాలుకూడా నిర్వహిస్తారు. అయితే చైనా అధ్యక్షుడు జిన్‌పింగ్‌తో భేటీ అవుతారాలేదా అన్నది నిర్ధారణకాలేదు. చైనా రాయబారి చెన్ జియావోడాంగ్ ≫2



జాగృత సదస్సులో మాట్లాడుతున్న లక్ష్మీనారాయణ

## స్వతంత్ర అభ్యర్థిగా పోటీ చేస్తా
**సిబిఐ మాజీ జెడి లక్ష్మీనారాయణ**

**విజయవాడ,ఆగస్టు22,ప్రభాతవార్తప్రతినిధి:** రాష్ట్రంలో ఓటువేయని వారికి సంక్షేమ పథకాలను రద్దు చేయాలని సీబీఐ మాజీ జెడీ వివి లక్ష్మీనారాయణ సంచలన వ్యాఖ్యలు చేసారు. మంగళవారం ఎన్టీఆర్ జిల్లాలో పలు కార్యక్రమాల్లో పాల్గొన్నారు. నందిగామలో కాకతీయ-అపోలో, స్కూల్ ఆఫ్ ఎక్సలెన్ విద్యాసంస్థలు రవీంద్రనాథ్ కాపా నిర్వహించిన జాగృత సదస్సులో ఆయన విద్యార్థులను కార్యోన్ముఖులను చేస్తూ మాట్లాడారు. అంతకు ముందు పున్నవల్లిలో జరిగిన జాగృత కార్యక్రమంలోను ప్రసంగించారు. ఈ సందర్భంగా ≫2

## ఇక సులభంగా..పారదర్శకంగా భక్తుల లగేజీ నిర్వహణ!
### డిజిటలైజేషన్,ఆటోమేషన్ ద్వారా వేగంగా సేవలు



**తిరుమల,ఆగస్టు 22ప్రభాతవార్తప్రతినిధి:** దేశ విదేశాలనుండి శ్రీవేంకటేశ్వరస్వామి దర్శనార్థం తిరుమలకు చేరుకునే భక్తులు కాలినడకన మెట్ల మార్గంలో వచ్చేవారి లగేజీలతో బాటు వైకుంఠమ్ క్యూకాంప్లెక్స్ క్యూలైన్ల ద్వారా ఆలయం లోనికి చేరుకునే భక్తుల విలువైన లగేజీలను సులభంగా, పారదర్శకంగా నిర్వహించేందుకు నూతన విధానం అమలులోకి వచ్చింది. భక్తులు తమ లగేజీలను, మొబైల్‌ఫోన్లను డిపాజిట్ చేసి తిరిగి తీసుకునే ప్రక్రియను వేగంగా, సులభంగా చేపట్టేందుకు డిజిటలైజేషన్, ఆటోమేషన్ ద్వారా నూతనంగా బాలాజీ బ్యాగేజ్ మేనేజ్‌మెంట్ విధానం అమలుచేస్తున్నట్లు టిటిడి ఇఒ ఏవి ధర్మారెడ్డి తెలిపారు. ఈ నూతన విధానం వద్ద లగేజీగానీ, మొబైల్‌ఫోన్లు, ఇతర ఎలక్ట్రానిక్ వస్తువులను డిపాజిట్ చేస్తే ఎక్కువ సమయం వేచివుండకుండా సులభంగా తిరిగి పొందవచ్చని తెలిపారు. నూతన విధానంలో భక్తులు లగేజీ కౌంటర్ వద్దకు చేరుకోగానే వారి వద్ద ఉన్న దర్శన టిక్కెట్ స్కాన్‌చేసి వాటి వివరాలు ఎలక్ట్రానిక్ డివైస్‌లో ఆటోమేటిక్‌గా నిక్షిప్తం చేయడం జరుగుతుంది. దర్శన టిక్కెట్ లేని భక్తులకు వారి వివరాలు, పేరు నమోదు చేసుకుని బ్యాగ్‌కు ఆర్ఎఫ్ఐడి నిక్షిప్తమైన ట్యాగ్‌ను టైప్‌క్లిప్ ద్వారా జతపరచి ఆటోమేటిక్ జనరేటెడ్ క్యూ ఆర్‌కోడ్ రశీదును ఇస్తారని చెప్పారు. భక్తులకు లగేజీలకు, మొబైల్‌ఫోన్లకు మరింత భద్రత, వేగంగా సేవలందించేందుకు వీలుగా తిరుమల తిరుపతి దేవస్థానం చేపట్టిన బాలాజీ బ్యాగేజ్ మేనేజ్‌మెంట్ సిస్టమ్‌ను అమలుచేస్తున్నామని ఇఒ ధర్మారెడ్డి తెలిపారు. ఈ విధానంలో లగేజీ డిపాజిట్, సురక్షితంగా తరలింపు, తిరిగి యాత్రికులకు భద్రంగా తిరిగి ఇచ్చేవిధానంపై మంగళవారం ఉదయం తిరుమల అన్నమయ్య భవనంలో టిటిడి సివిఎస్ఒ నరసింహకిశోర్, బెంగుళూరుకు చెందిన దాత వేణుగోపాల్, హైదరాబాద్‌కు చెందిన ట్రాక్ ఇట్‌సంస్థ సిఇఒ వేదాంతం ≫2

## నేటి నుంచి గిడుగు జయంతి వారోత్సవాలు
**అధికార భాషా సంఘం అధ్యక్షుడు విజయబాబు**



**విజయవాడ,ఆగస్టు22, ప్రభాతవార్తప్రతినిధి:** తెలుగులో వాడుకభాషా ఉద్యమ పితామహుడు గిడుగు వెంకటరామ్మూర్తి 160వ జయంతిని ఈ నెల 23 నుంచి 29వ తేదీ వరకు వారోత్సవాలుగా నిర్వహిస్తున్నారు. వీటితో పాటు తెలుగుభాషా ప్రచార కార్యక్రమాలను చేపట్టారు. ఏపీ సచివాలయంలో ప్రచార వేదిక ప్రాంగణంలో నిర్వహించిన పాత్రికేయ సమావేశంలో ఆంధ్రప్రదేశ్ అధికార భాషాసంఘం, భాషాభివృద్ధి ప్రాధికార సంస్థ అధ్యక్షుడు పి. విజయబాబు తెలిపారు. సీఎం జగన్మోహనరెడ్డి ఆదేశాలకనుగుణంగా గిడుగు జయంతి వారోత్సవాలు నిర్వహిస్తున్నామన్నారు. తెలుగు అత్యంత ప్రాధాన్యతను ఇస్తూ రాష్ట్రంలో ద్విభాషా విధానాన్ని ప్రోత్సహించేందుకు పటిష్టమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. ప్రపంచీకరణ నేపథ్యంలో పిల్లల భవిష్యత్తు అవసరాల కోసం ఆంగ్లభాషను ప్రోత్సహిస్తున్నానే నిత్యజీవితంలోను, పాలనా వ్యవహారాల్లోను తెలుగుభాషను ప్రోత్సహించడానికి గతంలో ఎన్నడు లేని విధంగా వారం రోజులుపాటు తెలుగుభాషా వారోత్స ≫2

## చెరువులో శవమై తేలిన బాలిక
**బండరాళ్లతో కొట్టిచంపిన వైనం**
**ప్రకాశం జిల్లా కనిగిరిలో దుర్ఘటన**
**కన్నతండ్రే కాలయముడైనట్లు ఫిర్యాదు**

**ప్రభాతవార్తప్రతినిధి, ఒంగోలు:** ప్రకాశం జిల్లా కనిగిరి మండలం నేలటూరుగొల్లపల్లి చెరువులో 13యేళ్ల మైనర్‌బాలికను చంపి చెరువులో పడవేసిన వైనం మంగళవారం చోటుచేసుకుంది. కనిగిరి పోలీస్‌స్టేషన్ రైటర్ తెలిపిన వివరాల ప్రకారం వెలిగండ్ల మండలం పద్మాపురం గ్రామానికి చెందిన వెంకటేశ్వర్లు, నరసమ్మ ≫2

## తల్లి, కుమార్తెల హత్య..బాలికపై అత్యాచారం కేసు
# నిందితునికి ఉరిశిక్ష

**చిత్తూరు, ఆగస్టు 22 ప్రభాతవార్త:** తల్లి, కుమార్తెలను హత్యచేసి ఆమె కుమార్తెపై అత్యాచారం చేసిన నిందితుడికి ఉరిశిక్ష విధిస్తూ చిత్తూరు మొదటి అదనపుజిల్లా కోర్టు న్యాయమూర్తి రమేష్ మంగళవారం తీర్పు వెలువరించారు. చిత్తూరుఉమ్మడి జిల్లా తంబళ్ళపల్లి మండలం గంగిరెడ్డిపల్లి గ్రామంలో2020 ఆగస్టులో జరిగిన ఈ ఘటనకు సంబంధించి పూర్వ పరాలను విచారించిన కోర్టు మేరకు నిందితుడికి ఉరి శిక్ష విధిస్తూ తీర్పు విధించడం సంచలనంగా మారింది. వివరాలిలా వున్నాయి. తంబళ్లపల్లి మండలం గంగిరెడ్డిపల్లికి చెందిన గంగులమ్మ, సరళమ్మలు తల్లి, కుమార్తెలు. సరళమ్మ భర్త లేకపోవడంతో తల్లి గంగులమ్మ వద్దనే వుండేది. సరళమ్మకు ఇద్దరు కుమార్తెలు, ఒక కుమారుడు వున్నాడు. ఈ క్రమంలో సరళమ్మకు అదే గ్రామానికి చెందిన మౌలాలీతో వివాహేతర సంబంధం ఏర్పడింది. ఈ వివాహేతర సంబంధం కొంతకాలం సాగిన అనంతరం సరళమ్మపై మౌలాలీకి అనుమానం రావడంతో సర ≫2



నిందితుడు మౌలాలి

## సిఆర్‌డిఎ, సర్కార్‌కు హైకోర్టు నోటీసులు
**రాజధాని ప్రాంత రైతులకు కౌలు చెల్లింపు వ్యవహారం**

**విజయవాడ,ఆగస్టు22, ప్రభాతవార్తప్రతినిధి:** రాజధాని ప్రాంత రైతులకు కౌలు చెల్లింపు అంశంలో మంగళవారం సీఆర్డీఏ, రాష్ట్ర ప్రభుత్వానికి హైకోర్టు నోటీసులు జారీ చేసింది. తమకు వార్షిక కౌలు చెల్లించేలా ప్రభుత్వాన్ని ఆదేశించాలని కోరుతూ అమరావతి రాజధాని సమీకరణ రైతు సమాఖ్య, రాజధాని పరిరక్షణ సమితి ఆధ్వర్యంలో పిటిషన్ దాఖలైంది. తమకు చెల్లించాల్సిన నిర్దేశిత సమయానికి ఈ ఏడాది కౌలు చెల్లించలేదని రైతులు ఫిర్యాదులో పేర్కొన్నారు. దీని వలన తమకు తీవ్ర ఇబ్బందులు పడుతున్నామని వారు తమ పిర్యాదులో పేర్కొన్నారు..ఈ అంశంపై నేడు ఏపీ హైకోర్టు విచారణ నిర్వహించింది. ఈ విషయంలో ప్రభుత్వం, సీఆర్డీఏలను కోరింది. రైతుల తరపున న్యాయవాది ఉన్నం మురళీధర్ వాదనలు విన్పించారు. రైతులకు కౌలు చెల్లించేందుకు ప్రభుత్వం జీవో జారీ చేసిందన్నారు. జారీ చేసిన ఉత్తర్వులకు అనుగుణంగా రైతులకు కౌలు చెల్లించలేదని కోర్టు దృష్టికి తీసుకుని వెళ్ళారు. ఏటా మే నెలలో కౌలు చెల్లించు వారని రైతులు తరపు న్యాయవాది హైకోర్టుకు వివరించారు. ఈ ఏడాది ఇప్పటివరకు చెల్లింపులు జరప ≫2

# అదిగదిగో మన చందమామ

≫ నలీశ్వజన్ అంతరిక్ష కేంద్రం నుంచి ఎల్విఎం-3 ఎం-4 రాకెట్ ద్వారా ప్రయోగించిన చంద్రయాన్-3 నలభై రోజుల సుదీర్ఘ ప్రయాణంలో ఎటువంటి ఒడిదుడుకులు లేకుండా గమ్యానికి చేరుకుంది. ప్రస్తుతం చంద్రునిపై దగ్గరగా 25 కిలోమీటర్ల దూరం, దూరంగా 134 కిలోమీటర్ల కక్ష్యలో చంద్రయాన్-3 పరిభ్రమిస్తోంది. బుధవారం సాయంత్రం 6.04 గంటలకు చంద్రునికి దగ్గరగా వచ్చిన సమయాన ఎలాంటి కుదుపులు లేకుండా అత్యంత తక్కువ వేగంతో ఈ ఉపగ్రహం చంద్రుని దక్షిణ ధ్రువంపై సాఫ్ట్ ల్యాండింగ్ కావాల్సి ఉంది. ఇందుకోసం శాస్త్రవేత్తలు చంద్రయాన్-3 నిర్మాణంలోనే పటిష్టమైన చర్యలు తీసుకున్నారు. గతంలో అనుభవాలను దృష్టిలో ఉంచుకొని సాఫ్ట్‌ల్యాండింగ్ జరిగేటప్పుడు మార్పులకు శ్రీకారంచుట్టారు. చంద్ర పరిశోధనలు ప్రపంచ శాస్త్రవేత్తలకు కొత్త కాకపోయినా దక్షిణ ధ్రువంపై పరిశోధనలు మన చంద్రయాన్-3తోనే ప్రారంభమైతే ఇదే ఒక గొప్ప చరిత్రగా నిలిచిపోనుంది. రష్యా, అమెరికా, చైనా దేశాల తర్వాత చంద్రునిపై పరిశోధనలు చేస్తున్న నాలుగో దేశంగా భారత అవతరించనుంది. చంద్ర పరిశోధనలు భారత్‌కు కూడా కొత్త కాదు. ఇప్పటికి ప్రయోగించిన రెండు చంద్రయాన్‌లు కూడా పూర్తిగా విఫలం కాలేదు. మొదటి ప్రయోగం విజయవంతమై కొంతకాలం తర్వాత మాత్రమే భూకేంద్రాలకు సంబంధాలు తెగిపోయాయి. రెండో ప్రయోగంలో సాఫ్ట్‌ల్యాండింగ్ విఫలమైనప్పటికీ అప్పట్లో ప్రయోగించిన ఆర్బిటర్ ఇప్పటికీ పరిశోధనలు చేస్తూనే ఉంది. చంద్రయాన్-2లో ఆర్బిటర్ చంద్రునికి 100 కిలోమీటర్ల కక్ష్యలో తిరుగుతూ గత నాలుగేళ్లుగా తాను తీసిన ఛాయాచిత్రాలను భూ కేంద్రాలకు పంపిస్తోంది. అప్పట్లో ఎనిమిది పేలోడ్స్‌తో కూడిన ఈ ఆర్బిటర్ ఒక సంవత్సరం పాటు పనిచేస్తుందని శాస్త్రవేత్తలు భావించినా అంతకుమించి ఏడున్నర సంవత్సరాల పాటు అది సేవలందించే దిశగా పనిచేస్తోంది.ఐదేళ్ల ప్రొపల్షన్‌మాడ్యూల్ నుంచి విడిపోయిన చంద్రయాన్-3లోని విక్రమ్‌ల్యాండర్ ఆ సమీప కక్ష్యకు వెళ్లినప్పుడు తమ్ముడిలాంటి ప్రస్తుత ల్యాండర్‌ని అన్నలాంటి అప్పటి ఆర్బిటర్ స్వాగతం పలికింది. ప్రస్తుతం ఈ రెండూ చంద్రుని చుట్టూ వేర్వేరు కక్ష్యల్లో తిరుగుతూనే ఉన్నాయి. దీనితో చంద్రపరిశోధనలు భారత శాస్త్రవేత్తలు ఎప్పటినుంచో జరుపుతున్నట్లు లెక్క.

**ఆ 17 నిమిషాలు అత్యంత సంక్లిష్టం:** చంద్రయాన్-3 ఉపగ్రహం చంద్రునిపై దిగడం అంత ఆషామాషీ కాదు. ముఖ్యంగా చివరి క్షణాలు అత్యంత సంక్లిష్టమైనవి. బుధవారం సాయంత్రం 5.47 గంటల నుంచి 6.04 గంటల మధ్యలోని 17 నిమిషాలు ఉత్కంఠభరితంగా ఉండే అవకాశముంది. చంద్రునిపై దిగడమే ఒక కష్టమైతే, చంద్రుని ఆవలి వైపున చీకటి ప్రదేశంలో మిట్టపల్లాలు ఎక్కువగా ఉండే దక్షిణ ధ్రువంపై వాలడం అత్యంత కష్టం. అందుకోసం చంద్రయాన్-3 లోని ఉన్న కెమెరాలు ముందుగా చంద్రుని దక్షిణ ధ్రువం ప్రాంతాలను ఫొటోలు తీసి తాపీగా ఉన్న ప్రదేశాన్ని ఎంచుకొని మరీ సాఫ్ట్ ల్యాండింగ్ కావాల్సి ఉంది. ఈ స్థలాన్ని ఎంపిక చేసిన తర్వాత అత్యంత భద్రంగా ల్యాండర్‌లోని నాలుగు కాళ్లలాంటి పరికరాలు తక్కువ వేగంతో కిందికి దిగి సాఫ్ట్ ల్యాండింగ్ అయినట్లు నిర్ధారించుకోవాల్సి ఉంది. ఏమాత్రం గోతులు, ఎత్తయిన ప్రాంతాలు అక్కడ ఉంటే విక్రమ్ ల్యాండర్ గతంలోలాగా నిరుపయోగమయ్యే ప్రమాదం ఉంది.

**గంటలోనే రోవర్ దిగువచ్చు:** విక్రమ్ ల్యాండర్ దక్షిణ ధ్రువంపై తాపీగా దిగిన తర్వాత ఒక గంటలోనే అందులోని ప్రజ్ఞాన్ రోవర్ నెమ్మదిగా ఒక పరికరం నుంచి మెల్లగా దిగనుంది. ఈ సమయం కొంచెం ఎక్కువ, తక్కువ కూడా కావచ్చని ఇస్రో శాస్త్రవేత్తలు అంటున్నారు. 1749 కిలోల రోవర్‌తో కూడిన ల్యాండర్ చంద్రుని దక్షిణ ధ్రువంపై దిగిన తర్వాత తాను ఇప్పటిదాకా మోసుకెళ్లిన రోవర్‌తో కలిసి పరిశోధనలు చేస్తుంది. బుల్లి రోవర్ బరువు 26 కిలోలు కాగా, అందులో రెండు అతి చిన్న పేలోడ్స్‌ను అమర్చి ఉన్నారు. ల్యాండర్‌లోనూ ఇంకో మూడు పేలోడ్లు ఉన్నాయి. ఇవి ఒక లూనార్‌డే అంటే 14రోజుల పాటు చంద్రునిపై కొన్ని మీటర్ల దూరం తిరిగి పరిశోధనలు చేస్తాయి. ఇప్పటికే చంద్ర గ్రహంపై నీటి మడుగులు ఉన్నట్లు గుర్తించిన గత చంద్రయాన్‌లకు తోడుగా తాజా చంద్రయాన్-3 పరిశోధనలు మరిన్ని గుప్తమైన విశేషాలు శాస్త్రవేత్తలకు అందిస్తాయన్నది ఆసక్తికరంగా ఉంది.

# ప్రపంచ స్థాయిలో వ్యవ'సాయం'

≫ జిల్లా ఒడ రేకులలో ఫిషింగ్ హార్బర్ల నిర్మాణం చేపడుతున్నట్లు అధికారులు వెల్లడించారు. రాష్ట్ర వ్యాప్తంగా 10,111 ఫుడ్ ప్రాసెసింగ్ యూనిట్లు. గ్రామ పంచాయితీ స్థాయిలో విత్తన మరియు మిల్లెట్ ప్రాసెసింగ్ యూనిట్ల నిర్మాణం. ఇంకా ప్రైమరీ, సెకండరీ ఫుడ్ ప్రాసెసింగ్ యూనిట్ల నిర్మాణం. పార్లమెంటు నియోజకవర్గాల వారీగా 25 వేల ఫుడ్ ప్రాసెసింగ్ యూనిట్ల నిర్మాణం. పార్లమెంటు నియోజకవర్గాల వారీగా 25వేల ఫుడ్ ప్రాసెసింగ్‌కు అవకాశం ఉన్న పంటల గుర్తింపు. ఆ మేరకు యూనిట్ల ఏర్పాటుకు స్థలాల గుర్తింపు కొనసాగుతోందన్న అధికారులు. వచ్చే ఏడాది (2022) జూన్ చివరి నాటికి వాటిని పూర్తి చేయాలని లక్ష్యం. కస్టమ్ హైరింగ్ సెంటర్లు (సిహెచ్‌సి), ఆర్బీకేల స్థాయిలో మొత్తం 10,750 కస్టమ్ హైరింగ్ సెంటర్ల ఏర్పాటు. ఒక్కొక్క యూనిట్ వ్యయం రూ.15 లక్షలు. అసెంబ్లీ నియోజకవర్గాల స్థాయిలో 175 పోర్ట్‌ల హైటెక్ హైవాల్యూ ఫామ్ మెకనైజేషన్ హబ్స్. ఒక్కో హబ్ వ్యయం దాదాపు రూ.1.5 కోట్లు. అలాగే ధాన్యం ఉత్పత్తి ఎక్కువగా ఉండే నాలుగు జిల్లాల్లో ప్రత్యేక క్లస్టర్ల గుర్తింపు. ఆ మేరకు ఆయా జిల్లాల్లో మండలానికి 5 చొప్పున క్లస్టర్ స్థాయిలో కస్టమ్ హైరింగ్ కేంద్రాలు. ఒక్కోటి రూ. 25 లక్షల వ్యయం అంచనాతో మొత్తం 1,035 క్లస్టర్ స్థాయి సిహెచ్‌సీలు ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు.ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహనరెడ్డి స్పష్టం చేసారు.సీఎం ఆదేశాలకు అనుగుణంగా వ్యవసాయ శాఖ ఆయా ప్రాజెక్టులపై రైతులకు అవగాహన కల్పించే దిశలో గ్రామ స్థాయి నుంచి ప్రణాళికాన్ని ప్రారంభించింది. వ్యవసాయ ప్రతిపాదనల విషయంలో ఎక్కడ ఎలాంటి పదకొండు ఆయన స్పష్టం చేసారు.ఇదే సందర్భంలో సీఎం జగన్మోహనరెడ్డి అధికారులకు కొన్ని కీలకాదేశాలు జారీ చేస్తూ ఆహారశుద్ధికేంద్రాలు,ఆక్వాఫుడ్ ప్రాసెసింగ్,ఉద్యాన పంటల మార్కెటింగ్,ఉత్తర వ్యవసాయ ఉత్పత్తులకు గిట్టుబాటుధరలను కల్పించడం ప్రభుత్వ కీలక బాధ్యతగా తీసుకుంటాం దన్నారు.గ్రామీణ వికాసంలో అంతర్భాగంగా ఈ చర్యలు చేపట్టిందన్నారు.పట్టేలు పంటలు,పాడి,మంచి మార్కెటింగ్ వ్యవస్థలతో పాటు అనేక ఆధునిక సాంకేతిక సదుపాయాలతో విరాజిల్లుతాయన్నారు.

## కాలిమడమ నొప్పితో బాధపడుతున్న సీఎం జగన్

**విజయవాడ,ఆగస్టు 22, ప్రభాతవార్తప్రతినిధి:** ఏపీ సీఎం వైఎస్ జగన్మోహనరెడ్డి కాలిమడమ నొప్పితో బాధపడుతున్నారు.ఆయన ఇటీవల వ్యాయామం చేస్తున్న సందర్భంలో మడమ పట్టేసినట్లు సమాచారం.ఈ క్రమంలో మడమ నొప్పికి ఆయన ఈ వ్యక్తిగత కార్యాలయ పరిధిలోని వ్యక్తిగత ఫిజియోథెరపిస్ట్‌తో చికిత్స తీసుకుంటున్నారు.అయినప్పటికీ ఆయన ప్రభుత్వ అధికారిక కార్యక్రమాల్లో ఆయన బిజిగానే ఉంటున్నారు.ఆయన నొప్పి విషయానికి సంబంధించి ఎంఆర్ఐ స్కాన్ చేయించుకోవాలని వ్యక్తిగత వైద్యులు సూచించారంటున్నారు.ఈ క్రమంలో నిన్న విజయవాడ ఎస్పీఎస్ మహాశక్తుల వద్ది వెళ్లుతూ ఆయన నగరంలోని మొగల్రాజపురంలోని ఓ డయాగ్నోస్టిక్ సెంటర్‌కు వెళ్లి ఎంఆర్ఐ స్కాన్‌తో పాటు వివిధ రక్త పరీక్షలు చేయించుకున్నట్లు కీలక సమాచారం.ఈ సమయం సుమారు రెండుగంటల పాటు ల్యాబ్‌లో వైద్యపరీక్షల అనంతరం ఆయన తిరిగి తాడేపల్లిలోని తన క్యాంపు కార్యాలయానికి వెళ్లినట్లు సమాచారం.సీఎం జగన్ సతీమణి భారతిరెడ్డి ఆయన వెంట ఉన్నారు.సీఎం జగన్ ప్రతినిత్యం తన వ్యక్తిగత జిమ్‌లో వ్యాయామం చేస్తారని సమాచారం.ఈ క్రమంలోనే ఆయనకు మడమ నొప్పి వచ్చినట్లు సమాచారం.సీఎం జగన్ సెప్టెంబరు నుంచి అక్టోబరు నెల వరకు వివిధ జిల్లాల్లో పర్యటించేందుకు సన్నద్ధమవుతున్నారు.ఈ క్రమంలో మడమ నొప్పి సమస్య ఏర్పడినట్లు తెలుస్తోంది.సీఎం జగన్ ఈ నొప్పికి సంబంధించి వైద్యులతో అందుకున్న దశలో తనకు నిర్దేశించే పేర్మెల్లను అనుసరించి సీఎం జగన్ జిల్లాల టూర్‌ను నిర్వహించాలని నిశ్చయంతో ఉన్నట్లు చెబుతున్నారు.

# నన్ను ఇబ్బంది పెడితే ఊరుకోను..బదులిస్తా!

## నా కుమారుడే నాకు ముఖ్యం

## రెండోరోజు తెలంగాణ ఎమ్మెల్యే మైనంపల్లి ఘాటు వ్యాఖ్యలు



**తిరుమల,ఆగస్టు 22ప్రభాతవార్తప్రతినిధి:** భారాసలో నన్ను ఇబ్బందిపెడితే చూస్తూ ఊరుకోనని, తగిన సమాధానంతో బదులిస్తానని తెలంగాణా మల్కాజ్‌గిరి ఎమ్మెల్యే మైనంపల్లి హన్మంతరావు ఘాటు వ్యాఖ్యలు చేశారు. నాకు నాకుమారుడే ముఖ్యమని, జీవితంలో నేను ఎవరినీ ఇబ్బందిపెట్టలేదు, నన్ను ఇబ్బంది పెడితే ఖచ్చితంగా బదులిస్తానన్నారు. మెదక్,మల్కాజ్‌గిరి కార్యకర్తలే నాకు ప్రాధాన్యం.నేను ఏ పార్టీని విమర్శించను. పార్టీలకు అతీతంగా ఉంటానన్నారు. నా కుమారుడికి టిక్కెట్ ఇస్తే గెలిపించుకుని వస్తానని అన్నారు. తనకు మల్కాజ్‌గిరితోబాటు మెదక్ టిక్కెట్ రోహిత్‌కు ఇస్తేనే బిఆర్ఎస్ తరపున పోటీచేస్తానని తేల్చిచెప్పారు. లేకుంటే స్వతంత్రంగా బరిలోకి దిగుతానని స్పష్టం చేశారు. బిఆర్ఎస్ టిక్కెట్‌ల కేటాయింపుపై మాల్కాజ్‌గిరి ఎమ్మెల్యే మైనంపల్లి మంగళవారం ఉదయంతిరుమలలో మరోసారి ఘాటుగా స్పందించారు. తాను సోమవారం వ్యక్తిగత అభిప్రాయాలను వెల్లడించానన్నారు.మంగళవారం ఉదయం మరోసారి ఆలయం వెలుపల మీడియాతో మాట్లాడారు.అవసరమైతే హరీష్‌రావుపై పోటీచేస్తానని పేర్కొన్నారు. కొవిడ్ సమయంలో తన కుమారుడు ప్రాణాలను లెక్కచేయకుండా ప్రజాసేవ చేశాడనితెలిపారు.మంగళవారం ఉదయం మరోసారి తిరుమలేశుని విఐపిబ్రేక్ దర్శనంలో దర్శించుకున్నారు.టిటిడిఅధికారులు స్వామివారి తీర్థప్రసాదాలు అందజేశారు.

# భక్తుల లగేజీ నిర్వహణ!

≫ సోమశేఖర్,హార్డ్‌వేర్ కోసం చెన్నైకి చెందిన చార్లెస్ మార్టిన్‌తో కలసి వివరించారు. ఈ సందర్భంగా ఇఒ ధర్మారెడ్డి మాట్లాడుతూ తిరుమలకు వచ్చిన భక్తులు తమ ఫోన్‌లను డిపాజిట్ చేసి తిరిగి తీసుకునే ప్రక్రియ ఆలస్యమవుతోందని భావించి కొందరు భక్తులు తమవెంట ఫోన్లను ఆలయంలోనికి తీసుకువెళ్లేందుకు ప్రయత్నిస్తున్నారన్నారు. ప్రస్తుత విధానంలో లగేజీ, మొబైల్‌ఫోన్లు, ఇతర ఎలక్ట్రానిక్ వస్తువులను డిపాజిట్ చేస్తే ఎక్కువ సమయం వేచివుండకుండా సులభంగా తిరిగి పొందవచ్చున్నారు. నూతన విధానంలో భక్తులు లగేజీ కౌంటర్ వద్దకు చేరుకోగానే వారి వద్ద ఉన్న దర్శన టిక్కెట్‌ను స్కాన్‌చేసి వాటి వివరాలు ఎలక్ట్రానిక్ డివైస్‌లో ఆటోమేటిక్‌గా నిక్షిప్తం చేయడం జరుగుతుందన్నారు. మొబైల్ డిపాజిట్ సమయంలో దర్శన టిక్కెట్, ఆధార్, భక్తుల వివరాలు సేకరిస్తామని ,వారి మొబైల్‌ను ఫౌచ్‌లో జాగ్రత్తగా ఉంచి వాటిని క్యూఆర్ కోడ్‌కు అను సంధానం చేసి భక్తులకు రశీదు అందజేస్తారని ఇఒ చెప్పారు. లగేజీ వాహనాలకు జిపిఎస్ అమర్చడం వల్ల భక్తులకు వారి లగేజీ చేరు సమయం మెసేజ్ రూపంలో అందుతుందన్నారు. అదేవిధంగా లగేజీ కౌంటర్ బయట వున్న డిస్‌ప్లే కియోస్కుల ద్వారా రసీదులను స్కాన్‌చేస్తే లగేజీ చేరిందా లేదా తెలుసుకునే వెసలుబాటు కలిగిందన్నారు. వాహనం ద్వారా లగేజీ తిరిగి ఇచ్చే కేంద్రాలకు లగేజీ చేరుకోగానే ట్రాలీ సహాయంలో కలర్‌కోడింగ్ విధానంలో కౌంటర్లకు పంపుతారని వివరించారు. వారి మొబైల్,లగేజీ భద్రపరచిన సెల్ఫ్‌రాక్ నంబర్ తెలుస్తుందని, తద్వారా సులభంగా లగేజీ పొందవచ్చని తెలిపారు. నూతన విధానం నెలరోజుల నుండి అమలులో ఉందని, రోజూ 60వేల మొబైల్‌ఫోన్లు, 40వేలకు పైగా బ్యాగులను డిపాజిట్ ,డెలివరీ చేయడం జరగుతోందని వివరించారు.ప్రస్తుత విధానంలో 16 కేంద్రాలద్వారా 44 కౌంటర్లలో ఈ ప్రక్రియ జరుగుతోందన్నారు. తిరుమలలో 300 రూపాయలు ప్రత్యేక ప్రవేశ దర్శనం, దివ్యదర్శనం, సర్వదర్శనం, సుపథం, శ్రీవారి మెట్టు, అలిపిరి లగేజీ డిపాజిట్ కేంద్రాలు పనిచేస్తున్నాయన్నారు. కామన్‌లగేజీ కేంద్రాల వద్ద 20 కౌంటర్లు, జిఎన్‌సి వద్ద 6కౌంటర్లు, టిబిసి వద్ద 2లగేజీ తిరిగి ఇచ్చే కేంద్రాలను ఏర్పాటు చేశామని ఇఒ ధర్మారెడ్డి తెలిపారు.

# 28న ఢిల్లీకి చంద్రబాబు

## ఎపిలో ఓట్ల తొలగింపుపై కేంద్ర ఎన్నికల సంఘానికి ఫిర్యాదు



**అమరావతి, ఆగస్టు 22, ప్రభాతవార్త ప్రతినిధి:** తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షుడు చంద్రబాబునాయుడు ఈనెల 28న ఢిల్లీలో పర్యటించనున్నారు.. రాష్ట్రంలో ఓట్ల తొలగింపు వ్యవహారంపై కేంద్ర ఎన్నికల సంఘానికి ఆయన ఫిర్యాదు చేయనున్నారు. ఓట్ల తొలగింపులో ఉరవకొండ తరహా ఘటనలు చాలా ఉన్నాయని ఆయన సిఇసి దృష్టికి తీసుకెళ్లనున్నారు.. వైకాపా సానుభూతి పరులకు సంబంధించిన దొంగ ఓట్లను చేర్చడం, తెదేపా అనుకూల ఓట్లను తొలగించటం తదితర అంశాలను ప్రస్తావించనున్నారు. వలంటీర్లతో తెదేపా, వైకాపా అనుకూల ఓట్ల సమాచారాన్ని ప్రభుత్వం సేకరిస్తోందని, తద్వారా అధి కార దుర్వినియోగానికి పాల్పడుతోందని సిఇసికి చంద్రబాబు తెలియజేయనున్నారు. ఓట్ల అక్రమాలపై ఉరవకొండ, పర్చూరు, విజయవాడ, విశాఖపట్నం వంటి ప్రాంతాల్లో జరిగిన ఘటనలకు సంబంధించిన సాక్ష్యాలను కూడ ఆయన అందజేయనున్నారు. ఉరవకొండలో అవకతవకలకు పాల్పడ్డ ఇద్దరు అధికారుల సస్పెన్షన్ విషయాన్ని కూడ బాబు సిఇసికి తెలియజేయనున్నారు. కాగా తెదేపా నేతల ఫిర్యాదులును అధికారులు పట్టించుకోవటం లేదని కేంద్ర ఎన్నికల సంఘానికి చంద్రబాబు ఫిర్యాదు చేయనున్నారు. అక్రమాలు నివారించాలని, బాధ్యులైన ప్రతి ఒక్కరిపైనా ఉరవకొండ తరహా చర్యలు తీసుకోవాలని చంద్రబాబు సిఇసిని కోరనున్నారు.

## హైకోర్టు నోటీసులు

≫ ందన్నారు. ఈ విషయంలో ప్రభుత్వానికి, సీఆర్డీఏకు విజ్ఞప్తి చేసినా తగిన రీతిలో స్పందించలేదని కోర్టుకు వివరించారు.రైతుల తరపు వాదనలు విన్న హైకోర్టు రైతులకు కౌలు చెల్లించడం లేదని ప్రభుత్వ న్యాయవాదిని ప్రశ్నించింది. ఈ విషయంలో వివరణ కోరుతూ సీఆర్డీఏ, రాష్ట్ర ప్రభుత్వానికి నోటీసులు జారీచేసింది.తదుపరి విచారణను నాలుగువారాలకు హైకోర్టు వాయిదా వేసింది.

### SINGAM KUIL GREEN TUESDAY
DrawDate on:22/08/23

DAY - SINGAM SERIES Dr No:201
1st Prize Rs.100000/- 158497
2nd Prize Rs.7000/- 81714
3rd Prize Rs.3500/-
01863 05566 33486 44665 48400
53365 62252 69660 72894 92850
4th Prize Rs.200/-
0758 0799 0912 6162 6725 7435 7822
7884 8692 9335
5th Prize Rs.100/-
0501 0599 2616 4002 6340 7121 7144
7879 7984 8791
6th Prize Rs.50/-
0160 2167 3789 4667 6357 7644 9356
0286 2215 3940 4830 6402 7734 9413
0449 2366 3981 4864 6540 7763 9537
0562 2412 3984 4972 6723 7769 9605
0809 2761 4061 5151 6746 7891 9645
0840 2839 4113 5397 6838 7998 9647
0990 2955 4200 5583 7091 8283 9689
1015 3009 4201 5605 7113 8360 9823
1226 3072 4204 5758 7210 8455 9864
1391 3150 4320 5911 7221 8541 9935
1529 3220 4383 5917 7273 8641
1535 3303 4451 5939 7302 8776
1568 3411 4502 6007 7594 8898
1586 3615 4513 6072 7637 8946
1795 3765 4519 6102 7639 9269

DAY - KUIL SERIES Dr No:201
1st Prize Rs.100000/- 465321
2nd Prize Rs.7000/- 70773
3rd Prize Rs.3500/-
00826 02561 12998 15342 22239
24589 29983 37231 41280 88997
4th Prize Rs.200/-
0496 0512 1781 4663 6769 6815 7426
7591 7843 8667
5th Prize Rs.100/-
0530 3324 4232 5433 6025 6637 7053
7469 7756 8574
6th Prize Rs.50/-
0045 1395 3180 4416 6138 7829 9190
0204 1415 3220 4460 6643 7891 9228
0281 1443 3222 4568 6686 8092 9245
0378 1469 3267 4583 6950 8283 9307
0499 1775 3402 5057 6996 8349 9377
0598 2050 3494 5092 7058 8378 9573
0764 2131 3610 5250 7290 8398 9628
0832 2212 3615 5328 7400 8414 9635
0843 2363 3650 5354 7412 8602 9707
0857 2604 3695 5445 7498 8620 9740
0908 2695 3834 5478 7507 8650
0951 2824 4090 5741 7508 9038
1157 2838 4155 5825 7558 9181
1329 3055 4178 5994 7564 9182
1375 3062 4190 6014 7707 9187

### ROSA DEAR SUPER TUESDAY
DrawDate on:22/08/23

DAY - ROSA SERIES Dr No:201
1st Prize Rs.100000/- 841352
2nd Prize Rs.7000/- 13667
3rd Prize Rs.3500/-
09582 26552 34284 40874 49986
56249 76246 85694 89211 99032
4th Prize Rs.200/-
0478 0787 3450 6516 6704 7945 7972
8353 9487 9773
5th Prize Rs.100/-
1149 1446 3393 4208 4578 4947 6063
8131 8767 9749
6th Prize Rs.50/-
0022 1025 2550 4385 6391 7637 9422
0027 1233 2717 4669 6459 7709 9552
0102 1262 2803 4728 6481 8065 9578
0139 1304 2838 4754 6703 8276 9684
0144 1360 3024 4792 6722 8465 9706
0173 1655 3041 5228 6726 8483 9732
0174 1780 3153 5302 6753 8539 9766
0290 1825 3175 5341 6754 8690 9845
0597 1963 3425 5495 6811 8843 9938
0625 2155 3583 5654 6888 8890 9939
0710 2400 3630 5958 7346 8931
0779 2477 3694 6024 7401 8941
0836 2513 3852 6147 7470 8987
0837 2527 3865 6318 7494 9051
0856 2549 4342 6359 7523 9258

DAY - DEAR SERIES Dr No:201
1st Prize Rs.100000/- 275528
2nd Prize Rs.7000/- 63921
3rd Prize Rs.3500/-
11843 17007 17069 18383 33172
33753 50742 85875 91162 95582
4th Prize Rs.200/-
0015 0138 1133 1302 3105 5319 5887
9016 9113 9483
5th Prize Rs.100/-
0877 2782 2799 2810 3470 5336 5952
8843 8861 8874
6th Prize Rs.50/-
0025 1896 3028 4269 6126 7500 9445
0157 1902 3142 4274 6142 7710 9471
0159 1937 3304 4394 6502 7957 9533
0517 2064 3319 4586 6555 8179 9573
0782 2131 3390 4627 6582 8567 9580
0836 2198 3419 4720 6639 8604 9688
0955 2246 3571 4806 6705 8705 9794
1069 2384 3614 4895 6854 8749 9809
1116 2413 3727 4934 6894 8771 9892
1334 2444 3894 5285 7135 8910 9930
1363 2680 3939 5469 7136 8979
1524 2767 3993 5474 7231 8997
1660 2797 3998 5501 7258 9104
1737 2854 4028 5507 7334 9324
1776 2978 4138 5669 7352 9382

### THANGAM VAIRAM CHANCE TUESDAY
DrawDate on:22/08/23

DAY - THANGAM SERIES Dr No:201
1st Prize Rs.100000/- 464189
2nd Prize Rs.7000/- 85235
3rd Prize Rs.3500/-
00978 06242 10930 12446 26351
36032 42832 46374 49069 56773
4th Prize Rs.200/-
0332 4732 5107 5593 5625 6268 7074
7275 7845 8228
5th Prize Rs.100/-
0508 0960 1134 2819 2872 4192 5770
5857 6373 8861
6th Prize Rs.50/-
0234 1218 2381 4402 5624 6846 8513
0258 1244 2806 4488 5726 7083 8536
0429 1287 2853 4549 5788 7185 8991
0552 1299 2891 4611 5878 7261 9324
0562 1393 3060 4721 5967 7280 9383
0576 1522 3128 4781 6046 7289 9444
0586 1550 3227 4796 6136 7300 9462
0595 1680 3256 5045 6262 7310 9733
0611 1740 3362 5068 6329 7469 9735
0640 1842 3387 5090 6436 7560 9962
0776 1879 3420 5319 6555 7647
0851 1981 3762 5325 6622 7850
0869 2136 3831 5359 6661 7881
0896 2310 3844 5538 6715 7967
1018 2373 4388 5617 6777 8212

DAY - VAIRAM SERIES Dr No:60
1st Prize Rs.50000/- 558746
2nd Prize Rs.7000/- 50537
3rd Prize Rs.3500/-
04972 23315 36784 40310 43539
49665 70077 71436 82021 87528
4th Prize Rs.200/-
0796 1022 1317 1712 2608 3296 3697
4743 6260 8594
5th Prize Rs.100/-
2580 4044 4627 5784 6331 7102 8007
8255 9568 9636
6th Prize Rs.50/-
0076 1110 2510 3482 5055 6876 8950
0133 1196 2575 3642 5212 7067 8955
0338 1205 2755 3681 5414 7193 9047
0438 1370 2771 3735 5554 7211 9175
0447 1371 2796 3826 5722 7310 9514
0509 1561 2917 3842 5792 7739 9532
0617 1968 2920 4247 5793 7858 9547
0682 1978 2983 4284 5929 7966 9745
0774 2005 3010 4288 5973 7990 9840
0888 2044 3232 4344 6414 8016 9852
0932 2113 3276 4617 6598 8093
0936 2195 3331 4740 6609 8332
0982 2240 3446 4828 6708 8587
1004 2244 3467 4834 6848 8591
1010 2349 3469 4958 6850 8660

### NALLANERAM MANI CHANCE TUESDAY
DrawDate on:22/08/23

DAY - NALLANERAM SERIES Dr No:201
1st Prize Rs.50000/- 755137
2nd Prize Rs.7000/- 31469
3rd Prize Rs.3500/-
00296 21754 27107 32339 41609
57236 79567 88997 91222 97138
4th Prize Rs.200/-
0348 1113 2607 2636 2806 3936 4963
7724 9075 9354
5th Prize Rs.100/-
0489 5099 5284 5666 5984 6001 6497
6842 8998 9979
6th Prize Rs.50/-
0120 1942 3566 5002 6125 7485 8952
0142 1962 3686 5039 6171 7546 8980
0157 2182 3696 5097 6218 7668 9158
0307 2290 3776 5109 6329 7674 9255
0337 2292 3878 5193 6346 7797 9334
0479 2412 3918 5212 6440 7812 9565
0586 2423 4055 5308 6480 7979 9572
0666 2523 4057 5435 6500 7985 9621
0667 2751 4141 5505 6838 8092 9628
0882 2802 4251 5565 6912 8099 9652
1152 2884 4468 5740 7090 8429
1281 2953 4499 5745 7129 8507
1504 2982 4826 5765 7191 8551
1512 3373 4848 5848 7265 8563
1607 3538 4913 6037 7384 8789

DAY - MANI SERIES Dr No:60
1st Prize Rs.50000/- 436439
2nd Prize Rs.7000/- 73561
3rd Prize Rs.3500/-
04730 09168 16260 32764 44792
47748 62346 78973 82867 92181
4th Prize Rs.200/-
0696 1431 1514 1574 2205 2463 2965
4098 5424 5783
5th Prize Rs.100/-
0697 1261 1724 3450 5425 5485 6014
6884 8820 9141
6th Prize Rs.50/-
0018 1455 3325 4485 5799 7627 9154
0095 1465 3337 4941 5955 7661 9232
0181 1501 3613 5001 6121 7711 9244
0220 1785 3671 5081 6174 8092 9342
0234 1803 3681 5116 6487 8164 9443
0291 1893 3933 5188 6493 8315 9571
0389 2230 4068 5456 6510 8419 9636
0514 2317 4103 5498 6676 8508 9691
0515 2386 4133 5533 6729 8516 9837
0716 2415 4161 5537 6865 8680 9912
0870 2453 4164 5557 7223 8764
0930 2731 4332 5578 7485 8968
1140 2906 4338 5594 7538 9117
1391 2983 4347 5650 7595 9128
1410 3164 4453 5682 7624 9144

### KUMARAN VISHNU MOON TUESDAY
DrawDate on:22/08/23

DAY - KUMARAN SERIES Dr No:201
1st Prize Rs.50000/- 947299
2nd Prize Rs.7000/- 48906
3rd Prize Rs.3500/-
26434 27517 52885 53965 54207
58576 78139 84248 88003 94356
4th Prize Rs.200/-
0490 0903 1714 2044 2473 2809 4638
4864 8886 9946
5th Prize Rs.100/-
3650 3810 4453 4629 5240 5577 6142
6209 8126 9799
6th Prize Rs.50/-
0104 2303 3159 4379 6110 7711 8654
0779 2409 3213 4526 6128 7783 8726
0828 2480 3238 4535 6178 7815 8737
0901 2608 3313 4650 6252 7816 8766
0961 2612 3347 4720 6258 7876 8863
1002 2614 3476 5223 6477 7893 9004
1027 2697 3510 5289 6559 7905 9301
1075 2869 3514 5298 6641 8163 9720
1155 2906 3656 5336 6771 8178 9905
1483 3024 3935 5363 6943 8290 9971
1583 3051 3979 5444 6997 8308
1818 3059 4016 5503 7049 8367
1870 3082 4023 5812 7554 8463
1937 3121 4085 5894 7673 8535
2082 3133 4089 5913 7679 8605

DAY - VISHNU SERIES Dr No:201
1st Prize Rs.50000/- 785353
2nd Prize Rs.7000/- 62165
3rd Prize Rs.3500/-
18860 22665 26277 26622 42581
50249 52465 69139 81002 83439
4th Prize Rs.200/-
0331 1602 2260 2534 3736 7148 7739
7989 8937 9833
5th Prize Rs.100/-
0484 0513 0540 1628 2229 4358 4519
5585 5733 7795
6th Prize Rs.50/-
0162 1088 2494 3760 5260 7125 8612
0203 1206 2501 3766 5463 7255 8749
0306 1261 2517 3779 5534 7297 9015
0308 1290 2602 3836 5681 7363 9070
0417 1460 2616 3917 5682 7405 9178
0554 1578 2691 3964 5711 7730 9284
0565 1760 2939 4062 5744 7759 9373
0569 1857 2951 4122 5941 7789 9549
0617 2016 3275 4335 6129 7832 9890
0626 2061 3343 4495 6169 7876 9899
0788 2111 3383 4757 6288 7904
0818 2135 3491 4860 6631 7985
0891 2140 3559 4879 6987 8025
0935 2327 3585 4945 6995 8218
1004 2464 3681 5027 7081 8435

### SWARNALAXMI LION CORAL TUESDAY
DrawDate on:22/08/23

SWARNALAXMI SERIES Dr No:201
1st Prize Rs.50000/- 126812
2nd Prize Rs.7000/- 72333
3rd Prize Rs.3500/-
15621 26373 37206 48254 59105
61788 72941 83547 94225 94834
4th Prize Rs.200/-
2019 2587 2789 4308 4347 4455 7435
8094 8996 9823
5th Prize Rs.100/-
2754 4276 4499 5335 6384 6609 6676
8689 8901 9692
6th Prize Rs.50/-
0022 0973 2484 4285 5710 6741 9103
0282 1247 2600 4474 5763 7175 9109
0330 1293 2618 4525 5823 7186 9121
0363 1322 2706 4538 5994 7556 9155
0485 1355 2792 4572 6024 8006 9482
0564 1446 2830 4671 6096 8184 9649
0618 1507 3018 4765 6210 8220 9667
0666 1508 3126 4926 6260 8385 9807
0671 1538 3387 4970 6302 8426 9927
0688 1632 3410 5009 6458 8539 9947
0755 1789 3483 5049 6466 8765
0793 1890 3820 5076 6480 8909
0858 2183 3920 5365 6487 8976
0880 2208 3976 5414 6534 9050
0893 2446 4089 5704 6620 9102

DAY - LION SERIES Dr No:60
1st Prize Rs.50000/- 836750
2nd Prize Rs.7000/- 47853
3rd Prize Rs.3500/-
14515 25447 25615 36484 47457
58218 69294 71125 82429 93660
4th Prize Rs.200/-
0420 0431 1390 3733 5866 6636 7644
8792 8853 9957
5th Prize Rs.100/-
1781 2693 3287 4585 6273 6320 7532
7584 7714 8109
6th Prize Rs.50/-
0119 1791 2894 4859 6208 7258 8810
0147 1866 3112 4926 6212 7335 8924
0179 1920 3250 4952 6216 7379 9107
0276 1984 3328 4965 6265 7389 9271
0303 2033 3527 5083 6305 7718 9407
0412 2089 3732 5149 6329 7738 9476
0949 2248 3759 5204 6340 7778 9608
1237 2261 3979 5345 6355 7981 9677
1244 2303 4121 5402 6378 8118 9707
1270 2354 4226 5442 6562 8300 9875
1470 2455 4244 5540 6714 8303
1567 2552 4392 5656 6769 8305
1569 2672 4505 6100 6966 8366
1592 2682 4570 6130 7055 8421
1763 2811 4578 6172 7210 8597

# నిందితునికి ఉరిశిక్ష

≫ క్కమ్మను హత్య చేసి సమీపంలోని ఓ చెరువులో పూడ్చి పెట్టివేశాడు. కుమార్తె సరళమ్మ ఆచూకీ కన్పించకపోవడంతో గంగులమ్మ ఈ విషయంపై మౌలాలీని నిలదీయడంతో సరళమ్మకు కరోనా సోకడంతో ఆసుపత్రిలో వైద్యం చేయించుకొంటోందని నమ్మించి ఆపై మౌలాలీ గంగులమ్మను సైతం హత్య చేశా డు. తల్లి, కుమార్తెలు ఇద్దరిని హత్య చేయడంతో వారికి చెందిన ఇద్దరు కుమార్తెలు, ఒక కుమారుడు అనాధలు అయ్యారు. అయితే మౌలాలీ ఎప్పటి నుండో గంగులమ్మ, సరళమ్మల వారి ఇంట్లోనే వుండటంతో పిల్లలు మౌలాలీ మాటలు వినేవారు. అక్కడే వుంటే గంగులమ్మ, సరళమ్మల హత్య విషయం బహిర్గతం అవుతుందని భావించిన మౌలాలీ ముగ్గురు పిల్లలను తీసుకొని కర్నాటకకు వెళ్ళి అక్కడే ఒక అద్దె ఇల్లు తీసుకొని పిల్లలను అక్కడే వుంచాడు. ఈ క్రమంలో సరళమ్మ కుమార్తెను మౌలాలీ కర్నాటక రాష్ట్రంలో వున్న అద్దె ఇంట్లో అత్యాచారం చేశాడు. ఈ పరిస్థితుల్లో గంగులమ్మ, సరళమ్మలతో పాటు వారి పిల్లలు కన్పించకపోవడంతో వారి సమీప బంధువు ధనమ్మ తంబళ్లపల్లి పోలీసులకు ఫిర్యాదు చేసింది. మొదట్లో మిస్సింగ్ కేసును నమోదు చేసిన తంబళ్ళపల్లి పోలీసులు ఆపై ఈ కేసు విచారణకు సిద్ధం అయ్యారు. ఈ క్రమంలో రెండు హత్యల విషయం వెలుగులోకి వస్తే తాను పీకలోపు కష్టాల్లోకి వెళ్ళడం ఖాయమని భావించిన మౌలాలీ గ్రామ విఆర్ఓ వద్ద తన గుట్టు మొత్తం చెప్పివేశాడు. ఈ మేరకు విఆర్ఓ పోలీసులకు సమాచారం అందించడంతో ఈ మేరకు కేసు నమోదు చేసి తంబళ్ళపల్లి పోలీసులు నిందితుడిని కోర్టుకు హాజరుపరిచారు. కేసు మొత్తం పూర్వపరాలను విచారించిన న్యాయమూర్తి ఈ కేసుకు సంబంధించి నిందితుడు మౌలాలీకి ఉరిశిక్ష విధిస్తూ మంగళవారం తీర్పు వెలువరించారు.

# స్వతంత్ర అభ్యర్థిగా పోటీ చేస్తా

≫ ఆయన మీడియాతో మాట్లాడుతూ వచ్చే ఎన్నికల్లో ఇండిపెండెంట్‌గా పోటీ చేయనున్నట్లు ప్రకటించారు.ఎక్కడ నుంచి తాను పోటీ చేసిన విషయం త్వరలోనే చెబుతానని స్పష్టం చేసారు.ఓటు హక్కును వాడనప్పుడు ఓటు బ్యాంకింగ్‌గా మారుతుందన్నారు.ఆంధ్రప్రదేశ్ రాజకీయాల్లో ఇప్పుడు కొనసాగేదన్నారు.ఓటు హక్కును వినియోగించుకొని వారి ఇ ప్రభుత్వ పథకాలు రద్దు చేయాల్సిన అవసరాన్ని పదే,పదే స్పష్టం చేసారు.ఓటు హక్కుతో మంచి నాయకుని ఎంచుకోవాలన్నారు.అది ఓటు హక్కు ద్వారా మాత్రమే సాధ్యం అన్నారు.

# నేటి నుంచి గిడుగు జయంతి వారోత్సవాలు

≫ వాలను అన్ని జిల్లా కేంద్రాలతో పాటు తెలుగుభాషా దినోత్సవాన్ని జరుపుకున్నట్లు తెలిపారు.ఈ వారోత్సవాలను అన్ని జిల్లా కేంద్రాలతో పాటు రాష్ట్రస్థాయిలో ప్రధానంగా గుంటూరు.విజయవాడ కేంద్రాల్లో ఘనంగా నిర్వహిస్తున్నట్లు తెలిపారు.ఈ వారోత్సవాల్లో భాగంగా అన్ని ప్రభుత్వ పాఠశాలలు, కళాశాలలు, విశ్వవిద్యాలయాల్లో విద్యార్థులకు, రాష్ట్ర సచివాలయంలోని ఉద్యోగులకు కథలు, కవితలు ,అంత్యాక్షరి పోటీలు నిర్వహించడం జరుగుతుందన్నారు.అదే విధంగా సాహితీ స్రష్టలను, భాషా సేవకులను.:భాషా వారసత్వాన్ని పరిపుష్టం చేసేందుకు కృషి చేస్తున్న వారిని పెద్ద ఎత్తున గుర్తించి సముచిత స్థాయిలో సత్కరించడం జరుగుతుందన్నారు.ఈ నెల 23వ తేదిన ఉదయం ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయంలో ఈ వారోత్సవాలు ప్రారంభమవుతాయి.29వ తేదిన విజయవాడ తుమ్మలపల్లి క్షేత్రయ్య కళాక్షేత్రంలో మధ్యాహ్నం 3గంటలకు జరిగే కార్యక్రమంతో ముగుస్తాయన్నారు.24వ తేది గురువారం ఉదయం 11.30గంటలకు విజయవాడ ఎస్ఆర్ఆర్ డిగ్రీ కళాశాలలోను, 25వ తేదిన మధ్యాహ్నం ఆంధ్రా లయోలా కళాశాలల్లోను.26వ తేది ఉదయం విజయవాడ న్యాయవాదుల సంఘం సమావేశ మందిరంలోను, సాయంత్రం గుంటూరులోని వెంకటేశ్వర విజ్ఞాన్ మందిరంలోను, ఈ నెల 27వ తేది ఆదివారం సాయంత్రం 5గంటలకు విజయవాడ ఘంటసాల సంగీత విశ్వవిద్యాలయంలోను,ఈ నెల28వ తేదీన సాయంత్రం 4గంటలకు వెలగపూడిలోని ఆంధ్ర ప్రదేశ్ సచివాలయంలోను పలు కార్యక్రమాలను నిర్వహించనున్నట్లు తెలిపారు.

# చెరువులో శవమై తేలిన బాలిక

≫ దంపతులకు ఇద్దరు కుమార్తెలున్నారు. కొంతకాలంగా భర్త వేధింపులు తట్టుకోలేక నరసమ్మ తన ఇరువురు పిల్లలతో వేరే చోట కాపురం ఉంటుంది. రెండవ కుమార్తె మంజుల కనిగిరి బాలికల ఉన్నత పాఠశాలలో 7వ తరగతి చదువుతుంది. ఎప్పటిలాగే పాఠశాలకు వెళ్ళిన మంజుల ఇంటికి తిరిగి రాకపోయేసరికి తల్లి నరసమ్మ ఆందోళనకు గురైంది. ఈ నేపథ్యంలో గొల్లపల్లి చెరువులో మైనర్ బాలిక మంజుల మృతదేహం ఉన్నట్లు బంధువులు తెలుసుకుని కనిగిరి పోలీసులకు సమాచారం అందించారు. ముఖంపై బండరాళ్ళతో కొట్టినందున స్కూల్ యూనిఫాం ద్వారా మంజుల మృతదేహాన్ని గుర్తించడం జరిగింది. బంధువులు తెలియజేస్తూ కన్నతండ్రే కర్కసంగా కుమార్తెను హతమార్చినట్లు ఫిర్యాదుచేశారు. కనిగిరి పోలీసులు మృతదేహాన్ని పోస్టుమార్టంకు పంపి, కేసునమోదుచేసి నిందితుడి కోసం గాలిస్తున్నట్లు పోలీస్ రైటర్ తెలిపారు.

# 'బ్రిక్స్' సమావేశాలకు ప్రధాని మోడీ

≫ మాట్లాడుతూ భేటీ జరిగే అవకాశం ఉందన్నారు. భారత విదేశాంగశాఖ మాత్రం ఈసమావేశం ఉంటుందని ధృవీకరించలేదు. బ్రిక్స్ సదస్సు తర్వాత ఏథెన్స్, గ్రీస్ దేశాల్లో పర్యటిస్తారు. గ్రీస్ ప్రధాని కైరియాకోస్ మిట్సోటాకిస్ ఆహ్వానం మేరకు ఆయన గ్రీస్‌లో తొలిసారి పర్యటనచేస్తున్నారు. 40 ఏళ్ల తర్వాత ఈ దేశంలో ప్రధాని పర్యటన కొత్తబంధానికి తెరతీస్తుందని చెప్పారు.రక్షణ, సాంస్కృతిక రంగాలపరంగా పరస్పర సహకారం,అలాగే రెండుదేశాలప్రజలను మరింతచేరువచేస్తామని చెప్పారు.

# నేషనల్ ఐకాన్‌గా సచిన్ టెండూల్కర్

≫ డటాన్ని ఎన్నికల సంఘం గుర్తించింది. ఇందుకోసం ప్రముఖ సెలబ్రిటీలసాయంతో అవగాహన పెంచేందుకు కృషిచేస్తోంది. వారిని నేషనల్ ఐకాన్స్‌గా సంభోదిస్తోంది. గత ఏడాది కూడా పంకజ్ త్రిపాఠిని నియమించింది. అంతకు ముందు ఎంఎస్ ధోనీ, అమీర్‌ఖాన్,మేరికోమ్ వంటి ప్రముఖులను ఎన్నికల సంఘం నేషనల్ ఐకాన్‌లుగా నియమించి అవగాహన పెంచే కార్యాచరణను అమలు చేసింది.

## వారం - వర్జ్యం

**23-8-2023 బుధవారం**

శ్రీ శోభకృత్ నామ సంవత్సరం, దక్షిణాయనం,
నిజ శ్రావణ మాసం, శుక్ల పక్షం, కార్తె మఖ
సప్తమి రా.09-46; విశాఖ తె.04-50
వర్జ్యం ఉ.10-03 ల 11-40
రా.కా. మ.12-00 ల 1-30
యమగండం ఉ.7-30 ల 9-00 వ
దుర్ముహూర్తం ఉ.11-36 ల 12-24 వ

## వార్తాఫలం

**మేషం:** ఉద్యోగులకు ఉత్సాహంగా గడుస్తుంది. అన్ని వ్యవహారాల్లో విజయం.

**వృషభం:** ఆరోగ్య సమస్యలు ఉంటాయి. వృత్తి ఉద్యోగులకు బాగుంటుంది.

**మిథునం:** దేశాంతర ప్రయాణ సూచనలు ఉన్నాయి. విలువైన వస్తువులు కొనుగోలు.

**కర్కాటకం:** ఖర్చులధికం. రుణాలు తీరుస్తారు. శుభ వార్తలు వింటారు.

**సింహం:** తీర్థ యాత్రలు చేస్తారు. ముఖ్యమైన పనులు పూర్తి చేస్తారు.

**కన్య:** కీర్తి ప్రతిష్ఠలు లభిస్తాయి. వృత్తి వ్యాపారులకు లాభాలు అధికం.

**తుల:** రుణాలు తీరుస్తారు. విద్యార్థులకు పరీక్షల్లో విజయం లభిస్తుంది.

**వృశ్చికం:** సంయమనంతో వ్యవహరించండి. భాగస్వామ్య వ్యాపారులకు బాగుంటుంది.

**ధనస్సు:** ఆరోగ్య సమస్యలుంటాయి. వృత్తి ఉద్యోగులకు బాగుంటుంది.

**మకరం:** బంధు, మిత్రులను కలుసుకుంటారు. ఆర్థికంగా బాగుంటుంది.

**కుంభం:** ఉద్యోగులు సంయమనంతో వ్యవహరించడం మంచిది.

**మీనం:** ధార్మిక కార్యక్రమాల్లో పాల్గొంటారు. వ్యాపారులకు రుణాలు మంజూరవుతాయి.

- పాలకుర్తి సంతోష్ శర్మ, విజయపురి కాలనీ, హైదరాబాద్

# అభివృద్ధి పనులు వేగవంతం చేయండి

## మదనపల్లెలో మూడు నియోజకవర్గాల అధికారులతో సమీక్ష నిర్వహించిన జిల్లా ఇన్‌చార్జ్‌మంత్రి కాకాని గోవర్ధన్‌రెడ్డి



మంగళవారం నిర్వహించిన సమీక్షా సమావేశంలో మాట్లాడుతున్న జిల్లా ఇన్‌చార్జ్ మంత్రి కాకాని గోవర్ధనన్ రెడ్డి,హాజరైన వివిధశాఖల అధికారులు

**మదనపల్లె, ఆగస్టు 22 ప్రభాతవార్త :** నియోజకవర్గాల్లో అభివృద్ధి పనులు వేగవంతానికి అధికారులు సమన్వయంతో పనిచేయాలని అన్నమయ్య జిల్లా ఇన్‌చార్జ్, రాష్ట్ర వ్యవసాయ, సహకార మార్కెటింగ్‌శాఖ మంత్రి కాకాని గోవర్ధన్‌రెడ్డి అధికారులకు సూచించారు. మంగళవారం మదనపల్లె సబ్‌కలెక్టరేట్ కార్యాలయ సమావేశపు హాలులో పీలేరు, తంబళ్ళపల్లె, మదనపల్లె నియోజకవర్గాల అధికారులతో ఆయా నియోజకవర్గాల ఎమ్మెల్యేలు చింతల రామచంద్రారెడ్డి, పెద్దిరెడ్డి ద్వారకనాథ్‌రెడ్డి, నవాజ్‌బాషా, జిల్లా కలెక్టర్ గిరీషా పిఎస్ ఆధ్వర్యంలో ఇన్‌చార్జ్ మంత్రి సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన అధికారులతో మాట్లాడుతూ నియోజకవర్గాల్లో పెండింగ్‌లో ఉన్న పనులను త్వరితగతిన పూర్తి చేయాలన్నారు. ప్రజలకు పారదర్శక పాలనను అందించడమే ప్రధాన లక్ష్యంగా అధికారులు పనిచేయాలన్నారు. సంక్షేమ పథకాలకు సంబంధించి ఎక్కడా ఫిర్యాదులు రాకుండా చూడాలన్నారు. ముఖ్యంగా నవరత్నాలు పేదలందరికి అందేలా చూడాలన్నారు. ఇండ్ల నిర్మాణాలు వేగవంతం చేసి గృహప్రవేశాలు చేపట్టాలన్నారు. జగనన్న హౌసింగ్ లేవుట్లల్లో మౌలిక వసతుల కల్పనకు చర్యలు తీసుకోవాల న్నారు. నాడు-నేడు పనులు కూడా త్వరితగతిన పూర్తి చేయాలన్నారు. విద్యాభివృద్ధి ద్వారా ప్రగతి సాధ్యం అనే ఉద్దేశ్యంతో ప్రభుత్వం వేల కోట్ల రుపాయలను ఖర్చు చేస్తొందన్నారు. అధికారులు బాధ్యతతో పనులు చేయించాలన్నారు. గ్రామీణ ప్రజలకు ఇంటి ముంగిటికే వైద్యసేవలను అందించేందుకు ప్రభుత్వం ఫ్యామిలీ డాక్టర్ విధానాన్ని అమలు చేస్తోందని, 104 వాహనం ద్వారా డాక్టర్లు ప్రజల వద్దకు చేరి ఆరోగ్యచికిత్సలు నిర్వహించాలన్నారు. ప్రతిరోజూ వైద్యచికిత్సల కోసం ఆసుపత్రికి ఎంతమంది రోగులు వస్తున్నారు. ఎంతమందికి వైద్యపరీక్షలు నిర్వహిస్తున్నారు. తదితర వివరాలను తమకు రిపోర్ట్ పంపాలని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారికి సూచించారు. స్త్రీ శిశుసంక్షేమ శాఖ, వ్యవసాయం, పండ్లతోటల పెంపకంపై సమీక్షించారు. గ్రామాల్లో ఎక్కడా నీటి సమస్య లేకుండా చూడాలన్నారు. రాయితీతో రైతులకు బిందు తుంపర్ల సేద్యంకు సంబంధించి పరికరాలను అందజేయాలన్నారు. పిఎస్‌సి భవన నిర్మాణ పనులను త్వరితగతిన పూర్తి చేయాలన్నారు. చేసిన పనులకు ఎప్పటికప్పుడు బిల్లులను అప్‌లోడ్ చేయాలన్నారు. గడప గడపకు మన ప్రభుత్వంలో ప్రజలు విన్నవించిన సమస్యలను త్వరితగతిన పరిష్కరించాలన్నారు. ఉపాధిహామీ పథకంకింద పనిదినాలు పెంచి పనులను ముమ్మరంగా చేపట్టాలన్నారు. విద్యుత్ సమస్యలు లేకుండా చూడాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా జాయింట్ కలెక్టర్ పర్మాన్ అహ్మద్‌ఖాన్, మూడు నియోజకవర్గాలకు చెందిన వివిధశాఖల అధికారులు పాల్గొన్నారు. అనంతరం విలేకర్ల సమావేశంలో మంత్రి మాట్లాడుతూ మూడు నియోజకవర్గాలతో సంబంధించి అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించి పనులు వేగవంతానికి చర్యలు తీసుకోవడం జరిగిందన్నారు.

## నేడు హైదరాబాద్ ట్రిపుల్‌ఐటి సిల్వర్ జూబ్లీ వేడుక

### చంద్రబాబు ముఖ్యఅతిథిగా విద్యార్థులతో ముఖాముఖి

**అమరావతి, ఆగస్టు 22, ప్రభాతవార్త ప్రతినిధి:** హైదరాబాద్ ట్రిపుల్ ఐటి సిల్వర్ జూబ్లీ ఉత్సవాల్లో టిడిపి జాతీయ అధ్యక్షుడు, ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ సిఎం చంద్రబాబునాయుడు పాల్గొననున్నారు. ట్రిపుల్ ఐటి సిల్వర్ జూబ్లీ వేడుకల్లో భాగంగా ఈనెల 23న (బుధవారం) సాయంత్రం 5 గంటలకు క్యాంపస్‌లో నిర్వహించనున్న ఇంటరాక్షన్ కార్యక్రమంలో చంద్రబాబు పాల్గొంటారు. ట్రిపుల్ ఐటి ఆవిర్భావం, ఐటీ సెక్టార్ గ్రోత్ వంటి అంశాలపై విద్యార్థులతో చర్చలో చంద్రబాబు మాట్లాడతారు. ఇదిలా ఉండగా ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ సిఎంగా చంద్రబాబు హయాంలో 1998లో ట్రిపుల్ ఐటి హైదరాబాద్ ఏర్పాటైంది. కాగా సిల్వర్ జూబ్లీ ఉత్సవాల్లో భాగంగా కొద్ది రోజులుగా ట్రిపుల్‌ఐటి యాజమాన్యం పలు ఈవెంట్లను నిర్వహిస్తున్న సంగతి తెలిసిందే. అందులో భాగంగా బుధవారం చంద్రబాబు ముఖ్యఅతిథిగా విద్యార్థులతో ముఖాముఖి కార్యక్రమం ఏర్పాటు చేశారు.

## ఆంధ్రప్రదేశ్ నాన్‌గెజిటెడ్,గెజిటెడ్ ఆఫీసర్సు అసోషియేషన్‌గా ఏపీఎన్జీవోస్

**విజయవాడ,ఆగస్టు22, ప్రభాతవార్తప్రతినిధి:** ఏపీఎన్‌జీవోస్ ఇకపై ఆంధ్రప్రదేశ్ నాన్‌గెజిటెడ్, గెజిటెడ్ ఆఫీసర్సు అసోషియేషన్(ఏపీఎన్‌జీజీవో)గా మారనుంది. ఆ మేరకు విజయవాడలో జరుగుతున్న ఏపీఎన్‌జీవోస్ 21వ మహాసభలో రెండవ రోజైన మంగళవారం కీలక నిర్ణయం తీసుకున్నారు. ఇందుకు సంబంధించిన ప్రతిపాదనను మహాసభ ఏకగ్రీవంగా ఆమోదించింది. ఏపీఎన్‌జీవోస్ బైలాస్‌లోను ఇందుకు సంబంధించిన కీలక మార్పులు చేసామని ఏపీ నాన్‌గెజిటెడ్ ఆఫీసర్స్ అసోషియేషన్ రాష్ట్ర అధ్యక్షుడు బండి శ్రీనివాసరావు తెలిపారు. మంగళవారం ఆయన మీడియాతో మాట్లాడుతూ తమ సంఘం విధి విధానాలు, నిబంధనలు తదితరంశాల్లో మార్పులు, చేర్పులు చేసామన్నారు. సంఘంలో సభ్యత్వం అధికంగా పెరిగిందన్నారు. ఇందుకు అనుగుణంగా కార్యవర్గంలో పోస్టులు పెంచుతున్నామన్నారు. రాష్ట్రంలో అయిదు పోస్టులు, జిల్లాల్లో రెండు, తాలుకాల్లోని విభాగాలకు సంబంధించి రెండుపోస్టులు పెంచుతున్నట్లు ఆయన వివరించారు. ఏపీఎన్‌జీజీవో 26శాఖలుగా ఉంటుందన్నారు. తమ సంఘంలో చోటు చేసుకున్న మార్పులు, బైలాలో సవరణలను రాష్ట్ర ప్రభుత్వం ఆమోదించాల్సి వుందన్నారు. ప్రభుత్వం ఆమోదించిన తరువాత తాము చేసిన మార్పులు అమల్లోకి వస్తామని శ్రీనివాసరావు వివరించారు. ఏపీఎన్‌జీవోస్ కీలక నేతల్లో ఒకరైన విద్యాసాగర్ మాట్లాడుతూ తమ సంఘంలోని చాలా ఎన్‌జీవో పోస్టులు గెజిటెడ్ అయ్యాయన్నారు. అందువలన గెజిటెడ్‌ను కుడా తమ సంఘంలో కొనసాగించే విధంగా సంఘంలో మార్పులు చేసామ్నారు. ఇకపై తమ సంఘం ఏపీ ఎన్‌జీజీవో కొనసాగుతుందన్నారు. గతంలో ప్రకటించినట్లు తమ సంఘంలో మహిళా నాయకులకు ప్రాధాన్యతను ఇస్తున్నామన్నారు. 26 జిల్లాల్లో 250 పోస్టులను మహిళలకు కేటాయించడం జరుగుతుందన్నారు. విజయవాడలో జరుగుతున్న ప్రస్తుత తమ సంఘం మహాసభ ఒక చారిత్రాత్మక పరిణామన్నారు.

## పోస్టులరద్దులో సైతం బోర్డు లక్ష్యాన్ని అధిగమించిన దక్షిణ మధ్య రైల్వే

## తెలుగు రాష్ట్రాల్లోని దక్షిణ మధ్య రైల్వే జోన్‌లో 2,195 పోస్టుల రద్దు

**గుంతకల్లు రైల్వే, ఆగస్టు 22 ప్రభాతవార్త:** భారతీయ రైల్వే బోర్డు నిర్దేశిత లక్ష్యాలను అధిగ మించడంలో నిత్యం రికార్డు సృష్టించే, తెలుగురాష్ట్రాల్లోని దక్షిణ మధ్య రైల్వే జోన్ పోస్టులరద్దు ప్రక్రియలోనూ సైతం రైల్వే శాఖ నిర్వేశిత లక్ష్యాన్ని అధిగమించి మరో రికార్డును నమోదు కూడా చేసింది. ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో దక్షిణ మధ్య రైల్వే జోన్ పరిధిలో 2,071 పోస్టులను రద్దు చేయాలని రైల్లే బోర్డు మన రైల్వే జోన్‌కు లక్ష్యాన్ని నిర్దేశించగా మన జోన్ మాత్రం అదనంగా మరో 124 పోస్టులను కలిపి మొత్తం 2,195 పోస్టులను రద్దు చేశారు. నీటిలో వర్క్ స్టడీ పోస్టులు సైతం ఉండటం గమనార్హం. ఈ ఏడాది జులై 01 నాటికి దక్షిణ మధ్య రైల్వే జోన్ పరిధిలో 77 గెజిటెడ్ పోస్టులు, మరో 10వేల 338 నాన్ గెజిటెడ్ పోస్టులు ఖాళీగా ఉన్న నేపథ్యంలో తాజాగా దక్షిణ మధ్య రైల్వే తీసుకున్న 2,195 పోస్టులను రద్దు చేశారు. వీటిలో వర్క్ స్టడీ పోస్టులు సైతం ఉండటం గమనార్హం. ఈ ఏడాది జులై 01 నాటికి దక్షిణ మధ్య రైల్వే జోన్ పరిధిలో 77 గెజిటెడ్ పోస్టులు, మరో 10వేల 338 నాన్ గెజిటెడ్ పోస్టులు ఖాళీగా ఉన్న నేపథ్యంలో తాజాగా దక్షిణ మధ్య రైల్వే తీసుకున్న 2,195 పోస్టుల రద్దు నిర్ణయం మూలిగే నక్క మీద తాటిపండు పడ్డట్టు అన్న చందంలా ఉంది. దక్షిణ మధ్య రైల్వే జోన్ పరిధిలోని ఆయా డివిజన్‌లు, విభాగాలు, వర్క్‌షాపులు, యూనిట్లలో రద్దు చేసిన పోస్టుల రద్దు వివరాలు ఇలా ఉన్నాయి. సికింద్రాబాద్ డివిజన్‌లో 187, హైదరాబాద్‌లో 130, విజయ వాడ-247, గుంతకల్లు-214, గుంటూరు-06, నాందేడ్-94, లాలాగూడ వర్క్‌షాప్-60, గుంటుపల్లి వర్క్‌షాప్-43, తిరుపతి వర్క్‌షాప్-58, ఎలక్ట్రికల్ వర్క్‌షాప్-42, మెట్టుగూడ యస్ అండ్ టి వర్క్‌షాప్-60, స్టోర్స్ విభాగం ( రైల్వేప్రింటింగ్ ప్రెస్‌మినహా)-272 పోస్టులను రద్దు చేయాలని నిర్ణయించారు.

**జోనల్‌ప్రధాన కార్యాలయంలో**

జనరల్ అడ్మినిస్ట్రేషన్, విజిలెన్స్, సిపిఆర్‌ఓ, క్యాంటీన్‌లలో-34, పర్సనల్, రైల్వే డిగ్రీ కళాశాల-31, సివిల్ ఇంజినీరింగ్-16, మెకానికల్ (సిఎంఇ, పవన్, యస్‌టిసి)-14, ఆపరేటింగ్, జెడ్ఆర్ టిఐ-29, కమర్షియల్-47, యస్ అండ్‌టి, యస్‌టిటి- 20 ఎలక్ట్రికల్-10, మెడికల్(సిఎండి, లాలాగూడ సెం ట్రల్‌ఆసుపత్రి)-65, యస్‌అండ్‌ఏఓ-11, అకౌంట్స్-390, రైల్వే పాఠశాలలు-20, నిర్మాణాల విభాగంలో-95, చొప్పున మొత్తం 2,195 పోస్టులను రద్దు చేశారు. దీంతో ఉన్న సిబ్బందిపై అదనపు పనిభారం పడనుంది.

## రాష్ట్రంలో త్రిప్లింగ్ రైలు మార్గం పనులు

## సీమాంధ్రలో రైళ్ల రద్దు..

**గుంతకల్లు రైల్వే, ఆగస్టు 22 ప్రభాతవార్త:** రాష్ట్రంలోని దక్షిణ మధ్య రైల్వే విజయవాడ డివిజన్ గుణదల- విజయవాడ-విజయవాడ ఈశాన్యం రైల్వే స్టేషన్లలో జరుగుతున్న త్రిప్లింగ్ రైలు మార్గాన్ని రైల్వే నెట్‌వర్క్‌తో అనుసంధాన పరిచే సాంకేతిక పనులను యుద్ధ ప్రాతిపదికన చేపట్టినందున రాయలసీమ వైపు నుంచి ఈశాన్యం వైపు వెళ్లేరైళ్లను ఈ నెల 31 వరకు రద్దు చేసినట్లు రైల్వే వర్గాలు తెలిపారు. గుంటూరు నుంచి డోన్ వెళ్లే నెంబర్ 17228, ఈ నెల 29 వరకు, డోన్ నుంచి గుంటూరు వెళ్లే నెంబర్ 17227 పాసింజర్‌ను ఈనెల 30వరకు రద్దు చేశారు. ఈ నెల 23, 25, 28 తేదీల్లో మచిలీపట్నం నుంచి యశ్వంతపూర్‌కు బయలుదేరే నెంబర్ 17211 కొండవీడు ఎక్స్‌ప్రెస్‌ను, ఈ నెల 24, 26, 29 తేదీల్లో యశ్వంతపూర్ నుంచి మచిలీపట్నంకు బయలుదేరే నెంబర్ 17212 కొండవీడు ఎక్స్‌ప్రెస్‌ను రద్దుచేశారు. తిరుపతి నుంచి కాకినాడ పోర్ట్‌కు వెళ్లే నెంబర్ 17249 పాసింజర్‌ను ఈ నెల 29 వరకు, కాకినాడ పోర్ట్ నుంచి తిరుపతి వెళ్లే నెంబర్ 17250 పాసింజర్‌ను నేటి నుంచి ఈ నెల 30 వరకు, కడప నుంచి విశాఖపట్నం వెళ్లే నెంబర్ 17487 తిరుమల ఎక్స్‌ప్రెస్‌ను నేటి నుంచి ఈ నెల 30 వరకు, విశాఖపట్నం నుంచి కడప వెళ్లే నెంబర్ 17488 తిరుపతి ఎక్స్‌ప్రెస్‌ను ఈ నెల 29వరకు, ఈ నెల 26, 28, 31 తేదీల్లో విశాఖపట్నం నుంచి తిరుపతికి బయల్దేరే నెంబర్ 22707 ఎసి డబుల్ డెక్కర్ ఎక్స్‌ప్రెస్‌ను, ఈ నెల 25, 27, 30 తేదీల్లో తిరుపతి నుంచి విశాఖపట్నంకు బయల్దేరే నెంబర్ 22708 ఎసి డబుల్‌డెక్కర్ ఎక్స్‌ప్రెస్ రైళ్లను రద్దు చేశారు. ఈ నెల 26న భువనేశ్వర్ నుంచి తిరుపతికి బయల్దేరే నెంబర్ 02809 వీక్లీ ఎక్స్‌ప్రెస్‌ను, ఈ నెల 27న తిరుపతి నుంచి భువనేశ్వర్ వెళ్లే నెంబర్ 02810 వీక్లీఎక్స్‌ప్రెస్‌ను, ఈ నెల 28న విశాఖపట్నం నుంచి తిరుపతికి బయల్దేరే నెంబర్ 08583 వీక్లీ ఎక్స్‌ప్రెస్‌ను, ఈ నెల 29న తిరుపతి నుంచి విశాఖపట్నంకు బయల్దేరే నెంబర్ 08584 వీక్లీ ఎక్స్‌ప్రెస్ రైళ్లను రద్దు చేశారు. ఈ నెల 24, 26, 28, 29 తేదీల్లో ధర్మవరం నుంచి మచిలీపట్నంకు బయల్దేరే నెంబర్ 07096 ఎక్స్‌ప్రెస్‌ను, ఈ నెల 23, 25, 27, 28 తేదీల్లో మచిలీపట్నం నుంచి ధర్మ వరంకు బయల్దేరే నెంబర్ 07095 ఎక్స్‌ప్రెస్ రైలు సర్వీసులను రద్దు చేశారు.

## చిరంజీవిని విమర్శించినట్లు నిరూపించాలి: మాజీ మంత్రి కొడాలి

**గుడివాడ,ఆగస్టు27,ప్రభాతవార్తప్రతినిధి:** మెగా స్టార్ చిరంజీవిని తాను విమర్శించినట్లు నిరూపించాలని మాజీ మంత్రి,గుడివాడ ఎంఎల్ఏ కొడాలి వెంకటేశ్వ రరావు (నాని) సవాల్ విసిరారు. నేనేం మాట్లాడానో చిరంజీవి ,ఆయన అభిమానులకు తెలుసునన్నారు. ఈ విషయంలో తామంతా ఒక స్పష్టతతో ఉన్నామన్నారు. గుడివాడలో నిర్వహించిన చిరంజీవి జన్మదిన వేడుకల్లో కొడాలినాని పాల్గొని, భారీ కేక్‌ను కోసారు. చిరు అభిమానులకు పంచారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎవరి జోలికి వెళ్లని పెద్దాయన చిరంజీవిని విమర్శించేంత సంస్కారహీనుడని కాదన్నారు. ఆయన అభిమానులు ముసుగులో తెలుగుదేశంపార్టీ, జనసేన శ్రేణులు గుడివాడ రోడ్లపై దొర్లారన్నారు. చిరంజీవి, మాకు మధ్యఅగాధం సృష్టించాలని కుట్రలు చేస్తున్నారన్నారు. పెద్దాయనగా ఆయన చెప్పేసూచనలు పాటిస్తామన్నారు. డ్యాన్సులు, నటన చేతగాని వాళ్లకు చిరంజీవి సలహాలు ఇవ్వాలనే చెప్పానన్నారు. పకోడి గాళ్లలంటే ఎవ్వరనేది ఆయనకు, అభిమానులకు అర్ధమైందన్నారు. ఈ విషయంలో చిరంజీవి అభిమానులకు పూర్తి అవగాహన ఉందన్నారు. తన వెంట ఉండే వ్యక్తుల్లో 60శాతం మంది చిరంజీవి అభిమానులన్నారు. రాజకీయాలకతీతంగా చిరంజీవికి అభిమానులున్నారన్నారు. తనకు ఆయనకు ఎటువంటి విబేధాలు లేవు అన్నారు. చిరంజీవిని వ్యక్తిగతంగా గౌరవిస్తామన్నారు. ప్రజారాజ్యం పార్టీ ప్రచార సమయంలో గుడివాడలోని తన కార్యాలయం మీదుగా చిరంజీవి వెళ్తే రాజకీయాలకు అతీతంగా ఆయనకు చేతులు ఎత్తి నమస్కరించానన్నారు. ఆయనను అనేక సందర్భాల్లో కలిసినట్లు తెలిపారు. ఈ విషయంలో వివాదాలను సృష్టించాలని ప్రయత్నించే వారు అభాసుపాలవుతారన్నారు. తాను ముక్కుసూటిగా మాట్లాడతానన్నారు. అయినప్పటికీ ఆలోచించే మాట్లాడుతున్నారు.

## శ్రీకాళహస్తీశ్వరాలయంలో సంప్రోక్షణ



ఇఓ కెవి.సాగర్‌బాబు

**శ్రీకాళహస్తి,ఆగస్టు 22 ప్రభాతవార్త:** శ్రీకాళహస్తీశ్వరాలయంలో వరుస అపశృతులు చోటు చేసుకున్నాయి. పరిహారార్థం సంప్రోక్షణ కార్యక్రమాలు నిర్వహించినట్లు ఇఓ కెవి సాగర్‌బాబు వివరించారు. అర్చకులు పరిశీలకుల సలహాల మేరకు పరిహార్థం అంటూ సంప్రోక్షణ జరిపించినట్లు తెలిపారు. మంగళవారం రాహుకాల సమయం తరువాత ఆలయార్చకులు సంప్రోక్షణ కార్యక్రమాలు నిర్వహించారు. శ్రీకాళహస్తీశ్వరాలయంలో గత వారం ధర్మప్రచార రథం మాసోత్సవాలను ప్రారంభించటానికి సంబంధిత శాఖ మంత్రి రాక సందర్భంగా ఆలయాన్ని ముస్తాబు చేయటానికి చేపట్టిన శుభ్రతలో భాగంగా పనులు చేపట్టిన నరేంద్ర అనే కార్మికుడు కాలభైరవ ఆలయం వద్ద విద్యుత్ షాక్‌కు గురయ్యారు. అయితే ఆతను ఆలయంలో మృతి చెందలేదని ఆలయాధికారులు సమర్థించుకున్నారు. వారంలో శానిటరీ విభాగానికి చెందిన అధికారి రఘునాథ్‌రెడ్డి, తరువాత ఆలయ అర్చకులు మృతి చెందారు. దాంతో ఆలయంలో ఉద్రిక్తత చోటు చేసుకుంది. ఈ నేపథ్యంలో అర్చకుల సలహాల మేరకు యాగశాల వద్ద కలశస్థాపన గావించారు. స్థానిక ఆచారాలు, సంప్రదాయాల మేరకు హోమాలు నిర్వహించారు. తెలిసి తెలియక ఒక వేళ తప్పిదం జరిగి ఉంటే ఉపశనం కల్పించాలని కోరుతూ పూజలు నిర్వహించి కలశ నీటితో సంప్రోక్షణ చేయటం జరిగింది. ఆలయ పౌరోహితులు అర్ధగిరి స్వామి సారధ్యంలో పరిహార పూజలు నిర్వహించి ఆలయాన్ని శుద్ధి చేసామని ఇఓ సాగర్‌బాబు వివరించారు.

**అర్చకుని కుటుంబానికి సహాయం:** శ్రీకాళహస్తీశ్వరాలయంలోని గురుదక్షిణా మూర్తి ఆలయం వద్ద నిత్యం పూజలు నిర్వహించే అర్చకులు శ్రీపాదరావు(44) గుండెపోటుతో మృతి చెందినారని ఆయన కుటుంబాన్ని అదుకొనుటకు చర్యలు తీసుకుంటామని ఇఓ కెవి సాగర్‌బాబు మంగళవారం వివరించారు. సోమవారం శ్రీపాదరావు గుండెపోటుతో మృతి చెందిన విషయం వివరిస్తూ అర్చకుని కుటుంబానికి ఆలయం తరఫున సంతాపం తెలిపామన్నారు. అలాగే ఆతని కుటుంబాన్ని ఆదుకొనుటకు కుటుంబంలోని ఆతని సతీమణి అభ్యర్థన మేరకు అవకాశం కల్పిస్తామని ఇఓ సాగర్‌బాబు వివరించారు. ఆలయంలో పని చేసే ఉద్యోగుల సంక్షేమానికి వెనుకడుగువేసే ప్రసక్తి లేదన్నారు.

## తిరుమలేశుని బ్రహ్మోత్సవాలకు ఆధునిక సాంకేతిక పరిజ్ఞానంతో అత్యుత్తమ భద్రత

### కొండపై అవసరమైనచోట్ల పోలీసు పికెటింగ్‌లు: జిల్లా ఎస్‌పి పరమేశ్వరరెడ్డి

**తిరుమల,ఆగస్టు 22ప్రభాతవార్తప్రతినిధి:** కలియుగప్రత్యక్షదైవమ్ తిరుమల శ్రీవేంకటేశ్వరస్వామికి జరగనున్న రెండు బ్రహ్మోత్సవాల్లో అత్యాధునిక సాంకేతిక పరిజ్ఞానంతో అత్యుత్తమ భద్రత కల్పించనున్నట్లు తిరుపతి జిల్లా ఎస్‌పి




పి.పరమేశ్వరరెడ్డి తెలిపారు. శ్రీవారి భక్తుల భద్రతే ధ్యేయంగా దేవుని బ్రహ్మోత్సవాల నిర్వహణకు తిరుపతి పోలీసుశాఖ సిద్ధంగా ఉందన్నారు. టిటిడి అధికారులతో సమన్వయంగా పనిచేస్తూ బందోబస్తు ఏర్పాటుచేయనున్నామన్నారు. గత బ్రహ్మోత్సవాల్లో ఎదురైన చిన్నచిన్న లోటుపాట్లను బేరిజువేసుకుని ఈ సంవత్సరం రెండు బ్రహ్మోత్సవాలకు పకడ్బందీగా ప్రణాళికలు రూపొందించామన్నారు. తిరుమల శ్రీవేంకటేశ్వరస్వామికి సెప్టెంబర్, అక్టోబర్‌లో జరగనున్న రెండు బ్రహ్మోత్సవాల్లో అటు ఆలయం భద్రత ఇటు తరలివచ్చే లక్షలాదిమంది భక్తులరక్షణకు అనుసరించాల్సిన వ్యూహంపై మంగళవారం పోలీసు అధికారులతో ఎస్‌పి పరమేశ్వరరెడ్డి సమీక్షించారు. తిరుమల పుణ్య క్షేత్రాన్ని పూర్తిగా భద్రతాపరమైన అష్టదిగ్బంధనం చేసి, పోలీసుల నియంత్రణలోనికి తీసుకుని అవసరమైన చోట్ల పోలీసు పికెట్లు ఏర్పాటుచేయాలన్నారు. క్రైమ్ పార్టీ సిబ్బందితో ప్రత్యేక బృందాలను ఏర్పాటుచేసి భక్తులతో కలిసిపోయి నేరాలు జరగకుండా నియంత్రణ చర్యలు తీసుకుంటామన్నారు. ఆలయ మాఢవీధుల్లో గ్యాలరీల్లో ప్రవేశం, నిష్క్రమణ వద్ద ఎలాంటి ఘటనలు జరగ కుండా ఎస్ఐ ఆపై స్థాయి అధికారులను నియమిస్తూ బందోబస్తు ఏర్పాటు చేస్తామన్నారు. తిరుమలలో ప్రస్తుతం అవసరమైన అన్నిచోట్ల సిసికెమెరాలు ఏర్పాటుచేసి సిసిటివిలను కమాండ్ కంట్రోల్ కేంద్రానికి అనుసంధానం చేశామన్నారు. ఎక్కడైనా, ఎప్పుడైనా నేరాలు జరిగిన వెంటనే గుర్తించే విధంగా తగిన చర్యలు తీసుకుని నేరాలు అరికట్టేందుకు కృషి చేయాలన్నారు. తిరుమల, తిరుపతి తోబాటు ఘాట్‌రోడ్లలో ట్రాఫిక్ నియంత్రణ, క్రమబద్ధీకరణ, భక్తులకు ట్రాఫిక్ సమస్య రాకుండా ముందు జాగ్రత్త చర్యలు పటిష్టంగా చేపట్టాలన్నారు. పోలీసు అధికారులు, సిబ్బంది వారికి కేటా యించిన పాయింట్‌వదలి ఎట్టిపరి స్థితుల్లో కూడా పక్కకు వెళ్ళకూడదన్నారు. మానవసేవామాధవసేవగా బావించి విధులు నిర్వహించాలని ఎస్‌పి దిశానిర్ధేశం చేశారు. ఈ సమావేశంలో అదనపు ఎస్‌పిలు మునిరామయ్య, కులశేఖర్, వెంకట రావు, విమలకుమారి, ఎస్‌బి డిఎస్‌పి గిరిధర్, తిరుమల సిఐ పి.జగన్మోహన్‌రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## యువతలో ధార్మిక భావాలు పెంపొందించండి

### టిటిడి ఛైర్మన్ భూమనతో విశాఖ శారదాపీఠాధిపతి

**తిరుమల,ఆగస్టు 22ప్రభాతవార్తప్రతినిధి:** యువతలో ధార్మిక భావాలు పెంపొందించేలా ధార్మిక కార్యక్రమాలను రూపొందించాలని విశాఖ శారదాపీఠాధిపతి స్వరూపానందస్వామి సూచించారు. భక్తులకు,వన్యప్రాణులకు రక్షణ జోన్‌గా తిరుమల నడకదారులను అభివృద్ధిచేయాలని సూచించారు. మంగళవారం ఉదయం రుషికేశ్‌లోని స్వరూపానందస్వామిని టిటిడి ఛైర్మన్ భూమన కరుణాకర్‌రెడ్డి దంపతులు గౌరవపూర్వకంగా కలిశారు. స్వామికి శ్రీవారి తీర్థప్రసాదాలు అందించారు. అనంతరం ఛైర్మన్ దంపతులు స్వామి ఆశీస్సులందుకున్నారు. టిటిడిలో వేదపారాయణదారుల ఖాళీలను భర్తీచేయాలని, ధార్మిక కార్యక్రమాలకు పెద్దపీటవేయాలని కోరారు. ఈ సందర్భంగా పీఠాధిపతి స్వరూపానందస్వామి టిటిడి ఛైర్మన్ దంపతులను శాలువతో సన్మానించారు.



## యానాంలో నర్సింగ్ విద్యార్థి ఆత్మహత్య

**ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా బ్యూరో, ఆగస్టు 22, ప్రభాతవార్త:** యానాం నియోజకవర్గం యానాంలోని యూకేవి నగర్‌కి చెందిన మీసాల మౌనిక తల్లి దండ్రులు పది సంవత్సరాల క్రితం చనిపోయారు. ఈమెకు ఓ అక్క, చెల్లి ఉన్నారు. మౌనిక కాకినాడజిల్లా తాళ్లరేవు మండలం చొల్లంగిలోని రాయల్ కాలేజీలో నర్సింగ్ చదువుతోంది. ఈమె అక్క, చెల్లికి వివాహాలై అత్తవారింట్లో ఉంటున్నారు. మౌనిక ప్రస్తుతం మేనమామ త్రిమూర్తులు సంరక్షణలో ఉంటోంది. రెండు సంవత్సరాలుగా కురసాంపేటకు చెందిన నిమ్మకాయల చిన్నాతో ప్రేమలో ఉంది. గంజాయికి బానిసైన చిన్నా రెండు నెలల క్రితం రూ.500 రూపాయలు అడిగితే తన సోదరుడు ఇవ్వలేదనో కోపంతో ఒంటికి నిప్పంటించుకున్నాడు. వెంటనే గమనించిన కుటుంబ సభ్యులు మంటలు ఆర్పి కాకినాడ ఆసుపత్రికి తీసుకెళ్లారు. అక్కడ చికిత్స పొందుతూ మృతిచెందాడు.



మౌనిక(ఫైల్)

**చిన్నాను తలుచుకుని కుమిలిపోతూ..** తాను ప్రేమించిన చిన్నా మరణించడంతో షాక్‌కు గురైన మౌనిక అప్పటినుంచి కాలేజీకి వెళ్లడం మానేసింది. నిత్యం చిన్నాను తలచుకుని కుంగిపోయింది. అతనికి సంబంధించిన వస్తువులు, దుస్తులు, ఫోటోలు తన గదిలోని గోడలకు అతికించి చూసుకుంటోంది. కనీసం గది దాటి బయటకు రావడం లేదు. అలానే మానసిక కుంగుబాటుతో సోమవారం ఇంట్లో ఫ్యాన్‌కు ఉరేసుకుంది. మేనమామ త్రిమూర్తులు ఇచ్చిన సమాచారంతో కేసు నమోదు చేసుకున్న పోలీసులు, యువతి మృతదేహానికి పోస్టుమార్టం నిర్వహించిన తర్వాత బంధువులకు అప్పగించారు. అనంతరం ఈ కేసుపై దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

## రాష్ట్రంలో రాక్షస పాలన సాగుతోంది

### టిడిపి పొలిట్ బ్యూరో సభ్యుడు సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డి

**వెంకటగిరి, ఆగస్టు 22, ప్రభాతవార్త:** వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం రాక్షస పాలన తలపిస్తోందని టీడీపీ పొలిట్ బ్యూరో సభ్యులు సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డి ఆరోపించారు. మంగళవారం వెంకటగిరిలోని మాజీ ఎమ్మెల్యే కురుగొండ్ల రామకృష్ణ నివాస గృహంలో తిరుపతి జిల్లాలోని టీడీపీ నాయకులతో కలిసి ఆయన విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ టీడీపీ నాయకులపై అక్రమ కేసులు పెట్టి ఇబ్బంది పెడుతున్నట్లు తెలిపారు. తనపై కూడా 8 కేసులు పెట్టారని, నేను బెయిల్ కూడా తెచ్చుకోలేదని, అరెస్టు చేసుకోమన్నారు. మాజీ ఎమ్మెల్యే కురుగొండ్ల రామకృష్ణ, 18 మంది నాయకులపై అత్యాయత్నం కేసు పెట్టడం దారుణమన్నారు. దిష్టి బొమ్మను దగ్ధం చేస్తే 307 సెక్షన్ ఎలా పెడతారని ప్రశ్నించారు. మాజీ సీఎం చంద్రబాబునాయుడు, టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్‌లపై కూడా అక్రమ కేసులు పెట్టారని విమర్శించారు. 2024లో వైసీపీ ప్రభుత్వం పతనం తప్పదన్నారు. అక్రమ కేసులు ఎత్తివేయకపోతే ఆందోళన ఉధృతం చేస్తామన్నారు. తిరుపతి పార్లమెంటు టీడీపీ అధ్యక్షులు నరసింహయాదవ్ శ్రీకాళహస్తి నియోజకవర్గ ఇన్‌చార్జ్ సుధీర్‌రెడ్డి, తిరుపతి నియోజకవర్గ ఇన్‌చార్జ్ సుగుణమ్మ, సీనియర్ టీడీపీ నాయకులు గంగా ప్రసాద్ మాట్లాడుతూ వెంటనే అక్రమ కేసులు ఎత్తివేయాలని కోరారు. సమావేశంలో టీడీపీ రాష్ట్ర కార్యదర్శి జి.నాగేశ్వరరావు,నాయకులు మస్తాన్‌యాదవ్, చంద్రమౌళిరెడ్డి, కోటేశ్వరంరెడ్డి, ఏలేశ్వరం రామచంద్రనాయుడు, చెంగారావు తదితరులు పాల్గొన్నారు.



## చెంగల్వరాయునికి కోటి దండాలు షణ్ముఖునికి షోడశాభిషేకాలు

### కిటకిట లాడిన సుబ్రమణ్యం స్వామి ఆలయాలు

**శ్రీకాళహస్తి,ఆగస్టు 22 ప్రభాతవార్త:** శ్రీకాళహస్తి పుణ్యక్షేత్రంలో అధ్యాత్మిక చింతన వెల్లి విరుస్తుంది. ధార్మిక దివ్యక్షేత్రంలో ప్రతి రోజూ ధార్మిక కార్యక్రమాలతో తుల తూగుతోంది. స్థానిక భక్తులే కాకుండా దూర ప్రాంతాల నుంచి వచ్చే భక్తులు కూడా ఆధ్యాత్మిక చింతతనలో తన్మయత్వం పొందుతున్నారు. మంగళవారం శ్రీకాళహస్తీశ్వరాలంలో వెలసిన చెంగల్వరాయస్వామి, తేరువీధిలో వెలసిన షణ్ముఖ స్వామి ఆలయాలు భక్తులతో కిట కిట లాడాయి. ఇసుకేస్తే రాలనంత రద్దీ చోటు చేసుకుంది, స్వామి వారికి షోడషాభిషేకాలు నిర్వహించారు. పట్టణానికి ఓ వైపు దుర్గంబా కొండ మరో వైపు సుబ్రమణ్యం స్వామి ఆలయం కుమారస్వామి తిప్పగా వెలసి భక్తుల కొంగుబంగారంగా విరాలజిల్లుతుంది. మంగళవారం పట్టణంలోని సుబ్రమణ్యం స్వామి ఆలయాలు భక్తులతో కిట కిట లాడుతున్నాయి. ఈ నేపథ్యంలో శ్రీకాళహస్తి పట్టణంలోని తేరువీధిలో వెలసిన షణ్ముఖ స్వామి ఆలయం అలాగే శ్రీకాళహస్తీశ్వ రాలయానికి అనుబంధంగా ఉన్న కుమారస్వామి కొండపై వెలసిన సుబ్రమణ్యం స్వామి ఆలయం, శ్రీకాళహస్తీశ్వరాలయంలో రంగుల గోపురం పక్కన వెలసిన స్వామి, ఆలయంలోని చెంగల్వరాయస్వామి ఆలయం లో విశేషాభిషేకాలు నిర్వహించారు. ము ఖ్యంగా తేరువీధిలో వెలసినే షణ్ముఖ స్వామి' ఆలయంలో స్వామికి షోడషాభిషేకాలు నిర్వ హించారు. వందలాది లీటర్ల పాలు, పెరుగు, తేనే, విభూది, గంధం, కుంకుమ,పసుపు,సకల సుగంధ ద్రవ్యాలతో పూజలు అభిషేకాలు నిర్వహించారు. చూపరులనుఆకట్టుకునేరీతిలో అర్చకులు ప్రసాద్, మురళిలుతీర్చి దిద్దుతున్నారు. **కుమారస్వామి ఆలయాలకు పొటెత్తున్న భక్తులు:** శ్రీకాళహస్తి పట్టణంలోనూ, ఆల యంలో పలు సుబ్రమణ్యం స్వామి ఆలయాలున్నాయి. అయితే తేరువీధిలో ఆలయప్రధానార్చకులు స్వర్గీయ బాబు గురుకుల్స్‌కు చెందిన ఆలయం షణ్ముఖ స్వామి ఆలయం. ఇక్కడ సుబ్రమణ్యం స్వామి ఆరుముఖాలతో వెలసి దర్శనమిస్తున్నారు. ఈ ఆలయం పట్టణ నడిబొడ్డులో ఉండటంతో ఇక్కడకు పట్టణ నలు మూలల నుంచి భక్తులు తండోపతండాలుగా కదలి వస్తున్నారు. భక్తులు ప్రతి ఒక్కరు పాలను, పెరుగును అందిస్తున్నారు. వాటితో అభిషేకాలు నిర్వహి స్తున్నారు. ఇక ఇక్కడ స్వాములు నిర్వహిస్తున్న అలంకారాలు ఇట్టే ఆకట్టుకుంటు న్నాయి. ఇక భక్తులు వచ్చిన వారికి దాన ధర్మాలు చేస్తున్నారు. ఇక్కడ వెలసిన వినాయకుడు మహిమాన్వితుడని



చెబుతారు. ఉదయం సూర్యోదయం నుంచి రాత్రి 9గంటలవరకు ఈ ఆలయంలో విశేష పూజలు, అలంకారాలు నిర్వహిస్తున్నారు. కాగా ఆల యంలోని రంగుల గోపురం పక్కనే వల్లిదేవసేన సమేత సుబ్రమణ్యం వెలసి భక్తుల కొంగుబంగారంగా వరాలిస్తున్నారు. ముఖ్యంగా ఇక్కడి ఆలయాల్లో కణితలువచ్చిన వారు స్వామికి బెల్లంముద్దలను నైవేద్యంగా పెట్టి పట్టణ నడిబొడ్డు లోని నారద పుష్కరణిలో వేస్తున్నారు. వారికి నయం అవుతుందనే నమ్మకం ఉంది.

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం
రహదారులు మరియు భవనముల శాఖ
ఇ-ప్రొక్యూర్‌మెంట్ టెండరు ప్రకటన
సుమారు రూ.45.00 లక్షల విలువ గల 2 పనులకు నిట్ నెం. EE/R&B/GNT/39&40/2023-24, తేది: 16.08.2023 ద్వారా టెండర్లు ఆహ్వానించబడుచున్నవి. వివరములకు ఇ-మార్కెట్ ప్లేస్ www.tender.apeprocurement.gov.in నందు చూడగలరు. టెండర్లు దాఖలు చేయుటకు చివరి తేది: 04.09.2023, మ.3.30గం.వరకు.
సం/-. కార్యనిర్వాహక ఇంజనీరు, (ర.భ) డివిజను, గుంటూరు.
DIPR.No. 10645/CL/Advt/1/1/2022-23 తేది: 22.08.2023

వార్త


వినడం నేర్చుకుంటే అవివేకుల మాటలలో కూడా అనేక యదార్థాలు లభిస్తాయి.

-కొల్లిపర పాండురంగారావు

# వ్యాపారంగా మారుతున్న భిక్షాటన

ఆశ అత్యాశగా మారి దురాశగా రూపాంతరం చెందితే పరిస్థితులు దారుణంగా ఉంటాయి. అడ్డదారులకు అదుపు ఆజ్ఞా ఉండదు. భిక్షాటన కూడా అలా రూపాంతరం చెందుతుందేమోననిపిస్తున్నది. హైదరాబాద్ నగరాన్ని అడ్డాగా మార్చుకొని భిక్షాటనే సంపాదన మార్గంగా మలుచుకున్న అంతర్‌రాష్ట్ర ముఠాను నగర పోలీసులు మొన్న శనివారం పట్టుకున్నారు. పిల్లలు, దివ్యాంగులనుయాచన వృత్తిలోకి దింపుకున్న ముఠాను అదుపులోకి తీసుకొని దర్యాప్తు చేస్తే విస్తుపోయే విషయాలు వెలుగులోకి వచ్చాయి. కర్ణాటకలోని గుల్బార్గా ప్రాంతం నుంచి వచ్చి ఇరవై మూడు మందితో భిక్షాటన చేయిస్తున్న ముఠా నాయకుడు ఒకరిని అరెస్టు చేసినట్లు దక్షిణ మండల పోలీసులు వెల్లడించారు. అప్పటి నుంచి జరుగుతున్న దాడుల్లో పదుల సంఖ్యలో ఇలాంటి ముఠాలు పట్టుబడుతున్నాయి. వివిధ ప్రాంతాల్లో జరిపిన దాడుల్లో పట్టుబడిన ముప్ఫైమంది యాచకులను పునరావాస కేంద్రాలకు పంపించారు. వాస్తవంగా తెలుగు రాష్ట్రాల్లో భిక్షాటనే వృత్తిగా జీవించే వారి సంఖ్య పెరుగుతున్నా చర్యలు అంతంత మాత్రంగానే ఉన్నాయి. చట్టాలు చేస్తున్నారు, వాటి అమలు విషయంలో మాత్రం పట్టించుకోవడం లేదు. ఒకరకంగా చెప్పాలంటే భిక్షాటనకు మించిన లాభసాటిగా ఉండే వృత్తి, వ్యాపారం మరొకటి లేదనే చెప్పొచ్చు. ఎందుకంటే పెట్టుబడి ఉండదు. నష్టాలువచ్చే అవకాశం లేదు. సర్వకాల సర్వఅవస్థలయందు ఈవృత్తి ఆగేపరిస్థితి రాదు. ఎలాంటి పరిస్థితుల్లోనైనా దీనికి ఢోకా ఉండదు. అందుకే ఈ వృత్తిలోనికి దిగినవారు ఎవరైనా వదిలి రావడానికి ఏమాత్రం అంగీకరించరు. వదిలిపెట్టరు. కాకపోతే ఆరంభించేటప్పుడు కొంత ఇబ్బందిగా ఉంటుంది. ముఖ్యంగా ఆత్మాభిమానం, ఆత్మగౌరవం వంటి పదాలకు చోటివ్వకుండా వాటిని త్యాగం చేయగలిగితే, పట్టించుకోకపోతే ఇంతకు మించిన లాభసాటి వృత్తి మరొకటి లేదనేది నిర్వివాదం. విధివంచనకు గురై అంగవికలురై మరే పని చేయలేక, పొట్టగడవక, నా అనేవారు లేక, మరో గత్యంతరం లేక భిక్షాటనవైపు మొగ్గు చూపుతున్నవారి పరిస్థితి అర్థం చేసుకోవచ్చు. సానుభూతి ప్రకటించవచ్చు. వారికి అంతో ఇంతో సహాయం చేయవచ్చు. అలాంటి వారికి చేయూతనివ్వాల్సిందే. అందులో మరో అభిప్రాయానికి తావులేదు. సాటి మానవుడిగా చేతనైనంత సహాయం చేయడం మన విధి, ధర్మం. కానీ దానిని ఆసరాగా చేసుకొని కాళ్లు, చేతులు అన్నీ సక్రమంగా ఉండి పనిచేసే శక్తి ఉన్నా భిక్షాటన చేపట్టడం ఎంతవరకు సమంజసం? చివరకు దీన్ని వ్యాపారంగా మార్చివేశారు. చిన్న పిల్లలను, వృద్ధులను సమీకరించి ఈ వృత్తిలోకి దించి వారితో వ్యాపారం చేస్తున్నారంటే పరిస్థితి ఎంతవరకు వెళ్లిందో ఊహించుకోవచ్చు. వీటి వెనుక కొన్ని ముఠాలు పనిచేస్తున్నాయి. తీవ్ర కరవుతో అన్నానికి జరక్క అల్లాడుతున్న రాష్ట్రాల్లోని దుర్భిక్షప్రాంతాలకు ఈముఠాలు వెళ్లి అక్కడి నుంచి పదేళ్లలోపు పిల్లలను తీసుకు వస్తున్నారు. వారి తల్లిదండ్రులకు అంతో ఇంతో ముట్టచెప్పే కాంట్రాక్టుగా ఈ వృత్తిలోకి దింపుతున్నారు. వారికిచింపిరి బట్టలు తొడిగి ఉదయాన్నే వివిధకూడళ్ల వద్ద దించితిరిగి సాయంత్రం బస్సుకు తీసుకువస్తున్నారు. తాజాగా పోలీసుదాడుల్లో మరికొన్ని విస్తుపోయే విషయాలు బయట పడ్డాయి, పడుతున్నాయి. ఇతర రాష్ట్రాల నుండి పెద్ద ఎత్తున యాచకులు తెలుగు రాష్ట్రాలకు చేరుకుంటున్నారు. పొరుగునున్న రాష్ట్రాల్లో భిక్షాటన అంతగా లాభదాయకంగా లేదని, ముఖ్యంగా ఇక్కడి ప్రజలు ఔదార్యం, దానగుణం ఎన్నదగినవని ఆ యాచకులే పోలీసుల దర్యాప్తుల్లో ఎన్నోసార్లు వెల్లడించారు. దీనికితోడు కర్ణాటక, మహారాష్ట్ర తదితర రాష్ట్రాల్లో భిక్షాటన నిరోధక చట్టం అమలు చేస్తున్నారు. మన రాష్ట్రంలో కూడా చట్టం లేదని కాదు. హైదరాబాద్‌ను యాచకరహిత నగరంగాతీర్చిదిద్దేందుకు ఎన్నోసార్లు ప్రయత్నాలు జరిగాయి. 1970 నుంచి ఆ కోణంలో ప్రభుత్వం ఆలోచించి అనేక తర్జనభర్జనల అనంతరం 1977లో భిక్షాటన నిరోధక చట్టాన్ని రూపొందించారు. కానీ దాన్ని అమలు చేసేందుకు పటిష్టమైన చర్యలు తీసుకున్న దాఖలాలు లేవు. రాష్ట్ర హైకోర్టుకూడా ఎన్నోసార్లు ప్రభుత్వాన్ని హెచ్చరించింది. భిక్షాటన వృత్తిని నియంత్రించేందుకు సూచనలు, సలహాలు ఇవ్వాల్సిందిగా ప్రభుత్వం బహిరంగ విజ్ఞప్తి చేసింది. రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి నేతృత్వంలో రాష్ట్రస్థాయి ఒక కమిటీని ఏర్పాటు చేసి ప్రతి ఆరుమాసాలకు ఒకసారి ఈ చట్టం అమలు తీరును సమీక్షించాలని నిర్ణయించారు. ఆ కమిటీలో హోంశాఖ, సాంఘిక సంక్షేమశాఖ, పంచాయతీ రాజ్, వైద్యఆరోగ్య శాఖను, ప్రిన్సిపల్ సెక్రెటరీలు, ఆర్థిక శాఖ కార్యదర్శి తదితరులు సభ్యులుగా ఉంటారు. అలాగే ప్రతి జిల్లాల్లోనూ జిల్లా కలెక్టర్ ఛైర్మన్‌గా జిల్లాస్థాయి సలహా సంఘాన్ని ఆర్డీఓ ఛైర్మన్‌గా, రెవెన్యూ డివిజన్ స్థాయిలో స్థానిక అడ్వయిజరీ కమిటీల్లో వివిధ శాఖల అధికారులతో పాటు పోలీసు అధికారులను కూడా భాగస్వామ్యం చేశారు. అయినా అవన్నీ కాగితాలకే పరిమితమైపోయాయి. చిన్న పిల్లలతో ఈవ్యాపారం చేయిస్తున్నవారు మరింత లాభదాయకంగా మార్చుకునేందుకు ఆ పిల్లలను బలవంతంగా అంగవికలురుగా మారుస్తున్నారనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. మరోవైపు నేరాలు పెరిగే అవకాశాలున్నాయి. అవసరం అనుకుంటే చట్టాన్ని మరింత పటిష్టం చేసి అమలు చేసేందుకు శ్రీకారం చుట్టాలి. అలాగే మరో దారి లేక యాచకులైనవారి సంక్షేమాన్ని పాలకులు పట్టించుకోవాల్సిన అవసరం ఉంది.

యాచన వల్ల మానవుడు అల్పుడౌతాడు. బలి చక్రవర్తిని యాచించడానికి విష్ణుమూర్తి వామనుడు కావలసి వచ్చింది.



రామకృష్ణ పరమహంస

పరుల దయ కోరడం అంటే తన స్వాతంత్ర్యాన్ని అమ్ముకోవడమే అవుతుంది.



మహాత్మాగాంధీ

## ప్రజావాక్కు

### మహిళలకు ప్రాధాన్యమివ్వండి

కోయిల ముందే కూసినట్లుగా కెసిఆర్ గారు వచ్చే ఎన్నికల్లో పోటీ చేసే బిఆర్ఎస్ అభ్యర్థులను ప్రకటించారు. చాలా వరకు ప్రస్తుతం వున్న వారికే కేటాయించారు. కానీ మహిళల సంఖ్య చూస్తే అత్యంత తక్కువ. గత రెండు ఎన్నికలలో కూడా మహిళల సంఖ్య చాలాతక్కువ. గతంలో ఎం.ఎల్‌సి కవిత చట్టసభల లో మహిళలకు 30 శాతం రిజర్వేషన్స్ కల్పించాలని ఢిల్లీలో ధర్నాచేసి చాలామంది అనుకూల మహిళానాయకులను రప్పించుకున్నారు. ఎంతో కొంత చైతన్యం తీసుకువచ్చారు. చాలా సంతోషం. కానీ ఆ స్ఫూర్తి ఢిల్లీలోనే వదిలినట్లు తెలుస్తుంది. నిన్న ప్రకటించిన బిఆర్ఎస్ జాబితాలో ఎంత మంది మహిళలకు చోటుదక్కింది? 30శాతంఉందా? సగానికి పైగా నియోజకవర్గాల్లో మహిళా ఓటర్లు ఎక్కువగా ఉన్నప్పుడు కేవలం పదిలోపే అవకాశమా? ఎంత అన్యాయం? పార్టీలోని మహిళలు ఎందుకు మౌనంగా ఉన్నారు?తమ అధిష్టానం ఎక్కువ మంది మహిళల కోసం ఎందుకు పోరాడ లేదు? కొంత మంది చేసేమహిళల కోసంపోరాటం కేవలం ప్రచారానికేనా?చిత్తశుద్ధి లేదా?చట్టసభలలోమహిళలకు ఎప్పుడుప్రాధాన్యం వస్తుంది.

-డాక్టర్ జయప్రకాశ్‌రెడ్డి, నల్గొండ జిల్లా

### అధికారులను నియమించాలి

చాలా మండలాలకు రెగ్యులర్ మండల విద్యాధికారులు లేరు. చాలా చోట్ల సీనియర్ గజిటెడ్ ప్రధానోపాధ్యాయులు ఇన్‌చార్జ్ విద్య అధికారులుగా కొనసాగుతున్నారు. ఇన్‌ఛార్జ్ వల్ల రెండు పడవలపై ప్రయాణం అన్న విధంగా పరిస్థితి మారింది. ఒక వైపు పాఠశాలనిర్వహణ,మరోవైపు మండలంలోని పాఠశాలల సందర్శన,మధ్యాహ్నభోజన పథకం పరిశీలన,నివేదికలు సకాలంలో ఉన్నత అధికారులకు పంపడం, ప్రైవేట్ పాఠశాలల తనిఖీ ఇవన్నీ కత్తిపై సాములా మారాయి. కొన్ని చోట్ల రెండు, మూడు మండలాలకు ఒక్కరే యంఇఓగా కొనసాగుతున్నారు. ఈ పరిస్థితిలో మార్పు రావాలి. ప్రతి మండలానికి ఒకే యంఇఓను నియమించేలా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలి.

-షేక్ అస్లాం షరీఫ్, శాంతినగర్

### కులాంతర వివాహాలను ప్రోత్సహించాలి

నేటి కాలంలో యువత ఎక్కువగా కులాంతర వివాహాలు చేసుకునేందుకు ఆసక్తి చూపుతున్నారు.లింగ నిష్పత్తికారణం అబ్బాయిలసంఖ్య కంటే అమ్మాయిల సంఖ్య తక్కువగా ఉండటం వలన కులాంతర వివాహాలపై చూపుపడింది.ప్రేమ వివాహాలు కూడా కులనిర్మూలనకు దోహదపడుతుంది. కులాంతర వివాహాలను ప్రోత్సహించాలి.

-ఆర్. శశికుమార్, నల్గొండజిల్లా

### నిప్పుతో చెలగాటం

భారతదేశ సరిహద్దుల్లో చైనా,పాకిస్థాన్, తదితర దేశ ఉగ్రవాదులు, సైనికులు, పదేపదే మన భూభాగంలోకి చొచ్చుకు రావడం కవ్వింపు చర్యలు చేపట్టడం క్షమించరానిది. డ్రోన్ల ద్వారా అప్పుడప్పుడు కలకలం సృష్టించి, ప్రాణనష్టం, ఆస్తినష్టం చేయడం పరిపాటి. శాంతికి మారు పేరయిన మన సహనాన్ని పరీక్షించడం జవాన్‌లపై, భూభాగంపై కానీ కయ్యానికి కాలు దువ్వుతుండడంఎంతమాత్రం సహించేది లేదని ప్రధానమంత్రి, రక్షణ మంత్రి ఘాటుగా స్పందించారు. ఇక నుంచయినా నిప్పుతో చెలగాటం ఎంత చేటో గ్రహించగలరు.

-ఆర్.వెంకటేష్ చరణ్, బెంగళూరు

### ఆధ్యాత్మిక విలువ ఆధారిత విద్య

ఒక వ్యక్తి జీవితంలో విద్యార్థి దశ అతి ముఖ్యమైనది. అతని భవిష్యత్తును నిర్దేశం చేస్తూ అతని వ్యక్తిత్వాన్ని అభివృద్ధి చేసి రూపుదిద్దేది ఈ దశే. ఆధ్యాత్మిక ఆదర్శమే ఎల్లప్పుడూ భారత్ స్వభావం, ఆకాంక్ష. ఆత్మశక్తితో జీవితాన్ని జయించడం మన ఆదర్శం.దైవ అభివృద్ధికి జరిగే ప్రయత్నంగా ప్రపంచాన్ని అంగీకరించాలి. ఇంతవరకు సాధించని అభివృద్ధికై జరిగే ప్రయత్నంగా ఆధ్యాత్మిక విద్యాకృషిని అంగీకరించాలి. సత్యం, వెలుగు, ధర్మ, ఆత్మశక్తితో మన విద్యావిధానం పోత పోయాలి. ఆధునిక పోకడలను ఆకలింపు చేసుకుంటూనే మానవతా విలువలు పెంపొందించే పాఠ్యప్రణాళికలను సిద్ధం చేయాలి. ఆత్మనిర్భర్ భారత్‌శక్తితో యువత ముందుకుసాగాలి. ఈ విషయాన్ని సదా మననం చేసుకోవాలి. ఈ గొప్ప పరివర్తన దిశగా పనిచేయడం భారత్‌కే సాధ్యం. వ్యక్తికొరకు అతని వికాసం కోసం అంతర ఆధ్యాత్మిక జీవనాన్ని భారత్ ఆవిష్కరణ చేసింది. కనుక ఇప్పుడు జాతికి సమగ్ర సాముదాయక విద్యారూపాన్ని ఆవిష్కరించడం, మానవాళికి నూతన ఆధ్యాత్మిక, శాస్త్రీయ విద్యతోపాటు సామాజిక న్యాయాన్ని అందించాలి.

-డా. ముట్నూరు ఉపేంద్రశర్మ, శ్రీకాకుళంజిల్లా

### వృద్ధులను కాపాడండి

కంటికి రెప్పలా కాపాడాల్సిన జననీ జనకులను వృద్ధాశ్రమాల పాలు చేస్తున్నారు కొంత మంది సుపుత్రులు. తమ కష్టార్జితంతో రెక్కలు ముక్కలు చేసుకొని తమ పిల్లలకు బంగారు భవిష్యత్తునుఅందించిన తల్లిదండ్రుల పట్ల అత్యంత బాధ్యతారాహిత్యంగా కర్కశంగా వ్యవహరిస్తున్నారు. నేటి తరం యువత కళ్లు తెరచి జరుగుతున్న దారుణాలను చూసిచూడనట్లుగా వ్యవహరించకుండా వారి కష్టసుఖాలలో పాలుపంచుకుంటూ వారికి ఉన్నంతలో ఎలాంటి లోటు లేకుండా చూడాల్సిన కనీస ధర్మం బాధ్యత యువత భుజస్కంధాలపై ఉంది.

- బి.మధుపాళి, నంద్యాలజిల్లా

**ఎడిట్ పేజీకి..** ఆర్థిక, సాంఘిక, రాజకీయ పరిణామాలకు సంబంధించిన విశ్లేషణాత్మక వ్యాసాలు పంపగోరేవారు ఈ కింది ఈ మెయిల్ చిరునామాకు పంపగలరు. e-mail : editpage@vaartha.com

# బిజెపి ముందు ప్రాంతీయ పార్టీలు నిలబడగలవా?

**నేడు దేశంలో నెలకొన్న రాజకీయ పార్టీల పనితీరు బిజెపిని ఎదుర్కోవాలంటే తప్పక కాంగ్రెస్ సహకారం కావాలనే విషయం అర్థం చేసుకొన్నా రు. కానీ ఎన్నికల ముందు కాంగ్రెస్‌తో పొత్తు పెట్టుకోకుండా ఎన్నికల అనంతరం పొత్తులకు ఎదురు చూస్తున్నాయి. అందువల ననే దేశ రాజకీయాలలో బలంగా బిజెపిని ఎదుర్కొనేందుకు ప్రతి పక్షాలకు సత్తా సరిపోవడంలేదు. ఈ అంశం అన్నిపార్టీలు గ్రహించినా జాతీయ స్థాయిలో ఐక్యత కనపరచటం లేదు.**

డాక్టర్ కె.ఆసయ్య, ఐఐఎస్

భారత రాజకీయాలలో బిజెపి పార్టీ ఏకసామ్య ధోరణులకు ప్రాంతీయ పార్టీలు, కాంగ్రెస్ పార్టీ నిలబడగలవా? అనేది మిలియన్ డాలర్ల ప్రశ్న. బిజెపి తన లోపాలతో ప్రాంతీయ పార్టీలకు, కాంగ్రెస్‌కు మార్గాన్ని సులభం చేస్తుంది. తప్పు మీద తప్పు చేసుకొంటూ తన ఓటమిని కొనితెచ్చుకొంటుంది. నరేంద్రమోడ, అదానీ అనుబంధం నేటిది కాదు. ఆయన గుజరాత్ ముఖ్యమంత్రిగా ఉన్నప్పటి నుండి ఇదే తరహాలో అదానికే రాష్ట్ర కాంట్రాక్టులన్నీ కట్టబెట్టడం. అదానిని చైనా కంపెనీలకు పరిచయం చేసి గుజరాత్-చైనాల మధ్య జరిగిన వాణిజ్య వ్యాపార ఒప్పందాలు అన్నీ ముఖ్యమంత్రి వ్యాపారవేత్త అదానికే కట్టబెట్టడం జరిగింది. ఆ రీతిలోనే 2014లో మోడీ ప్రధాన మంత్రి అయినాక మొత్తం దేశంలోని కాంట్రాక్టులన్నీ ఆయిల్ ఎగుమతులు, ఆయిల్ ఉత్పత్తులు, ఓడరేవులు, విద్యుత్ ప్రాజెక్టులు, ఉక్కు దిగుమతులు, బొగ్గు దిగుమతులు అన్నీ అదానికే కట్టబెట్టి తన పార్టీ కావలసిన నిధులలో రూ.35,000 కోట్లు సమకూర్చినట్లు ఫండింగ్ లెక్కలు తెలుపుతున్నాయి. ఇక దేశంలో బిజెపిని ఎదుర్కొనగల సత్తా ఉన్న పార్టీ మరొకటి లేదంటే అతిశయోక్తి కాదు. కాంగ్రెస్ పార్టీ జాతీయ స్థాయిలో బిజెపిని ఢీకొట్టగల సత్తా ఉన్నా బిజెపి 2018లో యిచ్చిన స్లోగన్ 'ముక్త్ కాంగ్రెస్' ద్వారా కాంగ్రెస్‌ను బిజెపిని ఎదుర్కొనే శక్తి లేకుండా చేస్తుంది. ఎన్నికలలోగానీ, పొత్తులలో గానీ కాంగ్రెస్‌ను ఎదగకుండా అవకాశాలన్నింటినీ లాగేసుకుంటుంది. కాంగ్రెస్ సరైన సమయంలో గట్టిగా తన అవకాశాలను అందిపుచ్చుకోవటంలో వెనుకబడిపోవడంతో ఆయా రాష్ట్రాలలో అధికారాన్ని చేజార్చుకొంటుంది. అదే బిజెపి తన అధికారంతో వీలులేకపోయినా ప్రాంతీయ పార్టీలలో దూరిపోయి నేనే ఆ రాష్ట్రంలో అధికారంలో ఉన్నామని చాటుకొంటుంది. ఈ నేపథ్యంలో కాంగ్రెస్ పార్టీ ఎన్నో అవకాశాలను కోల్పోయింది, కోల్పోతుంది. ఉదా: ఈశాన్య రాష్ట్రాలలో నాగాలండ్, మేఘాలయ, త్రిపుర తదితర రాష్ట్రాలలో కాంగ్రెస్ స్థితిని నిలబెట్టలేకపోవడంతో బిజెపి ఆయా రాష్ట్రాలలో దూరిపోతూ అందుకు కారణం కాంగ్రెస్ పాత తరం నాయకుల అలసత్వం, చేతగానితనం, సమయస్ఫూర్తితో సరైన సమయంలో స్పందించకపోవడం. కాంగ్రెస్ నూతన తరం నాయకత్వాన్ని స్వాగతించి అధికారాన్ని కట్టబెట్టటంలో వెనుకాడడంగా చెప్పవచ్చు. కాంగ్రెస్ అధినాయకత్వం నమ్ముకున్న నాయకులు చురుకుదనంతో వ్యవహరించకపోవడంతో చేతికి వచ్చిన అవకాశాలను కూడా నిలుపుకోలేకపోవడం. కాంగ్రెస్ గాంధీ, నెహ్రూల వారసులు ప్రత్యక్షంగా రాజకీయ రంగంలోకి దిగి పరిస్థితులను చక్కదిద్దుకోలేని నిస్సహాయత, అజ్ఞానం అని చెప్పక తప్పదు. ఇంకా కాంగ్రెస్ నాయకత్వం దేశంలో అధికారంలో ఉన్నామని భ్రమ నుండి బయట పడకపోవడమే ఇందుకు కారణం. కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు, సోనియా గాంధీ చుట్టూ వున్న నాయకులు తెలివిగా, సమయస్ఫూర్తితో బిజెపిని జాతీయ స్థాయిలో ఎదుర్కొనకపోవడం. గతంలో కాంగ్రెస్ అంటే పరిస్థితులు వాటంతటవే సర్దుకొనేవి. నేడు అలా జరగదు. ఎందుకంటే కాంగ్రెస్ పార్టీ కేంద్ర నాయకత్వం నిధులు రాష్ట్రాలకు అందించటం లేదు. దాంతో రాష్ట్రాలలో బిజెపినిగానీ, ప్రాంతీయ పార్టీలనుగానీ ఎదుర్కోవటంలో కాంగ్రెస్ సత్తా చూపటం లేదు. అందుకే కాంగ్రెస్ తన బలాన్ని పెంచుకోవటానికి ప్రాంతీయ పార్టీలతో పొత్తులు పెట్టుకొని ముందుకుపోవాల్సిన స్థితి ఏర్పడింది. ప్రాంతీయ పార్టీలు కాంగ్రెస్‌ను జాతీయ పార్టీగా చూస్తూ పొత్తుకు వెనుకాడుతున్నాయి. అంతేగాక కాంగ్రెస్ కేంద్రంలో అధికారంలో ఉంటే ప్రాంతీయ పార్టీల మనుగడ చిక్కుల్లో పడుతుందని భావించి ఆచితూచి కాంగ్రెస్ పొత్తుకు ముందుకు వస్తున్నాయి. నేడు దేశంలో నెలకొన్న రాజకీయ పార్టీల పనితీరు బిజెపిని ఎదుర్కోవాలంటే తప్పక కాంగ్రెస్ సహకారం కావాలనే విషయం అర్థం చేసుకొన్నారు. కానీ ఎన్నికల ముందు కాంగ్రెస్‌తో పొత్తు పెట్టుకోకుండా ఎన్నికల అనంతరం పొత్తులకు ఎదురు చూస్తున్నాయి. అందువలననే దేశ రాజకీయాలలో బలంగా బిజెపిని ఎదుర్కొనేందుకు ప్రతి పక్షాలకు సత్తా సరిపోవడంలేదు. ఈ అంశం అన్నిపార్టీలు గ్రహించినా జాతీయ స్థాయిలో ఐక్యత కనపరచటం లేదు. ఇటీవల జరిగిన కాంగ్రెస్ పార్టీ ఎం.పి, యువనేత రాహుల్ గాంధీని పరువునష్టం కేసులో ఇరికించి కోర్టు ద్వారా ఎం.పి.గా తొలగించడం, 2 సంవత్సరాలు జైలు శిక్ష విధించడం, ఢిల్లీలో రాహుల్‌గాంధీ నివాసాన్ని ఖాళీ చేయించడం ద్వారా బిజెపియే కాంగ్రెస్ పార్టీ పుంజుకోవడానికి అవకాశాలను కల్పించినట్లయింది. బిజెపి అక్రమ చర్యను ఎండగడుతూ వచ్చిన విమర్శలను ప్రధాని మోడీ ఎదుర్కోలేక రాహుల్ గాంధీని లోక్‌సభ సభ్యత్వం నుండి బహిష్కరణకు అతివేగంగా గురిచేశారు. కాంగ్రెస్ పార్టీ ఎం.పి.రాహుల్ గాంధీ లాంటి బర్తరఫ్ ఏ పార్టీ కైనా జరగవచ్చు. ఇది అప్రజాస్వామికం, నియంతృత్వం చర్య అని దేశంలోని ప్రాంతీయ పార్టీలు 15 కలిసి కాంగ్రెస్‌తో కలిసి బిజెపిని ఎదుర్కొనేందుకు కలిసికట్టుగా పని చేయడానికి ముందు కువచ్చాయి. అదే సత్తా 2024 సాధారణ ఎన్నికలలో ఐక్యత చూపించినట్లయితే కేంద్రంలో అధికారాన్ని దక్కించుకోవటం చాలా సులువవుతుంది. బిజెపి నియంతృత్వ ధోరణిని, అప్రజాస్వామికంగా కేంద్ర స్వయంప్రతిపత్తిగల సంస్థలో ఈ.డి, సి.బి.ఐ.లను బిజెపిని తనను వ్యతిరేకించిన వారిపై దాడులు జరిపించి, భయపెట్టి నోరుమూయించడం/బిజెపిలో చేరేటట్లు ప్రేరేపించడం వంటివి చేయడం అసంబద్ధం, అన్యాయం. ప్రాంతీయ పార్టీల మీద, కాంగ్రెస్ మీద అక్కసు కురిపిస్తూ ప్రతిపక్షం ఎదగకుండా చేయడం సబబు కాదు. మైనారిటీలో ఉంటే బిజెపి ఎలాంటి చర్యలకైనా పాల్పడవచ్చు. బిజెపిబలమైన జాతీయ పార్టీగా ఎదిగాక కూడా దుశ్చర్యలకు పాల్పడరాదు. ఏదిఏమైనా బిజెపియే ప్రతిపక్ష పార్టీలకు అవకాశాలు కల్పిస్తుంది. అందులో పెద్ద నోట్లరద్దు, రాఫెల్ అక్రమాలు, జమ్ముకాశ్మీరు విభజన ప్రకరణం రద్దు చేయడం, ప్రభుత్వ సంస్థలను, ఆస్తులను ప్రయివేటు వారికి అమ్మకం, ప్రభుత్వ సొమ్మును దోచిపెట్టడం, గుజరాత్ వ్యాపారుల అప్పుల రద్దు, బిజెపి ఎగ్జిస్టెన్స్ కోసం పాకులాడడం, ప్రాంతీయ పార్టీల డొమైన్‌లో చొరబడడం వంటి చర్యలు బిజెపియే ప్రతిపక్ష పార్టీలకు బలాన్ని అందిస్తుంది. అదానికి ఆస్ట్రేలియా, శ్రీలంకలో బొగ్గు విద్యుత్ కాంట్రాక్టులు లభ్యమయ్యేలా చేయడం. ప్రతిపక్ష పార్టీల మీద ఇ.డి, సిబిఐ కేసులు, కక్షపూరితంగా బనాయించి అరెస్టులు చేయడం, ఇది గత పదిసంవత్సరాల బిజెపి.బెదిరించి, అదిరించి నాయకులను తమ బిజెపిలో చేర్చుకొంటుంది. ఈ స్థితి నుండి బయట పడాలంటే ప్రతిపక్షాలు బిజెపికి లొంగిపోవాలి. అలా అనిపొరులు తటాయిస్తున్నారు. కనుక జాతీయ పార్టీల కలయికతో బిజెపిని అధిగమించాలని చర్చలు, ప్రొటెస్టు సమావేశాలు నిర్వహించి బిజెపికి దీటుగా నిలబడి ప్రజాస్వామ్యం ఇండియాలో పునరుద్ధరించాలనే గట్టి ప్రయత్నంలో ఉన్నాయి. ●

# జనారణ్యంలోకి వన్యమృగాల వలస!

ఐ.పి.రావు

ఇటీవల కాలంలో మన తెలుగు ఉభయ రాష్ట్రాల్లో దినపత్రికల్లో, దూరదర్శన్ అనేక ఛానెల్స్‌ల్లో జనావాసాలపై జంతువులు దాడి చేస్తున్న సంఘటనలు నిరంతరం నిర్విరామంగా ప్రసారం చేయడం జరుగుతుంది. గత వారంలో తిరుపతి కాలినడక మార్గంలో చిరుతదాడిలో చిన్నారి మరణించడంతో యావత్ ప్రజలు దుఃఖంలో మునిగిపోయారు. దీంతో ఈ వన్యమృగాలు సంచారం పట్ల ప్రభుత్వం, ప్రజలు దృష్టి పెట్టారు. గత శతాబ్ద కాలంగా దాదాపు ఉభయ తెలుగు రాష్ట్రాల్లో చాలా నివాస గృహాలు, పొలాలపై వానరాలు, ఏనుగులు దాడులుచేస్తూ ఇటు మనుషులు, అటు వంటచేలు దెబ్బతింటున్న మాట వాస్తవం. ఇక వీధికుక్కలు దాడులు చెప్పనవసరం లేదు. ఉష్ణోగ్రతలు పెరుగుతున్న కొద్దీ పాముకాటు కూడా ఎక్కువగా నమోదు అవుతూ ప్రాణాలు కోల్పోతున్న వారి సంఖ్య కూడా పెరుగుతోంది. దీనికితోడు ప్రస్తుతం అడవుల్లో సంచరించే పులులు, సింహాలు, చిరుతల ఎలుగుబంటి వంటి క్రూరమృగాలు వాటి నివాస స్థావరాలు అయిన అడవులను వదిలి జనావాసాలపైకి రావడం చర్చనీయాంశం అయింది. ముఖ్యంగా దట్టమైన అడవులు కొండలు గుట్టలు మధ్య నివసించే ఈ మృగాలు ఈ రోజు గ్రామాల్లోకి, పట్టణాల్లో నగరాల్లో ఎక్కువగా రాత్రి పూట సంచరిస్తూ అనేక మందిని గాయపరుస్తూ, కొంత మంది మృతికి కారణం అవడానికి కారణం ఏమిటి? సూక్ష్మంగా పరిశీలిస్తే అభివృద్ధి పేరుతో అడవులను ధ్వంసం చేయడమే అని తెలుస్తోంది. అడవుల్లో రోడ్ల నిర్మాణాలు చేపట్టారు. మంచిదే కానీ ఇదే సాకుతో మొత్తం అడవులను నరికి మైదానాలుగా మార్చడం సబబా? పర్యావరణం జీవవైవిధ్యం దెబ్బతింటుంది అని గ్రహించాలి. దంతో ప్రయాణికుల రద్దీ పెరిగింది. అదే సమయంలో టూరిజం పుంజుకుంది. అనేకమంది విహారయాత్ర లకు సిద్ధపడుతున్నారు. కొండలు కోనలు దర్శించడానికి ముందు కు వస్తున్నారు. కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు కూడా పర్యా టకానికి ప్రాధాన్యత ఇస్తుంది. దీంతో అటవీ ప్రాంతంలో కొత్త కొత్త భవనాలు రిసార్ట్‌లు, హోటల్స్ నిర్మిస్తున్నారు. ఆహ్లాదకరమైన వాతావరణం కోసం, పని ఒత్తిడి నుంచి రిలాక్స్ అవడానికి అనేక మంది వీకెండ్, సెలవుల్లో కుటుంబ సభ్యులతో, స్నేహితులతో వివిధ పర్యాటక ప్రదేశాలు ముఖ్యంగా అటవీ ప్రాంతాల్లో పర్యటించడానికి ఉత్సాహం చూపిస్తున్నారు. దీంతో అడవులు నరికి వేత ఎక్కువగా ఉంటుంది. ప్రైవేటీకరణ ఆధునీకరణ పేరుతో కార్పొరేట్ వ్యక్తులు మొత్తం అడవులను నిర్వీర్యం చేస్తున్నారు. దీంతో వన్యమృగాలకు నివాస ప్రాంతాలు కరవయ్యాయి. దీనికి తోడు, వాటికి కావలసిన ఆహారం జింకలు, దుప్పులు వంటివి లభ్యంకాకపోవడంతో జనావాసాలపైకి చొచ్చుకు వస్తున్నాయి. ఇక ముఖ్యంగా అడవుల్లో అక్రమ మైనింగ్ జరుగుతుంది. రంగు రాళ్లు, విలువైన ఖనిజాల కోసం అడవులను ధ్వంసం చేస్తున్నారు. మరీ ముఖ్యంగా 'ఎర్రచందనం' అక్రమార్కులు తిరుపతి చుట్టుపక్కల ఉన్న అడవులను నిర్మూలిస్తున్నారు. ఇటువంటి అక్రమార్కులకు, స్మగ్లర్లకు అనేక రాజకీయ నాయకులు అండదండలు ఉండడంతో ఈ అడవులు దోపిడీకి అంతులేకుండాపోతుంది. చివరికి అడవుల్లో నివసించే జంతువులు మనుషులపై దాడి చేస్తున్నాయి. మన ఆవాసాలను ఆక్రమించడానికి వస్తున్నాయి. తస్మాత్ జాగ్రత్త. ముఖ్యంగా ప్రభుత్వాలు అటవీ సంరక్షణకు ప్రాధాన్యత ఇవ్వాలి. అటవీ చట్టాలను సక్రమంగా అమలు చేయాలి. అక్రమార్కులపై ఉక్కుపాదం మోపాలి. అటవీ సరిహద్దు ప్రాంతంలో ఫెన్సింగ్‌ను బలోపేతం చేయాలి. అటవీ పోలీసు, నిఘా వ్యవస్థను బలోపేతం చేయాలి. అవసరమైన సౌకర్యాలు ఏర్పాటు చేయాలి. ఖాళీ పోస్టుల భర్తీ చేయాలి. నూతన టెక్నాలజీ, సాధనాలు ఆయా సిబ్బందికి అందించాలి. ముఖ్యంగా పుణ్యక్షేత్రాలు, సందర్శనా ప్రదేశాలువద్ద రక్షణ భద్రత కల్పించాలి. అదే సమయంలో ప్రజలు కూడా అప్రమ త్తంగా ఉండాలి. తమతో వచ్చే పిల్లలు, వృద్ధులను తమతో పాటు దగ్గర ఉంచుకొని ప్రయాణం చేయాలి. ప్రజలు ప్రభుత్వం, ఆయా అధికారులు ఇచ్చే సూచనలు సలహాలు పాటించి, శుభయాత్రగా తమతమ పర్యటనలు ముగించాలి. ముమ్మాటికీ జంతువులు మనుషులపై దాడి చేయడానికి ప్రధాన కారణం అడవులను ధ్వంసం చేయడమే అని అందరూ గ్రహించాలి. అడవుల మనుగడపై మానవ మనుగడ ఆధారపడి ఉంటుందని గ్రహించాలి. ●

# చైతన్యంతోనే వినియోగదారుల హక్కుల రక్షణ

డాక్టర్ పి.ఎస్.చారి

వినియోగదారు హక్కు అనేది ఒక నిర్వచనం ప్రకారం వినియోగదారుడు ఉపయోగిస్తున్న వస్తువు నాణ్యత, పరిమాణం, శక్తి, స్వచ్ఛత, ధర ప్రమాణాలకు సంబంధించి తగిన సమాచారాన్ని కలిగి ఉండడమే కాక వినియోగదారుగా ఏదైనా దుష్ప్రవర్తనకు వ్యతిరేకంగా రక్షించబడే హక్కు. వినియోగదారులు మార్కెట్లో రాజుగా చెప్పబడుతున్నందున అతను ప్రాథమిక అవసరాల హక్కు, భద్రతా హక్కు, సమాచార హక్కు, ఎంపిక చేసుకునే హక్కు, ప్రాతినిధ్య హక్కు, పరిహారంపొందే హక్కు, విద్యా హక్కు,ఆరోగ్యకరమైన పర్యావరణహక్కు పేరుతో ఎనిమిది హక్కులను వినియోగించుకోవాలి. ప్రముఖ అమెరికన్ రాజకీయ కార్యకర్త రచయిత రాల్ఫ్ నాడెర్ అనే మేధావిని వినియోగదారుల ఉద్యమ పితామహుడుగా పేర్కొంటారు. 40 సంవత్సరాలుగా కన్స్యూమర్ ఇంటర్నేషనల్ సంస్థ వినియోగదారుల ఉద్యమాన్ని కలిపి జరుపుకోవడానికి ప్రచారాన్ని నిర్వహిస్తోంది. వినియోగదారులను ప్రభావితం చేసే సమస్యలపై ప్రపంచవ్యాప్త చర్యను సమీకరించడంలో సహాయపడటానికి వినియోగదారుల అంతర్జాతీయ సభ్యులు ప్రతి సంవత్సరం ప్రచార అంశాన్ని ఎంచుకోవడానికి సహాయంచేస్తారు. వినియోగదారుల హక్కుల సారాంశంగా 2018లో డిజిటల్ మార్కెట్ ప్లేస్‌లను ఫెయిరర్ చేయడం,2019లో విశ్వసనీయ స్మార్ట్ ఉత్పత్తులు, 2020లో సస్టయినబుల్ కన్స్యూమర్, 2021లో ప్లాస్టిక్ కాలుష్యాన్ని ఎదుర్కోవడం, 2022లో ఫెయిర్ డిజిటల్ ఫైనాన్స్, 2023 వినియోగదారులకు సాధికారత కల్పించేలా నిర్ణయించారు. కన్స్యూమర్ ఇంటర్నేషనల్ సంస్థ ప్రభుత్వ విధానం, కార్పొరేట్ ప్రవర్తనలో మార్పులను సాధించడానికి ప్రయత్నిస్తుంది. అదే సమయంలో వినియోగదారుల హక్కులు, బాధ్యతలపై అవగాహనను పెంచుతుంది. దీని ప్రచారాలు తరచుగా వినియోగదారుల న్యాయం, రక్షణ,ఆహార విధానం, డిజిటల్ వినియోగదారు హక్కులు స్థిరత్వం వంటి అంశాలపై ఉంటాయి. జంక్‌ఫుడ్ మార్కెటింగ్, అనైతిక ఔషధ ప్రమోషన్, కార్పొరేట్ సామాజిక బాధ్యత, ప్రభుత్వాల అనైతిక లేదా నిలకడలేని ప్రవర్తన వంటి సమస్యలపై కూడా కన్స్యూమర్స్ ఇంటర్నేషనల్ ప్రచారం చేసింది. 1980ల నాటికి ప్రపంచవ్యాప్తంగా వినియోగ వస్తువుల పరిశ్రమలో గణనీయమైన పురోగతి, విస్తరణ జరిగింది. ఇది వివిధ రకాల వినియోగ వస్తువులను మార్కెట్‌కు ఆకర్షించింది. అయితే లోపభూయిష్టమైన సమాచారం, వ్యాపారులు, తయారీదారులు నియంత్రణ కారణంగా వినియోగదారుల సార్వభౌమాధికారాన్ని కూడాప్రభావితం చేసింది. టెలివిజన్, వార్తాపత్రిక, లేదా మ్యాగజైన్‌లపై వారిప్రకటనలపై పరిమిత పర్యవేక్షణ ఉండేది. అయితే ఈ తయారీదారులు అందించిన సేవలు అనుకున్నంత తృప్తిగా లేవు. భారతీయ మార్కెట్‌లో కల్తీ, తక్కువ ప్రామాణిక కథనాల సంఖ్యను జోడించే విధంగా సంస్థలచే వినియోగదారుల వస్తువులను తయారు చేశారు. ఈ సమస్యలను ఎదుర్కోవడానికి, వినియోగదారులకు రక్షణ కల్పించడానికి ప్రభుత్వం అనేక నిబంధనలను ప్రవేశపెట్టింది. అందులో ఇండియన్ కాంట్రాక్ట్ యాక్ట్ 1872, సేల్ ఆఫ్ గూడ్స్ యాక్ట్ 1930, స్టాండర్డ్స్ ఆఫ్ వెయిట్ అండ్ మెజర్స్ యాక్ట్ 1976మొదలైనవి ఉన్నాయి. ఈ చర్యలు వినియోగదారునికి కొంత ఉపశమనాన్ని అందించాయి. అయితే కల్తీ నాణ్యత లేని వస్తువుల సమస్యలను పరిష్కరించడానికి 1986 వినియోగదారుల రక్షణ చట్టం తీసుకువచ్చారు. 1986లో వినియోగదా



రుల రక్షణ బిల్లును పార్లమెంటు ఉభయ సభలు ఆమోదించాయి. ఈబిల్లు డిసెంబర్ 24,1986 రాష్ట్రపతి ఆమోదం పొంది అమలులోకి వచ్చింది. భారతదేశంలో వినియోగదారుల హక్కు నినాదం మీ ఉత్పత్తులు, మీ హక్కులు, వినియోగదారుల రక్షణ చట్టం ఉద్దేశ్యం వినియోగదారుల వివాదాలను పరిష్కరించడం. ఈ వివాదాల పరిష్కారం కోసం వినియోగదారుల కౌన్సిల్‌లు,ఇతర అధికారాలను ఏర్పాటు చేయడంలో సహాయం చేయడం. సంక్లిష్టమైన సమస్యలను పరిష్కరించడంలో ఇది విజయవంతం అయినప్పటికీ, ఆన్‌లైన్ లావాదేవీలు లేదా టెలిషాపింగ్‌కు సంబంధించిన నిబంధనలు లేకపోవడం, అనేక రకాల మోసపూరిత అన్యాయమైన పద్ధతుల పరిష్కారించడానికి ఈ చట్టంలో చర్యలు చేర్చబడలేదు. ఉత్పత్తి బాధ్యతకు సంబంధించిన కేటాయింపు లేకపోవడం, నిబంధనలు లేకపోవడం వంటి కొన్నిలోపాలు ఉన్నాయి. అన్యాయమైన ఒప్పందాలకు సంబంధించినది, ఇ-కామర్స్ వెబ్‌సైట్‌లకు కేటాయింపు లేకపోవడం, ప్రత్యామ్నాయ వివాద పరిష్కార యంత్రాంగం కోసం ఎటువంటి నిబంధనలు లేవు. అందువలన వినియోగదారుల రక్షణ చట్టం 2019 తీసుకువచ్చారు. ఈ విభాగంలో మూడు కొత్త పద్ధతులు జోడించబడ్డాయి. అమ్మకం, ఇ-కామర్స్ కోసం కొత్త నిబంధన,రాష్ట్ర, జిల్లా, జాతీయ స్థాయి కమిషన్‌లను జతచేయాలని ఆదేశిస్తుంది. జిల్లా కమిషన్‌లు ఫిర్యాదులను స్వీకరించడానికి విక్రేతకు పరిగణనలోకి తీసుకున్న వస్తువులు, సేవలు, ఉత్పత్తులు 50 లక్షల రూపాయలకు మించకూడదు. విక్రేతకు పరిగణనలోకి తీసుకున్న వస్తువులు, సేవలు లేదా ఉత్పత్తుల విలువ 50 లక్షల రూపాయలకు మించినప్పటికీ రెండు కోట్ల రూపాయలకు మించని పక్షంలో ఫిర్యాదులను స్వీకరించడానికి రాష్ట్ర కమిషన్లకు అధికార పరిధి ఉంటుంది. విక్రేతకు పరిగణనలోకి తీసుకున్న వస్తువులు, సేవలు లేదా ఉత్పత్తుల విలువ రెండు కోట్ల రూపాయలు మించి ఉంటే ఫిర్యాదులను స్వీకరించడానికి జాతీయ కమిషన్ అధికార పరిధిని కలిగి ఉంటుంది. వినియోగదారుల వివాదానికి సంబంధించిన ప్రతి ఫిర్యాదును వీలైనంత త్వరగా పరిష్కరించాలని చట్టం పేర్కొంది. ఈచట్టంకింద దాఖలు చేయబడినఫిర్యాదు, ఫిర్యాదుకు వస్తువులు, సేవల విశ్లేషణ లేదా పరీక్ష అవసరం లేని సందర్భాలలో వ్యతిరేక పక్షం నోటీసు అందిన తేదీ నుండి మూడు నెలల వ్యవధిలో, ఐదు నెలల వ్యధిలో నిర్ణయించబడుతుంది. అవసరమైతే వినియోగదారుల రక్షణ చట్టం 2019 వినియోగదారులను ఆన్‌లైన్‌లో ఫిర్యాదులను దాఖలు చేయడానికి కూడా వీలుకల్పిస్తుంది. ఈ విషయంలో కేంద్రప్రభుత్వం పోర్టల్‌ను ఏర్పాటు చేసింది. ఇది భారతదేశం అంతటా వినియోగదారులకు, అనుకూలమైన, వేగవంతమైన చవకైన సౌకర్యాన్ని అందిస్తుంది. తద్వారా ఏదైనా వివాదం తలెత్తినప్పుడు సంబంధిత వినియోగదారుల ఫోరమ్‌లను సంప్రదించవచ్చు. వినియోగదారుల రక్షణచట్టం 2019 మధ్యవర్తిత్వం, ప్రత్యామ్నాయ వివాదపరిష్కారం కోసం నిబంధనలను నిర్దేశిస్తుంది. తద్వారా పార్టీలు వ్యాజ్యం, ఇబ్బంది లేకుండా కేసును సౌకర్యవంతంగా పరిష్కరించగలుగుతారు. 2019 చట్టం వినియోగదారుల హక్కుల ప్రమోషన్ రక్షణకోసం సలహా సంస్థగా పనిచేస్తుంది. వినియోగదారుల రక్షణచట్టం, 2019 ప్రకారం ఎంపిక కమిటీలకు అవకాశంలేదు. ఈ చట్టం సభ్యులను నియమించడానికి కేంద్ర ప్రభుత్వానికి అధికారం ఉంది. వినియోగదారుల హక్కుల ఉల్లంఘన, అన్యాయమైన వ్యాపార విధానాలు, తప్పుడు లేదా తప్పుదోవపట్టించే ప్రకటనలకు సంబంధించిన విషయాలనునియంత్రించడానికి వినియోగదారుల రక్షణ చట్టం 2019లోని సెక్షన్ 10 ప్రకారం సెంట్రల్ ఆథారిటీగా పిలువబడే సెంట్రల్ కన్స్యూమర్ ప్రొటెక్షన్ ఆథారిటీని కేంద్రప్రభుత్వం ఏర్పాటు చేస్తుంది. ఈ చట్టం కింద చేయబడిన నేరాలు, జరిమానాలు తప్పుడు, తప్పుదోవ పట్టించేప్రకటనలకు శిక్షఉంది. చట్టంలోని సెక్షన్ 89 ప్రకారం తప్పుడు లేదా తప్పుదారి పట్టించే ప్రకటనలు ప్రచారం చేసే తయారీదారులు లేదా సేవాప్రదాత ఎవరైనా రెండు సంవత్సరాల వరకు జైలుశిక్ష విధించబడుతుంది. అంతేకాక జరిమానా తోపాటు పదిలక్షల రూపాయల వరకు పొడిగించవచ్చు. కల్తీపదార్థాలతో కూడిన ఉత్పత్తులను తయారు చేయడం, విక్రయించడం, పంపిణీ చేయడం వంటి వాటికి శిక్ష, జరిమానా విధించబడుతుంది. ●

# గుంటూరు వార్త



## యార్డుకు 39వేలకు పైగా మిర్చిబస్తాల రాక

**గుంటూరు, ఆగస్టు 22, ప్రభాతవార్త :** గుంటూరు మిర్చియార్డుకు వివిధ ప్రదేశాల నుంచి 39,306 బస్తాల మిర్చి మంగళవారం అమ్మకానికి యార్డుకు వచ్చాయి.వీటిలో 38,009 బస్తాల మిర్చి అమ్మకాలు జరిగాయి.ఇంకా 13,465 బస్తాల మిర్చి నిల్వఉంది.కామన్ వెరైటీ 334 రకం రూ.10,000నుంచి 24,300వరకు,ఐదవ నంబర్ రకం రూ.12,000నుంచి 22,500 వరకు, 273 నంబర్ రకం రూ.16,500 నుంచి రూ.21,500 వరకు, 341 నంబర్ రకం రూ.11,000 నుంచి 21,500 వరకు, తేజ రకం రూ.9,200నుంచి రూ.24,500వరకు, బాడిగి రూ.10,000 నుంచి 26,000వరకు,తాలురకం రూ.5,000 నుంచి రూ.14,500 వరకు ధరపలికింది.

# ఆధార్ నవీకరణ ప్రక్రియ పక్కాగా నిర్వహించాలి

బాపట్ల(కర్లపాలెం), ఆగస్టు22,ప్రభాతవార్త :
ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించాలని జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాష తెలిపారు.కర్లపాలెం మండలం కర్లపాలెం గ్రామంలో జిల్లా కలెక్టర్ మంగళవారం విస్తృతంగా పర్యటించారు. తొలుత తహశీల్దార్ కార్యాలయాన్ని అకస్మికంగా తనిఖీ చేసి ఓటర్ల జాబితాపై సమీక్షించారు.అనంతరం గ్రామ సచివాలయాన్ని తనిఖీచేసి ప్రజలకు అందుతున్న సేవలపై అరా తీసారు.గ్రామంలో ప్రభుత్వ ఉన్నత పాఠశాలను అందులో జరుగుతున్న నాడు నేడు అభివృద్ధి పనులను ఆయన పరిశీలించారు.ప్రజలకు ఉత్తమ సేవలు అందించేలా అధికారులు పనిచేయాలని సూచించారు.మాట్లాడుతూ విద్యాబోధనలో విద్యా ప్రమాణాలు పాటించాలని ఉపాధ్యాయలకు సూచించారు. 10వ తరగతి గదిలోకి వెల్లిన కలెక్టర్ చాక్‌పీస్ పట్టుకుని ఉపాధ్యాయుడిగా మారి 20 నిమషాల పాటు విద్యార్థులకు పాఠాలు చెప్పారు.గణితంలో చదురస్రం,దీర్ఘచతురస్రం,త్రిభుజం,వృత్తం, సమాంతరాలు, వాటి విలువలు కనుగొనటం పై ప్రశ్నలు వేస్తూ విద్యార్థులనుంచి సమాదానాలు రాబట్టారు. గణితంలోని మూల చిత్రాలను బోర్డుపై రాసి విద్యార్థులకు వివరిస్తూ వాటిని వినియోగించే విధానం పై అవగాహన కల్పించారు.గణితంలో మూలాలను తెలుసుకుని విద్యనభ్యసిస్తే ఉజ్వల భవిష్యత్ ఉంటుందన్నారు. ఉపాధ్యాయులకు పలు సూచనలు చేశారు.గత ఏడాది 22 మంది విద్యార్థులు అపాఠశాల నుంచి 10వ తరగతి పరీక్షలకు హాజరు కాగా 20 మంది మాత్రమే ఉత్తీర్ణత కావడం పట్ల ఆయన అరాతీసారు. విద్యాబోధనలో లోపాలతో నే ఉత్తీర్ణతశాతం తగ్గిందన్నారు. ఈ విద్యా సంవత్సరంలో నూరుశాతం ఫలితాల సాధనకు ఉపాధ్యాయులు కృషి చేయాలన్నారు.పాఠశాలలోని వంట గదులు,వంటశాలను పరిశీలించారు. విద్యార్థులకు నాణ్యమైన భోజనం వండి పెట్టాలని అదేశించారు.104 మంది వద్యనభ్యసిస్తున్నప్పటికి ఆర్వో ప్లాంట్ ఏర్పాటు చేయకపోవడం ఏమిటని ప్రధానోపాధ్యాయులను ప్రశ్నించారు.నాడు నేడు అభివృద్ధి పనులపై ఆయన వివరాలను అడిగి తెలుసుకుని పనులు వేగవంతంగా పూర్తి చేయాలని అదేశించారు.అధార్ నవీకరణ ప్రక్రియ పకాగ్గా నిర్వహించాలన్నారు. కర్లపాలెం గ్రామసచివాలయాన్ని తనిఖీచేసి దస్త్రాలు,ప్రభుత్వ సంక్షేమ పథకాల లబ్ధిదారుల జాబితాను ఆయన పరిశీలించారు.ప్రభుత్వ సంక్షేమ పథకాల లబ్ధిదారుల జాబితాను ఆయన పరిశీలిఅంచారు.ప్రభుత్వ సేవలపై సచివాలయానికి వచ్చిన పౌరులను వివరాలను అడిగి తెలుసుకున్నారు. సచివాలయంలోని పౌర సేవల దస్త్రాలు,అధార్ నవీకరణకు సంబంధించిన దస్త్రాలను పరిశీలించారు.ఆయన వెంట ఆర్‌డివో జి.రవీంద్ర,తహశీల్దార్ కేశవనారాయణ,కలెక్టరేట్ ఎన్నికల విభాగం పర్యవేక్షకులు కృష్ణకాంత్ తదితరులు పాల్గొన్నారు.



## తూతూ మంత్రంగా కుటుంబ నియంత్రణ శస్త్ర చికిత్సలు

### -కుటుంబ సంక్షేమ విభాగంలో నేటి నుంచి ఓపి ప్రారంభం

**గుంటూరు క్రైమ్, ఆగస్టు 22, ప్రభాతవార్త :**
ప్రభుత్వ ఆసుపత్రిలో కుటుంబ నియంత్రణ శస్త్ర చికిత్సలు తూతూ మంత్రంగా సాగుతున్నాయని సూపరింటెండెంట్ డాక్టర్ కిరణ్‌కుమార్ అసంతృప్తి వ్యక్తంచేశారు.మంగళవారం కుటుంబ సంక్షేమ విభాగం ఆపరేషన్ థియేటర్‌ను ఆయన పరిశీలించారు.ఈ సందర్భంగా డాక్టర్ కిరణ్‌కుమార్ మాట్లాడుతూ రోగికి గుండె జబ్బు ఉందని,హెచ్‌బిఎస్ సోకడం వల్ల ఆపరేషన్ చేయలేదని రోగి తండ్రి ఫిర్యాదు చేసినట్లు చెప్పారు.ఆమె భర్త వ్యాసక్టమీ కి నిరాకరించడం వల్ల



తిరిగి ఆమె గర్భం దాల్చిందని ఆయన చెప్పారు.వైద్యులు సకాలంలో ఆపరేషన్ చేయకపోవడం వల్ల గర్భం రావడంతో ఆమె అబార్షన్ చేయించుకున్నారని ఆయన అన్నారు.ప్రతిరోజు ఆస్పత్రికి ఆపరేషన్ చేయమని అడుగుతున్నా వైద్యులు పట్టించుకోక పోవడంతో రోగి కుటుంబ సభ్యులు ఆశ్రయించారని ఆయన చెప్పారు.సీరియస్‌గా ఉన్న కేసులను ఛాలెంజ్‌గా తీసుకొని ప్రభుత్వ ఆస్పత్రిలో ఆపరేషన్‌లు చేయాలని ఆయన సూచించారు.ఈనెల 1నుంచి ఇప్పటివరకు కేవలం 50మాత్రమే కుటుంబ నియంత్రణ శస్త్ర చికిత్సలు జరిగాయని ఆయన చెప్పారు.రికార్డులను చూస్తే ఎన్ని జరిగాయో అర్థమైందన్నారు.రోజుకు కేవలం రెండు,మూడు కంటే ఎక్కువ చేయడం లేదు.ఆపరేషన్ థియేటర్‌లో రెండు మూడు టేబుల్స్ అందుబాటులోఉన్నా ఆపరేషన్లు చేయలేకపోతున్నారన్నారు.ఆలస్యం చేసే కొద్ది దూరప్రాంతాల నుంచి వచ్చే రోగులు అనేక ఇబ్బందులు పడుతున్నారు.గైనకాలజీ,మత్తు వైద్యులు,టెక్నిషియన్లు,సిబ్బంది ఉన్న సమన్వయ లోపం వల్ల శస్త్ర చికిత్సలు జరగడం లేదని ఆయన చెప్పారు.డాక్టర్ గురుప్రసాద్ తరచూ సెలువు పెడుతుండడం వల్ల ఆపరేషన్‌లు చేసే సంఖ్య తగ్గుముఖం పడుతున్నాయని ఆయన చెప్పారు.ఈ విభాగంలో చాలా రోజుల నుంచి ఓపి లేదని ఆయన చెప్పారు.మహిళలకు అవసరమైన పరీక్షలు చేసి ఫిట్‌నెస్ ఉంటే ఆపరేషన్లు చేయాలని ఆయన సూచించారు.ఈ విభాగంలో వెంటనే ఓపిని ప్రారంభించాలని ఆయన ఆదేశించారు.ప్రతి రోజు కుటుంబ నియంత్రణ ఆపరేషన్లు జరిగే విధంగా చర్యలు తీసుకోవాలని ఆయన అన్నారు.కార్యక్రమంలో సివిల్ సర్జన్ ఆర్‌ఎంఓ డాక్టర్ సతీష్‌కుమార్,నర్సింగ్ సూపరింటెండెంట్ ఆశా సజని పాల్గొన్నారు.

## గంగాధరరావుకు పిహెచ్‌డి

**ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం, ఆగస్టు 22, ప్రభాతవార్త :** వర్సిటీలో నీ చరిత్ర,పురావస్తు శాఖ విభాగంలో బంకా గంగాధరరావు "ఆధునిక ఆంధ్రప్రదేశ్‌లో దళిత ఉద్యమం - రాజకీయ ప్రజాస్వామ్యకరణ (1985-2015)" అనే అంశంపై పరిశోధన చేశారు.ఈ మేరకు రీసెర్చ్ సెల్ కో-ఆర్డినేటర్ డాక్టర్ కిరణ్మయి గంగాధరరావుకు పిహెచ్‌డి ప్రధానం చేసింది.పరిశోధనలో పర్యవేక్షకునిగా డాక్టర్ కెవిఎన్ రాజు వ్యవహరించారు.



## కనుల పండువగా అమ్మవార్లకు లక్ష విరజాజుల పూజ



**గుంటూరు కల్చరల్, ఆగస్టు 22, ప్రభాతవార్త :** స్థానిక అరండల్‌పేటలోని శ్రీ అష్టలక్ష్మీ సమేత శ్రీ లక్ష్మీనారాయణ స్వామి దేవస్థానం నిర్వాహకులు,ప్రధానార్చకులు మర్రిపాటు ప్రసాద్ ఆధ్వర్యంలో నిజ శ్రావణమాసం తొలి మంగళవారం ఉదయం గోపూజ,శ్రీచక్ర మహామేరుకు విశేషాభిషేకార్చనలు,రుత్విక్కుల వేదమంత్రాల నడుమ అమ్మవార్లను ప్రత్యేకంగా అలంకరించి తులసీ,లక్ష విరజాజులతో కనుల పండువగా అభిషేకార్చన నిర్వహించారు.విశేషంగా పాల్గొన్న సువాసినులతో కోటి కుంకుమార్చన జరిగింది.శ్రావణ మాస తొలి మంగళవార శోభతో కళకళ లాడుతున్న అష్టలక్ష్మీ అమ్మవార్లను భక్తులు దర్శించుకున్నారు.ప్రత్యేక హారతి అనంతరం తీర్ద ప్రసాదాలతో పాటు భక్తులకు అన్నప్రసాద వితరణ జరిగింది.ఈ సందర్భంగా మర్రిపాటి ప్రసాద్ మాట్లాడుతూ రెండవ శుక్రవారం అమ్మవార్లకు బంగారు కలువపూల పూజ ప్రత్యేకంగా జరుగుతుందన్నారు.

## జాతీయ,రాష్ట్ర నాయకులపై అసత్య ఆరోపణలుచేస్తే సహించబోము

### --నేషనల్ ట్రైబల్ ఫెడరేషన్ జిల్లా గౌరవాధ్యక్షులు మొగిలి వెంకటేశ్వర్లు

**గుంటూరు కల్చరల్, ఆగస్టు 22, ప్రభాతవార్త :**
రాష్ట్రంలో ఉన్న లక్షలాదిమంది గిరిజనుల సంక్షేమం వారి సామాజిక,రాజకీయాభివృద్ధికోసం దశాబ్దాలుగా కృషిచేస్తున్న నేషనల్ ట్రైబల్ ఫెడరేషన్ జాతీయ అధ్యక్షులు,ఎస్సీ,ఎస్టీ కమీషన్




మాజీ చైర్మన్,ఎమ్మెల్సీ డాక్టర్ కుంభ రవిబాబు,నేషనల్ ట్రైబల్ ఫెడరేషన్ రాష్ట్ర అధ్యక్షులు మానుపాటి నవీన్‌లపై అసత్య ఆరోపణలు చేస్తున్న బొజ్జగాని రామస్వామి అతని అనుచరులపై రాష్ట్ర ప్రభుత్వం తక్షణం కఠినచర్యలు తీసుకోవాలని నేషనల్ ట్రైబల్ ఫెడరేషన్ గుంటూరు జిల్లా గౌరవాధ్యక్షులు మొగిలి వెంకటేశ్వర్లు డిమాండ్ చేశారు.మంగళవారం స్థానిక అమరావతి రోడ్డులోని శ్రీనగర్ నేషనల్ ట్రైబల్ ఫెడరేషన్ గుంటూరు జిల్లా కమిటీ నాయకుల కార్యకర్తల అత్యవసర సమావేశంలో గౌరవాధ్యక్షులు వేంకటేశ్వర్లు మాట్లాడుతూ రైల్వే ఉద్యోగిగా ఉన్న బొజ్జగాని రామస్వామి రైల్వేలో గిరిజనుల ఎదుర్కొంటున్న ఉద్యోగ సమస్యలు పరిష్కారం కోసం దృష్టి సాగించకుండా నిజాయితీపరులు తమ సంఘ జాతీయ,రాష్ట్ర నాయకులు కుంభా రవిబాబు,మానుపాటి నవీన్‌లపై ఆరోపణలు చేయడం సరికాదన్నారు.గిరిజన సమస్యలపై దశాబ్దాలుగా పోరాడుతున్న ఎన్‌టిఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు మానుపాటి నవీన్‌ను రౌడీషీటర్ అంటూ సామాజిక మాధ్యమాల ద్వారా విషప్రచారం చేయడం రామస్వామి దిగజారుడుకు నిదర్శనం అన్నారు.జిల్లా ప్రధాన కార్యదర్శి మేడా రాంబాబు మాట్లాడుతూ చెడు వ్యసనాలకు బానిసైన బొజ్జగాని రామస్వామి తాను గిరిజన సంఘాల నాయకుడని చెప్పుకుంటూ గిరిజన జాతిని అడ్డం పెట్టుకొని తమ సంఘం జాతీయ,రాష్ట్ర అధ్యక్షులపై పరుష పదజాలంతో దూషించడం సిగ్గుచేటన్నారు.రామస్వామిని విజయవాడలో ఒక పార్టీకి పిలిచి కొట్టినట్లు రాష్ట్ర అధ్యక్షులు మానుపాటి నవీన్‌పై సోషల్ మీడియాలో విస్తృతంగా చేస్తున్న ప్రచార ఆరోపణలను ఖండిస్తున్నట్లు తెలిపారు.రాష్ట్ర నాయకులు పాలపర్తి రామారావు జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ మేడా రామకృష్ణలు మాట్లాడుతూ నిరాధార ఆరోపణలు సామాజిక మాధ్యమాల ద్వారా చేస్తున్న వ్యాప్తి చేస్తున్న బొజ్జగాని రామస్వామి అతని పేటిఎం అనుచరులపై కేసు నమోదు చేసి కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు.గుంటూరు జిల్లా వ్యాప్తంగా బొజ్జగాని రామస్వామి అతని అనుచరులపైన కేసు నమోదుచేసి కఠిన చర్యలు తీసుకోవాలని కోరుతూ పోలీసులకు ఫిర్యాదు చేయనున్నట్లు తెలిపారు.కార్యక్రమంలో ఎన్‌టిఎఫ్ జిల్లా నాయకులు శ్రీనివాసరావు,వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

## అవగాహన...లో డిటిఎఫ్ ఉద్యమనేత లక్ష్మారెడ్డి కి నివాళి

**గుంటూరు కల్చరల్, ఆగస్టు 22, ప్రభాతవార్త :** డెమోక్రాటిక్ టీచర్స్ ఫెడరేషన్ వ్యవస్థాపక అధ్యక్షుడు,గొప్ప ఉపాధ్యాయనేత,వామపక్ష ఉద్యమకారుడు లక్ష్మారెడ్డి మరణం ఉపాధ్యాయ,పౌర,ప్రజాస్వామిక ఉద్యమాలకు తీరని లోటని అవగాహన సంస్థ నివాళులర్పిస్తుంది.నగరానికి చెందిన తొలితరం ఉపాధ్యాయనేత అయిన లక్ష్మారెడ్డి ఐదు దశాబ్ధాల పాటు జరిగిన అభ్యుదయ,ప్రజా ఉద్యమాల్లో కీలకపాత్ర పోషించేవారని తాను నమ్మిన సిద్ధాంతాల కోసం రాజీలేని పోరాటం చేశారని అవగాహన సంస్థ జేజేలు పలుకుతుందని సంస్థ కార్యదర్శి కొండా శివరామిరెడ్డి తెలియజేశారు.

## పచ్చదనంతో వోలలాడుతున్న కొండవీడు


**యడ్లపాడు, అగస్టు 22, ప్రభాతవార్త :**
ఎటుచూసినా భారీ ఎత్తైన కొండలు..చుట్టూ పచ్చదనం తివాచి పరచినట్లుగా చుట్టూ పచ్చని వృక్షసముదాయం..అంతే లోతైన లోయప్రాంతం..కొండపై భాగంలో విశాలమైన చెరువులు..మైదాన ప్రాంతము..వీటన్ని సమీపంలో పచ్చని వివిధరకాల పంటపొలాలు..పూలాతోటలు పర్యాటకులను

**..పచ్చని పంటపొలాలు..ఎత్తైన కోండలు**
**..పర్యాటకులను ఆకర్షిస్తున్న వైనం**

అనందపరుస్తున్నాయి. ఇవన్నీ ఒకఅప్పటి రాయలు ఏలిన కొండవీడు ప్రాంతము సోయగాలు, అరకును తలపిస్తున్నట్లుగా చల్లటి వాతావరణం కొండవీడు ప్రాంతానికి సొంతం. ద్వాపర యుగంలో కుండినాపురం అని పిలిచేవారు. ఈ ప్రాంతము అంటేనే చారిత్రాత్మక ప్రాంతముగా గుర్తింపు పొందింది. దీనికి తగినట్లుగా



కొండపై భాగం చారిత్ర కట్టడాలతో అద్భుత శిల్ప సౌందర్యంతో అలరారుతుంది. ఎటుచూసినా ఎత్తైన కొండలు, నడుమ అందమైన లోయప్రాంతము, వీటి మధ్యలో విశాల మైన మైధానంలో త్రాగునీటి చెరువులు, అలయాలు, అద్భుత శిల్పసౌందర్యాలు కలగలిపి కొండవీటి కోట అందరిని అవ్వానిస్తుంది. అహలాదకర



వాతావరణం కనువిందుచేస్తుంది. గుంటూరు నుండి ఫిరంగిపురం మీదగా 20కిలోమీటర్ల దూరంలో ఉన్న ఈ ప్రాంతమును పర్యాటకులు నిత్యం సందర్శిస్తున్నారు. పర్యాటకులకు ఘాట్ రోడ్డు అందుబాటులోకి రావటంతో పర్యాటకుల సంఖ్య గననీయంగా పెరిగింది. ఇంతే కాకుండా కొండపైకి వెళటానికి మెట్లమార్గంకూడా అనుకూలంగానే ఉంది. నిత్యం రెండు వైపుల నుండి పర్యాటకులు కొండపైభాగానికి రాకపోకలు సాగిస్తున్నారు. ఇది శెలవుదినాలలో వీరితాకిడి అధికంగా ఉంది. వీరికి అన్ని సౌకర్యాలు అందుబాటులో ఉంచాలనే ఉద్దేశంతో పర్యాటక శాఖ మెట్ల మార్గం, ఘాట్ రోడ్డు ప్రాంతాలలో కొంచంసేపు విశ్రాంతి తీసుకొనుటకు అన్ని వసతులతో విశ్రాంతి భవనాన్ని, షెడ్డులు అందుబాటులోకి తెచ్చారు. ఇది పర్యాటకులకు ఎంతగానో ఉపయోగపడుతుంది. అంతేకాకుండా నాటి కొండవీడు రెడ్డిరాజులు ఏర్పాటుచేసిన పురాతన దేవాలయాలు ఈ ప్రాంతములో అధికంగా ఉన్నాయని. ఇవికూడా పర్యాటకులను అకర్షించుతున్నాయి. ఘాట్ రోడ్డు ప్రాంతములో పర్యాటకుల వద్ద వసూలు చేస్తున్న టోల్‌ఫీజును తీసివేయాలని, సుదూర ప్రాంతాల నుండి వచ్చేవారికి అధిక భారంగా మారుతుందని వారంటున్నారు.

## 'అరసం' జాతీయ అధ్యక్షునిగా 'పెనుగొండ'

**అమరావతి, ఆగస్టు 22, ప్రభాతవార్త ప్రతినిధి:** మధ్యప్రదేశ్ రాష్ట్రం జబల్‌పూర్ పట్టణంలోని సత్యరక్ష కన్వెన్షన్ సెంటర్‌లో జరగుతున్న అఖిల భారత అభ్యుదయ రచయితల సంఘం 18వ మహాసభలు మంగళవారంతో ముగిశాయి.. వివిధ రాష్ట్రాలనుంచి పాల్గొన్న ప్రతినిధులు చర్చల్లో పాల్గొన్నారు. పలు పుస్తకాలను ఆవిష్కరించారు.. ఈసందర్భంగా మణిపూర్‌లో సాగుతున్న హింసాకాండ నివారణ, శాంతిని నెలకొల్పటంలో కేంద్ర ప్రభుత్వం జోక్యంచేసుకోవాలని , సమాజ ప్రగతిని కోరుకునే రచయితలకు స్వేచ్ఛ, రక్షణ కల్పించాలని, జబల్‌పూర్‌లో నిర్మితమవుతున్న అణు కర్మాగారాన్ని తక్షణమే నిలిపివేయాలని తీర్మానంచేశారు.. కవులు, రచయితలు, తమ కలం గళానికి మరింతగా పదునుపెట్టాలని, క్లార్‌మార్క్స్, అంబేద్కర్ ఆలోచనావిధానంతో సాహిత్యం రావాలని, సామాజిక సమస్యకు అద్దంపట్టే సాహిత్యం రావాలని, కొత్తతరం రచయితలను ప్రోత్సహించాలని పలువురు అభిప్రాయం వ్యక్తంచేశారు.



**నూతన అధ్యక్షునిగా 'పెనుగొండ'**

'అరసం' ఆలిండియా కమిటీ నూతన అధ్యక్షునిగా గుంటూరుకు చెందిన సీనియర్ న్యాయవాది పెనుగొండ లక్ష్మీనారాయణ ఎన్నికయ్యారు.. ప్రధానకార్యదర్శిగా సుఖదేవ్ సింగ్ శిర్సా మరొకరు ఎన్నియ్యారు. జాతీయ కార్యదర్శిగా తెలంగాణ నుంచి వేల్పుల నారాయణ, కార్యవర్గ సభ్యులుగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు రాచపాళెం చంద్రశేఖరరెడ్డి, వల్లూరి శివప్రసాద్ ఎన్నికయ్యారు.. ఈసందర్భంగా ఎపి ప్రతినిధులు ఎఎంఆర్ ఆనంద్, బొల్లినేని నాగార్జునసాగర్, మోతుకూరి అరుణకుమార్, శిఖా ఆకాష్, బంగారు, ఆచార్యులు, ఉప్పల అప్పలరాజు, చెరుకుమల్లి సింగా తదితరులు పెనుగొండను ఘనంగా సత్కరించి అభినందనలు తెలిపారు.

## ఎపిపిఎస్‌సి గ్రూప్-1లో తప్పుడు ధృవపత్రాలు సమర్పించిన వ్యక్తిపై కేసు నమోదు

**విజయవాడ క్రైం,ఆగస్టు 21,ప్రభాతవార్త**
ఎపిపిఎస్‌సి గ్రూప్-1లో సెలక్ట్ అయి ఇంటర్వ్యూలో తప్పుడు ధృవపత్రాలు దాఖలు చేసిన అన్నమయ్య జిల్లా,మదనపల్లి మండలం,కొత్తవారి పల్లి,గుండవనపల్లి గ్రామానికి చెందిన ఎ.లోకేష్‌ను అరెస్ట్ చేసినట్లు సౌత్ ఎసిపి డాక్టర్ బి.రవికిరణ్ పేర్కొన్నారు. మంగళవారం సూర్యారావుపేట పోలీస్‌స్టేషన్‌లో నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఎపిపిఎస్‌సి గ్రూప్-1 పరీక్షలలో ఫేక్ మెజర్మెంట్స్ సర్టిఫికెట్లను దాఖలు చేశాడని వివరించారు.



ఆయన తెలిపిన వివరాల ప్రకారం ఎపిపిఎస్‌సపిలో గ్రూప్-1 పోస్టుల కోసం మొత్తం 111 పోస్టులకు నోటిఫికేషన్‌నను గత సంవత్సరం జారీ చేసినట్లు వివరించారు. ఈ నెల 2 నుండి 11 వరకు కమీషన్ ఇంటర్వ్యూలు నిర్వహించింది. అభ్యర్థి అయిన అన్నమయ్య జిల్లా,మదనపల్లి మండలం,కొత్తవారి పల్లి పోస్టు,గుండవనపల్లి గ్రామానికి చెందిన ఎ.లోకేష్ ఈ నెల 9న ఇంటర్వ్యూకు హాజరయ్యాడు. అనంతరం ఈ నెల 10న ఇతరులతో కలిసి వైద్య పరీక్షల నిమిత్తం విజయవాడ లోని గవర్నమెంట్ ఆస్పత్రికి రిఫర్ చేయగా అతను అదే రోజున వైద్య పరీక్షకు హాజరై,167.7 సెం.మీ.ఉన్నట్లుగాను, అందువల్ల అతను యూనిఫాం సేవలకు అర్హులని ప్రకటించినందున తప్పుడు ఎత్తు ధృవీకరణ పత్రాన్ని పొందినట్లుగా గుర్తించిన కమీషన్ లోకేష్‌ను ఈ నెల 12న వేర్వేరు వైద్య అధికారుల నుండి సెకెండ్ మెడికల్ ఒపీనియన్ కోసం జిజిహెచ్,విజయవాడకు పంపారు.వారిచ్చిన ధృవీకరణ పత్రం ప్రకారం అతను 167 సెం.మీ కంటే తక్కువ ఎత్తు ఉన్నాడు. ఈ విధంగా వేర్వేరు కొలతలతో జారీ చేసిన మెడికల్ సర్టిఫికెట్‌లు ఉన్నందున,ఎపిపిఎస్‌సి సరైన ఎత్తును నిర్ధారించుకోడానికి అదే రోజున పోలీసు అధికారులు,లీగల్ మెట్రాలజీ సహాయంతో ఎత్తును మరోసారి కొలిచేందుకు అతని కేసును విజయవాడ పోలీసు అధికారులకు రిఫర్ చేశారు. తదుపరి పోలీసు,లీగల్ మెట్రాలజీ చేసిన సర్టిఫికెట్ ప్రకారం ఎత్తు చాలా తక్కువగా ఉన్నందున తద్వారా అభ్యర్థి లోకేష్ పబ్లిక్ పరీక్షణ నిర్వహణ ప్రక్రియలో తప్పుడు ధృవపత్రాలను సమర్పించి ఉద్యోగం పొందడం కోసం ఎపిపిఎస్‌సి వారి కార్యకలాపాలను నిరోధించడం వలన సదరు అభ్యర్థిపై పోలీస్ వారికిరిచ్చిన ఫిర్యాదు పేరకు ఎన్టీఆర్ జిల్లా పోలీస్ కమీషనర్ ఆదేశాల మేకు లోకేష్‌పై ఎపి మాల్‌ప్రాక్టీసెస్ నిరోధక చట్టం,ఇతర సంబంధిత చట్టాల సెక్షన్‌ల క్రింద సూర్యారావుపేట పోలీస్‌స్టేషన్‌లో ఎఫ్‌ఐఆర్ నమోదు చేసామని ఆయన తెలిపారు.కేసు లోతుగా దర్యాప్తు చేస్తున్నామని ఇంకా దీనిలో ఎవరెవరి ప్రమేయముందో దర్యాప్తులో తేలనుందని ఆయన తెలిపారు.

## బ్లడ్ గ్రూప్ మ్యాచ్ కాకున్నా విజయవంతంగా కిడ్నీ మార్పిడి ఆపరేషన్

### -వేదాంత హాస్పటల్లో అరుదైన శస్త్ర చికిత్స

**గుంటూరు, ఆగస్టు 22, ప్రభాతవార్త :** అభివృద్ధి చెందిన ఆధునిక వైద్యం ద్వారా బ్లడ్ గ్రూప్ మ్యాచ్ కాకున్నా వేదాంత హాస్పటల్లో కిడ్నీ మార్పిడి ఆపరేషన్లు విజయవంతంగా నిర్వహిస్తున్నట్లు సీనియర్ కిడ్నీ ట్రాన్స్‌ప్లాంట్ ఫిజిషియన్ డాక్టర్ చింతా రామకృష్ణ తెలిపారు.గుంటూరు వేదాంత హాస్పటల్లో దాత రక్తం వేరే గ్రూపైనా అత్యాధునిక ఇమ్యూనో ఎగ్జాషన్ పద్దతిలో వైద్యులు రోగికి




కిడ్నీ మార్పిడి ఆపరేషన్ చేసి ప్రాణాలు నిలబెట్టారు.జిల్లాలోని కొల్లిపర మండలం చక్రాయపాలెం గ్రామానికి చెందిన 27ఏళ్ళ చందుసాయి కుమార్ ఏడాదిన్నరగా తీవ్రమైన కిడ్నీ వ్యాధితో బాధపడుతూ డయాలసిస్ చికిత్స చేయించుకుంటున్నాడు.ఈ క్రమంలో అతని తల్లి దుర్గ కుమారునికి తన కిడ్నీ దానం చేసేందుకు ముందుకొచ్చింది.అయితే సాయికుమార్ బ్లడ్ గ్రూప్ ఓ పాజిటివ్ కాగా,తల్లి బ్లడ్ గ్రూప్ బి పాజిటివ్‌గా ఉంది.రోగి బ్లడ్ గ్రూప్ దాత బ్లడ్ గ్రూప్ సరిపోకపోవడంతో కిడ్నీ మార్పిడి ఆపరేషన్ తాము నిర్వహించలేమని పలు ఆస్పత్రులు వైద్యులు చేతులెత్తేశారు.దీంతో వారు చివరగా వేదాంత హాస్పటల్ వైద్యుల్ని సంప్రదించగా సీనియర్ యురాలజిస్ట్ డాక్టర్ కెఎస్ఎన్ చారీ సహకారంతో డాక్టర్ చింతా రామకృష్ణ జూలై 28న కిడ్నీ మార్పిడి ఆపరేషన్‌ను విజయవంతంగా నిర్వహించి రోగికి పునర్జన్మ ప్రసాదించారు.దీంతో సాయికుమార్ పూర్తిగా కోలుకోని యధావిధిగా తన పనులు చేసుకోసాగాడు.డాక్టర్ సురేష్,డాక్టర్ శ్రీనివాస్ ఆపరేషన్ నిర్వహణలో పాల్గొన్నట్లు డాక్టర్ చింతా రామకృష్ణ విలేఖరులకు వివరాలు వెల్లడించారు.

## వరిసాగులో సమగ్ర యాజమాన్య పద్ధతులపై రైతులకు అవగాహన

**తెనాలి, ఆగస్టు 22, ప్రభాత వార్త :** ఖరీఫ్, వరి సాగులో సమగ్ర యాజమాన్య పద్ధతుల పట్ల రైతులు పూర్తి స్థాయిలో అవగాహన పెంచుకుని వ్యవసాయశాస్త్రవేత్తల సూచనల మేరకు ఎరువులు వినియోగిస్తూ మెరుగైన దిగుబడులు సాధించాలని జిల్లా వ్యవసాయ సాంకేతిక యాజమాన్య సంస్థ ఆత్మప్రాజెక్టు డైరెక్టర్ పి.రామాంజనేయులు పేర్కొన్నారు. మండలంలోని కొలకలూరు గ్రామ రైతు భరోసా కేంద్రంలో మంగళవారం వ్యవసాయ శాఖ, వ్యవసాయ సాంకేతిక యాజమాన్య సంస్థ సంయుక్త ఆధ్వర్యంలో రైతులకు వరిసాగులో మెళకువులపై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆత్మప్రాజెక్టు డైరెక్టర్ పి.రామాంజనేయులు, ఏరువాక ప్రధాన శాస్త్రవేత్త ఎం.నగేష్ రైతులకు ఖరీఫ్ సాగులో తీసుకోవాల్సిన మెళకువులపై అవగాహన కల్పించారు. ప్రధానంగా వరి కలుపు యాజమాన్య పద్ధతులు సమగ్ర పోషక యాజమాన్యము, పురుగులు, తెగుళ్ళ నివారణ తీసుకోవాల్సిన చర్యలు అనే అంశాలపై రైతులకు అవగాహన కల్పించారు. వరిసాగులో డిఎపి, కాంప్లెక్సు ఎరువులు అధికంగా వాడరాదని సూచించారు. మొదటి దఫా ఎరువులతో పాటుగా ఎకరాకు 25కిలోల పోటాష్ తప్పని సరిగా వాడాలన్నారు. జీవన ఎరువుల ప్రాముఖ్యత గురించి వివరించారు. బురద పదునులో రసాయన ఎరువులు వాడి రెండు రోజుల తరువాత నీటిని పెట్టుకోవాలని సూచించారు. క్షేత్రస్థాయిలో వరిసాగులో కలుపు చర్యలు అనే అంశంపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయాధికారి జి.ప్రేమ్‌సాగరన, జిల్లా రైతు శిక్షణా కేంద్రం వ్యవసాయాధికారి ఎం.రాజవంశీ, ఎఇఓ మోహన్, విఎఎ నాగరాజు తదితరులు పాల్గొన్నారు.



## ఐటిఐలో మూడో విడత ప్రవేశం కొరకు దరఖాస్తులు స్వీకరణ

**తెనాలి, ఆగస్టు 22, ప్రభాత వార్త :** జిల్లాలోని ప్రభుత్వ, ప్రైవేటు ఐటిఐ సంస్థల్లో ఈ విద్యా సంవత్సరం మూడో విడతగా ప్రవేశం కొరకు దరఖాస్తు చేసుకునేందుకు అభ్యర్థులకు ఈనెల 27వ తేది సాయంత్రం 5గంటల లోపు వెబ్‌సైట్ ద్వారా దరఖాస్తు చేసుకునే అవకాశం కల్పించినట్లు ప్రభుత్వ ఐటిఐ కళాశాల ప్రిన్సిపల్ రావి చిన వెంకటేశ్వరరావు మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఐటిఐఎపిజిఓవి.ఐఎన్ వెబ్ సైట్ ద్వారా జిల్లాలోని ప్రభుత్వ ఐటిఐ, ప్రైవేటు ఐటిఐ సంస్థల్లో దరఖాస్తు చేసుకునేందుకు అవకాశం ఉన్నట్లు తెలిపారు. ఈనెల 27 సాయంత్రం 5గంటలలోపు అభ్యర్థులు తమ ఒర్జినల్ సర్టిఫికేట్లతో తప్పని సరిగా తమ పేర్లను నమోదు చేసుకోవాలన్నారు. వెరిఫికేషన్ చేయించుకున్న అభ్యర్థులకు మాత్రమే గవర్నమెంట్ ఐటిఐలో 30వ తేది ఉదయం 9గంటలకు అదే విధంగా అన్ని ప్రైవేటు ఐటిఐల్లోను కౌన్సిలింగ్ 31వ తేదిన ఉదయం 9గంటలకు జరుగుతుందన్నారు. ఇతర వివరాలకు 9347795839, 9014491772లను సంప్రదించాలన్నారు.

## ఐక్యూ లెవల్స్ పెంచే బోదనా పరికరాలు పంపిణీ

**తెనాలి, ఆగస్టు 22, ప్రభాత వార్త :** స్థానిక బాలాజీరావుపేటలో గల భవిత సెంటర్ నందు మంగళవారం సమగ్ర శిక్ష గుంటూరు తరపున మానసిక వైకల్యం కలిగిన ఆరుగురు విద్యార్థులకు ఐక్యూ లెవల్స్ పెంచేందుకు దోహదపడే బోధనా పరికరాలను మండల విద్యాశాఖాధికారి మేకల లక్ష్మీనారాయణ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా లక్ష్మీనారాయణ మాట్లాడుతూ ప్రత్యేక అవసరాలు కలిగిన పిల్లల సంక్షేమం కోసం భవిత కేంద్రాల ద్వారా ప్రభుత్వం ప్రత్యేక శ్రద్ధత చూపెడుతుందన్నారు. తల్లిదండ్రులకు కౌన్సిలింగ్, ఫిజియోతెరఫి, స్పీచ్ తెరఫి, శిక్షణతో పాటుగా మానసిక వైకల్యం ఉన్న ఆరుగురు విద్యార్థులకు ఐక్యూ లెవల్స్ పెంచే విధంగా టీచింగ్ టెర్నింగ్ మెటీరియల్ అందజేయడం జరిగిందన్నారు. ఒక్కొక్క కిట్టు రూ.10వేలు ఉంటుందన్నారు. ఉపాధ్యాయునీలు మానసిక వైకల్యం ఉన్న విద్యార్థుల పట్ల ప్రత్యేక శ్రద్ధ కనబరుస్తూ విద్యాబోదన చేయడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో విద్యార్థుల తల్లిదండ్రులతో పాటుగా మున్సిపల్ ప్రైమరీ పాఠశాల ప్రధానోపాధ్యాయులు షేక్ షరీఫ్, భవిత కేంద్రం ఉపాద్యాయునిలు వై.రజని, డి.సునీత, జయమ్మ, తదితరులు పాల్గొన్నారు.



## సేవా కార్యక్రమాలతో చిరంజీవి జన్మదిన వేడుకలు

**తెనాలి, ఆగస్టు 22, ప్రభాత వార్త :** మెగస్టార్ చిరంజీవి పుట్టిన రోజును పురస్కరించుకుని వంగవీటి రాధారంగా స్మారక కాపు యువజన సేవా సమితి వ్యవస్థాపకులు తన్నీరు శివశంకర్ ఆధ్వర్యంలో మంగళవారం శివాజీచౌక్‌లో స్వచ్ఛంద రక్తధాన శిబిరాన్ని నిర్వహించారు. ప్రముఖ న్యాయవాది పొన్నం విజయ్‌కుమార్ ముఖ్య అతిథిగా పాల్గొని రక్తదాన శిబిరాన్ని ప్రారంభించారు. ప్రభుత్వ వైద్యశాల బ్లెడ్ బ్యాంక్ అధికారులు దాతల నుండి రక్తసేకరణ చేశారు. ఈ సందర్భంగా తన్నీరు శివశంకర్ మాట్లాడుతూ రక్తదాన మహోద్యమానికి ఊపిరి పోసిన మెగస్టార్ చిరంజీవి బాటలో నడుస్తూ ఎన్నో రకాల సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. న్యాయవాది పొన్నం విజయ్‌కుమార్ శివశంకర్ చేపడుతున్న సేవా కార్యక్రమాలను ప్రశంశించారు. స్వచ్ఛందంగా రక్తదానం చేసిన రక్తదాతలకు ఈ సందర్భంగా సర్టిఫికెట్లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో బ్లడ్ బ్యాంక్ మెడికల్ ఆఫీసర్ అంబిక, కొండిశెట్టి గోపి, షేక్ షఫీ, గురజాల ప్రసాద్, సూరవరపు శ్రీను, అడపా సంపత్‌రాయుడు, ల్యాబ్ టెక్నిషియన్స్ మద్దిశెట్టి బాపనయ్య, రమాదేవి, శ్యామల, శ్రీను తదితరులు పాల్గొన్నారు.



## పగిలిన పైప్‌లైన్..వృదాగా పోతున్న నీరు..పట్టించుకోని అధికారులు

**కొల్లివర, అగష్టు 22 ప్రభాతవార్త:** మండల కేంద్రం కొల్లిపర నుండి కొత్తబొమ్మువానిపాలెం వెళ్ళే సబ్‌స్టేషన్ రోడ్డులో కొల్లిపర చానల్‌పై నిర్మించిన వంతెన వద్ద రక్షిత మంచినీటి పథకం పైప్‌లైన్ పగిలిపోయి 15 రోజులు గడుస్తున్నా రిపేర్లు చేయించలేదని కొత్తబొమ్ముమానిపాలెం,దావులూరుపాలెం గ్రామస్తులు ఆరోపిస్తున్నారు.లక్షలాది లీటర్ల నీరు వృదాగా పోతుందని,అంతేకాకుండా పగిలిన పైప్ నుండి వంతెనపైకి నీరు వచ్చి అక్కడే నిలిచిపోవటంతో వంతెనపై వేసిన తారురోడ్డు ఇప్పటికే పాడైపోయిందని..వంతెన కూడా దెబ్బతినే ప్రమాదం ఉందని ప్రజలు చెబుతున్నారు.సంబంధిత అధికారులు తక్షణమే స్పందించి వెంటనే పైప్‌లైన్‌కు మరమ్మత్తులు చేపట్టాలని ప్రజలు కోరుతున్నారు.



## రాష్ట్ర స్థితిగతులు మారాలంటే చంద్రబాబును సిఎంని చేయాలి

**రాష్ట్ర తెలుగు రైతు కార్యనిర్వాహక కార్యదర్శి వంగా సాంబిరెడ్డి**

**కొల్లిపర,అగష్టు 22 ప్రభాతవార్త:** రాష్ట్ర స్థితిగతులు మారాలంటే ప్రజలు నారా చంద్రబాబునాయుడును 2024 ఎన్నికల్లో ముఖ్యమంత్రిని చేయాలని రాష్ట్ర తెలుగు రైతు కార్యనిర్వాహక కార్యదర్శి వంగా సాంబిరెడ్డి అన్నారు.మండల పరిధిలోని జెముడుబాడుపాలెం గ్రామంలో భవిష్యత్తుకు గ్యారంటీ టీడీపీ



మేనిఫెస్టోను రాష్ట్ర తెలుగు రైతు కార్యనిర్వాహక కార్యదర్శి వంగా సాంబిరెడ్డి,టీడీపీ మండల అద్యక్షుడు భీమవరపు చిన కోటిరెడ్డి,టీడీపీ నేతలు గుడిబండి గోవర్ధనరెడ్డి,టీడీపీ జిల్లా కార్యదర్శి కంచర్ల అమృతరాజు నాయకులతో కలసి ప్రజలకు వివరించారు.జెముడుబాడుపాలెం గ్రామ వీధులలో ప్రతి ఇంటికీ వెళుతూ భవిష్యత్తుకు గ్యారంటీ కరపత్రాలు పంపిణీ చేస్తూ జగన్‌రెడ్డి చేస్తున్న అరాచక పాలన ప్రజలకు వివరించారు.ఈ సందర్భంగా సాంబిరెడ్డి మాట్లాడుతూ వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం అబద్దపు ప్రచారాలతో ప్రజలను మోసం చేస్తుందన్నారు.రాష్ట్రంలో జగన్మోహన్‌రెడ్డి అరాచక పాలన చేస్తున్నారన్నారు.అసమర్ధ వైసీపీ పాలనతో ప్రజలు విసిగి పోయారన్నారు.కార్యక్రమంలో టీడీపీ నాయకులు కొల్లి కోటిరెడ్డి,గల్లె గంగాధర్,సిద్దెల రత్నబాబు,పసుపులేటి కృష్ణ,సిద్దెల పోతయ్య,మున్నంగి జ్ఞానయ్య,యల్లమాటి కిషోర్,పిడపర్తి గోపి,సిద్దెల అనిల్,వరికూటి సోమయ్య తదితరులు పాల్గొన్నారు.

# బాపట్ల జిల్లా వార్త



● వేమూరు ● రేపల్లె ● బాపట్ల ● పర్చూరు ● అద్దంకి ● చీరాల

## విధుల్లో అలసత్వం వహిస్తే ఇంటికే

**- డోర్ టు డోర్ సర్వే పూర్తయినట్లే- నియోజకవర్గ ఓటు నమోదు అధికారి యడ్లపల్లి హరిహరనాథ్**

**పొన్నూరు, ఆగస్టు 22,ప్రభాతవార్త:** ఎన్నికలకు సంబంధించి ప్రస్తుతం జరుగుతున్న ప్రక్రియలో ఏ స్థాయి అధికారి అలసత్వం వహించినా ఉపేక్షించబోమని నియోజకవర్గ ఓటు నమోదు అధికారి(ఎలక్ట్రోరల్ రిజిస్ట్రేషన్ అధికారి) యడ్లపల్లి హరిహరనాథ్ హెచ్చరించారు. స్థానిక తహాశీల్దార్ కార్యాలయంలో నియోజకవర్గస్థాయి గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల నాయకులు, సూపర్‌వైజర్లు, బిఎల్వోలకు విడివిడిగా జరిగిన సమావేశంలో హెచ్చరించారు. ఎన్నికల కమీషన్ ఆదేశాల మేరకు గత నెల రోజుల నుంచి ఓటర్ల జాబితా డోర్ టు డోర్ సర్వే పూర్తయింద న్నారు. ఈ నెల రోజుల నుంచి వచ్చిన అర్జీల గురించి రాజకీయ నాయకులకు వివరించారు. ఎక్కడైనా ఎవైనా సమస్య లుంటే తప్పని సరిగా తమ దృష్టికి తీసుకు రావాలన్నారు. డోర్ టు డోర్ సర్వేలో తొలగించిన క్లెయింలకు సంబంధించిన వాటిని జిల్లా కలెక్టర్ తనిఖీ చేస్తారన్నారు. తాను, ఇతర తహశీల్దార్లు కూడా తొలగించిన క్లెయింలను పరిశీలించడం జరుగుతుందన్నారు. ఓటర్ల జాబితా పక్కాగా ఉండాలన్నదే ఎన్నికల కమిషన్ యొక్క ముఖ్య ఉద్దేశమన్నారు. జాబితాపై ఎలాంటి వివాదాలకు, ఆపోహలకు తావులేకుండా పూర్తి చేసినట్లు చెప్పారు. ఈ సందర్భంగా కొంతమంది రాజకీయ పార్టీల నాయకులు బిఎల్వోలు డోర్ టు డోర్ తిరగకుండా ఒకేచోట కూర్చుని వారి ఇష్టం వచ్చినట్లు జాబితాలను తయారు చేశారని అధికారుల దృష్టికి తెచ్చారు. అందుకు స్పందించిన హరిహరనాథ్ ఏ బిఎల్వో అయినా అవకతవకలకు పాల్పడినట్లు రాజకీయ పార్టీల నాయకులకు అనిపిస్తే వ్రాత పూర్వకంగా ఫిర్యాదు చేస్తే తప్పకుండా విచారణ చేసి సంబంధిత బిఎల్వోపై చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. ఇప్పటికే పెదకాకాని మండలంలో ఒక బిఎల్వోను సస్పెండ్ చేసినట్లు చెప్పారు. ఫిర్యాదు చేసే రాజకీయ పార్టీ నాయకులు పక్కా సమాచారంతో ఫిర్యాదు చేయాలని కోరారు. సమావేశంలో పొన్నూరు, పెదకాకాని తహశీల్దార్లు ఎస్.శ్రీకాంత్ కేదార్‌నాథ్, రత్నం, చేబ్రోలు డిప్యూటీ తహశీల్దార్ ప్రణతి, ఎన్నికల డిప్యూటీ తహశీల్దార్ సివిఎల్ ఫణికుమార్, సీనియర్ అసిస్టెంట్ ఆనందరావు, కంప్యూటర్ ఆపరేటర్లు, సయ్యద్ లాల్, సిరాజ్, వైకాపా నాయకులు అమిరినేని సాంబశివరావు, గోపిశెట్టి వాసు, టిడిపి నాయకులు మాదల వెంకటేశ్వరరావు, బండ్లమూడి బాబూరావు, లక్ష్మీనారాయణచౌదరి, కాంగ్రెస్ పార్టీ నాయకుడు జక్కా శ్రీనివాసరావు, బిజెపి నాయకుడు మొగిలిపువ్వ సాంబశివరావు, పాల్గొన్నారు.



## అసత్యాలతో మోసం చేస్తున్న ఎమ్మెల్యే కిలారి రోశయ్య

**- మాజీ ఎమ్మెల్యే ధూళిపాళ్ళ నరేంద్రకుమార్**

**పొన్నూరు, ఆగస్టు 22,ప్రభాతవార్త:** ఎమ్మెల్యే కిలారి వెంకట రోశయ్య నియోజకవర్గ ప్రజలను అసత్యాలతో మోసం చేసే కార్యక్రమానికి తెరలేపారని, త్వరలో సాధారణ ఎన్నికలు సమీపిస్తున్న తరుణంలో ప్రజలను భ్రమల్లో ముంచి పబ్బం గడుపుకోవాలని చూస్తున్నారని మాజీ ఎమ్మెల్యే ధూళిపాళ్ళ నరేంద్రకుమార్ అన్నారు. స్థానిక టిడిపి కార్యాలయంలో మంగళవారం జరిగిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఎమ్మెల్యే కిలారి అసత్యాల పునాదులపై గోడలు కట్టే ప్రయత్నం చేస్తున్నారని, వీరి మాయ మాటలు నమ్మేవారు పొన్నూరులో లేరన్న విషయాన్ని గుర్తిస్తే మంచిదన్నారు. జిబిసి రోడ్డులోని కొమ్మమూరు కాలువ(బకింగ్ హామ్ కెనాల్)పై బ్రిడ్జి నిర్మాణం కోసం శంఖుస్థాపన చేసిన రోశయ్య, వైకాపా ప్రభుత్వంలోనే సుదీర్ఘకాలంగా పెండింగ్‌లో ఉన్న పనులను తామే పూర్తి చేస్తున్నామనే భ్రమలు కల్పించే ప్రయత్నం చేశారన్నారు. వాస్తవానికి నాటి టిడిపి ప్రభుత్వం హయాంలో బ్రిడ్జి నిర్మాణం కోసం జీవో నెం.93ద్వారా పనులను ఆమోదించడం జరిగిందాన్నరు. అప్పట్లో రోడ్లు, భవనాల శాఖామంత్రి చింతలకాల అయ్యన్నపాత్రుడు స్వయంగా బ్రిడ్జిని పరిశీలించి నిర్మాణ ఆవశ్యకతను గుర్తించి 2018 ఫిబ్రవరి 23వ తేదీన రూ.25కోట్లతో బ్రిడ్జి నిర్మాణం కోసం బెయిలీ బ్రిడ్జి నిర్మాణంతో సహా అనుమతులు ఇచ్చారని గుర్తు చేశారు. కాలువ రెండువైపులా గోడలు నిర్మించి వాటిపై బెయిలీ బ్రిడ్జి నిరి ్మంచాల్సిన తరుణంలో ఎన్నికలు రావడం, ప్రభుత్వం మారడం జరిగిందన్నారు. నూతనంగా 2019లో అధికారంలోకి వచ్చిన వైకాపా ప్రభుత్వం ఆ పనులను అర్థాంతరంగా ఆపేసిందన్నారు. ఇదే పనికోసం 2020 డిసెంబర్ 23న ఎన్‌డిపి ప్రోగ్రాం ద్వారా 34కోట్లతో బ్రిడ్జి నిర్మిస్తామని ఇప్పటి పాలకులు కొత్తగా జీవో తెచ్చారని గుర్తు చేశారు. 2020లో జీవో తెచ్చిన ఈ ఎమ్మెల్యే కిలారి ఈ మూడేళ్ళ కాలంలో బ్రిడ్జి పనులు ఎందుకు పూర్తి చేయలేకపోయారో కారణం చెప్పాలని నిలదీశారు.రాష్ట్ర వ్యాప్తంగా న్యూ డెవలప్‌మెంట్ బ్యాంకు నిధులతో సాగుతున్న పనులన్నీ రాష్ట్ర ప్రభుత్వం నిర్లక్ష్యంతో ఆగిపోయాయన్నారు. ఓ వైపు బెయిలీ బ్రిడ్జి నిర్మాణంలో ఉండగా, ఈ పనులను ఎమ్మెల్యే కిలారి ఎందుకు కొనసాగించలేకపోయారన్నారు. అసత్యాలతో ఎల్లకాలం మోసం చేయలేరన్న సత్యాన్ని ఎమ్మెల్యే కిలారి తెలుసుకోవాలన్నారు. సమావేశంలో టిడిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



## ఏపి ఎస్‌ఆర్‌ఎంలోఫ్రెషర్స్ డే సందడి

**మంగళగిరి, ఆగస్టు 22, ప్రభాతవార్త :** ఏపి ఎస్ఆర్ఎం విశ్వవిద్యాలయంలో మంగళవారం ఉడాన్ పేరిట ఫ్రెషర్స్ డే కార్యక్రమం సందడిగా జరిగింది.2023-24విద్యా సంవత్సరం బిటెక్ ఇంజనీరింగ్‌లో ప్రవేశాలు పొందిన విద్యార్థుల పరిచయ కార్యక్రమాన్ని వైస్ చాన్సలర్ ఆచార్య మనోజ్‌కుమార్ ఆరోరా ప్రారంభించారు. వర్సిటీలోని వివిధ కోర్సులు,ఆయా విభాగాల అదిపతులను పరిచయం చేసి నూతన విద్యార్థులకు స్వాగతం పలి కారు.అంతర్జాతీయ స్థాయి విద్యా ప్రమాణాలను అందించే దిశగా ఏపి ఎస్ఆర్ఎంను ఏర్పాటు చేయడం జరిగిందని,ఇక్కడ విద్యార్థులకు అవసరమైన అన్ని వసతులు లభ్యమవుతున్నాయని పేర్కొన్నారు.విద్యార్థులు క్రమశిక్షణతో విద్యను అభ్యసించాలని,టెక్నాలజీని అందిపుచ్చుకోవాలని హాజరైన వక్తలు పేర్కొన్నారు.ఐఐటి రూర్కీ ప్రొఫెసర్ ఆచార్య వినయ్ నంగియా,నెక్టార్ లైఫ్ సైన్సెస్ లిమిటెడ్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ డాక్టర్ దినేష్ దువా,ఇన్ఫోటెక్నిక్స్ గ్రూప్ ఫౌండర్ సంజీవ్ భవాని తదితరులు విద్యార్థులకు అవసరమైన పారిశ్రామిక అవసరాలు,నూతన సృజనల గురించి వివరించారు.మాజీ ఐఎఎస్ అధికారి వివేక్ ఆత్రే స్ఫూర్తి,సమైక్యత,సృజనాత్మకతల గురించి వివరించి విద్యార్థులు అడిగిన పలు సందేహాలను నివృత్తి చేశారు.కార్యక్రమంలో వర్సిటీ వైస్ చాన్సలర్ ఆచార్య మనోజ్ ప్రేమ్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.కుమార్ అరోరా,రిజిస్ట్రార్ డాక్టర్ ఆర్ ప్రేమ్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.



## గొప్ప మానవతావాది మెగాస్టార్ చిరంజీవి : కంకణాల శంకర్

**మంగళగిరి, ఆగస్టు 22, ప్రభాతవార్త :** మంగళగిరి బ్లడ్ బ్యాంక్,ఆక్సిజన్ బ్యాంక్ ఏర్పాటుచేసి ప్రజల ప్రాణాలు కాపాడిన గొప్ప మానవతావాది మెగాస్టార చిరంజీవి అని కంకణాల శంకర్ పేర్కొన్నారు.మెగాస్టార్ చిరంజీవి పుట్టినరోజు వేడుకలు కంకణాల శంకర్ ఆద్వర్యంలో మంగళగిరి మండలం కాజా టోల్‌ప్లాజా సమీపంలోని ఆమోదిని అనాథ బాలికల శరణాలయంలో మంగళవారం ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా పిల్లలకు పండ్లు పంపిణీ చేశారు.అనంతరం కేక్ కట్ చేసి పిల్లలకు తినిపించారు.కంకణాల శంకర్ మాట్లాడుతూ చిరంజీవి స్పూర్తితో అభిమానులమైన తాము కూడా సేవా కార్యక్రమాలు చేస్తున్నామన్నారు.అనేకమంది రోగులకు రక్తదానం చేశారని చెప్పారు.కరోనా సమయంలో రాష్ట్ర యువత ఉపాధ్యక్షుడు చిరంజీవి చారిటబుల్ ట్రస్ట్ ఆద్వర్యంలో నిర్వహించిన ఆక్సిజన్ బ్యాంక్ నిర్వహణ బాధ్యతలు తాను చూశానని చెప్పారు.ఇకముందు కూడా మెగాస్టార్ స్పూర్తితో సేవా కార్యక్రమాలు చేస్తామన్నారు.కార్యక్రమంలో గుణశేఖర్,రాగం సుధాకర్,నీలాద్రి వంశీ,కంకణాల రవితేజ,శశి,మురళీ,ఈశ్వర్,గోపి,కార్తీక్,రాధ పాల్గొన్నారు.



## నా ప్రత్యక్ష రాజకీయ ప్రవేశానికి సంబంధించిన వివరాలు నేనే స్వయంగా ప్రకటిస్తా

**బాపట్ల ఆగస్టు22,ప్రభాతవార్త :** తన ప్రత్యక్ష రాజకీయ ప్రవేశానికి సంబంధించిన వివరాలను తానే స్వయంగా ప్రకటిస్తానని మాజి ఎమ్మెల్సీ అన్న ం సతీష ్ ప్రభాకర్ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తాను నియోజకవర్గంలో రాజకీయప్రస్థానం,రెండుసార్లు ఎమ్మెల్యేగా పోటీ,ఎమ్మెల్సీగా నియోజకవర్గ అభివృద్ధి,ప్రజల యొక్క సమస్యల పరిష్కార విషయంలో పనితీరు వంటి అంశాలను ఇటివల కాలంలో వివిధ సందర్భాల్లో మీడియా ద్వారా వివరించటం జరిగింద న్నారు.2019లో శాసన సభ ఎన్నికల తరువాత ఇంకా 2 సంవత్స రాల3 నెలల కాలము మిగిలినా తన పదవికి రాజీనామా చేసి ప్రత్యక్ష రాజకీయాలకు ఎందుకు దూరంగా ఉండవల్సి వచ్చింది కూడా వివరించానన్నారు. నేను మరళా ప్రత్యక్ష రాజకీయాల్లోకి ప్రవేశించే సందర్భంలో అది ఏ విధంగా ,ఏ రాజకీయ పార్టీ ద్వారా అనేటువంటి వివిధ అంశములను నా సన్నిహితులు,శ్రేయోభిలాషులు, నా రాజకీయ పున: ప్రవేశాన్ని అవసరాన్ని అకాంక్షించే ప్రజలు అందరితో చర్చింది వారి అభిప్రాయాలకు అనుగుణంగా తగిన నిర్ణయం తీసుకోవడం జరుగుతుందన్నారు. సదరు నిర్ణయాన్ని నేనే స్వయంగా మీడియా ద్వారా,వ్యక్తిగతంగా అందరి కి వివరంగా ఎందుకు ఏ నిర్ణయాలు తీసుకోవలసి వచ్చిందో తెలియజేస్తానన్నారు. అయితే కొన్ని పత్రికలు,మీడియాలో తేదిలతో ఏదో ఒక రాజకీయ పార్టీలో చేరబోతున్నట్లుగా ,ఇంకా అనేక రకరకాల వార్తలు ప్రచురితమవుతున్నాయన్నారు. నేనే స్వయంగా అన్ని విషయాలు వెల్లడించే వరకు ఇటు వంటి వార్తలకు ప్రాధాన్యం ఇవ ్వవలసిన అవసరం కాని,నమ్మటం కాని చేయవలసిన అవసరం లేద న్నారు. నా ప్రత్యక్ష రాజకీయ ప్రవేశం సంబంధించి అన్ని వివరాలు నేనే స్వయంగా అందరి అభిప్రా యాలకు అనుగుణంగా ప్రకటిస్తానన్నారు. ఈ విషయంలో నా అభిమానులు, సన్నిహితులు, నియోజకవర్గ ప్రజలు ఎటువంటి సందిగ్ధతకులోను కావల్సిన అవసరం లేదని ఆయన తెలిపారు.



మాట్లాడుతున్న మాజి ఎమ్మెల్సీ అన్నం సతీష్ ప్రభాకర్

## 27న శ్రీ అష్టలక్ష్మీ హరిద్రశృంగ కుంకుమార్చన

**బాపట్ల ఆగస్టు22,ప్రభాతవార్త :** బాపట్ల పట్టణంలోని చీల్ రోడ్డులో వెంచేసి యున్న పాండురంగస్వామి దేవాలయ ప్రాంగణంలో ఈ నెల 27వ తేదిన శ్రీ అష్టలక్ష్మి హారిద్రశృంగ కుంకుమార్చన,,కమలపుష్ప సహిత నానావిధ పుష్పార్చన,అభిషేక కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు లలితాత్రిపుర సుందరిపీఠ నిర్వహకులు నెమలికంటి హానుమంతరావు తెలిపారు.ఈ సందర్భంగా మంగళవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ శ్రీ అష్టలక్ష్మి ప్రియ హారిద్రశృంగ కుంకుమార్చన సహిత నానావిధ పుష్పార్చనా యుక్త అష్టాదశనైవేద్య పూర్వక శ్రీ లక్ష్మి కుబేర హోమార్చన కార్యక్రమంలో భక్తులు అదిక సంఖ్యలో పాల్గొనాలని ఆయన కోరారు. అధివారం నాడు మూల,పూర్వాషాడ నక్షత్రాల కలయిక ఒకే రోజున అత్యంత అరుదుగా సంభవించే విశేష యోగకాలం ఈ విశేష పర్వదినాన చీల్‌రోడ్డు శ్రీ పాండురంగ స్వామి దేవాలయప్రాంగణంలో అత్యంత వైభవంగా నిర్వహించటం జరుగుతుందన్నారు. అభిషేకం కార్యక్రమంలో పాల్గొనదల్చిన భక్తులు ఈ నెల 25వ తేది లోపు మీమీ గోత్రనామాలు రొంపిచర్ల కేశవాచార్యులు 7386444371,లక్ష్మికుబేర హోమార్చన ,అష్టాదశ నైవేద్యాలు,ఈ మహిమాన్విత కార్య క్రమానికి ఇతో దికంగా సహాకరించగోరు వారు నెమలికంటి హానుమంతరావు 9701489906 నెంబర్‌లో సంప్రదించాలని ఆయన కోరారు.



## బెల్టు షాపులు నిర్వహిస్తే చర్యలు తప్పవు

**పొన్నూరు, ఆగస్టు 22,ప్రభాతవార్త:** మద్యం బెల్టు షాపులు నిర్వహిస్తే కఠిన చర్యలు తప్పవని స్పెషల్ ఎన్‌ఫోర్స్‌మెంట్ బ్యూరో స్టేషన్ సిఐ సుకన్య హెచ్చరించారు. మండల పరిధిలోని బ్రాహ్మణ కోడూరు గ్రామంలో ఎన్.తిరుపతమ్మ అనే మహిళ మద్యం అక్రమంగా విక్రయిస్తుండడంతో ఆమెను అరెస్టు చేశారు. ఆమె వద్ద ఉన్న37మద్యం బాటిళ్ళను స్వాధీనం చేసుకొన్నారు. ప్రభుత్వం బెల్టు షాపులను పూర్తిగా నిషేధించిందని, ఎవరైనా బెల్టు షాపులు నిర్వహిస్తే బెల్టు తీస్తామని హెచ్చరించారు. గంజాయిని పూర్తిగా నిషేధించడం జరిగిందని, ఎవరైనా గంజాయి విక్రయాలు జరిపినా, వినియోగించినా కేసులు నమోదు చేస్తామన్నారు. ప్రజలు కూడా చైతన్యవంతులై అసాంఘిక కార్యక్రమాలు ఎక్కడ జరిగినా తమ దృష్టికి తీసుకురావాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎస్సై గీతిక, సిబ్బంది ఉన్నారు.



## రికార్డులు సక్రమంగా ఉంచుకోవాలి

**- మండల విద్యాశాఖాధికారి కె.శ్రీనివాసరెడ్డి**

**పొన్నూరు, ఆగస్టు 22,ప్రభాతవార్త:** పాఠశాలకు, విద్యార్థులకు సంబంధించిన అన్ని రికార్డులను పక్కాగా, సక్రమంగా ఉంచుకోవాల్సిన బాధ్యత ప్రధానోపాధ్యాయుడు, ఉపాధ్యాయులపై ఉంటుందని మండల విద్యాశాఖాధికారి-2 కె.శ్రీనివాసరెడ్డి ఆదేశించారు. మండల పరిధిలోని పచ్చలతాడిపర్రు మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలను మంగళవారం ఆయన ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా విద్యార్థుల హాజరును పరిశీలించారు. విద్యార్థులకు జగనన్న విద్యా కానుకలను సక్రమంగా అందించారా? లేదా? అన్న విషయాలను పరిశీలించారు. విద్యార్థులకు సంబంధించిన రికార్డులను సక్రమంగా ఉంచారా? లేదా? అనే విషయాలను పరిశీలించారు. ఇటీవల జరిగిన పరీక్షలకు సంబంధించిన మార్కులను, విద్యార్థుల ప్రగతి కార్డులను చూశారు. విద్యార్థులతో కొద్దిసేపు ముచ్చటించారు.ప్రతి విద్యార్థికి చదవడం, వ్రాయడం నేర్పించాలని ఆదేశించారు. మధ్యాహ్న భోజన పథకాన్ని పరిశీలించారు. ప్రభుత్వం నిర్దేశించిన మెనూ అమలవుతుందా..?లేదా? అనే విషయాలను పరిశీలించారు. విద్యార్థులకు ఆహార పదార్ధాలను రుచి, శుచిగా తయారు చేసి వడ్డించాలన్నారు. పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు, ఉపాధ్యాయులు ఎంఈఓను సత్కరించారు.



## ఐవోటీతో విద్యార్థులకు ఉజ్వల భవిష్యత్

**- పర్పుల్ టెక్నాలజీస్ సీనియర్ సాఫ్ట్‌వేర్ డెవలపర్ రామక్రిష్ణ**

**పొన్నూరు, ఆగస్టు 22,ప్రభాతవార్త:** ఐవోటీ(ఇంటర్నెట్ ఆఫ్ థింగ్స్)లో పట్టుసాధించిన విద్యార్థులకు ఉజ్వల భవిష్యత్ ఉంటుందని పర్పుల్ టెక్నాలజీస్ సీనియర్ సాఫ్ట్‌వేర్ డెవలపర్ రామక్రిష్ణ అన్నారు. చేబ్రోలు మండలం, వడ్లమూడి విజ్ఞాన్స్ లారా ఇంజనీరింగ్ కళాశాలలోని ఈసీఈ డిపార్టుమెంట్, పర్పుల్ టెక్నాలజీస్‌ల సంయుక్త ఆధ్వర్యంలో మూడో సంవత్సరం మొదటి సెమిస్టర్ విద్యార్థులకు ఆర్డినో అండ్ ఐవోటీలపై రెండు రోజుల పాటు నిర్వహించనున్న వర్క్‌షాప్‌ను మంగళవారం ఘనంగా ప్రారంభించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన పర్పుల్ టెక్నాలజీస్ సీనియర్ సాఫ్ట్‌వేర్ డెవలపర్ రామక్రిష్ణ మాట్లాడుతూ స్మార్ట్ హోమ్ ఆటోమేషన్, ఆరోగ్య సేవలు, ఇండస్ట్రియల్ ఐవోటీ, అగ్రికల్చర్, స్మార్ట్ సిటీస్ వంటి రంగాలకు ఈ టెక్నాలజీ ఎంతగానో ఉపయోగపడుతుందన్నారు. ఆర్డినో, ఐవోటీ టెక్నాలజీల గురించి చాలా తక్కువ మందికి తెలుసునని, భవిష్యత్‌లో ఈ టెక్నాలజీలు మానవ జీవితంలో ముఖ్య భాగం కానున్నాయని తెలియజేశారు. వ్యవసాయ రంగంలో ఈ టెక్నాలజీ ద్వారా రైతులు ఇంటి వద్ద నుంచే నీటి మోటార్లను కంట్రోల్ చేయవచ్చునన్నారు. ఐవోటీ సహాయంతో ఆరోగ్య రంగంలో సామాన్య ప్రజల ఆరోగ్య పర్యవేక్షణ, రక్తపోటు, హార్ట్ రేటులను మానిటరింగ్ చేయవచ్చన్నారు. అంతేకాకుండా హాస్పిటల్ అడ్మిట్ అయిన రోగి కదలికలను కూడా గమనించవచ్చని తెలిపారు. విద్యార్థుల్లో నైపుణ్యాలు, నాయకత్వ లక్షణాలు పెంపొందించడానికి ఇలాంటి వర్క్‌షాపులు ఉపయోగపడుతాయని చెప్పారు. ఉజ్వల భవిష్యత్ కోసం ఒకరికొకరు ప్రోత్సాహన్ని ఇచ్చిపుచ్చుకోవడం ద్వారానే విద్యార్థులకు ఉజ్వల భవిష్యత్ సాధ్యమని అన్నారు. కార్యక్రమంలో విజ్ఞాన్స్ లారా ఇంజనీరింగ్ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ కె.ఫణీంద్రకుమార్, ఆయా విభాగాల అధిపతులు, విద్యార్థులు పాల్గొన్నారు.



# నామమాత్రపు ఎన్నికల్లో గెలిచి గొప్పలు పోతున్నారు

**లోకేష్‌కు ముఖ్యమంత్రిని విమర్శించే అర్హత లేదు- ఎమ్మెల్యే పీఆర్కే**



**మాచర్ల, ఆగస్టు 22 ప్రభాతవార్త:** నామమాత్రపు పంచాయతీ ఎన్నికల్లో గెలిచి టీడీపీ నేతలు గొప్పలు చెప్పుకుంటున్నారని ప్రభుత్వ విప్, మాచర్ల శాసనసభ్యుడు పిన్నెల్లి రామకృష్ణారెడ్డి ఎద్దేవా చేశారు. పట్టణంలోని తన కార్యాలయంలో మంగళవారం ఆయన విలేకరులతో మాట్లాడారు. ప్రజలంతా ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి వైపే ఉన్నారన్నారు. 810 మంది సర్పంచ్‌లను గెలిపించడమే ఇందుకు నిదర్శనమని చెప్పారు. రానున్న ఎన్నికల్లోనూ అత్యధిక మెజార్టీతో జగన్‌మోహన్‌రెడ్డి మరోమారు ముఖ్యమంత్రిని చేయడం ఖాయమని ధీమా వ్యక్తం చేశారు. ఎమ్మెల్యేగా కూడా గెలవలేని లోకేష్‌కు అత్యధిక మెజార్టీతో ముఖ్యమంత్రి పీటం అధిరోహించిన జగన్‌మోహన్‌రెడ్డిని విమర్శించే అర్హత లేదన్నారు. అధికారం కోసం తండ్రి కొడుకులు కళ్లబొల్లి మాటలు చెబుతున్నారన్నారు. ప్రజలు వీటిని నమ్మే పరిస్థితిలో లేరన్నారు. జగనన్న సురక్ష కార్యక్రమం ద్వారా అధికారులు ఇంటింటికి తిరిగి ప్రజల సమస్యలను తెలుసుకొని తక్షణమే పరిష్కరించారని గుర్తు చేశారన్నారు. ప్రజాప్రతినిధులంతా నిత్యం ప్రజలకు అందుబాటులో ఉంటూ నియోజకవర్గాల్లో గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమాల్లో పాల్గొంటూ వారి సమస్యలను తెలుసుకొని పరిష్కరిస్తున్నారన్నారు. చంద్రబాబు, లోకేష్‌బాబులు ఎన్ని కుయుక్తులు పన్నినా జగనన్న గెలుపును ఆపలేరన్నారు. రానున్న ఎన్నికల్లో వారికి ప్రజలు బుద్ధి చెబుతారన్నారు. ఎమ్మెల్యే పీఆర్కే వెంట మాచర్ల మున్సిపల్ చైర్మన్ మాచర్ల చిన ఏసోబు, జిల్లా వ్యవసాయ సలహా మండలి చైర్మన్ కుర్రి సాయిమార్కొండారెడ్డి, మాజీ చైర్మన్ బోయ రఘురామిరెడ్డి, కౌన్సిలర్ సంతోష్ తదితరులు ఉన్నారు.

# సుపరిపాలన అందించడమే ప్రభుత్వ ధ్యేయం

**మాచర్ల, ఆగస్టు 22 ప్రభాతవార్త:** ప్రజల సమస్యలను తెలుసుకొని వాటిని పరిష్కరించి సుపరిపాలన అందించడమే ప్రభుత్వ ధ్యేయమని ప్రభుత్వ విప్, వైసీపీ జిల్లా అధ్యక్షుడు, మాచర్ల శాసనసభ్యుడు పిన్నెల్లి రామకృష్ణారెడ్డి అన్నారు. మంగళవారం పట్టణంలోని 11వ వార్డులో జరిగిన గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు. ప్రజలు ఏవైనా సమస్యలుంటే తమ దృష్టికి తీసుకొస్తే పరిష్కరిస్తామన్నారు. వార్డుల్లో మౌలిక వసతుల కల్పనకు ప్రభుత్వం కోట్లాధి రూపాయల నిధులను వెచ్చిస్తోందన్నారు. వైసీపీ పాలనలో పట్టణాలు ఎంతగానో అభివృద్ధి చెందాయన్నారు. శివారు కాలనీల్లో సైతం తాగునీరు, సీసీ రోడ్లు, పారిశుధ్యం, వీధిలైట్లు ఏర్పాటు చేసి సుందరంగా తీర్చిదిద్దామన్నారు. దళారీ వ్యవస్థ లేకుండా సంక్షేమ పథకాలను పారదర్శకంగా అర్హులకు అందిస్తున్నామన్నారు. రాష్ట్రానికి సుపరిపాలన అందిస్తున్న ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి వెంటే జనం నిలుస్తున్నారన్నారు. అర్హులందరికీ ప్రభుత్వ పథకాలు అందేలా పటిష్ట చర్యలు తీసుకున్నారన్నారు. విలేజ్ హెల్త్ క్లినిక్‌ల ద్వారా మెరుగైన వైద్యం గ్రామాలకు చేర్చిన ఘనత ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డికే దక్కుతుందన్నారు. దళారీ వ్యవస్థ లేకుండా నేరుగా లబ్ధిదారుని బ్యాంకు అకౌంట్‌లోనే నగదు జమ అయ్యేలా చేస్తున్నారన్నారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలు కోసం ప్రభుత్వ కార్యాలయాలు చుట్టూ తిరిగే పనిలేకుండా వాలంటీర్ల ద్వారా నేరుగా ఇంటికే పథకాలు చేరుస్తున్నారని చెప్పారు. రైతు భరోసా కేంద్రాలు ఏర్పాటు చేసి రైతులకు వ్యవసాయంలో మెళకువలు సూచిస్తూ వ్యవసాయం లాభసాటిగా చేశారన్నారు. పింఛన్ నగదు పెంచడమే కాకుండా ప్రతినెలా ఒకటో తేదీ నాటికే పింఛన్ నేరుగా లబ్ధిదారునికి అందేలా చేసిన ఏకైక ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి అన్నారు. డ్వాక్రా మహిళలు జీవనోపాధికి కల్పించి వారు ఆర్థికంగా రాణించేందుకు కోట్లాది రూపాయల రుణాలు అందిస్తున్నారన్నారు. కుల, మత, రాజకీయాలకు అతీతంగా వైసీపీ ప్రభుత్వంలో ప్రతి కుటుంబం లబ్ధి పొందిందన్నారు. ప్రతి పల్లెలో గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమానికి ప్రజల నుంచి మంచి స్పందన వస్తుందన్నారు. రానున్న రోజుల్లో కూడా వైసీపీ ప్రభుత్వమే కావాలని ప్రజలు కోరుకుంటున్నారన్నారు. సంక్షేమ పథకాలు విస్తృతంగా అందాలంటే మరోమారు జగనన్నను ముఖ్యమంత్రిని చేసుకుందామని పిలుపునిచ్చారు. ఇంటింటికి తిరిగి సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ మాచర్ల చిన ఏసోబు, తురకా కిషోర్, బోయ రఘురామిరెడ్డి, యర్రాకుల సిద్ధయ్య, వేముల కల్యాణి, చావా బాలస్వామిరెడ్డి, మందా సంతోష్, మస్తాన్, మురళి, వెంకటేశ్వర్లు, జలీల్, కిషోర్, లెనిన్‌బాబు తదితరులు పాల్గొన్నారు.



# జనసేన ఆధ్వర్యంలో మెగాస్టార్ చిరంజీవి జన్మదిన వేడుకలు



**మాచర్ల, ఆగస్టు 22 ప్రభాతవార్త:** జనసేన పార్టీ ఆధ్వర్యాన మాచర్ల పట్టణంలో మెగాస్టార్ చిరంజీవి జన్మదిన వేడుకలను మంగళవారం ఘనంగా నిర్వహించారు. వారు మాట్లాడుతూ ఎటువంటి అండదం డలు లేకుండా సినీ పరిశ్రమలోకి అడుగుపెట్టి నేడు ఎంతో మందిని ఆదుకుంటున్న మహోన్నత వ్యక్తి చిరంజీవి అని కొనియాడారు. కరోనా విపత్కర పరిస్థితుల్లో బ్లడ్ బ్యాంకు ద్వారా ఎంతో మందికి ప్రాణదాతగా నిలిచారన్నారు. అనంతరం కేక్‌ను కట్ చేసి పంచిపెట్టారు. ఇటీవల కాలంలో చిరంజీవిపై విమర్శలు పెరిగిపోయాయని, అవి సమంజసం కాదని అన్నారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ జిల్లా కార్యదర్శి పులి హరి, మండల అధ్యక్షుడు సాంబశివరావు, మండల అధ్యక్షుడు సాంబశివరావు, కృష్ణబాబు, నక్షత్రపు ప్రసాద్ పాల్గొన్నారు.

# సీఐ సమీవుల్లా సేవలు అందరికీ ఆదర్శం



**మాచర్ల, ఆగస్టు 22 ప్రభాతవార్త:** మాచర్ల రూరల్ సీఐ సమీవుల్లా సేవలు అందరికీ ఆదర్శమని పలు సంఘాల నేతలు కొనియాడారు. ఇటీవల స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో ఉత్తమ సీఐగా సమీవుల్లా అవార్డు అందుకోవడం విదితమే. ఈ సందర్భాన్ని పురస్కరించుకొని పలు సంఘాల నేతలు మంగళవారం సీఐ సమీవుల్లాను పట్టణంలోని రూరల్ పోలీస్‌స్టేషన్లో దుశ్శాలువలతో సన్మానించారు. అనంతరం ఆయన సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో దళిత బహుజన సంక్షేమ సేవా సంఘం రాష్ట్ర అధ్యక్షుడు కుక్కమూడి ప్రసాద్, రజక వృత్తిదారుల సంఘం డివిజన్ కార్యదర్శి బొడ్డుపల్లి ఈశ్వరయ్య, ఉల్లెందుల గోవర్ధిని తదితరులు పాల్గొన్నారు.

# నిషేదిత సిగరెట్ల అమ్మకాలపై దాడులు



**మాచర్ల, ఆగస్టు 22 ప్రభాతవార్త:** విజిలెన్స్ అధికారులు మంగళవారం నిషేదిత సిగరెట్ల అమ్మకాలకు సంబంధించి పట్టణంలోని పలు షాపులపై దాడులు నిర్వహించారు. నిషేదిక సిగరెట్లు విక్రయిస్తున్న నాలుగు దుకాణాలపై కేసులు నమోదు చేసి సుమారు 7 లక్షల విలువైన సిగరెట్ ప్యాకెట్లను స్వాధీనం చేసుకున్నారు. ఈ సందర్భంగా విజిలెన్స్‌సీఐ శ్రీహరిరావు మాట్లాడుతూ నిషేదిత సిగరెట్ల విక్రయాలు జరిపితే కఠిన చర్యలు తీసుకుంటామన్నారు. పట్టుబడిన నిషేదిత సిగరెట్ల అమ్మకాలు దుకాణాలపై పట్టణ పోలీస్‌స్టేషన్లో ఫిర్యాదు చేసినట్లు చెప్పారు. ఈ దాడుల్లో రెవెన్యూ ఆర్ఐ శ్రీనివాసరావు, విజిలెన్స్ సిబ్బంది పాల్గొన్నారు.

# ఓటరు సర్వే నిష్పక్షపాతంగా జరపాలి

**తహసీల్దార్‌కు టీడీపీ నేతల వినతి**

**కారంపూడి, ఆగస్టు 22 ప్రభాతవార్త:** ఓటరు సర్వే నిష్పక్షపాతంగా జరపాలని తహసీల్దార్‌కు మంగళవారం టీడీపీ నేతలు వినతిపత్రం అందించారు. టీడీపీ నేతలు మాట్లాడుతూ ఓటరు సర్వే మండలంలో సజావుగా సాగడం లేదన్నారు. దీనిపై విచారణ జరిపి చర్యలు తీసుకోవాలన్నారు. సానుకూలంగా స్పందించిన తహసీల్దార్ దీనిపై విచారణ జరుపుతామని చెప్పారు. ఈ కార్యక్రమంలో తెలుగు యువత జిల్లా అధికార ప్రతినిధి గోళ్ల సురేష్ యాదవ్, టీడీపీ పట్టణ అధ్యక్షుడు కటికల బాలకృష్ణ, తండా మస్తాన్‌జాని, ప్రభాకర్, చిరుమామిళ్ల శ్రీను, మహేష్, లక్ష్మయ్య, బాలునాయక్, పేరయ్య తదితరులు పాల్గొన్నారు.







# రూ.40 లక్షలతో అభివృద్ధి పనులకు శ్రీకారం

**: ఎమ్మెల్యే గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి**



**నరసరావుపేట, ఆగస్టు 22 ప్రభాతవార్త :** పట్టణంలోని 13,14 వార్డులలో రూ.40 లక్షలతో అభివృద్ధి పనులకు ఎమ్మెల్యే డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి శంఖుస్థాపన చేశారు. ప్రకాష్‌నగర్ ప్రాంతంలోని 13,14 వార్డులకు సంబంధించి సి.సి.రోడ్లు, డ్రైన్లు, వాటర్ లైన్, లైటింగ్, కల్వర్ట్ పనులకు సంబంధించి ఎమ్మెల్యే గోపిరెడ్డి శంఖుస్థాపన చేశారు. గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో భాగంగా ఈ పనులు చేపట్టనున్నట్లు తెలిపారు. విలేకర్లతో ఆయన మాట్లాడుతూ క్షేత్రస్థాయిలో ప్రజా సమస్యలను తెలుసుకొని పరిష్కరించడమే లక్ష్యంగా అడుగులు వేస్తున్నామన్నారు. రానున్న రోజుల్లో మరిన్ని నిధులు కేటాయించి పట్టణంలో అభివృద్ధి చేస్తామన్నారు. అభివృద్ధి పనులకు స్థానికులు తమ వంతు సహకారం అందించాలన్నారు. ఆయా పనులకు సంబంధించి అధికారులు వేగంగా, నాణ్యతతో జరిగే విధంగా చూడాలని ఎమ్మెల్యే గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి ఆదేశాలిచ్చారు. ఈ కార్యక్రమంలో కమిషనర్ డి.రామ్మోహన్, ఎంఈ డి.శ్రీనివాసరావు, డిఈ శ్రీనివాసరావు, పూడా ఛైర్మన్ మిట్టపల్లి రమేష్, పార్టీ నాయకులు పాల్గొన్నారు.

# ఘనంగా చిరంజీవి జన్మదిన వేడుకలు



**నరసరావుపేట, ఆగస్టు 22 ప్రభాతవార్త :** నరసరావుపేట చిరంజీవి యువత ఆధ్వర్యంలో మెగాస్టార్ చిరంజీవి జన్మదిన వేడుకలను మంగళవారం ఘనంగా నిర్వహించారు. పట్టణంలోని బరంపేట ప్రసన్నాంజనేయస్వామి దేవాలయంలో చిరంజీవి పేరుపై అభిషేకాలు, ప్రత్యేక పూజలు చేశారు. భారీ కేక్‌ను కట్ చేసి మిఠాయిలను పంచిపెట్టారు. అతి సామాన్య కుటుంబంలో జన్మించి చలనచిత్ర పరిశ్రమలో అత్యంత ఉన్నత స్థాయికి చిరంజీవి ఎదిగారని వారు తెలిపారు. అదే విధంగా తెలుగు సినిమా పరిశ్రమతో పాటు ప్రజా సేవలోనూ ఆయన తనకంటూ ఓ ప్రత్యేకతను చూపారన్నారు. బ్లడ్ బ్యాంక్ ద్వారా ఎంతో మందికి రక్తదానం చేశారని తెలిపారు. అదే విధంగా ఐ బ్యాంక్‌ను ఏర్పాటు చేసి కంటి చూపును అందించారని తెలియజేశారు. కరోనా సమయంలో ఆక్సిజన్ సిలెండర్లను అందించి ఎంతో మంది ప్రాణాలను కాపాడారని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో చిరంజీవి యువత నాయకులు అద్దేపల్లి ఆనంద్, గుప్తా శ్రీకాంత్, జి.వి.ఎస్.ప్రసాద్, షేక్.అష్రూఫ్, ఆర్కే యాదవ్, బెల్లంకొండ అనీల్, గోవిందు, సాంబ, కొండలు తదితరులు పాల్గొన్నారు.

# బయోకాన్ లిమిటెడ్ ఇండియా పూల్ క్యాంపస్ డ్రైవ్



**నరసరావుపేట, ఆగస్టు 22 ప్రభాతవార్త :** కృష్ణవేణి డిగ్రీ కళాశాలలో బయోకాన్ ఫార్మా కంపెనీ పూల్ క్యాంపస్ డ్రైవ్‌ను ఈ నెల 25న నిర్వహిస్తున్నట్లు ప్రిన్సిపాల్ నాతాని వెంకటేశ్వర్లు మంగళవారం తెలిపారు. కళాశాలలో జరిగిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఈ నెల 25న క్యాంపస్ డ్రైవ్ జరుగుతుందన్నారు. ఎంఎస్సీ కెమిస్ట్రీ, ఎంఎస్సీ మైక్రో, ఎంఎస్సీ బయోకెమిస్ట్రీ అర్హత కలిగిన వారు ఇంటర్వ్యూలకు హాజరు కావాలన్నారు. తమ బయోడేటా, ఒర్జినల్ సర్టిఫికెట్స్, వాటి జిరాక్స్ కాపీలను తీసుకొని రావాలన్నారు. వివరాలకు కళాశాలలో సంప్రదించాలని ప్రిన్సిపాల్ నాతాని వెంకటేశ్వర్లు కోరారు. ఈ కార్యక్రమంలో టిపిఓ బాలకృష్ణ పాల్గొన్నారు.

# అనన్య హాస్పటల్ ఆధ్వర్యంలో సేవా కార్యక్రమాలు



**నరసరావుపేట, ఆగస్టు 22 ప్రభాతవార్త :** పట్టణంలోని అనన్య హాస్పటల్ ఆధ్వర్యంలో మంగళవారం పలు సేవా కార్యక్రమాలు జరిగాయి. హాస్పటల్ ఛైర్మన్ డాక్టర్ సింగరాజు సాయికృష్ణ సింగరాజు ఫౌండేషన్ ఆధ్వర్యంలో పద్మభూషణ్ చిరంజీవి జన్మదిన వేడుకలను నిర్వహించారు. 200 మంది దివ్యాంగులకు, వయోవృద్ధులకు ఉచిత మెగా వైద్య శిబిరం నిర్వహించారు. ఉచితంగా వైద్య పరీక్షలు, రక్త పరీక్షలు చేశారు. అవసరమైన రోగులకు ఉచితంగా మందులను అందజేశారు. అనంతరం భారీ కేక్‌ను కట్ చేసి మిఠాయిలను పంచిపెట్టారు. ఈ సందర్భంగా డాక్టర్ సాయికృష్ణ - డాక్టర్ విద్యలు మాట్లాడుతూ రక్తదాన శిబిరంలో 50 మంది పాల్గొనడం జరిగిందన్నారు. ఉచిత వైద్య సేవలను 200 మందికి అందించడం జరిగిందని తెలిపారు. కార్యక్రమాలకు సహకరించిన వారికి డాక్టర్ సాయికృష్ణ - డాక్టర్ విద్యలు కృతజ్ఞతలు తెలిపారు. కార్య క్రమంలో ప్రముఖులు కర్నాటి కృష్ణమూర్తి, సునీల్, గోదా రమేష్ పాల్గొన్నారు.

# ఇస్సపాలెంలో అమ్మవారికి ప్రత్యేక పూజలు



**నరసరావుపేట, ఆగస్టు 22 ప్రభాతవార్త :** మండలంలోని ఇస్సపాలెం గ్రామంలో వేంచేసియున్న శ్రీ మహంకాళి అమ్మవారి దేవస్థానంలో మంగళవారం ప్రత్యేక పూజలు జరుగుతున్నట్లు ఆలయ కార్య నిర్వహణాధికారి టి.సుధాకరరెడ్డి తెలియజేశారు. అమ్మవారికి శ్రావణమాసాన్ని పురస్కరించుకొని మంగళవారం శతసహస్ర పుష్పార్చన సేవ నిర్వహించడం జరిగిందన్నారు. చిలకలూరిపేటకు చెందిన తేళ్ళ సుధీర్ - స్రవంతి దంపతులు అమ్మవారికి పుష్పార్చన సేవ నిర్వహించేందుకు ముందుకు వచ్చారని తెలిపారు. పూజా కార్యక్రమాల అనంతరం దాతలకు తీర్థ ప్రసాదాలను అందజేశారు. త్వరలో చేపట్టే ఆలయ, బాహు మండపం నిర్మాణములకు భక్తులు తమవంతు ఆర్థిక సహాయం చేయాలని ఈ సందర్భంగా ఆలయ కార్య నిర్వహణాధికారి టి.సుధాకరరెడ్డి తెలిపారు.

# చంద్రయాన్-3 చంద్రుడి ఉపరితలంపై ల్యాండ్ అవ్వడం ప్రత్యక్ష ప్రసారం

నరసరావుపేట, ఆగస్టు 22 ప్రభాతవార్త : భారతదేశ అంతరిక్ష పరిశోధన సంస్థతో ప్రతిష్ఠాత్మకంగా ప్రయోగింపబడిన చంద్రయాన్-3 ఈ నెల 23న మంగళవారం సాయంత్రం 5.30 గంటలకు చంద్ర మండలంపై దిగడం జరుగుతుందన్నారు. ఈ దృశ్యాలను అందరూ వీక్షించాలని రాష్ట్ర విద్యాశాఖ అధికారులు కోరారు. అన్ని పాఠశాలల్లో ప్రత్యక్షంగా ఈ కార్యక్రమాన్ని విద్యార్థులు వీక్షించేందుకు తగిన ఏర్పాట్లు చేసుకోవాలని జిల్లా విద్యాశాఖాధికారి కె.శామ్యూల్, సైన్స్ కోఆర్డినేటర్ ఏఏ మధుకుమార్‌లు కోరారు.

# హెవీ మోటార్ వెహికల్ డ్రైవింగ్ స్కూల్

**నరసరావుపేట, ఆగస్టు 22 ప్రభాతవార్త :** ఏపిఎస్ ఆర్టీసీ నరసరావుపేట డిపో ఆధ్వర్యంలో హెవీ మోటార్ వెహికల్ డ్రైవింగ్ స్కూల్ నిర్వహిస్తున్నట్లు డిపో మేనేజర్ బత్తుల వీరాస్వామి మంగళవారం తెలియజేశారు. డ్రైవింగ్ స్కూల్లో 13వ బ్యాచ్ శిక్షణ పూర్తి చేసుకుంటున్నట్లు తెలిపారు. 14వ బ్యాచ్‌కు సంబంధించి అడ్మిషన్లు జరుగుతున్నాయని తెలియజేశారు. శిక్షణ పొందే డ్రైవర్లు త్వరితగతిన దరఖాస్తు చేసుకోవాలన్నారు. ప్రతి బ్యాచ్‌కి సీట్లు పరిమితంగా ఉంటాయన్నారు. ఒక్కో బ్యాచ్‌కి 16 మందికి మాత్రమే అవకాశం ఉంటుందని తెలియజేశారు. ఆసక్తి కలిగినవారు ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని బత్తుల వీరాస్వామి కోరారు.

# సమస్యల పరిష్కారాన్ని వేగవంతం చేయాలి

**: మంత్రులు కారుమూరి, అంబటి**



**సత్తెనపల్లి, ఆగస్టు 22 ప్రభాతవార్త :** నియోజకవర్గంలో సమస్యల పరిష్కారానికి అధికారులు వేగవంతంగా కృషి చేయాలని రాష్ట్ర పౌరసరఫరాలశాఖామంత్రి కారుమూరి వెంకట నాగేశ్వరరావు ఆదేశించారు. స్థానిక ఆర్డీవో కార్యాలయంలో మంగళవారం నియోజకవర్గంలోని సమస్యలపై అధికారులతో మంత్రి సమీక్షించారు. ముఖ్యమంత్రి వై.ఎస్.జగన్‌మోహన్‌రెడ్డి ఆదేశాలతో ప్రతి జిల్లాలో ఇన్‌ఛార్జి మంత్రులు సమస్యలపై అధికారులతో సమీక్షిస్తున్నారన్నారు. సచివాలయాలు, ఆర్‌బికే కేంద్రాలు, వైఎస్సార్ క్లినిక్, విద్య, వైద్య, ఆరోగ్యశాఖల్లో చేపట్టిన నాడు - నేడు పథకం, రహదారులు, ఇరిగేషన్, విద్యుత్ తదితర సమస్యలను త్వరితగతిన పరిష్కరించాలన్నారు. రాష్ట్ర జలవనరులశాఖామంత్రి అంబటి రాంబాబు మాట్లాడుతూ పట్టణంలో జిల్లా పరిషత్‌కు చెందిన 1.10 ఎకరాలలో సుమారు 50 సంవత్సరాలుగా స్థానికులు ఇళ్ళు నిర్మించుకొని ఉన్నారని వీరందరికీ పట్టాలు అందించేలా చర్యలు తీసుకోవాలని, అందుకు ప్రతిపాదనలు సిద్ధం చేయాలన్నారు. దేవాదాయశాఖకు చెందిన 7.83 ఎకరాల స్థలంలో స్థానికులు గృహాలు నిర్మించుకొని అనుభవిస్తున్నారని, రాజుపాలెం మండలంలో నిర్మించాల్సిన బిసి బాలికల ఆశ్రమం, పాఠశాల సమస్యను ఇన్‌చార్జి మంత్రి కారుమూరి దృష్టికి మంత్రి రాంబాబు తీసుకెళ్ళి త్వరితగతిన పరిష్కారం చూపాలని కోరారు. ఈ సమావేశంలో మాజీ ఎమ్మెల్యే యర్రం వెంకటేశ్వరరెడ్డి, కలెక్టర్ ఎల్.శివశంకర్, జేసి శ్యామ్‌ప్రసాద్, ఎస్పీ వై.రవిశంకర్‌రెడ్డి, డిఆర్‌ఓ వినాయకం, ఆర్డీవో రాజకుమారి, అన్నిశాఖల అధికారులు పాల్గొన్నారు.

# అగ్నిప్రమాద బాధితునికి ఆర్థిక సహాయం



**సత్తెనపల్లి, ఆగస్టు 22 ప్రభాతవార్త :** పట్టణంలోని 6వ వార్డులో జరిగిన అగ్ని ప్రమాదంలో సర్వం కోల్పోయిన షేక్.పెద్దజాన్‌సైదా కు టిడిపి నియోజకవర్గ ఇన్‌ఛార్జి కన్నా లక్ష్మీనారాయణ ఆర్థిక సహాయం అందజేశారు. మంగళవారం పెద్దజాన్‌సైదా ఇంటికి వెళ్ళి ప్రమాద తీరును అడిగి తెలుసుకున్నారు. బాధిత కుటుంబానికి అండగా ఉంటామని తెలియజేశారు. నిత్యావసర సరుకులను, ఆర్థిక సహాయాన్ని సైదాకు అందించారు. కన్నా లక్ష్మీనారాయణ వెంట మాజీ ఎంపిపి ఎంఎస్ఆర్ ఆంజనేయులు, టిడిపి పట్టణ అధ్యక్షులు కటకం రామకృష్ణ, మాజీ కౌన్సిలర్ తోట అంబిక తదితరులు ఉన్నారు.

# పెనుగొండ లక్ష్మీనారాయణకు అభినందన



**పెదకూరపాడు, ఆగస్టు 22 ప్రభాతవార్త :** అభ్యుదయ రచయితల సంఘం జాతీయ అధ్యక్షులుగా ఎన్నికైన పెనుగొండ లక్ష్మీనారాయణకు పలువురు అభినందనలు తెలియజేశారు. ప్రజా నాట్యమండలి జిల్లా కార్యదర్శి కె.శరశ్చంద్ర జ్యోతిశ్రీ ఈ సందర్భంగా మాట్లాడుతూ జాతీయస్థాయి అధ్యక్షులుగా తెలుగువారు ఎన్నిక కావడం ఎంతో గర్వకారణం అన్నారు. లక్ష్మీనారాయణ అభ్యుదయ రచయితల సంఘాన్ని మరింతగా బలోపేతం చేసేందుకు కృషి చేయాలన్నారు. అభినందనలు తెలిపిన వారిలో బహిరపట్నం రామకృష్ణ, నియోజకవర్గ సిపిఐ కార్యదర్శి మునుగోటి శ్రీశ్రీనివాసరావు, సిపిఐ నాయకులు చల్లపల్లి పానయ్య, దొడ్డ రాఉ, మాదినేని సుధాకర్, కడియాల శ్రీనివాసరావు, కొమ్మాలపాటి కోటేశ్వరరావు తదితరులు ఉన్నారు.

# ఆపదలో ఆపన్న హస్తం సిఎం రిలీఫ్‌ఫండ్

**: ఎమ్మెల్యే నంబూరు శంకరరావు**



**క్రోసూరు, ఆగస్టు 22 ప్రభాతవార్త :** ఆపదలో ఉన్న వారికి ఆపన్నహస్తం అందించే సిఎం రిలీఫ్‌ఫండ్ అందరికి ఉపయోగపడుతుందని పెదకూరపాడు ఎమ్మెల్యే నంబూరు శంకరరావు అన్నారు. గుంటూరులోని ఎమ్మెల్యే నివాసంలో లబ్ధిదారులకు సిఎంఆర్‌ఎఫ్ చెక్కులు అందజేశారు. అమరావతి మండలం దిడుగు గ్రామానికి చెందిన వింత గౌతమికి రూ.2 లక్షలు, క్రోసూరు మండలం క్రోసూరు గ్రామానికి చెందిన షేక్.మస్తాన్‌బి రూ.55,000వేలు, క్రోసూరు మండలంలోని దొడ్లేరుకు చెందిన సయ్యద్ దరియావలి కి రూ.45000వేలు మంజూరైన రూ.3 లక్షల చెక్కులను ఎమ్మెల్యే నంబూరు శంకరరావు అందజేశారు. అనారోగ్యంతో బాధపడే వారు, వైద్యానికి ఖర్చు పెట్టే స్థోమత లేని వారు సాయం కోసం ముఖ్యమంత్రి సహాయనిధిని ఆశ్రయించవచ్చన్నారు. పేదలకు సాయం చేసేందుకే సిఎంఆర్‌ఎఫ్ ఉందని, ఎన్నో జీవితాలను నిలబెట్టిందన్నారు.

# లక్షలాధి మంది జీవితాల్లో వెలుగులు నింపిన వ్యక్తి చిరంజీవి

**కాపు జేఏసీ నేతలు**





**గురజాల, ఆగస్టు 22 ప్రభాతవార్త:** లక్షలాధి మంది జీవితాల్లో వెలుగులు నింపిన వ్యక్తి మెగాస్టార్ చిరంజీవి అని కాపు జేఏసీ నేతలు కొనియాడారు. మంగళవారం కాపు జేఏసీ మండల అధ్యక్షుడు జక్కా రవి ఆధ్వర్యాన చిరంజీవి జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. గంగవరం అక్షయ ఫౌండేషన్‌లో నిత్యావసర సరుకులు పంపిణీ చేశారు. పట్టణంలోని ఆనిగ్రేస్ వృద్ధాశ్రమంలో వృద్ధులకు అన్నదానం చేశారు. ముందుగా కాపు జేఏసీ మండల అధ్యక్షునిగా ఎన్నికైన రవికుమార్‌కు సన్మానం జరిపారు. అనంతరం కేక్ కట్ చేశారు. కటికం అంకారావు మాట్లాడుతూ ఎటువంటి అండదండలు లేకుండా ఎదిగిన వ్యక్తి చిరంజీవి అని కొనియాడారు. స్వామి వివేకానంద సూక్తులకు నిర్వచనమే చిరంజీవి అంటూ ప్రశంసించారు. ఈ కార్యక్రమంలో కాపు జేఏసీ జిల్లా అధ్యక్షుడు కురియాల ఉదయభాస్కర్, అడపా శ్రీనివాసరావు, చలవాది నారాయణ, జక్కా రవి, సత్యం, కనకం శ్రీనివాసరావు, ఎక్కలూరి రామకృష్ణ, కోరే హనుమంతురావు, యేసయ్య, మల్లేశ్వరి తదితరులు పాల్గొన్నారు.

# స్మైల్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో అన్నదానం



**గురజాల, ఆగస్టు 22 ప్రభాతవార్త:** పట్టణంలోని శ్రీపాతపాటేశ్వరి అమ్మవారి దేవాలయంలో మంగళవారం భక్తులకు, వృద్ధులకు, అనాధలకు, యాచకులకు స్మైల్ ఫౌండేషన్ ఆధ్వర్యాన అన్నదానం చేశారు. ముఖ్య అతిథిగా హాజరైన డీఎస్పీ పల్లపురాజు చేతుల మీదుగా ఈ కార్యక్రమం ప్రారంభించారు. ఈ సేవా కార్యక్రమానికి గురజాల నగర పంచాయతీ వైస్ చైర్మన్ మన్నెం కన్యాకుమారి ప్రసాద్‌రావుల కుమారుడు వినోద్‌కుమార్ సహాయ సహకారాలు అందించారు. స్మైల్ ఫౌండేషన్ చేస్తున్న సేవా కార్యక్రమాలను వక్తలు కొనియాడారు.

# గన్నవరం నుంచే వైకాపా పతనానికి నాంది

: మాజీమంత్రి ప్రత్తిపాటి

**చిలకలూరిపేట, ఆగస్టు22, ప్రభాతవార్త:** గన్నవరం నుంచే వైసిపి పతనానికి నాంది కానున్నదని మాజీమంత్రి, రాష్ట్ర టిడిపి ఉపాధ్యక్షుడు ప్రత్తిపాటి పుల్లారావు అన్నారు. మంగళవారం గన్నవరంలో టిడిపి జాతీయ ప్రధానకార్యదర్శి నారా లోకేష్ యువగళం బహిరంగసభలో ప్రత్తిపాటి పాల్గొని ప్రసంగించారు. బహిరంగసభ కనీవిని ఎరుగని రీతిలో భారీ జనసందోహం మధ్య అద్భుతంగా జరిగిందని ప్రత్తిపాటి వివరించారు. యువగళం పాదయాత్రలో భాగంగా గన్నవరం మండలం అవుటుపల్లిలో జరిగిన లోకేష్ బహిరంగసభలో టిడిపి నేతలతో కలసి ప్రత్తిపాటి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ప్రత్తిపాటి మాట్లాడుతూ



విశ్వాసఘాతకులు అనే పదానికి కొడాలి నాని, వల్లభనేని వంశీలు నిలువెత్తు నిదర్శనం అన్నారు. అక్రమార్జన కోసమే వంశీ వైసిపి పంచన చేరారని ప్రత్తిపాటి విమర్శించారు. టిడిపి అధికారంలోకి వచ్చాక కొడాలి నాని, వంశీకి తగిన రీతిలో సన్మానం చేయడం ఖాయమని ప్రత్తిపాటి మండిపడ్డారు. జగన్‌పాలనతో అన్నివర్గాల ప్రజలు తీవ్రంగా విసిగిపోయారని ప్రత్తిపాటి ధ్వజమెత్తారు. జగన్ సింహం కాదు పిల్లి అని భయంతో అందరి కాళ్లు పట్టుకుంటున్నారని ప్రత్తిపాటి ఎద్దేవా చేశారు. విజయవాడ నగరంలో యువగళం పాదయాత్రకు వచ్చిన స్పందనతో జగన్ బెంబేలెత్తిపోయారని, మంత్రులకు, ఎమ్మెల్యేలకు కనీసం అపాయింట్‌మెంట్ ఇవ్వని జగన్ ఉన్న ఫళంగా దేవినేని అవినాష్ ఇంటికి ఎందుకు వెళ్లారో రాష్ట్ర ప్రజలందరికి తెలుసునని అన్నారు. జగన్‌కు పరిపాలన చేతకాక చేతులెత్తేసారని, దొంగ ఓట్లు, డబ్బు, అధికార దుర్వినియోగంతో వచ్చే ఎన్నికలలో గెలిచేందుకు కు ట్రలు చేస్తున్నారని ప్రత్తిపాటి ఆరోపించారు. ప్రజాబలం మాకే ఉందని చెప్పేజగన్ దొంగ ఓట్లను ఎందుకు చేరుస్తునా న్నరని ప్రత్తిపాటి ప్రశ్నించారు. వచ్చే ఎన్నికలలో ముఖ్యమంత్రిగా చంద్రబాబును చేసుకోవడం మనందరి భాద్యత అని లేద ంటే రాష్ట్రం అధోగతి పాలవుతుందని ప్రత్తిపాటి వ్యాఖ్యానించారు.

# నారా లోకేష్‌కు వెదురుతో తయారుచేసిన టిడిపి గుర్తును అందజేత

**చిలకలూరిపేట, ఆగస్టు22, ప్రభాతవార్త:** గన్నవరం నియోజకవర్గం నిడమానూరు గ్రామం వద్ద యువగళం పాదయాత్రలో భాగంగా బిసి కులాల వృత్తిదారులతో ఎర్పాటుచేసిన ముఖాముఖీ కార్యక్రమంలో చిలకలూరిపేటకు చెందిన బిసి (మేదరి) సాదికారిక సమితి రాష్ట్ర సభ్యులు కొండా శ్రీనివాసరావు వారి మిత్రబృందం వెదురుతో తయారుచేసిన తెలుగుదేశం పార్టీ సింబల్‌ను నారా లోకేష్‌కు అందచేశారు. ఈ సందర్భంగా లోకేష్ వారిని అభినందించారు.



# పేదలకు వరం ప్రత్తిపాటి ఫౌండేషన్ అన్నక్యాంటిన్‌లు

**చిలకలూరిపేట, ఆగస్టు22, ప్రభాతవార్త:** పట్టణంలో ప్రత్తిపాటి ఫౌండేషన్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న రెండు అన్నక్యాంటిన్లు ఎంతోమంది నిరుపేదలకు కొండంతా అండగా నడుస్తు న్నాయి. పేదలకోసం , కార్మికులకోసం మాజీమంత్రి ప్రత్తిపాటి తన స్వంత ఖర్చుతో గత 2నెలలుగా పట్టణంలోని గడియారస్థంభం సెంటర్, నరసరావు పేట సెంటర్ వద్ద మొబైల్ అన్నక్యాం టిన్ల ద్వారా నిరుపేదలకు, యాచకులకు, కార్మికులకు ఆకలి తీరుస్తున్నారు. ఎక్కడా



రాజీపడకుండా అన్న క్యాంటిన్లలో నాణ్యమైన, రుచికరమైన భోజనాలు సరఫరా చేస్తున్నారు. కాగా మంగళవారం ఈ రెండు అన్నక్యాంటిన్ల ద్వారా 972మందికి భోజన సదుపాయం కల్పించారు. ఈ క్యాంటిన్లలో పార్టీ నాయకులు, కార్యకర్తలు స్వచ్ఛందంగా తమ సేవలు అందిస్తున్నారు.

# చిరుమామిళ్లలో మహాశక్తిపై ప్రచారం

**నాదెండ్ల, ఆగస్టు22, ప్రభాతవార్త:** మాజీమంత్రి, రాష్ట్ర తెలుగుదేశం పార్టీ ఉపాధ్యక్షుడు ప్రత్తిపాటి పుల్లారావు పిలుపుమేరకు మండలంలోని చిరుమామిళ్ల గ్రామంలో మహాశక్తి పథకం పై టిడిపి మహిళానేతలు ఇంటింటికి తిరుగుతూ మేనిఫెస్టోకి సంబందించిన కరపత్రాలను వారికి అందించి దానిలోని పదకాలగు రించి వివరించారు. ముఖ్యంగా ఆమ్మకు వందనం క్రింద ఇంటిలో చదువుకుంటున్న ప్రతి విద్యార్ధికి సంవత్సరానికి రూ15వేలు, 18



సంవత్సరాలు నిండిన ప్రతి మహిళకు నెలకు రూ 1500, ప్రతి మహిళకు బస్‌లలో ఉచిత ప్రయాణం, సంవత్సరానికి 3 సిలెండర్లు ఉచితంగా అందించటం వంటి పదకాలు అందించబడతాయని ఈ సందర్భంగా వారు వివరించారు. వచ్చే ఎన్నికలలో టిడిపి అభ్యర్దులను గెలిపించి చంద్రబాబును ముఖ్యమంత్రిని చేసేదానికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర తెలుగుమహిళ ప్రదాన కార్యదర్శి షేక్ జరీనాసుల్తానా, నియోజకవర్గ టిటిపి మహిళా అధ్యక్ష, కార్యదర్శులు అమరా రమాదేవి, పోపూరి లక్ష్మి, పట్టణ మహిళా ప్రధాన కార్యదర్శి రాయి పద్మ, టిడిపి కౌన్సిలర్లు రాయని హరిత, కంచర్ల కరుణ, మహిళా నాయకురాలు బిట్రా శ్రీదేవి, గ్రామ పార్టీ నాయకులు, కార్యకర్తలు, పార్టీ అభిమానులు పాల్గొన్నారు.

# వైకాపా కార్యకర్త సలీం భౌతికకాయానికి ఘననివాళి

**చిలకలూరిపేట, ఆగస్టు22, ప్రభాతవార్త:** పట్టణంలోని గుండయ్యతోటకు చెందిన వైఎస్ఆర్‌సిపి కార్యకర్త షేక్ సలీం అనారోగ్యంతో మరణించారు. విషయం తెలుసుకున్న శాసనమండలి సభ్యులు, గుంటూరు, కృష్ణ, ఎన్టీఆర్ జిల్లాల వైసిపి రీజినల్ కో ఆర్డినేటర్ మర్రి రాజశేఖర్ వారి నివాసానికి వెళ్లి సలీం భౌతికకాయాన్ని



సందర్శించి పూలమాలవేసి నివాళులు అర్పించారు. వారి కుటుంబసభ్యులను పరామర్శించి తన ప్రగాడ సానుభూతిని తెలియచేశారు. అదేవిదంగా 15వ వార్డు వైసిపి కౌన్సిలర్ జాలాది సుబ్బారావు సలీం భౌతికకాయిన్న సందర్శించి నివాళులు అర్పించారు. వారి కుటుంబసభ్యులను రూ 10వేలు ఆర్దిక సహాయాన్ని అందించారు. సుబ్బారావుతోపాటు పోతవరం సర్పంచ్ షేక్ అబ్దుల్‌భాష, పట్నం కరిముల్లా, జిలాని, కరీంలు పాల్గొన్నారు.

# బైపాస్ రోడ్‌కు సంబందించిన రైతులతో సమీక్ష సమావేశం

జెసి శ్యాంప్రసాద్

**చిలకలూరిపేట, ఆగస్టు22, ప్రభాతవార్త:** తహసిల్దార్ కార్యాలయంలో మంగళవారం 167-ఎ హైవే నకరికల్లునుంచి ఓడరేవుకు సంబందించి భూసేకరణలో వచ్చిన సమస్యలపై దానిలో భూమిని కోల్పోతున్న రైతులతో సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి చిలకలూరిపేట తహసిల్దార్ జి



సుజాత అధ్యక్షత వహించారు. ముఖ్య అతిధిగా జిల్లా జాయింట్ కలెక్టర్ ఎ శ్యాం ప్రసాద్ పాల్గొని రైతులతో మాట్లాడి వారి అభ్యంతరాలను స్వీకరించారు. ఈ సమావేశంలో నరసరావుపేట ఆర్‌డిఓ శేషిరెడ్డి, ట్రైనీ కలెక్టర్, కలెక్టరేట్ అధికారులు, స్దానిక రెవెన్యూ అధికారులు పాల్గొన్నారు.

# ఘనంగా మెగాస్టార్ చిరంజీవి జన్మదిన వేడుకలు

**చిలకలూరిపేట, ఆగస్టు22, ప్రభాతవార్త:**

మెగాస్టార్ చిరంజీవి పుట్టినరోజును పురస్కరించుకొని పట్టణంలోని కాపు, తెలగ, బలిజ, ఒంటరి సంఘాల ఆధ్వర్యంలో జాగుపాలెం కరకట్ట వద్ద పేదలకు దుప్పట్లు పంపిణీ చేశారు. అదేవిధంగా పాఠశాల విద్యార్ధులకు నోట్‌పుస్తకాలు, పెన్నులు పంపిణీ చేశారు. ప్రభుత్వ ఆసుపత్రిలో రోగులకు పండ్లు, రొట్టెలు, పాలు అందచేశారు. ఈ సందర్భంగా భారీకేక్ కట్‌చేసి అభిమానులకు,



సభ్యులకు అందచేశారు. ఈ కార్యక్రమంలో సంఘ నాయకులు ఉయ్యూరి నరసింహారావు, రాఘవ, ఇమ్మడి సురేంద్ర, గుంటుపల్లి రవికుమార్, నెహ్రు, సాయికృష్ణ, రాంబాబు, బసవయ్య, హరి, గ్రంధి సాయి, రాజా, కాపు సంఘ నాయకలు చిరంజీవి అభిమానులు పాల్గొన్నారు.

**జనసేన ఆధ్వర్యంలో ....**

జనసేన ఆధ్వర్యంలో మండలంలోని వేలూరు గ్రామంలో ఉచిత వైద్యశిబిరాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఈ శిబిరంలో వైద్యులు 350మందికి పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులు అందచేశారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిధిగా గుంటూరుజిల్లా కార్యదర్శి తోట రాజారమేష్ పాల్గొని రోగులకు మందులు అందచేశారు. ఈ



కార్యక్రమంలో జనసేన నాయకులు పఠాన్ ఖాదర్‌భాష, షేక్ మునీర్‌హసన్, సాంబ, స్టీల్ అంజి, సివి రామన్, బ్రహ్మస్వాములు, రమేష్, జానీభాష, వెంకటస్వామి, బొంతా పిలిపియ్య, ఆశీర్వాదం, మరియదాసు, ఏలియా, అశోక్, బాజీబాబు, నరేంద్ర, బుజి , మోజెస్, నరేంద్ర, నాగేంద్రబాబు, మస్తానయ్య, పుల్లయ్య, రత్తయ్య, ఈశ్వర్, మునీర్, రాజేష్, సురేష్, జకరయ్య, అశోక్, నాగరాజు, బుజ్జి తదితరులు పాల్గొన్నారు.

# హిందూ ఫార్మసీ కళాశాల్లో క్యాంపస్ ఇంటర్వ్యూలు

**గుంటూరు విద్య, ఆగస్టు 22, ప్రభాతవార్త :**

స్థానిక అమరావతి రోడ్డులోని హిందూ ఫార్మసీ కళాశాల్లో మంగళవారం ప్రభాస్ వి కేర్ హెల్త్‌కేర్, ఆంధ్రప్రదేశ్, హైదరాబాదట్ మరియు బెంగళూరు నందు కన్సల్టెంట్ డాక్టర్ (స్కిన్ కేర్ అండ్ హెయిర్ కేర్) పోస్టులకు నిర్వహించిన క్యాంపస్ ఇంటర్వ్యూలకు వివిధ కళాశాలల నుంచి ఫార్మాడి విద్యార్థులు హాజరైనట్లు వారిలో 16మందిని ఎంపికచేసినట్లు ప్రిన్సిపాల్ డాక్టర్ ఎం.వి.నాగభూషణం తెలిపారు.



కార్యక్రమానికి ప్రబాస్ వి కేర్ హెల్త్‌కేర్, చైన్నై హెచ్‌ఆర్‌డి ప్రతినిధులు కిరణ్‌కుమార్, సుశీల్ పాల్గొని విద్యార్థులకు ఇంటర్వ్యూ నిర్వహించారు. ఎంపికైన 16మందికి వారం రోజుల్లో జాబ్ ఆఫర్ పంపనున్నట్లు హెచ్‌ఆర్‌డి ఎగ్జిక్యూటివ్ తెలిపారు. ఎంపికైన వారికి కన్సల్టెంట్ డాక్టర్‌గా నెలకు రూ. 25వేలు జీతం ఇస్తామని తెలిపారు. కార్యక్రమంలో కళాశాల చైర్మన్ జూపూడి రంగరాజు, సెక్రటరీ అండ్ కరస్పాండెంట్ డాక్టర్ ఎస్. మధుసూదనరావు, వైస్‌ప్రిన్సిపాల్ డాక్టర్ కె. రవికుమార్, ఫార్మాడి డైరెక్టర్ డాక్టర్ పి. సీతారామయ్య, ప్లేస్‌మెంట్ సెల్ కోఆర్డినేటర్ డాక్టర్ పి. బ్రహ్మ శ్రీనివాసరావు, సభ్యులు తదితరులు పాల్గొని ఉద్యోగాలకు ఎంపికైన విద్యార్థులను అభినందించారు.

# డిమాండ్ల సాధనకై యానిమేటర్ల మెమోరాండం

**మేడికొండూరు, ఆగస్టు 22, ప్రభాతవార్త :**

గ్రామాల్లో స్వయం సహాయక సంఘం మహిళా గ్రూపులకు ప్రభుత్వం నుండి అందించే పలు రకాల లోన్లు ఇప్పించేందుకు ఎంతగానో కృషి చేస్తున్న మహిళలకు అన్ని విధాలుగా చైతన్యపరిచే పాత్ర యానిమేటర్లదే కీలకం, రోజు రోజుకు పెరుగుతున్న నిత్యావసర సరుకుల భారం చాలిచాలని జీతభత్యాలతో ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని మండలంలోని యానిమేటర్లు సంఘటితంగా ఏర్పడ్డారు. పలు రకాలతో కూడిన డిమాండ్లు వివోఏలకు కనీస వేతనం రూ. 26వేలకు పెంచాలని మూడు సంవత్సరాల కాల పరిమితి పూర్తిగా



రద్దుచేయాలి, సీసీలుగా ప్రమోషన్ కల్పించాలి, నాలుగో తరగతి ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలని యూనిఫామ్ ఐడి కార్డు అందించాలని గ్రూపు సంఖ్యతో సంబంధం లేకుండా వేతనాలు చెల్లించాలని, వివో అనుసంధాన మెర్జి రద్దు చేయాలి, వివోలో గ్రూపుల గ్రేడింగ్ విధానం రద్దు చేయాలి గ్రూపు సభ్యుల మద్దతు అంగీకారం లేని స్కీమ్‌లు వివోఏలపై బలవంతంగా రుద్దకూడదు, వివోఏ లకు రూ. 10లక్షల గ్రూప్ ఇన్సూరెన్స్ సౌకర్యం కల్పించాలి వివోఏలకు ఆరోగ్య భద్రతపై హెల్త్ కార్డులు మంజూరు చేయాలి, స్థానిక నాయకులు ప్రభావం గ్రామ పెద్దల అజమాయిషీ రాజకీయ ఒత్తిడులను ఆపాలి. మండలంలోని 14గ్రామాలకు చెందిన డ్వాక్రా సంఘాల యానిమేటర్లు పలు రకాలతో కూడి డిమాండ్లను వినతిపత్రాన్ని మంగళవారం తహసీల్ధార్ శ్రీనివాస శర్మకు ఎంపిడివో ప్రభాకర్ రావుకు వెలుగు ఏపిఎం విజయభారతి కి ఇచ్చారు. కార్యక్రమంలో కె. కనకదుర్గ, వై సుజాత, ఉడతా భాగ్యలక్ష్మి, శిరీష ప్రసన్న, ఎస్ శ్రీదేవి, వై. శ్రీదేవి, మౌనిక, దొప్పలపూడి జ్యోతి, హసీనా, ఎస్ శిరీష, పర్విన్ మహమ్మద్ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా మెగాస్టార్ చిరంజీవి జన్మదిన వేడుకలు

**గుంటూరు క్రైమ్, ఆగస్టు 22, ప్రభాతవార్త :**

పద్మభూషణ్, మెగాస్టార్ డాక్టర్ చిరంజీవి జన్మదిన వేడుకలు స్థానిక అరండల్‌పేట 11/3లోని వేద సీడ్స్ ఆఫీస్‌లో మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ పి. చంద్రశేఖర్, ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ తులసీ ధర్మచరణ్‌ల పర్యవేక్షణలో ఘనంగా జరిగాయి. వేద సీడ్స్ హెచ్‌ఆర్ మేనేజర్ తోట రంగరావు, మార్కెటింగ్ జనరల్ మేనేజర్ అడపా శ్రీనివాసరావులు సిబ్బందితో కలసి కేక్ కట్‌చేశారు. ఈ సందర్భంగా తోట రంగారావు మాట్లాడుతూ సినీ రంగంలో తిరుగులేని మహోన్నతమైన వ్యక్తి చిరంజీవి అని , పేద ప్రజలకు, సినీ అభిమానులకు ఎన్నో గొప్ప పనులు తలపెట్టిన మంచి మనిషి అని



కొనియాడారు. 45ఏళ్ళ సినీ జీవితంలో ఎన్నో ఒడిదుడుకులను ఎదుర్కొని సినీ జీవితంలో శిఖరాగ్రస్థాయికి చేరుకున్నారని తెలిపారు. ప్రస్తుత నటీనటులకు స్ఫూర్తి ఆయనేనన్నారు. చిరంజీవి సినిమాలతో సరికొత్త రికార్డులను సృష్టిస్తూ, తనకు తానే పోటీగా హిట్ సినిమాలను అందించారన్నారు. సౌత్ ఇండియా సినిమా రంగంలో మొట్ట మొదటగా కోటి రూపాయల పారితోషికం తీసుకొని, బాలివుడ్ స్టార్‌లను సైతం వెనక్కి నెట్టిన ఘనత చిరంజీవికె దక్కుతుందన్నారు. జనరల్ మేనేజర్ అడపా శ్రీనివాసరావు మాట్లాడుతూ బ్లడ్ బ్యాంక్, ఐ బ్యాంక్ వంటి సేవా కార్యక్రమాల ద్వారా యువతను సేవా మార్గం వైపు నడిపించారన్నారు. ఇప్పటికి నిరంతరం అదే మార్గంలో జిల్లాల వారీగా మెగా అభిమానులు పలు సేవా కార్యక్రమాలు చేపడుతున్నారని తెలిపారు. సినిమాలో రీ ఎంట్రీతో సరికొత్త రికార్డులను సృష్టిస్తూ యువ హీరోలకు గట్టి పోటీ నిచ్చారన్నారు. చిరంజీవిని ఎంతోమంది స్ఫూర్తిగా తీసుకొని ప్రతి ఒక్కరూ ఆయన బాటలోనే నడవాలన్నారు. కార్యక్రమంలో నీలం శివరామకృష్ణ, గుడి సతీష్‌కుమార్, జి. మనోహర్‌రెడ్డి, తాయి శ్రీనివాసరావు, ఇక్కుర్తి వెంకటేష్ , నరేంద్రబాబు, తేలప్రోలు వెంకట్రావు, ఆళ్ళ భాస్కరరావు, పి. చక్రపాణి, గాజుల సాయిరాం, మంగిశెట్టి రాజశేఖర్, వేద సీడ్స్ సిబ్బంది పాల్గొన్నారు.

# వృద్ధాశ్రమంలో అన్నదానం

**దుర్గి, ఆగస్టు 22, ప్రభాతవార్త :**

ఆత్మకూరు శ్రీకాశీనాయన వృద్ధాశ్రమంలో మంగళవారం అన్నదానం జరిగింది. మెగాస్టార్ చిరంజీవి జన్మదినాన్ని పురస్కరించుకొని కాపుసంఘం నాయకులు ఈ కార్యక్రమాన్ని చేపట్టారు. కేకును కట్‌చేసి వృద్ధాశ్రమంలోని వృద్ధులకు అన్నదానం చేశారు. కార్యక్రమంలో నియోజకవర్గ కాపు జేఏసి అధ్యక్షులు వెలిదండి బాలశంకర్, మాచర్ల మండల అధ్యక్షులు జక్కా నరసింహారావు, పులి హరి, వెలిదండి గోపాల్‌రావ, వెలిదండి శ్రీనివాసరావు, చిమటా వెంకటేశ్వర్లు, నక్షత్రపు ప్రసాద్‌రావు, ఆవుల వెంకటేశ్వర్లు, మారబత్తుల రమేష్, శ్రీనివాసరావు, నక్షత్రపు చెన్నకేశవరావు, కూరాకుల గోవిందయ్య, కూరబోయిన గణేష్, కటకం నరేష్, కేశానుపల్లి కృష్ణబాబు, రిలయన్స్ వెంకటేష్, రామిశెట్టిన సైదారావు, నార్ల అంకారావు తదితరులు పాల్గొన్నారు.



# 26న జాబ్‌మేళా

**దుర్గి, ఆగస్టు 22, ప్రభాతవార్త :**

ఈ నెల 26న మాచర్లలో జరిగే జాబ్‌మేళాను జయప్రదం చేయాలని డ్వాక్రా మహిళా జిల్లా అధ్యక్షురాలు ఆలేటి అనూష పిలుపునిచ్చారు. మంగళవారం జరిగిన విఓఏల సమావేశంలో జాబ్‌మేళాపై విఓఏలకు అవగాహన కల్పించారు. 26వ తేదీన మాచర్ల చక్రధర్ డిగ్రీ కళాశాలలో జాబ్‌మేళా నిర్వహించటం



జరుగుతుందని, నియోజకవర్గంలోని నిరుద్యోగ యువకులు మేళాలో పాల్గొనే విధ ంగా విఓఏలు కృషి చేయాలన్నారు. రాష్ట్రస్థాయిలో పారిశ్రామిక వేత్తలు పాల్గొని ఇంటర్వ్యూలు నిర్వహించి అర్హతలను బట్టి ఎంపిక చేసుకుంటున్నారన్నారు. మాచర్ల శాసనసభ్యులు పిన్నెల్లి రామకృష్ణారెడ్డి సారథ్యంలో జరిగే జాబ్‌మేళాలో డ్వాక్రా మహిళలకు జీవనోపాధుల కోసం గొర్రెలు, బర్రెల యూనిట్లకు రుణ సౌకర్యం కల్పించటం జరుగుతుందన్నారు. అనంతరం విఓఏల సమస్యల పరిష్కారానికి ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లాలని అనూష ఇన్‌చార్జి ఎపియం చంద్రయ్యకు వినతిపత్రాన్ని అందచేశారు. ఈ కార్యక్రమంలో దుర్గి మండల విఓఏల అధ్యక్షురాలు మేకల మాణిక్యం, ఎపియం చంద్రయ్య, డ్వాక్రా గ్రూపుల అధ్యక్షురాలు అరుణ, సిసిలు లక్ష్మీనారాయణ, బంగారయ్య, సంసోను, విజయనాయక్ తదితరులు పాల్గొన్నారు.

# విజయపురిసౌత్ లో దోమలకు ఫాగింగ్

**విజయపురిసౌత్, ఆగస్టు 22 ప్రభాతవార్త :** విజయపురిసౌత్ గత కొంత కాలంగా దోమలతో అల్లాడుతున్న విజయపురిసౌత్ గ్రామ ప్రజలు ఎట్టకేలకు స్పందించిన ఎంపీపీ బూడిద మంగమ్మ తనయుడు బూడిద శ్రీనివాసరావు తన సొంత నిధులతో విజయపురిసౌత్ గ్రామంలో ఉన్న దోమల దండా యాత్రను పటాపంచలు చేస్తున్నారు. గత కొంతకాలంగా విజయపురిసౌత్‌లో మనుషులు బయటకు రావాలంటే భయంతో రావాల్సివచ్చేది. అంతలా భయభ్రాంతులకు గురిచేసినవి దోమలు. సాయంత్రం అయితే చాలు కళ్ళ ముందే



కదలాడేవి. ఇది సమయం అంటూ ఏది లేకుండా దోమలు స్వైరవిహారం చేస్తున్న సంగతి తెలిసిందే. నడవాలన్నా ఇబ్బంది మరీ ముఖ్యంగా బైక్ మీద వెళ్ళేవారు దోమల ధాటికి పడిన దాఖలాలు లేకపోలేదు. ఇండ్ల ముందు, ఇంటి లోపల, కార్యాలయాలు, హోటల్స్ ఒకటానికాదు, అనేకం లైట్స్ ఆఫ్ చేసుకొని మరీ గ్రామస్తులు ఉంటున్నారు. దీనిపై స్పందించిన ఎంపీపీ తనయుడు బూడిద శ్రీను తన సొంత ఖర్చులతో మంగళవారం గ్రామంలో ఉన్న పీటిజి, డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ గురుకుల పాఠశాలలు, కాలేజీలు, కార్యాలయాలు వీధులలో ప్రతి ఒక్క చోట దోమల కోసం ఫాగింగ్ చేయిస్తున్నారు. ఆయనకు గ్రామస్తులు ప్రత్యేక అభినందనలు తెలియజేశారు.

# గ్రామాల పరిశుభ్రతే జగనన్న స్వచ్ఛ సంకల్ప ధ్యేయం

**కొల్లిపర, ఆగష్టు 22 ప్రభాతవార్త:**

గ్రామాల పరిశుభ్రతే జగనన్న స్వచ్ఛ సంకల్ప ధ్యేయమని డీఎల్‌పిఓ స్వరూపరాణి అన్నారు. మంగళవారం మండల కేంద్రం కొల్లిపర పంచాయతీ కార్యాలయంలో కార్యదర్శులతో ఆమె సమీక్షా సమావేశం నిర్వహించారు. జగనన్న స్వచ్ఛ సంకల్పంపై తగిన సూచనలు, సలహాలు ఇచ్చారు. ఈ



సందర్భంగా స్వరూపరాణి మాట్లాడుతూ జగనన్న స్వచ్ఛ సంకల్పంను అత్యంత ప్రాధాన్యత కార్యక్రమంగా పరిగణించి దానిపై ప్రజలకు అవగాహన కలిగించాలన్నారు. మండలంలోని అన్ని గ్రామాల్లో పారిశుద్ధ్యం పట్ల ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలన్నారు. సమావేశంలో ఈఓపిఆర్‌డి పూర్ణశంకరరావు, పరిపాలనాధికారి చంద్రమోహన్, కార్యదర్శులు భార్గవ్, మాధురి, ఉషా, ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రతి వినియోగదారునికి నాణ్యమైన విద్యుత్ అందచేయాలి

: సిజెఆర్ఎఫ్ చైర్మన్ ఎన్ విక్టర్ ఇమ్మానియేల్

**చిలకలూరిపేట, ఆగస్టు22, ప్రభాతవార్త:**

ప్రతి వినియోగదారునికి ఎలాంటి అంతరాయాలు లేకుండా నాణ్యమైన విద్యుత్‌ను అందించాలని విశ్రాంత న్యాయమూర్తి, సిజెఆర్ఎఫ్ చైర్మన్ విక్టర్ ఇమ్మానియేల్ అన్నారు. పట్టణంలోని సుబ్బయ్యతోటలో గల ఇండోర్ విద్యుత్ ఉపకేంద్ర ఆవరణలో మెగా విద్యుత్ అదాలత్ సదస్సును నిర్వహించారు. సభకు ఎపిసిపిడిసిఎల్ సిఆర్‌డిఎ సూపరిండెంటింగ్ ఇంజనీర్ డాక్టర్ పి విజయకుమార్ అధ్యక్షత వహించారు. ముఖ్య అతిధిగా పాల్గొన్న విశ్రాంత న్యాయమూర్తి విక్టర్



ఇమ్మానియేల్ మాట్లాడుతూ నిత్యం వినియోగదారులకు అందుబాటులో ఉంటూ నాణ్యమైన సేవలందించాలని, వినియోగదారులకు అందించే సేవలపై ఎలాంటి పిర్యాదులు అందినా సదరు అధికారులపై చర్యలు తప్పవని అన్నారు. అనంతరం వినియోగదారుల వద్దనుంచి పిర్యాదులు స్వీకరించారు. అనంతరం టౌన్2 ఈఈ చల్లా రమేష్ మాట్లాడుతూ ఈ సదస్సుద్వారా 25మంది వినియోగదారులు వారి సమస్యలను వ్రాత పూర్వకంగా తెలియచేశారన్నారు. వాటిని సదస్సులోనే వెంటనే పరిష్కరించినట్లు తెలిపారు. ఈ సదస్సుద్వారా వినియోగదారులకు రూ2.5లక్షల మేర లబ్దిచేకూరినట్లు తెలిపారు. ఈ సందర్భంగా జిల్లా వినియోగదారుల సంఘం ఆర్గనైజింగ్ సెక్రటరి మురికిపూడి ప్రసాద్, సభ్యులు షేక్ ఇబ్రహిం, విద్యాసాగర్, రవినాయక్, విక్రమ్‌లు పలు సమస్యలపై వినతిపత్రం అందచేశారు. ఈ కార్యక్రమంలో డిఈఈ ఆర్ అశోక్‌కుమార్, ఎ గురునాథం, టౌన్2 డివిజన్ ఎఈలు, చిలకలూరిపేట సబ్‌డివిజన్ అధికారులు పాల్గొన్నారు.


# సీనియర్ సిటిజన్స్‌కు కోపం వస్తే ప్రభుత్వాలను మార్చగలరు..జాగ్రత్త...

**గుంటూరు కల్చరల్, ఆగస్టు 22, ప్రభాతవార్త** :సీనియర్ సిటిజన్స్‌కు కోపం వస్తే తమ ఓటు ద్వారా ఎన్నికల్లో ప్రభుత్వాలను మార్చగలరనేది గుర్తుంచుకోవాలని, ఇప్పటికే ఎన్నో ప్రభుత్వాల పతనాలను చూసి ఉన్నారని అవగాహన సంస్థ ఆధ్వర్యంలో జరిగిన జాతీయ సీనియర్ నాయకులు మాట్లాడుతూ అన్నారు. అవగాహన సంస్థలో జరిగిన చర్చకు కొండా శివరామిరెడ్డి అధ్యక్షత వహించారు. కార్యక్రమంలో సీనియర్ సిటిజన్స్ నేత విశ్రాంత రాజనీతి శాస్త్ర శాఖాధిపతి తిరుపతయ్య మాట్లాడుతూ భారతదేశంలో సీనియర్ సిటిజన్స్‌గా ఉండడమే నేరం అన్నట్లు ప్రస్తుత పరిస్థితులు ఉన్నాయని దేశంలో 14కోట్ల కు పైగా ఉన్న సీనియర్ సిటిజన్స్ ప్రభుత్వాలపై ఆగ్రహంగా ఉన్నారన్నారు. ప్రొఫెసర్ రత్నారావు మాట్లాడుతూ రైలు, బస్సు, విమాన ప్రయాణాల్లో రాయితీ కల్పించాలని అందరికీ ఇన్స్యూరెన్స్ ఉండేలా ప్రభుత్వాలు బాధ్యత తీసుకోవాలని, తుదిశ్వాస విడిచే వరకు ప్రీమీయం ప్రభుత్వాలే చెల్లించాలన్నారు. సభలో సీనియర్ సిటిజన్స్‌కి విశేష సేవలందిస్తున్న ఎన్. తిరుపతయ్య ను సత్కరించారు. సభలో సాంబయ్య, ఇందుశేఖర్ తదితరులు ప్రసంగించారు.

# కర్ణాటకలో మళ్లీ మొదలయిన ఫిరాయింపుల పర్వం

## ఈసారి బిజెపి నుంచి కాంగ్రెస్‌లోకి రావాలని తహతహ

**బెంగళూరు, ఆగస్టు 22:** కర్ణాటక రాజకీయాల్లో మళ్లీ రాజకీయ ఫిరాయింపులు మొదలయ్యాయి. కాంగ్రెస్ బిజెపిలమధ్యనే ఎక్కువ జరిగే సూచనలు కనిపిస్తున్నాయి. కాషాయం పార్టీకి చెందిన మాజీ మంత్రి బిజెపి ఎమ్మెల్యే ఎస్టీసోమశేఖర్; జనతాదళ్ఎస్ నేత ఆయనూర్ మంజూనాథ్‌లు కాంగ్రెస్‌నేతలను కలిసి చర్చించడం ఇపుడు రాజకీయ చర్చలకు తావిస్తోంది. బిజెపిపట్ల సోమశేఖర్ అసంతృప్తితో ఉన్నా రని తెలుస్తోంది. ఆయ న కాంగ్రెస్‌లో చేరేందుకే ముఖ్యమంత్రి సిద్ధరామయ్యను కలిసారని అంచనా. అలాగే మాజీ ఎంపి, ఎమ్మెల్యే, మాజీ ఎమ్మెల్సీ కూడా అయిన మంజూనాథ్ బిజెపినుంచే ఎన్నికయినా ఇపుడు జెడిఎస్‌లో ఉన్నారు. ఆయన కూడా డిప్యూటిసిఎం డికెశివకుమార్‌ను కలిసి చర్చలుజరిపారు. 2019లో ఆనాడు జరిగిన 14 మంది ఎమ్మెల్యేల



తిరుగుబాటులో సోమశేఖర్‌కూడా ఉన్నారు. అధికారికంగా తాను ముఖ్యమంత్రిని తననియోజకవర్గం యశ్వంతపూర్‌లో అభివృద్ధి పనులకోసం కలిసినట్లు చెపుతున్నారు. ఇపుడు బిజెపి పరంగా ఉన్న ఎమ్మెల్యేల్లో కొందరు కాంగ్రెస్‌ను వీడి వెళ్లినవారే. తిరిగి వారంతా మళ్లీ ఘర్‌వాపసి అవ్వాలనిచూస్తున్నారు. అయితే స్థానికంగా ఉన్న పార్టీనేతలు మాత్రం తనను కాంగ్రెస్‌లోకి వెళ్లాలని ఒత్తిడితెస్తున్నారని చెప్పారు. పార్టీ నాయకులతో రాష్ట్రస్థాయిలోతనకు మంచి సంబంధాలున్నాయని, స్థానిక నాయకులనుంచే తక్కువగా ఉందన్నారు. కొందరు తనను ఎన్నికల్లో ఓడించేందుకు సైతం కృషిచేసారన్నారు. భవిష్యత్తుకోసం తన పార్టీపసహచరులతోచర్చలుజరుపుతానని అన్నారు. యెల్లాపూర్ఎమ్మెల్యే శివరామ్ హెబ్బర్‌కూడా ఇపుడు అదేపరిస్థితిలోఉన్నారు. ఆనాటి తిరుగుబాటులో బిజెపికి మద్దతు తెలిపి మంత్రికూడా అయ్యారు. ఇక మహలక్ష్మి లే ఔట్: ఎమ్మెల్యే గోపాలయ్య కూడా కాంగ్రెస్ నేతలతో సంప్రదింపులు జరుపుతున్నారు. అయితే ఆయన తాను పార్టీమారే ఉద్దేశ్యంలేదని చెపుతున్నా మదిలో ఉన్నట్లు అనుయాయులు చెపుతున్నారు. ఇక వ్యవసాయ మంత్రి చెలువరాయస్వామి మాట్లాడుతూ బిజెపి, జడిఎస్‌లనుంచి సుమారు 15 మంది ప్రస్తుత, మాజీ ఎమ్మెల్యేలు కాంగ్రెస్ పార్టీతో టచ్‌లో ఉన్నారన్నారు. హోంమంత్రి పరమేశ్వర మాట్లాడుతూ ఎవరినైనా పార్టీ సిద్ధాంతాలకు కట్టుబడిన వారిని పార్టీలోకి ఆహ్వానిస్తామన్నారు. రానున్న లోక్‌సభ ఎన్నికల్లో పార్టీ కనీసం 20 స్థానాలు గెలుచుకునే లక్ష్యంతో ఉందన్నారు. ఈ ఫిరాయింపులపైనే శివకుమార్ స్పందించారు. తనకు224 మంది ఎమ్మెల్యేలతోను మంచి సంబంధాలున్నాయని 13 మంది తిరుగుబాటు ఎమ్మెల్యేల ఘర్‌వాపసిపై తనకు సమాచారం లేదని అన్నారు. రాజకీయసంబంధాలకంటే తనకు వ్యక్తిగత సంబంధాలు మెండుగా ఉన్నాయన్నారు. ఇదిలా ఉంటే కర్ణాటక ప్రభుత్వం 40 శాతం కమిషన్ నినాదంపై దర్యాప్తునకు నియమించింది. ఇందుకోసం ఒక విచారణకమిషన్ ఏర్పాటుచేస్తామని డికెఎస్ చెప్పారు. హైకోర్టు విశ్రాంత న్యాయమూర్తి నాగ్‌మోహన్‌దాస్ నేతృత్వంలో ఒక కమిటీ ఈ విచారణచేస్తుందన్నారు. కర్ణాటక కాంట్రాక్టర్ల అసోసియేషన్ అధ్యక్షుడు డి కెంపన్న చేసిన ఆరోపణలపై వాస్తవాలు వెలికితీయనున్నట్లు చెప్పారు. అలాగే ప్రజాపనులశాఖ డిప్యూటి కార్యదర్శి ఈ 40 శాతం కమిషన్‌పై సమగ్ర విచారణకు కూడా ఆదేశించారు.

# ఆసుపత్రిలోనే రాత్రంతా మహిళా కమిషన్ చీఫ్ బైఠాయింపు

**న్యూఢిల్లీ, ఆగస్టు 22:** ఢిల్లీ సేవల అధికారి ప్రేమో దయ్‌ఖాఖాచేతిలో లైంగిక హింసకు గురయి చికిత్స పొందుతున్న టీనేజర్‌ను పరామర్శించేందుకు వెళ్లిన ఢిల్లీ మహిళా హక్కుల కమిషన్ ఛైర్‌పర్సన్ స్వాతి మలివాల్‌ను అనుమ తించక



పోవడంపై ఆమె తీవ్ర నిర సన వ్యక్తంచేసారు. సెయింట్ స్టీఫెన్ ఆసుపత్రిలోనే ఆమె నిద్రించి తనను బాలికను కలిసేందుకు అనుమతించే వరకూ తిరిగి వెళ్లనని ధర్నా నిర్వహించారు. సోమవారంనుంచి ఆమె ఆసుపత్రిలోనే ఉండిపోయారు. పోలీసులు మాత్రం బాలిక తల్లి తమను ఎవ్వరూ కలిసేందుకు ఇష్టపడటంలేదని చెప్పిందని అందువల్లనే ఆమెనుఅనుమతించ లేదని చెప్పారు. బాధితురాలు ఇప్పటికీ వైద్యులపర్యవేక్షణలోనే ఉందని చెప్పారు. సోమవారం ఉదయం 11 గంటలకు తానిక్కడకు వచ్చానని, ఢిల్లీపోలీసులు తనను బాధితురాలిని కలిసేందుకు అనుమతించలేదన్నారు. రాత్రంతా కూడా ఇక్కడే ఉన్నానన్నారు. పోలీసులు ఎందుకు తనను కలవనీయడంలేదో తనకు తెలియడంలేదని స్వాతిమలివాల్ చెప్పారు. కమిషన్ ఢిల్లీ పోలీసులకు నోటీస్ ఇచ్చిందని, స్థానిక ప్రభుత్వ మహిళా శిశుసంక్షేమశాఖకు కూడా నోటీసులు ఇచ్చిందని చర్యలు ఏం తీసుకున్నారో తెలియజేయాలని పంపించినట్లు తెలిపారు. ఢిల్లీ ఉత్తర విభాగం డిసిపి సాగర్‌సింగ్ కల్సి మాట్లాడుతూ సీమారాణిని కోర్టులో హాజరుపరిచామని, ఖాఖాను ఈరోజే హాజరుపరిచినట్లు చెప్పారు.

# మరో 48 గంటల్లో సముద్రంలోకి అణు జలాలు!

**టోక్యో, ఆగస్టు 22:** జపాన్‌లో సునామీ కారణంగా దెబ్బతిన్న ఫుకుషిమా అణు రియాక్టర్‌లో పేరుకుపోయిన వ్యర్థ జలాలను మరో 48 గంటల్లో పసిఫిక్ మహా సముద్రంలోకి విడుదల చేయడం మొదలు పెట్టనున్నారు. ఈ విషయాన్ని జపాన్ ప్రధాని ఫుమియో కిషిదా మంగళవారం



వెల్లడించారు. ఇప్పటికే జపాన్ నిర్ణయాన్ని చుట్టుపక్కల దేశాలు తీవ్రంగా వ్యతిరేకిస్తున్నాయి. మరోవైపు ఐక్యరాజ్యసమితి పర్యవేక్షక సంస్థ ఐఎఇఎ మాత్రం ఇప్పటికే ఈ ప్లాన్‌కు అనుమతి మంజూరు చేసింది. జపాన్ వద్ద శుద్ధి చేసినట్లుగా చెబుతున్న 1.34 మిలియన్ టన్నుల అణు జలాలు ఉన్నాయి. అంటే ఇవి 500 ఒలింపిక్ సైజు స్విమ్మింగ్ పూల్స్‌కు సమానం. 2011 సునామీలో రియాక్టర్ దెబ్బతిన్న నాటి నుంచి జపాన్ ఈ అణుజలాలను నిల్వచేసి ఉంచింది. కానీ ఇప్పుడు చోటు సరిపోని పరిస్థితికి చేరుకొంది. దీంతో వీటిని వివిధ దశల్లో శుద్ధి చేసి రానున్న 30 యేళ్లపాటు నీటిలోకి విడుదల చేయనున్నారు. విడుదల చేసే నీరు, సముద్ర పరిస్థితులు అన్నీ అనుకూలంగా ఉంటే, ఆగస్టు 24 నుంచి నీటి విడుదలకు పూర్తి సన్నద్ధతతో ఉండాలని ఇప్పటికే అధికారులు ప్లాంట్ నిర్వాహకులను కోరారు. ఆదివారం జపాన్ ప్రధాని ఈ ప్లాంట్‌ను సందర్శించాఇరు. ఈ సందర్భంగా మాట్లాడుతూ, నీటి విడుదల చేయక తప్పని పరిస్థితి అని పేర్కొన్నారు. ఈ ప్లాంట్‌ను మూసివేయాలంటే నీటి విడుదల చేయాల్సిందేనన్నారు. టోక్యో ఎలక్ట్రిక్ పవర్ కంపెనీ (టెప్కో) ఈ నీటిని వడగట్టి 60 రకాల రేడియో యాక్టివ్ పదార్థాలను తొలగిస్తున్నట్లు చెబుతున్నారు. కానీ ఈ నీటిలో ట్రిటియం, కార్బన్-14 మూలకాలు ఉంటాయని నిపుణులు అనుమానం వ్యక్తం చేస్తున్నారు. 2011లో సుమారు 9 తీవ్రతతో వచ్చిన భూకంపం ఈ ప్లాంట్‌ను దెబ్బతీసింది. ఒకప్పటి సోవియట్‌లోని చర్నోబిల్ తర్వాత ఇదే అతిపెద్ద అణు ప్రమాదం. వెంటనే అధికారులు సుమారు 1.50 లక్షల మంది ప్రజలను సురక్షిత ప్రదేశాలకు తరలించారు. తాజాగా ఈ నీటి విడుదల ఆసియా-పసిఫిక్ దేశాల్లో తీవ్ర ఆందోళనకు కారణమవుతోంది. ఈ నీటి కారణంగా ఇక్కడి మత్స్య సంపదకు డిమాండ్ పడిపోతుందని చాలా మంది ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ముఖ్యంగా చైనా, దక్షిణ కొరియా వంటి దేశాలు ఈ నీటి బాధితుల్లో ఉన్నాయి. జపాన్ ఈ సముద్రాన్ని తన వ్యక్తిగత మురుగుకాల్వగా భావిస్తోందని బీజింగ్ తీవ్రంగా విమర్శించింది. దక్షిణ కొరియాలో ప్రజలు ఆందోళనకు దిగారు. ఇప్పటికే ఫుకుషిమా అణుకేంద్రం సమీపంలోని జలాల నుంచి పట్టిన చేపల దిగుమతిపై ఈ రెండు దేశాలు నిషేధం విధించాయి.

# థాయిలాండ్ ప్రధానిగా రియల్ ఎస్టేట్ కింగ్ శ్రెత్తా థావిసిన్

**బ్యాంకాక్, ఆగస్టు 22:** థాయిలాండ్ పాపులిస్టు ఫ్యూథాయ్‌పార్టీ ప్రధాని అభ్యర్థిగా శ్రెత్తా థావిసిన్ మెజార్టీ ఓట్లు సాధించారు. దేశ 30వ ప్రధాన మంత్రిగా మంగళవారం ఆయన ఎన్నికయ్యేందుకు అసవరమైన ఓట్లను రాబట్టారు. ఓట్లలెక్కింపు ఇంకా కొనసాగుతున్నా ఆయన మద్దతుదారులు మాత్రం థావిసిన్ విజయంపై అనిశ్చితికి తెరదించారు. ఎందుకంటే ఆయన విజయబాటలను ఫార్వార్డ్ పార్టీ, కన్సర్వేటివ్‌సెనేటర్లతోకలిసి స్తంభింపచేసేందుకు యత్నించింది. రియల్ఎస్టేట్ దిగ్గజంగా పేరున్న శ్రెత్తా పార్లమెంటులో 11 పార్టీల సంకీర్ణ ప్రభుత్వాన్ని నడిపిస్తారు. వీటిలో రెండు మిలిటరీ సానుకూల



పార్టీలుకూడా ఉన్నాయి. ఈ పార్టీలకు గద్దెదిగుతున్న ప్రధాని ప్రయూత్‌ఛాన్ ఓఛాతో కూడా అనుబంధం ఉంది. మూవ్‌ఫార్వార్డ్ పార్టీని ఈ సంకీర్ణం నుంచి మినహాయించారు. కొత్తప్రభుత్వం ఎన్నికల ఫలితాలకు ద్రోహంచేయడమేనని, విమర్శలుచేస్తే ఫ్యూథాయ్‌పార్టీ నాయకులు రాజకీయ ప్రతిష్టంభనను తొలగించడంకోసం ఈ సంకీర్ణం అనివార్యం అవుతున్నదని అన్నారు. ఈ ఎన్నికల క్రమంలోనే మాజీ ప్రధాని తక్సిన్ షినవత్రా కూడా తన పోయిన వలస ఆశ్రయంనుంచి ఎనిమిదేళ్ల జైలుశిక్షను కూడా ప్రారంభించాల్సివస్తోంది. అయితే ఇపుడు కొత్తగా వచ్చిన ప్రభుత్వంతో తనకున్న సంబంధాల కారణంగా జైలుశిక్షను తగ్గించడం, లేదా తక్సిన్ జైలుఏశిక్షను రద్దుచేయడం వంటివిచేయవచ్చునిఇతర పార్టీలు పేర్కొంటున్నాయి. మాజీప్రధాని దేశానికి వస్తున్నట్లు సమాచారం రావడంతో వందలాదిమంది అభిమానులు ఎర్రటి దుస్తులతో ప్లకార్డులుధరించి ఎయిర్‌పోర్టుకు చేరుకున్నారు. ఈపరిస్థితుల్లో థాయిలాండ్‌లోని రాజకీయ పరిస్థితులు అస్థిరంగా మారాయి. అయితే ఫ్యూథాయ్ పార్టీపైనా మద్దతుదారులు కొందరు విమర్శలుచేస్తున్నారు. మిలిటరీ సానుకూల పార్టీలతో కలిసి వెళ్లకూడదన్న నిర్ణయాన్ని షెత్రా పక్కదారిపట్టించారని మాజీ శతృవులతోక లిసి వెళ్లడం మంచిదికాదన్నారు. మాజీ ప్రధాని థక్సిన్ మరికొన్ని పార్టీలు మిలిటరీ మద్దతుతో ఏళ్లతరబడి సమస్యలు ఎదుర్కొన్నాయి. 15ఏళ్లక్రితమే థక్సిన్ థాయిలాండ్‌ను వదిలివెళ్లిపోయారు. 2006లో జరిగిన తిరుగుబాటుతో ఆయన తన రెండోసారి ప్రధాని పదవీకాలాన్ని తగ్గించుకుని విదేశాలకువెళ్లిపోయారు. అప్పటినుంచి థక్సిన్ సోదరి యింగ్లక్ షినవత్రా పాలించారుఏ. అప్పటి ఆర్మీచీఫ్‌ప్రయూత్‌ఛాన్ఓఛా ఆమెప్రభుత్వాన్ని గద్దెదించి తానే పాలనపగ్గాలుచేపట్టారు.

# ఉక్రెయిన్ డ్రోన్ల ఎఫెక్ట్ మాస్కో ఎయిర్‌పోర్టుల్లో రాకపోకలు నిలిపివేత



**మాస్కో, ఆగస్టు 22:** ఇటీవల కాలంలో రష్యాపై వరుసగా డ్రోన్ దాడులు జరుగుతున్నాయి. ఉక్రెయిన్‌వైపు నుంచి వస్తోన్న ఈ దాడిని పుతిన్ సేనలు సమర్థవంతంగా ఎదుర్కొంటున్నాయి. తాజాగా మాస్కో సమీపంలో, సరిహద్దుల్లోని బ్రియాన్‌స్క్ ప్రాంతంలోకి మంగళవారం నాలుగు ఉక్రెయిన్ డ్రోన్లు దూసుకురాగా, రష్యా సైన్యం వాటిని కూల్చేసింది. ఈ నేపథ్యంలోనే ముందు జాగ్రత్త చర్యగా మాస్కోలోని నాలుగు ప్రధాన ఎయిర్‌పోర్టుల్లో విమానాల రాకపోకలను అధికారులు నిలిపివేసినట్లు రష్యా అధికారిక మీడియా వెల్లడించింది. ' వుకోవో, షెరిమెటివో, దొమోదెడొవో, జుకోవ్‌స్కీ ప్రాంతాల్లో గగనతలాన్నిర మూసివేశాం. ఈ నాలుగు ఎయిర్‌పోర్టుల్లో విమానాల ల్యాండింగ్‌ను అనుమతించట్లేదు. ఇక్కడి నుంచి బయల్దేరే విమానాలు కూడా ఆలస్యం కానున్నాయి' అని ఓ అధికారి చెప్పినట్లు ఒక కథనం వెలువడింది. దీంతో దాదాపు 50 విమానాల రాకపోకలపై ఈ ప్రభావం పడింది. మరోవైపు ఉక్రెయిన్ జరిపిన తాజా డ్రోన్ దాడుల్లో ఎవరికీ ఎలాంటి హానీ జరగలేదని రష్యా రక్షణ శాఖ ధ్రువీకరించింది. గత కొద్ది రోజులుగా రష్యా భూభాగాలను లక్ష్యంగా చేసుకుని తరచూ డ్రోన్ దాడులు జరుగుతున్నాయి. గత ఆదివారం కూడా ఉక్రెయిన్‌కు చెందిన ఓ డ్రోన్ రష్యాలోని కుర్స్క్ ప్రాంతంలో కుప్పకూలింది. ఈ ఘటనలో రైల్వే స్టేషన్ పైకప్పు కూలి ఐదుగురు గాయపడ్డారు. గతవారం మాస్కోలో అధ్యక్ష భవనానికి కేవలం 5 కిలోమీటర్ల దూరంలో ఉక్రెయిన్ డ్రోన్ దాడి చేసింది. కీవ్ ప్రయోగించిన డ్రోన్‌ను తమ గగనతల రక్షణ వ్యవస్థ కూల్చివేసినట్లు మాస్కో వర్గాలు తెలిపాయి. డ్రోన్ శకలాలు పడి మాస్కో ఎక్స్‌పో సెంటర్ కాంప్లెక్స్ భవనం పాక్షికంగా ధ్వంసమైనట్లు పేర్కొన్నాయి. అప్పుడు కూడా సమీపంలోకి విమానాశ్రయాల్లో రాకపోకలు నిలిపివేశారు. అయితే ఈ దాడులకు బాధ్యత వహిస్తూ ఉక్రెయిన్ ఎలాంటి ప్రకటనలు చేయడం లేదు.

# ఇండియా బ్లాక్ కన్వీనర్ పదవిపై లాలూ సెటైర్!

**పాట్నా, ఆగస్టు 22:** ఇండియా కూటమి కన్వీనర్ ఎంపికలో ఎలాంటి సందిగ్ధం లేదని ఆర్జేడి అధినేత కేంద్ర మాజీ మంత్రి లాలూ ప్రసాద్ యాదవ్ స్పష్టంచేసారు. గోపాల్‌గంజ్ జిల్లాలోని తన స్వస్థలం పుల్వారియాగ్రామంలో మీడియాతో మాట్లాడిన లాలూ ఇప్పటివరకూ కన్వీనర్‌పేరును నిర్ణయించలేదని, ఎవరినయినా ఈ కూటమికి నియమించవచ్చని అన్నారు. బీహార్‌ముఖ్యమంత్రి నితీష్‌కుమార్‌కు ఇండియా బ్లాక్ కన్వీనర్‌బాధ్యతలు అప్పగిస్తారా అన్న సమచారంపై స్పందించేందుకు ఆయన సమాధానం దాటవేసారు. అయితే ఈ



కన్వీనర్‌పదవిపరంగా విపక్షాలు, నితీష్ మధ్య ఎలాంటి ఒప్పందం లేదని, ఇండియాగా అవతరించక ముందునుంచి కూడా ఎలాంటి డీల్ లేదన్నారు. బిజెపి నాయకులు పదేపదే తరచూ నితీష్‌కుమార్ తన సిఎం పోస్టును తేజస్వియాదవ్‌కు ఇస్తారని, ఆయన ఇపుడు జాతీయ రాజకీయాల్లోకి వస్తారని పలేపదే పోస్టులుపెట్టారు. దీనిపై సిఎం పదవిని తేజస్వికి అప్పగించి ఇండియా కూటమి కన్వీనర్‌గా నితీష్‌కుమార్ వస్తారా అన్న ప్రశ్నలపై లాలూ యాదవ్ ఇందుకోసం ప్రత్యేక డీల్ ఏదీ లేదన్నారు.

# ఓ నాలుగు నెలలు ఉల్లి తినకుంటే పోలా!

## మహారాష్ట్ర మంత్రి వివాదాస్పద వ్యాఖ్యలు



**ముంబయి, ఆగస్టు 22:** పెరుగుతున్న ఉల్లి ధరలను కట్టడి చేసి దేశీయంగా సరఫరాను పెంచేందుకు కేంద్రం చర్యలుచేపడుతోంది. ఈ క్రమంలోనే ఉల్లి ఎగుమతులపై 40 శాతం సుంకాన్ని విధించింది. దాంతోపాటు జాతీయ సహకార వినియోగదారుల సమాఖ్య ఆధ్వర్యంలో ఢిల్లీలో కిలో ఉల్లిని రూ.25కే సరఫరా చేస్తామని ప్రకటించింది. కానీ కొన్ని రాష్ట్రాల్లో మాత్రం ఉల్లి ధరలో ఎలాంటి మార్పులేదు. ఈ నేపథ్యంలో ఉల్లి ధరలపై మహారాష్ట్ర మంత్రి వివాదాస్పద వ్యాఖ్యలు చేశారు. ఎక్కువ ధరకు ఉల్లి కొనుగోలు చేయలేని వారు కొన్ని నెలలపాటు వాటిని తినకుంటే ఎలాంటి వ్యత్యాసం ఉండదని మహారాష్ట్ర మంత్రి దాదాభూసే వ్యాఖ్యానించారు. రూ.10 లక్షల విలువైన కారును ఉపయోగిస్తున్నప్పుడు రిటైల్ ధర కంటే రూ.10, 20 ఎక్కువ ధరకు ఉల్లిని కొనుగోలు చేయవచ్చు. ఒకవేళ పెరిగిన ధరల ప్రకారం ఉల్లిని కొనుగోలు చేస్తే స్థోమత లేకుండా రెండు, మూడు నెలలు వాటిని తినకుంటే ఎలాంటి తేడా ఉండదు. కొన్నిసార్లు క్వింటాల్ ఉల్లి ధర రూ.200 పలికితే మరికొన్ని సందర్భాల్లో క్వింటాల్ ధర రూ.2,000గా ఉంటుంది. ఈ సమస్యకు పరిష్కారం కనుగొనాల్సిన అవసరం ఉందని దాదాభూసే అన్నారు. ఉల్లి ఎగుమతులపై కేంద్రం విధించిన 40 శాతం సుంకం నిర్ణయాన్ని వెనక్కి తీసుకోవాలని వ్యాపారులు డిమాండ్ చేస్తున్నారు. కేంద్రం తీరుకు నిరసనగా నాసిక్‌లో వ్యాపారులు వేలాన్ని నిలిపేశారు. దేశంలో పెద్ద ఉల్లి మార్కెట్ మహారాష్ట్రలోని నాసిక్ జిల్లాలో ఉంది.

# నూహ్ హింస కీలక నిందితుడి అరెస్టు!

**గురుగావ్, ఆగస్టు 22:** హర్యానాలోని నూహ్ జిల్లాలో రెండు వర్గాల మధ్య ఘర్షణ చెలరేగడానికి కారణమైన కీలక నిందితుల్లో ఒకరిని పోలీసులు మంగళవారం అరెస్టు చేశారు. పోలీసులు వెల్లడించిన వివరాల ప్రకారం, రెండు వర్గాల మధ్య ఉద్రిక్త పరిస్థితులు చెలరేగడానికి కారణమైన నిందితుల కోసం పోలీసులు గత వారం గాలింపు చర్యలు చేపట్టిన విషయం విదితమే. ఆరావళిలో నిందితులు తల దాచుకున్నారని సమాచారం అందుకున్న పోలీసులు అక్కడికి చేరుకున్నారు. దిధరా గ్రామానికి చెందిన ఆమీర్ అనే నిందితుడు పోలీసుల నుంచి తప్పించుకునే ప్రయత్నంలో వారిపై కాల్పులు జరిపాడు. దీంతో పోలీసులు ఎదురుకాల్పులు జరిపి అతడిని అదుపులోకి తీసుకున్నారు. ఈ ఘటనలో అతడి కాలులోకి బుల్లెట్ దూసుకుపోయింది. దీంతో అతడిని ఆసుపత్రికి తరలించి చికిత్స అందిస్తున్నారు. అతడి నుంచి తుపాకీని స్వాధీనం చేసుకున్నారు. ఆమిర్‌పై లూటీలు, హత్యలకు సంబంధించి 100 కేసులు నమోదయ్యాయి. దీంతో ఇతడిపై రూ.25వేల రివార్డును కూడా ప్రకటించారు. స్థానికంగా ఓ మతపరమైన ఊరేగింపుపై కొంత మంది రాళ్లు రువ్వడంతో ఒక్కసారిగా ఉద్రిక్త పరిస్థితులు ఏర్పడ్డాయి. ఈ ఘర్షణలు గురుగావ్ వరకు వ్యాపించాయి. ఇప్పటి వరకు ఈ ఘర్షణల్లో ఆరుగురు మృతి చెందారు. పోలీసులు 280 మంది నిందితులను అరెస్టు చేశారు.

# తాలిబన్ల రెండేళ్ల పాలనలో 200 మంది మాజీ ప్రభుత్వాధికారుల హత్య!

**కాబుల్, ఆగస్టు 22:** అఫ్గానిస్థాన్‌ను తాలిబన్లు స్వాధీనం చేసుకుని ఇటీవలే రెండేళ్లు పూర్తయింది. ఈ మధ్య కాలంలో దాదాపు 200కుపైగా మాజీ ప్రభుత్వ అధికారులు, భద్రతా సిబ్బంది తాలిబన్ల చేతిలో హతమైనట్లు ఐక్యరాజ్యసమితి తన నివేదికలో పేర్కొంది. సైన్యం, పోలీసు, ఇంటెలిజెన్స్ వర్గాలను ఎక్కువగా లక్ష్యం చేసుకున్నట్లు అఫ్గానిస్థాన్‌లో ఐక్యరాజ్యసమితి సహాయ మిషన్ తెలిపింది. 2021 ఆగస్టు 15 నుంచి ఈ యేడాది జూన్ వరకు అఫ్గాన్ మాజీ ప్రభుత్వ అధికారులు, భద్రతా బలగాల విషయంలో 800కుపైగా హక్కుల ఉల్లంఘనల కేసులను యుఎన్ఎఎంఎ నమోదు చేసింది. విచారణ లేకుండా హత్యలు, ఏకపక్ష అరెస్టులు, నిర్బంధం, చిత్రహింసలు వంటివి ఇందులో ఉన్నాయి. తాలిబన్లు చుట్టుముట్టడంతో అప్పటి దేశాధ్యక్షుడు అష్రఫ్ ఘనీ తన పదవికి రాజీనామా చేసి, విదేశాలకు వెళ్లిపోయిన విషయం విదితమే.



' ఈ క్రమంలోనే అధికారం చేజిక్కించుకున్న తాలిబన్లు, మాజీ ప్రభుత్వ అధికారులు, భద్రతాబలగాలపై విరుచుకుపడ్డారు. వందల మందిని అక్రమంగా నిర్బంధించారు. చిత్రహింసలు పెట్టారు. కొందరిని నిర్బంధ కేంద్రాల్లోనే చంపేశారు. మరికొందరిని గుర్తుతెలియని ప్రదేశాలకు తీసుకెళ్లి హతమార్చారు. హత్యల్లో దాదాపు సగం కేసులు మొదటి నాలుగు నెలల్లోనే చోటు చేసుకున్నాయి. కాబుల్, కాందహార్, భాల్క్ ప్రావిన్స్‌లలో అత్యధికంగా ఉల్లంఘనలు నమోదయ్యాయి. 424కుపైగా ఏకపక్ష అరెస్టులు, 144కుపైగా చిత్రహింసలు, దాదాపు 14 అదృశ్య ఘటనలు ఇందులో ఉన్నాయి' అని నివేదిక పేర్కొంది. మాజీ ప్రభుత్వం, సైన్యంతో సంబంధం ఉన్న వ్యక్తుల దుస్థితిని ఈ నివేదిక ప్రదర్శిస్తోందని ఐక్యరాజ్యసమితి మానవ హక్కుల హైకమిషనర్ వోల్కర్ టర్క్ తెలిపారు. అందరికీ క్షమాభిక్ష ప్రసాదిస్తామని బహిరంగ ప్రకటన చేసిన తాలిబన్లు, మాట తప్పి, నమ్మక ద్రోహానికి పాల్పడ్డారన్నారు. హక్కుల ఉల్లంఘనలకు పాల్పడుతున్నావారిపై చర్యలు తీసుకోవడం లేదని విమర్శించారు. ఈ పరిణామాలతో దేశ భవిష్యత్తు స్థిరత్వానికి ముప్పు పొంచి ఉందని నివేదిక పేర్కొంది. మరోవైపు తాలిబన్ నేతృత్వంలోని అఫ్గాన్ విదేశాంగ శాఖ ఈ నివేదికను తోసిపుచ్చింది. తాలిబన్ల చేతాలో మాజీ ప్రభుత్వ సిబ్బంది. సైన్యంపై హక్కుల ఉల్లంఘనల గురించి తమకు తెలియదని పేర్కొంది. అసలు ఇటువంటి ఘటనలే నమోదు కాలేదని తెలిపడం విశేషం.

# బాలాకోట్ సెక్టార్‌లో ఇద్దరు ఉగ్రవాదులు హతం

## పిఒకెలో మెరుపుదాడులు అవాస్తవం- ఆర్మీ స్పష్టీకరణ

**న్యూఢిల్లీ, ఆగస్టు 22:** భారత్ పాకిస్థాన్ సరిహద్దుల్లోమరోసారి మెరుపుదాడులు నిర్వహించారన్న సమాచారాన్ని భారత ఆర్మీ అధికారులు ఖండించారు. ఈనెల 21, 22 తేదీల్లో ఈ మెరుపుదాడులుచేసారని వార్తలు వెలువడ్డాయి. భారత ఆర్మీ పాకిస్థాన్ సరిహద్దులు దాటి ఆక్రమిత



కాశ్మీర్‌లోకి రెండునుంచి 2.5 కిలోమీటర్లు చొచ్చుకువెళ్లారని ఒకపత్రిక రాసింది. పీఓకేలోని నైకల్‌సెక్టార్‌లోని కోట్లీ ప్రాంతంలో నాలుగు ఉగ్రస్థావరాలు, లాంచింగ్ ప్యాడ్‌లను ధ్వంసంచేసిందని వార్త వచ్చింది. అయితే ఈ వార్తలను ఆర్మీ ధృవీకరించలేదు. అయితే ఇద్దరు ఉగ్రవాదులు మాత్రం చొరబాటుకు ప్రయత్నిస్తే వారిని మట్టుబెట్టినట్లు తెలిపింది. పూంచ్‌జిల్లా బాలాకోట్‌సెక్టార్‌లోని వాస్తవాధీనరేఖను దాటుకుని వచ్చేందుకు యత్నించారని వారిని మట్టుపెట్టినట్లు తెలిపింది. అలాగే భారీఎత్తున ఆయుధాలు, ఆయుధ సామగ్రి, ఒక ఎకె47, రెండు మ్యాగజైన్లు, 30 రౌఐండ్ల బుల్లెట్లు లభించాయి. రెండు చేతిగ్రెనేడ్‌లు కూడా ఉన్నట్లు తెలిపారు. వారిద్ద పాకిస్థాన్ తయారీ ఉనన మందులు కూడా లభించాయి. బాలాకోట్‌సెక్టార్‌లోని సరిహద్దురేఖను దాటుకుని వచ్చేందుకు ఉగ్రవాదులు వేచి ఉన్నట్లు ఇంటెలిజెన్స్ సమాచారం ఇచ్చిందని అందువల్లనే మరింత అప్రమత్తం అయినట్లు తెలిపారు. వాతావరణ పరిస్థితులు సక్రమంగా లేవు. దీనిని సాకుగా తీసుకుని ఉగ్రవాదులుప్రవేశించేందుకు యత్నించారని ఆర్మీ వెల్లడించింది. ఆర్మీ వారిపై కాల్పులుప్రారంభించిందని ఇద్దరిలో ఒకరు చనిపోయినట్లు తెలిపింది. అదనపు బలగాలను ఆప్రాంతానికి రప్పించి మొత్తం గాలింపుచేసామని ఈ కాల్పుల్లో మొత్తం ఇద్దరు తీవ్ర గాయాలపాలుకాగా ఇద్దరూ చనిపోయినట్లు తేలింది.



# ప్రభుత్వ పాఠశాలల్లో చంద్రయాన్ 3 ల్యాండింగ్ ప్రత్యక్ష ప్రసారం!

**లక్నో, ఆగస్టు 22:** చంద్రయాన్3 వ్యోమనౌక చంద్రుడి ఉపరితలంపై కాలుమోపే అపురూప ఘట్టాన్ని ఉత్తర్‌ప్రదేశ్‌లోని అన్ని ప్రభుత్వ పాఠశాలల్లో ప్రత్యక్ష ప్రసారం చేయించాలని ఆ రాష్ట్ర ముఖ్యమంత్రి యోగి ఆదిత్యనాథ్ నిర్ణయించారు. ఈ మేరకు ఏర్పాట్లు చేయాలని విద్యాశాఖ అధికారులకు ఆయన ఆదేశాలు జారీ చేశారు. ఆగస్టు 23న సాయంత్రం 5.27 గంటల సమయానికి చంద్రయాన్ 3 చంద్రుడిపై దిగే ప్రక్రియ ఇస్రో ప్రత్యక్ష ప్రసారం చేస్తోంది. వెబ్‌సైట్, యూట్యూబ్ ఛానల్, డిడినేషనల్ మాధ్యమాల ద్వారా ఆ అరుదైన దృశ్యాలను వీక్షించవచ్చు. ఈ నేపథ్యంలో పాఠశాలలు, విద్యాసంస్థల్లో సాయంత్రం 5.15 గంటల నుంచి 6.15 గంటల వరకు ప్రత్యక్ష ప్రసారానికి కావాల్సిన ఏర్పాట్లు చేయాలని అందులో పేర్కొన్నారు. రాష్ట్ర ప్రభుత్వం జారీ చేసిన ఈ ఆదేశాలపై అదనపు ప్రాజెక్ట్ డైరెక్టర్ మధుసూదన్ హుల్గీ మాట్లాడారు. ప్రభుత్వ పాఠశాలలను సాయంత్రం ఆ సమయం వరకు తెరిచి ఉంచడం ఇదే మొదటిసారి అని పేర్కొన్నారు.

చారిత్రక ఘట్టాన్ని విద్యార్థులకు చూపించి వారికి అంతరిక్ష ప్రయోగాలపై అవగాహన కల్పిస్తామన్నారు. ఈ ప్రయోగం విద్యార్థుల్లో ఉత్సుకతను రేకెత్తించడమే కాకుండా అన్వేషణ పట్ల ఇష్టాన్ని ప్రేరేపిస్తుందని ఆయన అభిప్రాయపడ్డారు. జులై 14న శ్రీహరికోటలోని షార్ ప్రయోగ వేదిక నుంచి చంద్రయాన్ 3 రోదసిలోకి దూసుకెళ్లింది. చంద్రయాన్ 3కి సంబంధించిన విక్రమ్ ల్యాండర్ జాబిల్లి దక్షిణ ధ్రువంపై సాఫ్ట్ ల్యాండింగ్ కానుంది.

ఆ తరువాత విక్రమ్ ల్యాండర్‌లో నుంచి ప్రజ్ఞాన్ రోవర్ విడిపోనుంది. రెండు వారాల పాటు ల్యాండర్, రోవర్ చంద్రుడి ఉపరితలంపై పరిశోధనలు సాగిస్తాయి. ఈ ప్రయోగం విజయ వంతమైతే అమెరికా, రష్యా, చైనా తర్వాత జాబిల్లిపై కాలుమోపిన నాలుగో దేశంగా భారత్ అవతరించనుంది. ఇక, దక్షిణ ధృవంపై అడుగు పెట్టిన తొలి దేశంలో సరికొత్త చరిత్రను లిఃంచనుంది.

# రెండురోజుల్లో నన్ను అరెస్టు చేస్తారు: ట్రంప్

**వాషింగ్టన్, ఆగస్టు 22:** అమెరికా మాజీ అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్‌నకు ఎన్నికల ముందు అరెస్టు భయం వెంటాడుతోంది. తాజాగా ఆయన జార్జియాలో ఎదుర్కొంటున్న' ఎన్నికల ఫలితాల్లో జోక్యం' ఆరోపణలపై లొంగిపోవాల్సి ఉంది. ఇప్పటికే ఆయన స్వయంగా ఫుల్టన్ కౌంటీ జైలుకు వెళ్లి లొంగిపోయి రెండు లక్షల డాలర్ల విలువైన బాండ్‌ను సమర్పించి బెయిల్ తీసుకొనేందుకు అట్లాంటా ఫుల్టన్ కౌంటీ డిస్ట్రిక్ట్ అటార్నీ ఫాని విల్లీస్ అనుమతించారు. ట్రంప్ ఈ బెయిల్ పొందాక సాక్షులను ప్రభావితం చేయనంతవరకు స్వేచ్ఛగా ఉండవచ్చు. ట్రంప్‌పై వ్యవస్థీకృతంగా పనిచేయడం, తప్పుడు ప్రకటనలు ఇవ్వడం వంటి 13 ఆరోపణలున్నాయి.



' నేను జార్జియాలోని అట్లాంటాకు గురువారం వెళతాను. అక్కడ రాడికల్ వామపక్ష డిస్ట్రిక్ట్ అటార్నీ ఫాని విల్లీస్ నన్ను అరెస్టు చేస్తారు' అని ట్రంప్ తన సొంత సోషల్ మీడియా ప్లాట్‌ఫామ్ ట్రూత్‌లో వెల్లడించారు. ఫాని విల్లీస్ దీనిని ప్రచారం చేసుకుని డబ్బు పోగుచేస్తున్నారని పేర్కొన్నారు. దీనిని మొత్తం జెబైడెన్ ఆధీనంలోని డిపార్ట్‌మెంట్ ఆఫ్ జస్టిస్ సమన్వయం చేస్తోందని ఆరోపించారు. ఈ యేడాది ట్రంప్ ఎదుర్కొంటున్న నాలుగు క్రిమినల్ కేసుల్లో ఇది ఒకటి. గత కేసుల్లో కూడా ఆయన బెయిల్ పొందారు. ఇప్పటికే ట్రంప్‌పై చట్టపరంగా భారీగా ఆంక్షలున్నాయి.

ట్రంప్ ఈ ఆరోపణలు మొత్తం పూర్తిగా అవాస్తవాలని అంటున్నారు. పూర్తిగా రాజకీయ దురుద్దేశపూర్వకంగానే వీటిని చేపట్టి నట్లు ఆయన చెబుతున్నారు. ప్రస్తుతం ఆయన రిపబ్లికన్ పార్టీ అధ్యక్ష అభ్యర్థిత్వం కోసం తీవ్రంగా పోటీ పడుతున్నారు. అమెరికా అధ్యక్ష ఎన్నికలో రిపబ్లికన్ పార్టీ అభ్యర్థిత్వం కోసం పోటీపడుతున్న వారితో బుధవారం ఫాక్స్ న్యూస్ నిర్వహించే టివి చర్చలో తాను పాల్గొనబోనని ప్రకటించారు. బుధవారమే కాదు ఆపైన జరిగే చర్చల్లోనూ పాల్గొనేది లేదని స్పష్టంచేశారు. రిపబ్లికన్ పార్టీ ఓటర్లుగా నమోదైన వారు, తమ పార్టీ తరపున దేశాధ్యక్ష పదవికి అంతిమ అభ్యర్థి ఎవరో తేల్చడానికి ప్రైమరీ ఎన్నికలు నిర్వహిస్తారు.

# 29న మణిపూర్‌అసెంబ్లీ సమావేశాలు

**ఇంఫాల్, ఆగస్టు 22:** హింసతో అట్టుడికిపోతున్న మణిపూర్ అసెంబ్లీ సమావేశాలు ఇప్పటికే ఒకసారి వాయిదాపడ్డాయి. ఈనెల 21 వతేదీ జరగాల్సిన అసెంబ్లీ సమావేశాలు కుకీల హైవే స్తంభన కార్యక్రమం వల్ల నిలిచిపోయింది. తిరిగి ఈనెల 29వ తేదీ నిర్వహించాలని కేబినెట్ నిర్ణయించింది. మంగళవారం ముఖ్యమంత్రి ఎన్ బీరేన్‌సింగ్ అధ్యక్షతన కేబినెట్ సమావేశం జరిగింది. 12వ మణిపూర్ అసెంబ్లీ వర్షాకాల సమావేశాలు 29నుంచి జరుగుతాయని ముఖ్యమంత్రి కార్యాలయం కేబినెట్ సమావేశం తర్వాత ట్విట్టర్‌లోప్రకటించింది. సోమవారం నుంచి ప్రారంభించనున్నట్లు మణిపూర్ కేబినెట్ ప్రతిపాదనలను గవర్నర్ అనసూయా ఉయికేకు పంపించినప్పటికీ సమావేశం జరగలేదు. అయితే రాజ్‌భవన్‌నుంచి ఎలాంటి నోటిఫికేషన్ మాత్రం రాలేదు. దీనితో ఎమ్మెల్యేలు డైలమాలో పడ్డారు. పది మంది కుకీ ఎమ్మెల్యేలు పార్టీ రహితంగా ఒకప్రకటనచేస్తూ అసెంబ్లీ సమావేశాలకు రాలేకపోతున్నామని, ఈశాన్యరాష్ట్రంలో జరుగుతున్న హింసను కట్టడిచేయడంలో కేంద్రం, రాష్ట్రం విఫలం అయ్యాయన్నారు.

# రాష్ట్రానికి, యువతకు భవిష్యత్ లేకుండా చేసిన జగన్‌రెడ్డి

## - విశాఖ తుర్లవాడ కొండ భూమిని ఎ2కి కట్టబెట్టేందుకు రంగం సిద్ధం

## - టిడిపి పొలిట్‌బ్యూరో సభ్యుడు అయ్యన్నపాత్రుడు



**అమరావతి, ఆగస్టు 22, ప్రభాతవార్త ప్రతినిధి:** దోపిడీతో రాష్ట్రానికి, యువతకు భవిష్యత్ లేకుండా చేసిన జగన్‌రెడ్డి వినాశకరపాలనతో ఎంతో పేరు ప్రఖ్యాతులు, విలువైన ఖనిజసంపద, ప్రకృతి వనరులున్న ఆంధ్రప్రదేశ్ పరిస్థితి చూశాక కూడా మేధావులు, విజ్ఞులు, ప్రజా సంఘాలు, ప్రజలు స్పందించక పోతే ఎలాగని తెదేపా పొలిట్ బ్యూరో సభ్యుడు సిహెచ్ అయ్యన్నపాత్రుడు ప్రశ్నించారు.. మంగళవారం ఇక్కడ పార్టీ జాతీయ కార్యాలయంలో ఆయన మీడియాతో మాట్లాడారు. గత ప్రభుత్వాల్లో సమర్ధంగా పనిచేసిన అనేకమంది ఐఏఎస్, ఐపిఎస్ అధికారులు జగన్‌రెడ్డి విధానాలను, ప్రభుత్వం దోపిడీని ఎందుకు ప్రశ్నించలేకపోతున్నారని అన్నారు.. రాష్ట్రంలో జరిగే దోపిడీపై ప్రజలందరూ గట్టిగా పాలకుల్ని నిలదీయాల్సిన సమయం వచ్చిందన్నారు.. విశాఖలో విజయసాయిరెడ్డికి, భీమునిపట్నం ప్రాంతంలో రూ.300 కోట్లు విలువైన తుర్లవాడ కొండ భూమిని కట్టబెట్టేందుకు జగన్ ప్రభుత్వం రంగం సిద్ధం చేసిందన్నారు.. తుర్లవాడ కొండ ఈ ప్రాంతంలో ఎంతో పవిత్రమైంద న్నారు.. విశేషమైందన్నారు.. ఆ కొండపై దేవుని పాదాలు ఉన్నాయని అక్కడి ప్రజలు విశ్వసిస్తుంటారని అన్నారు. అలాంటి కొండను కబ్జా చేయటానికి విజయసాయిరెడ్డి అతని గ్యాంగ్ సిద్ధమైందన్నారు. రెండు రోజులక్రితం ఆయన కొండను పరిశీలించటానికి వెళ్లినపుడు అక్కడి ప్రజలకు అనుమానం వచ్చిందన్నారు.. ఆ తర్వాత ప్రభుత్వ సహకారంతో ఆ కొండను కబ్జా చేయటానికి సిద్ధమయ్యారని అర్ధమైందన్నారు. ఆయన కూతురు ప్రైవేటు యూనివర్సిటీని కడుతుందని కాబట్టి దానిపై 120 ఎకరాలు కేటాయించాలని ప్రభుత్వానికి దరఖాస్తుచేశారన్నారు. సదరు దరఖాస్తుపై అధికార యంత్రాంగం ఆఘమేఘాలపై స్పందించి, చకచకా ఫైల్‌సిద్ధం చేసి సిఎం ఎందుట ఉంచిందన్నారు. విశాఖ సమీపంలో ఉన్న ఆ కొండ భూమి ఎకరం రూ.2నుంచి రూ.3కోట్లు ఉంటుందని, 120 ఎకరాలు రూ.300 కోట్ల వరకు విలువ ఉంటే. కేవలం రూ.20 కోట్ల నామమాత్రపు ధరకే జగన్‌రెడ్డి దాన్ని ఆయనకు కట్టబెట్టటానికి సిద్ధమయ్యారని దుయ్యబట్టారు.

# చిరంజీవి అభిమాని పొర్లు దండాలతో తిరుమలకు



తిరుమలకు శ్రీవారి మెట్టు మార్గంలో పొర్లు దండాలతో వెళుతున్న ఈశ్వర్

**చంద్రగిరి,ఆగస్టు 22 ప్రభాతవార్త:** తెలుగు సినీ పరిశ్రమలో మెగాస్టార్‌గా వెలుగొందుతున్న పద్మశ్రీ చిరంజీవి పుట్టినరోజును పురస్కరించుకుని ఆయన అభిమాని తిరుమల శ్రీవారి దర్శనానికి పొర్లు దండాలతో వెళ్లి మొక్కులు చెల్లించుకున్నారు. రామచంద్రాపురం మండలం బలిజపల్లికి చెందిన ఈశ్వర్ మెగాస్టార్ చిరంజీవికి వీరాభిమాని కావడంతో ఏటా ఆయన పుట్టిన రోజున వివిధ పుణ్యక్షేత్రాలలో వినూత్న కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. ఇందులో భాగంగానే ఈ ఏడాది మంగళవారం రోజున శ్రీవారి మెట్టు మార్గంలో పొర్లు దండాలతో తిరుమలకు చేరుకున్నారు. ఈ క్రమంలో శ్రీవారి మెట్టు వద్ద స్వామివారి పాదాలకు ఆయన ప్రత్యేక పూజలు నిర్వహించారు. తన మిత్రుల సహాయంతో శ్రీవారి మెట్టు మార్గంలోని 2388 మెట్లపై పొర్లు దండాలతో తిరుమలకు చేరుకున్నారు. ఈ సందర్భంగా ఆయన విలేకరులతో మాట్లాడుతూ 2003 నుండి చిరంజీవి, వారి కుటుంబ సభ్యులు ఆయురారోగ్యాలతో వర్ధిల్లాలని ఆకాంక్షిస్తూ పలు దేవాలయాల్లో అనేక కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు.

గతంలో సైకిల్‌పై తిరుమల కొండకు యాత్ర సాగించినట్లు వెల్లడించారు. ప్రస్తుతం చిరంజీవి మోకాళ్ల శస్త్ర చికిత్స చేసుకున్నందున ఆయన త్వరగా కోలుకోవాలని శ్రీవారిని ప్రార్థిస్తూ పొర్లు దండాలతో మొక్కులు తీర్చుకుంటున్నట్లు ఆయన వివరించారు. ఈ కార్యక్రమంలో ఆయనతో పాటు పెద్ద సంఖ్యలో చిరంజీవి అభిమానులు పాల్గొన్నారు.

# లోకేష్ నన్ను చంపాలనుకుంటున్నారు

## అందుకే పరువు నష్టం కేసు వేసాను - పోసాని కృష్ణ మురళి సంచలన ఆరోపణలు



**విజయవాడ,ఆగస్టు22, ప్రభాతవార్తప్రతినిధి:** టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శిపై రాష్ట్ర చలనచిత్ర, నాటక, టీవీ రంగ అభివృద్ధి సంస్థ చైర్మన్, చలనచిత్ర నటుడు పోసాని కృష్ణ మురళీ సంచలన ఆరోపణలు చేసారు. పరువు నష్టం దావా కేసు వేసి, తనను మంగళగిరి కోర్టు తిప్పుతూ అదును చూసి, తనను హత్య చేయాలని లోకేష్ ప్రయత్నిస్తున్నారని అబియోగించారు. ఇందుకు తన వద్ద బలీయమైన ఆధారాలున్నాయన్నారు. తనను చంపేందుకు లోకేష్ ప్లాన్ చేసారని, తాను చావుకు భయపడనన్నారు. ఒక వేళ తాను చనిపోతే అందుకు లోకేష్ బాధ్యుడన్నారు. లోకేష్‌పై తాను చేసిన ఆరోపణలన్నింటికి ఆధారాలున్నాయన్నారు. మంగళవారం సచివాలయంలోని పబ్లిసిటీ సెల్ వద్ద ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో పోసాని తనదైన శైలిలో టీడీపీపై విరుచుకుని పడ్డారు. టీడీపీ జాతీయ కార్యదర్శి నారా లోకేష్ తనపై పరువు నష్టం దావా వేయడంపై స్పందిస్తూ చంద్రబాబు అక్రమాలు బయట పెట్టినందుకే తనపై పగబట్టి ఆయన, ఆయన కొడుకు నారా లోకేష్‌లు తనపై రూ .4కోట్లకు పరువు నష్టం దావా వేసారు. ఇలా చేయడం ద్వారా తనను మంగళగిరి కోర్టు తిప్పాలన్నది వాళ్ళ ఆలోచన అన్నారు. ఆయా సందర్భాలో అవకాశం చూసి, తనను చంపేందామనుకుంటున్నారు. తాను ఎవ్వరికి భయపడనన్నారు. కంతేరులో తాను 18 ఎకరాలు కొన్నారని తాను అన్నందుకు తనపై ఈ కేసు వేసారన్నారు. ఆల్‌ఖైదా పేరు చెబితే బిన్‌లాడెన్ గుర్తుకు వచ్చినట్లు హెరిటేజ్ అంటే చంద్రబాబు గుర్తుకు రాడా ? అన్నారు. హెరిటేజ్ ఆస్తులు నీవి కావా? అన్నారు. హెరిటేజ్ సంస్థ పేరుతో భూములు కొన్న మాట నిజం కాదా? అన్నారు. అసలు లోకేష్ ఎవరిపై విమర్శలు చేయలేదా ? బూతులు మాట్లాడలేదా అని ప్రశ్నించారు. ఇందుకు సంబంధించిన వీడియోను ప్రదర్శించారు. సీఎం జగన్‌పై ఇష్టమొచ్చినట్లు మాట్లాడిన లోకేష్‌పై పరువు నష్టం దావా వేయకూడదా? అని పోసాని నిలదీసారు. లోకేష్ పీఏ చైతన్య తనకు ఫోన్ చేసాడన్నారు. టీడీపీలోకి ఆహ్వానించాడనా న్నరు. తాను అమ్ముడు పోయే వ్యక్తిని కాదన్నారు. వైఎస్ జగన్ వ్యక్తిత్వం నచ్చి ఆయన చెంతకు చేరానన్నారు, తన జీవితాంతం వైఎస్ జగన్ వెంట ఉంటానన్నారు. చావుకు భయపడని వ్యక్తిని తానన్నారు. ఏ వ్యవస్థనైనా మేనేజ్ చేయగల సమర్థుడు చంద్రబాబు అన్నారు. అందుకే ఎన్ని కేసులున్నా జైలుకు వెళ్ళలేదన్నారు. పుంగనూరులో ఏకంగా పోలీసులపై కుడా హత్యా ప్రయత్నం చేసారన్నారు. కొంతమందికి కులం పిచ్చి ఎక్కించి నన్ను తిట్టిస్తున్నారు. సీఎం జగన్ కాన్వాయ్ వెళ్ళినప్పుడు పసుపు నీళ్ళతో కడిగించారు, ఇదీ దేనికి సంకేతమన్నారు. సీఎం విషయంలో ఇలా జరిగితే సామాన్యు పరిస్థితేమీటీ? అన్నారు. కులాభిమానం ఉండొచ్చు, దురాభిమానం ఉండకూడదన్నారు. గెలిచిందెవ్వరైనా, ముఖ్యమంత్రి ఎవ్వరైనా, ప్రజలకు మంచి చేస్తున్నారా!లేదా అన్నదే చూడాలన్నారు. పెద కాకానిలో నాకు 16 ఎకరాలు ఉన్నాయని టీడీపీ ఆరోపించిందనా న్నరు.

# బాలాజీ బ్యాగేజ్ మేనేజ్‌మెంట్ సిస్టమ్‌కు భారీ విరాళాలు



**తిరుమల,ఆగస్టు 22ప్రభాతవార్తప్రతినిధి:** తిరుమలకు వచ్చే భక్తులు కాలినడకన మెట్లమార్గంలో నడచివచ్చే వారి లగేజీలతో బాటు వైకుంఠమ్ క్యూకాంప్లెక్స్ క్యూలైన్లద్వారా ఆలయంలోనికి చేరుకునే భక్తుల విలువైన లగేజీలను సులభంగా, పారదర్శకంగా నిర్వహించేందుకు టిటిడి నూతన విధానం అమలులోకి వచ్చింది. ఈ నూతన విధానం సాఫ్ట్‌వేర్ కోసం బెంగుళూరుకు చెందిన దాత వేణుగోపాల్ కోటిరూపాయలు, హైదరాబాద్‌కు చెందిన ట్రాక్ ఇట్ సంస్థ సిఇఒ వేదాంతం సోమశేఖర్ 17లక్షలు, హార్డ్‌వేర్ కోసం చెన్నైకి చెందిన చార్లెస్ మార్టిన్ 2కోట్లు రూపాయలు విరాళంగా అందించినట్లు టిటిడి సివిఎస్ఒ నరసింహకిశోర్ వెల్లడించారు. లగేజీ, మొబైల్ డిపాజిట్, డెలివరీని ఇకేచోట చేసేందుకు ఏర్పాట్లుచేస్తున్నట్లు తెలిపారు.

# కన్నుల పండుగగా శ్రీ వల్లీదేవసేన సుబ్రహ్మణ్య స్వామివార్ల కళ్యాణోత్సవం



**ఇంద్రకీలాద్రి, ఆగష్టు 22, ప్రభాతవార్త :** శ్రీ దుర్గామల్లేశ్వర స్వామివార్ల దేవస్థానం ఉపాలయంలో కొలువైన శ్రీ వల్లీదేవసేన సమేత సుబ్రహ్మణ్య స్వామి వారలకు ప్రతి నెల షష్టి రోజున నిర్వహించే కళ్యాణోత్సవం వేద పండితులు మంగళవారం వైభవంగా నిర్వహించారు. కార్యక్రమంలో ఆలయ ట్రస్టుబోర్డు చైర్మన్ కర్నాటి రాంబాబు పాల్గొన్నారు.

# ఎపిపిఎస్‌సి గ్రూప్-1లో తప్పుడు ధృవపత్రాలు సమర్పించిన వ్యక్తిపై కేసు నమోదు

**విజయవాడ క్రైం,ఆగస్టు 21,ప్రభాతవార్త** ఎపిపిఎస్‌సి గ్రూప్-1లో సెలక్ట్ అయి ఇంటర్వ్యూలో తప్పుడు ధృవపత్రాలు దాఖలు చేసిన అన్నమయ్య జిల్లా, మదనపల్లి మండలం, కొత్తవారి పల్లి, గుండవనపల్లి గ్రామానికి చెందిన ఎ.లోకేష్‌ను అరెస్ట్ చేసినట్లు సౌత్ ఎసిపి డాక్టర్ బి.రవికిరణ్ పేర్కొన్నారు. మంగళవారం సూర్యారావుపేట పోలీస్‌స్టేషన్‌లో నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఎపిపిఎస్‌సి గ్రూప్-1 పరీక్షలలో ఫేక్ మెజర్మెంట్స్ సర్టిఫికెట్లను దాఖలు చేశాడని వివరించారు. ఆయన తెలిపిన వివరాల ప్రకారం ఎపిపిఎస్‌సపిలో గ్రూప్-1 పోస్టుల కోసం మొత్తం 111 పోస్టులకు నోటిఫికేషన్‌ను గత సంవత్సరం జారీ చేసినట్లు వివరించారు. ఈ నెల 2 నుండి 11 వరకు కమీషన్ ఇంటర్వ్యూలు నిర్వహించింది. అభ్యర్థి అయిన అన్నమయ్య జిల్లా, మదనపల్లి మండలం, కొత్తవారి పల్లి పోస్టు, గుండవనపల్లి గ్రామానికి చెందిన ఎ.లోకేష్ ఈ నెల 9న ఇంటర్వ్యూకు హాజరయ్యాడు. అనంతరం ఈ నెల 10న ఇతరులతో కలిసి వైద్య పరీక్షల నిమిత్తం విజయవాడ లోని గవర్నమెంట్ ఆస్పత్రికి రిఫర్ చేయగా అతను అదే రోజున వైద్య పరీక్షకు హాజరై, 167.7 సెం.మీ.ఉన్నట్లుగాను, అందువల్ల అతను యూనిఫాం సేవలకు అర్హులని ప్రకటించినందున తప్పుడు ఎత్తు ధృవీకరణ పత్రాన్ని పొందినట్లుగా గుర్తించిన కమీషన్ లోకేష్‌ను ఈ నెల 12న వేర్వేరు వైద్య అధికారుల నుండి సెకెండ్ మెడికల్ ఒపీనియన్ కోసం జిజిహెచ్, విజయవాడకు పంపారు. వారిచ్చిన ధృవీకరణ పత్రం ప్రకారం అతను 167 సెం.మీ కంటే తక్కువ ఎత్తు ఉన్నాడు. ఈ విధంగా వేర్వేరు కొలతలతో జారీ చేసిన మెడికల్ సర్టిఫికెట్‌లు ఉన్నందున, ఎపిపిఎస్‌సి సరైన ఎత్తును నిర్ధారించుకోడానికి అదే రోజున పోలీసు అధికారులు, లీగల్ మెట్రాలజీ సహాయంతో ఎత్తును మరోసారి కొలిచేందుకు అతని కేసును విజయవాడ పోలీసు అధికారులకు రిఫర్ చేశారు. తదుపరి పోలీసు,



విలేకరుల సమావేశంలో మాట్లాడుతున్న దృశ్యం

లీగల్ మెట్రాలజీ చేసిన సర్టిఫికెట్ ప్రకారం ఎత్తు చాలా తక్కువగా ఉన్నందున తద్వారా అభ్యర్థి లోకేష్ పబ్లిక్ పరీక్షణ నిర్వహణ ప్రక్రియలో తప్పుడు ధృవపత్రాలను సమర్పించి ఉద్యోగం పొందడం కోసం ఎపిపిఎస్‌సి వారి కార్యకలాపాలను నిరోధించడం వలన సదరు అభ్యర్థిపై పోలీస్ వారికరిచ్చిన ఫిర్యాదు పేరకు ఎన్టీఆర్ జిల్లా పోలీస్ కమీషనర్ ఆదేశాల మేకు లోకేష్‌పై ఎపి మాల్‌ప్రాక్టీసెస్ నిరోధక చట్టం, ఇతర సంబంధిత చట్టాల సెక్షన్‌ల క్రింద సూర్యారావుపేట పోలీస్‌స్టేషన్‌లో ఎఫ్ఐఆర్ నమోదు చేసామని ఆయన తెలిపారు. కేసు లోతుగా దర్యాప్తు చేస్తున్నామని ఇంకా దీనిలో ఎవరెవరి ప్రమేయముందో దర్యాప్తులో తేలనుందని ఆయన తెలిపారు.

# టిడిపి అధికారంలోకి రాగానే ఇసుక, సిమెంట్, ఇనుముధరలు తగ్గిస్తాం : నారా లోకేష్

**గన్నవరం(కృష్ణా), ఆగష్టు 22, ప్రభాతవార్త :** టిడిపి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే ఇసుక, సిమెంట్, ఇనుము ధరలు తగ్గించి, ఉపాధిలేక ఇబ్బందులు పడుతున్న భవననిర్మాణ కార్మికులకు ఊరటకల్పిస్తామని నారా లోకేష్ హామీ ఇచ్చారు. తప్పులు చేసే అధికారులు, వై.కాంగ్రెస్ నాయకుల్ని వదలి పెట్టే ప్రసక్తే లేదన్నారు. చేసిన తప్పులకు దండన తప్పదని టిడిపి నాయకులు, కార్యకర్తలను వేధించిన వారికి తగిన గుణపాఠం చెపుతామని హెచ్చరించారు. యువగళం పాదయాత్రలో భాగంగా మంగళవారం సాయంత్రం గన్నవరంలో జరిగిన భారీ బహిరంగసభలో టిడిపి జాతీయ కార్యదర్శి నారా లోకేష్ ప్రసంగిస్తూ జగన్ పాదయాత్రకు తమ ప్రభుత్వంలో పూర్తిస్థాయి అనుమతులు ఇవ్వటంతోపాటు భారీ భద్రత కల్పించామని, అదే తాను పాదయాత్ర చేపడితే అడుగడుగునా అడ్డంకులు సృష్టిస్తున్నారని ఆరోపించారు. సాగనిస్తే పాదయాత్ర అడ్డుకుంటే దండయాత్ర అని ఆరోజే చెప్పానని భయం అనేది తన రక్తంలోనే తేల్చిచెప్పారు. తాను పాదయాత్ర చేస్తుంటే జగన్‌కి కాలునొప్పి రావటం ఏమిటని ప్రశ్నించారు. యువగళం పాదయాత్రకు వస్తున్న ఆదరణ చూసి కాలుని గోడకి కొట్టడంతో కాలు నొప్పి వచ్చిందేమో అన్న అనుమానం వ్యక్తం చేసారు. విద్యాలవాడ అయిన విజయవాడ, కనకదుర్గమ్మ, గుణదల మేరిమాత ఉన్న ఈకృష్ణాజిల్లాలో ఎన్‌టిఆర్ జన్మించిన ఈజిల్లా మనుమడిగా, ఈజిల్లా అల్లుడిగా ఈజిల్లాలో పాదయాత్ర చేయటం ఆనందంగా ఉందన్నారు. జగన్ ఇసుక తింటున్నాడని, ప్రతిరోజూ ఇసుక ద్వారా జగన్ రూ.3కోట్లు దండుకుంటున్నాడని ఆరోపించారు. తమ ప్రభుత్వంలో ట్రాక్టర్ ఇసుక రూ.700వందలకు ఇచ్చేవారిమని, ఇప్పుడు ట్రాక్టర్ రూ.5వేలు వసూలు చేస్తున్నారని ఆరోపించారు. టిడిపి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే ఇసుక, సిమెంట్, ఇనుము ధరలు తగ్గించి భవననిర్మాణ కార్మికులకు ఊరట కల్పిస్తామని హామీ ఇచ్చారు. తిరుమల కాలిదారిలో చిరుతలు దాడి చేస్తున్నాయని కాలిదారిని మూసేస్తామంటున్నారని లేకుంటే భక్తులకు కర్రలు ఇస్తామంటున్నారని, తాడేపల్లి జగన్ ఇంట్లో పులిని వదులుతానని ఈకర్రలతో జగన్ పులిని తరమాలని చలోర్తులు విసిరారు. కరంటు చార్జీలు 9సార్లు పెంచి ప్రజలపై మోయలేని భారం మోపారని ఆరోపించారు. కరంటుబిల్లు పట్టుకుని బిల్లులోని వివరాలను వెల్లడిస్తూ 18 యూనిట్లుకి కరెంటు చార్జీలు రూ.72 కాగా ఇతర చార్జీలు కలిపి మొత్తం రూ.365లుకి చేరిందని ధ్వజమెత్తారు. ఆర్టీసి చార్జీలు, మద్యం ధరలు పెంచటంతోపాటు అన్నిధరలు పెరిగి ప్రజలపై మోయలేని బారం మోపారని నిప్పులు చెరిగారు. భవిష్యత్‌కు గ్యారంటి పేరుతో తాము అధికారంలోకి వచ్చిన తరువాత అమలు చేయబోయే పధకాలను వివరించారు. మహిళలను తమ ప్రభుత్వం ఆదుకుంటుందని హామీ ఇచ్చారు.



జాబ్‌క్యాలెండర్ ఇవ్వలేదని నిరుద్యోగులకు మోసం చేసారని మండిపడ్డారు. నిరుద్యోగ యువతీయువకులకు తాము అధికారంలోకి రాగానే ప్రభుత్వ, ప్రయివేటు రంగంలో మొత్తం కలిపి 20లక్షల ఉద్యోగాలు కల్పిస్తామని హామీ ఇచ్చారు. ఓవైపు రాష్ట్రవ్యాప్తంగా రైతులు ఆత్మహత్యలు చేసుకుంటున్నారని, ఒక్కోరైతుకు రూ.2.45లక్షలు రుణం ఉందన్నారు. తమ ప్రభుత్వం రాగానే ప్రతిరైతుకి సంవత్సరానికి రూ.25వేలు ఇస్తామని హామీ ఇచ్చారు. బిసిలకు ఈప్రభుత్వం తీరని అన్యాయం చేసిందని, తాము అధికారంలోకి వచ్చిన బిసిలకు ప్రత్యేక రక్షణ చట్టం తెస్తామని హామీ ఇచ్చారు. కార్పోరేషన్‌లను బలోపేతం చేస్తామని భరోసా ఇచ్చారు. రాష్ట్రంలో దళితులపై దౌర్జన్యకాండ కొనసాగుతుందని, 27సంక్షేమ పధకాలు నిలిపివేసారని తాము అధికారంలోకి వచ్చిన వెంటనే వాటిని పునరుద్దరిస్తామని పేర్కొన్నారు. ముస్లిం మైనార్టిలపైనా దాడులు జరుగుతున్నాయని వారిని ఆదుకుంటామన్నారు. ప్రభుత్వ ఉద్యోగులకు సిపిఎస్ రద్దు చేయలేదని, ప్రతినెల ఒకటవతేదీ జీతాలు ఇవ్వాలని వేడుకునే దుస్థితికి జగన్ వచ్చారని మండిపడ్డారు. పోలీసులకు రావాల్సిన ఎలవెన్స్‌ల్లో కోత విధించారని వాటిని జిఒ నెంబర్ 79ని రద్దుచేస్తామని హామీ ఇచ్చారు. పందికి పాండ్స్ వాసన తెలియనట్లే వై.కాంగ్రెస్ నాయకులకు అభివృద్ధి తెలియని నిప్పులు చెరిగారు. తమ ప్రభుత్వం అధికారంలో ఉండగా గన్నవరం నియోజకవర్గంలో ఏర్పాటు చేసిన కంపెనీల వివరాలను వెల్లడించారు. తమ హయాంలో అభివృద్ధి పరుగులు పెట్టిందని విజయవాడలో 100 కిలోమీటర్లు వరద కాలువలు తవ్వామని చెప్పారు. సాగునీటి ఇబ్బందులు తొలగించటానికి రూ.4900కోట్లతో చింతలపూడి ఎత్తిపోతల పధకాన్ని చేపట్టగా దానిని నిలిపివేసాడని ఆరోపించారు. బస్టాండ్ మాదిరిగా ఉన్న గన్నవరం విమానాశ్రయాన్ని అంతర్జాతీయస్థాయికి తీసుకువెళితే విమానాశ్రయం ముందు మొక్కలను కూడా బతికించలేని దుస్థితిలో ప్రభుత్వం ఉందని మండిపడ్డారు. కృష్ణాజిల్లా అభివృద్ధి చేసింది ఎవరో చర్చకు వై.కాంగ్రెస్ నాయకులు సిద్ధమా అని సవాల్ విసిరారు. సన్నబియ్యం సన్నాసి శాసనసభ సాక్షిగా తన తల్లిని అవమానించాడని, రానున్నది తమ ప్రభుత్వమేనని గుడివాడలో కట్‌డ్రాయర్‌తో తిప్పుతానని హెచ్చరించారు. కొబ్బరిచిప్పల దొంగకు దేవాదాయశాఖామంత్రిని చేయటం దారుణమన్నారు. టిడిపి కంచుకోట గన్నవరం ఈనియోజకవర్గాన్ని అభివృద్ధి చేసింది టిడిపి అని పేర్కొన్నారు. తాము చేసిన తప్పువల్ల పిల్లసైకో ఇక్కడ ఎమ్మెల్యే అయ్యాడని మరోసారి తాము ఈ తప్పుచేయమని పేర్కొన్నారు. టిడిపి కార్యాలయంపై దాడులు చేయటంతోపాటు, తన గెలుపుకు కృషిచేసిన నాయకులను అక్రమకేసులు పెట్టి వేధించారని, పిల్లసైకోకి షాక్ ట్రీట్‌మెంట్ తప్పదని వంశీని ఉద్దేశించి వాఖ్యానించారు. తమ పార్టీ నాయకులు కార్యకర్తలను వేధించిన నాయకులకు దండన తప్పదని హెచ్చరించారు. ఉమ్మడి కృష్ణాజిల్లాలోని 16స్థానాల్లో టిడిపి అభ్యర్థులను గెలిపించాలని పిలుపునిచ్చారు. తాము రాగానే అమరావతిని పూర్తి చేయటంతోపాటు, విజయవాడలో అండర్‌గ్రౌండ్ డ్రేనేజి పనులు పూర్తి చేస్తామని హామీ ఇచ్చారు. కార్యకర్తలు నాయకులకు అండగా ఉంటానని భరోసా ఇచ్చారు. అక్రమ కేసులు పెట్టి వేధిస్తున్న పోలీసులు, అధికారులకు దండన తప్పదని హెచ్చరించారు. ఎర్రడైరీలో తప్పులు చేస్తున్న అధికారుల పేర్లు నమోదు చేస్తున్నాని అధికారంలోకి వచ్చిన వెంటనే వారి సంగతి చూస్తానని హెచ్చరించారు. ఎన్ని అడ్డంకులు సృష్టించినా వెరువక లోకేష్ బహిరంగసభకు స్థలం ఇచ్చిన భూ యజమానులను లోకేష్ శాలువాలు కప్పి సత్కరించారు. ఈకార్యక్రమంలో టిడిపి నాయకులు యార్లగడ్డ వెంకట్రావ్, కొనకళ్ళ నారాయణరావు, పత్తిపాటి పుల్లారావు, దేవినేని ఉమా, వర్ల రామయ్య, రావి వెంకటేశ్వరావు, పంచుమర్తి అనురాధ, యలమంచిలి బాబూరాజేంద్రప్రసాద్, గద్దె రామ్మోహనరావు, గద్దె అనురాధ, మండలి బుద్ధప్రసాద్, బొండా ఉమామహేశ్వరావు, చింతమనేని ప్రభాకర్, బుద్దా వెంకన్న, చింతకాయల అయ్యన్నపాత్రుడు, జలీల్‌ఖాన్, పరుచూరి అశోక్‌బాబు, నిమ్మల రామానాయుడు, కంభంపాటి రామ్మోహనరావు, బేడ ప్రసాద్, కేశినేని చిన్ని, యరపతినేని శ్రీనివాసరావు, ఉగ్రనరసింహారెడ్డి, కొల్లు రవీంద్ర, కనకమేడల రవీందర్, ముద్దరబోయిన వెంకటేశ్వరావు, మాగంటి బాబు, బూరగడ్డ వేదవ్యాస్ తదితరులు ప్రసంగించారు. బహిరంగసభకు భారీసంఖ్యలో టిడిపి కార్యకర్తలు హాజరవటంతో టిడిపి శ్రేణుల్లో జోష్‌ను పెంచింది.

# 'అరసం' జాతీయ అధ్యక్షునిగా 'పెనుగొండ'

## జబల్‌పూర్‌లోఘనంగా ముగిసిన 18వ మహాసభలు

**అమరావతి, ఆగస్టు 22, ప్రభాతవార్త ప్రతినిధి:** మధ్యప్రదేశ్ రాష్ట్రం జబల్‌పూర్ పట్టణంలోని సత్యరక్ష కన్వెన్షన్ సెంటర్‌లో జరుగుతున్న అఃల భారత అభ్యుదయ రచయితల సంఘం 18వ మహాసభలు మంగళవారంతో ముగిశాయి.. వివిధ రాష్ట్రాలనుంచి పాల్గొన్న ప్రతినిధులు చర్చల్లో పాల్గొన్నారు. పలు పుస్తకాలను ఆవిష్కరించారు.. ఈ సందర్భంగా మణి పూర్‌లో సాగుతున్న హింసా కాండ నివారణ, శాంతిని నెల కొల్పటంలో కేంద్ర ప్రభుత్వం జోక్యం చేసుకోవాలని , సమాజ ప్రగతిని కోరుకునే రచయితలకు స్వేచ్ఛ, రక్షణ కల్పించాలని, జబల్‌పూర్‌లో నిర్మితమవుతున్న అణు కర్మాగారాన్ని తక్షణమే నిలిపివేయాలని తీర్మానంచేశారు.. కవులు, రచయితలు, తమ కలం గళానికి మరింతగా పదునుపెట్టాలని, క్లార్‌మార్క్స్, అంబేద్కర్ ఆలోచనావిధానంతో సాహిత్యం రావాలని, సామాజిక సమస్యకు అద్దంపట్టే సాహిత్యం రావాలని, కొత్తతరం రచయితలను ప్రోత్సహించాలని పలువురు అభిప్రాయం వ్యక్తంచేశారు. 'అరసం' ఆలిండియా కమిటీ నూతన అధ్యక్షునిగా గుంటూరుకు చెందిన సీనియర్ న్యాయవాది పెనుగొండ లక్ష్మీనారాయణ ఎన్నికయ్యారు.. ప్రధానకార్యదర్శిగా సుఖదేవ్ సింగ్ శిర్సా మరొకరు ఎన్నియ్యారు. జాతీయ కార్యదర్శిగా తెలంగాణ నుంచి వేల్పుల నారాయణ, కార్యవర్గ సభ్యులుగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు రాచపాళెం చంద్రశేఖరరెడ్డి, వల్లూరి శివప్రసాద్ ఎన్నికయ్యారు.. ఈసందర్భంగా ఎపి ప్రతినిధులు ఎఎంఆర్ ఆనంద్, బొల్లినేని నాగార్జునసాగర్, మోతుకూరి అరుణకుమార్, శిఖా ఆకాష్, బంగారు, ఆచార్యులు, ఉప్పల అప్పలరాజు, చెరుకుమల్లి సింగా తదితరులు పెనుగొండను ఘనంగా సత్కరించి అభినందనలు తెలిపారు.



నూతన అధ్యక్షుడు పెనుగొండను సత్కరిస్తున్న చిత్రం

# రుషికొండపై ప్రభుత్వ కట్టడాలు జరగడంలో తప్పేంటో చెప్పాలి : ఉప ముఖ్యమంత్రి కొట్టు సత్యనారాయణ

**విజయవాడ,ఆగస్టు22, ప్రభాతవార్తప్రతినిధి:** రుషికొండపై ప్రభుత్వ కట్టడాలు జరగడంలో తప్పేంటో చెప్పాలని ఏపీ ఉపముఖ్యమంత్రి(దేవాదాయశాఖ) ప్రశ్నించారు. రుషికొండపై అక్రమ కట్టడాలంటూ ఊగిపోయిన చంద్రబాబు ,పవన్ కల్యాణ్‌లు ఏమీ నిరూపించారన్నారు. టీడీపీ నేత అయ్యన్న పాత్రుడికి ఇంకా మైకం దిగలేదన్నారు. ఆయన భ్రమల్లో నుంచి బయటపడలేదన్నారు. రాష్ట్రంలో టీడీపీ పని అయిపోయిందని ఈ విషయాన్ని పాత్రుడు గురించాలన్నారు. మంగళవారం ఉప ముఖ్యమంత్రి కొట్టు సత్యనారాయణ వైకాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో మీడియాతో మాట్లాడుతూ రాష్ట్రంలో పవన్ గ్రాఫ్ తగ్గిపోయిందన్నారు. విడిగా పోటీ చేసే దమ్ములేదన్నారు. టీడీపీని నమ్మే పరిస్థితుల్లో జనం లేరన్నారు. అందుకే జనసేన, టీడీపీ కలిసి పోటీ చేస్తున్నట్లు వ్యాఖ్యానించారు. ఈ విషయంలో తమ పార్టీ నైతికంగా విజయం సాధించిం దన్నా రరు. లోకేష్‌ది యువ గళం కాదన్నారు. గందరగోళ యాత్ర, యువ గళంలో బౌన్స రుల్తో, కిరాయి కూలీలతో చేసేది పాదయాత్ర అంటారా? అని ప్రశ్నిం చారు. లోకేష్ పాద యాత్రకి రూ. 250కోట్లు ఖర్చు పెట్టార న్నారు. ఈ విషయం టీడీపీ నే చెబుతుందన్నారు .లోకేష్ పాదయా త్రతో టీడీపీ నేతలు భయపడుతున్నారన్నారు. చంద్రబాబు గతంలో ఓటర్ల విషయంలో పలు అక్రమాలకు పాల్పడ్డారన్నారు. ఎన్నికల కమీషన్ ఓటర్ల జాబితాపై ఇంటింటి సర్వే చేస్తున్నారు. పాదయాత్ర ద్వారా లోకేష్ సాధించేదేమీటన్నారరు. ఎక్కువ కేసులు ఉన్నవారికి పదవులు ఇస్తామని లోకేష్ చెప్పడం ఎటువంటి విఘత్కర పరిస్థితులక సంకేతం అన్నారు. చంద్రబాబు పిట్టలదొర వంటి వాడన్నారు .ఆయన మాటలు ఎవ్వరు నమ్మరన్నారు. ఆయన కొత్త అవతారం రాఖీ బాబా అన్నారు. చంద్రబాబు ఎన్ని జిమ్మిక్కులు చేసినా ప్రజలు మోసపోరన్నారు. సీఎం జగన్ నేతృత్వంలోని తమ ప్రభుత్వం వచ్చే సార్వత్రిక ఎన్నికల్లో ఘన విజయం సాధిస్తుందన్నారు. వచ్చే ఎన్నికలు తరువాత పవన్, చంద్రబాబు ప్రజలకు కన్పించరన్నారు.



# వామపక్షాలు ఎటువైపో?

**మునుగోడు ఉపఎన్నికల తర్వాత సిఎం పిలుపునకు నోచుకోని కామ్రేడ్స్**

**కాంగ్రెస్‌తో పొత్తు ఉండేనా?**

**మజ్లిస్ మా మిత్రపక్షం అన్న సిఎం కెసిఆర్**

**శాలిగౌరారం 22, ప్రభాతవార్త:** రాబోయే అసెంబ్లీ ఎన్నికలకు బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు ముఖ్యమంత్రి కె.చంద్రశేఖర్‌రావు సోమవారం తెలంగాణ భవన్‌లో 119 నియోజకవర్గాలకు 115 అభ్యర్థులను ప్రకటించడంతో వామపక్షాలకు సిఎం కెసిఆర్ నుంచి ఊహించని షాక్ తగిలింది. అనుకున్నాదొకటి అయిందొకటి అన్న చందంగా మారింది. ఉమ్మడి నల్గొండ జిల్లాలోని 12 అసెంబ్లీ నియోజకవర్గాలు, రెండు పార్లమెంట్‌లు ఉన్నాయి. నియోజకవర్గాల్లో వామపక్షాలకు క్యాడర్ ఉంది. గతంలో పలు అసెంబ్లీ, పార్లమెంట్ నియోజకవర్గాల్లో ప్రాతినిధ్యం వహించాయి. తెలంగాణలో బిజెపిపై బలంగా పోరాడేది బిఆర్ఎస్ పార్టీ అని కాంగ్రెస్ పార్టీ ఆ స్థితిలో లేదని వామపక్షాల అభిప్రాయం. అందులో భాగంగా ఇటీవల జరిగిన మునుగోడు ఉప ఎన్నికల్లో బిఆర్ఎస్ సిపిఐ, సిపిఎం మద్దతు ప్రకటించింది. బిజెపి అభ్యర్థి కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి ఓడించడంలో కీలక పాత్ర పోషించాయి. మునుగోడు ఉప ఎన్నిక కోసమే బిఆర్ఎస్ అధినేత సిఎం కెసిఆర్ సిపిఎం, సిపిఐలతో పొత్తు పెట్టుకున్నారని ఆ తర్వాత వామపక్షాలను పట్టించుకోవడం లేదని పార్టీ అగ్ర నేతలే బహిరంగ విమర్శలు చేశారు. మునుగోడు నియోజకవర్గంలో ఇటీవల సిపిఐ చేపట్టిన ప్రజా పోరు యాత్రలు సిఎం కెసిఆర్ ఏకపక్ష ధోరణి ఎంతో ప్రమాదకరమని ఏరు దాటే దాకా ఓడ మల్లయ్య అని ఏరు దాటాక దోడ మల్లయ్య అనే తీరు కెసిఆర్‌ది అని సిపిఎం జాతీయ కార్యదర్శి ఘాటుగా వ్యాఖ్యానించారు. బిఆర్ఎస్ అధిష్టానంపై సిపిఐ అసంతృప్తిని చెప్పకుండానే చెప్పినట్టుగా ఆయన విమర్శలు చేశారు. ఒకప్పుడు ఉమ్మడి నల్గొండ జిల్లాలో వామపక్షాలకు కంచుకోటలాగా ఉండేది.

# బిఆర్ఎస్‌లో మహిళల సీట్ల కోసం కవిత పోరాటం చేయాలి

## మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు సునీతారావు డిమాండ్

**హైదరాబాద్, ఆగస్టు 22, ప్రభాతవార్త:** బిఆర్ఎస్ శాసనసభ ఎన్నికల్లో పోటీ చేసేందుకు ఏడుగురు మహిళలకు మాత్రమే అవకాశం కల్పించినదని ఎమ్మెల్సీ కవితకు నిజంగా చట్టసభల్లో మహిళా ప్రాతినిధ్యంపై చిత్తశుద్ధి వుంటే ముందు ఆమె ఆఫీసు ముందు నిరసన వ్యక్తం చేయాలని తెలంగాణ మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు సునీతారావ్ డిమాండ్ చేశారు. బిఆర్ఎస్ లో ఏడుగురు మహిళలకు మాత్రమే టికెట్లు ఇచ్చారని ఈ విషయం ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవితకు తెలియదా అని ఒక పత్రికా ప్రకటనలో తెలిపారు. మహిళ కోసం ప్రగతిభవన్ వద్ద ధర్నాచేద్దాం వస్తావా అని కవితను సవాల్ చేశారు సునీతారావు. కాంగ్రెస్ అధ్యక్షుడు రేవంతర్‌రెడ్డిపై పిచ్చిపిచ్చిగా మాట్లాడితే జాగ్రత అని కవితను హెచ్చరించారు. కాంగ్రెస్ పార్టీ మహిళలకు అత్యంత అధిక ప్రాధాన్యత ఇస్తుందని ఆమె పేర్కొన్నారు. ప్రధానమంత్రి, రాష్ట్రపతి ఎఐసిసి అధ్యక్షురాలు వంటి గొప్పపదవులు మహి ళలకు ఇచ్చింది అని కవిత



రాజ్‌బహదూర్ వెంకటరాంరెడ్డి 154వ జయంతి వేడుకల సందర్భంగా వైఎం సిఎ వద్ద గల ఆయన విగ్రహానికి పూలమాల వేస్తున్న సిటీ కొత్వాల్ ఆనంద్

# ఘనంగా రాజ్‌బహదూర్ వెంకటరాంరెడ్డి 154వ జయంతి వేడుకలు

**హైదరాబాద్, ఆగస్టు 22, ప్రభాతవార్త:** నిజాంల ఏలుబడిలో పోలీసు కమిషనర్ (కొత్వాల్)గా 14 ఏళ్ల పాటు సేవలందించి పోలీసు శాఖకు వన్నె తెచ్చిన రాజ్ బహదూ ర్ వెంకట రామిరెడ్డి 154వ జయంతి వేడుకలు హైదరాబాద్‌లో మంగళవారం ఘనంగా జరిగాయి. రాజ్‌బహదూర్ వెంకటరాంరెడ్డి ఎడ్యుకేషనల్ సొసైటీ ఆధ్వర్యంలో జరిగిన ఈ వేడుకల సందర్భంగా నారా యణగూడలోని వైఎంసిఎ చౌరస్తా వద్దనున్న ఆయన విగ్రహానికి సిటీ కొత్వాల్ ఆనంద్ పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆనంద్ మాట్లాడుతూ రాజ్ బహదూర్ వెంకట రాంరెడ్డి అప్పట్లోనే పోలీసు శాఖకు ఎంతో ఘనకీర్తిని అందించారని కొనియాడారు. నిజాంల ఏలు బడిలో 1920 నుంచి ఆయన 14యేళ్లపాటు కొత్వాల్‌గా పనిచేసి సామాన్య ప్రజలకు పోలీసు శాఖను చేరువచేశారని ఆయన తెలిపారు. నేటితరం పోలీసులకు రాజ్ బహదూర్ వెంకట రాంరెడ్డి ఆదర్శప్రాయుడని ఆయన కొనియాడారు. బాలి కల విద్యకోసం ఆయన అప్పట్లోనే ఎంతో కృషిచేశారని, ఆయన హ యాంలో ప్రారంభమైన మంచిపనులు నేడు రాజ్‌బహదూర్ వెంకట రాంరెడ్డి ఎడ్యు కేషనల్ సొసైటీ ఆధ్వర్యంలో మరింత ముందుకు వెళుతుండడం శుభపరి ణామనని ఆనంద్ తెలిపారు. ఈ సందర్భంగా సిటీపోలీసు విభాగంలో ఉత్తమ సేవలు అందించిన ఇన్‌స్పెక్టర్లు రాఘవేంద్ర (ఐటి సెల్), రవీందర్ (సోషల్ మీడియా సెల్)లకు తలా ఐదు వేల రూపాయలతోపాటు జ్ఞాపికలను కొత్వాల్ ఆనంద్ అందజేశారు. కార్యక్రమంలో రాజ్‌బహదూర్ వెంకట రాంరెడ్డి ఎడ్యుకేషనల్ సొసైటీ అధ్యక్షుడు కోదండ లక్ష్మీకాంత్ రెడ్డి, సభ్యులు వెంకట రంగారెడ్డి, మట్టారెడ్డి, దామోదర్‌రెడ్డి మోహన్‌రెడ్డి, ప్రవీణ్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# దోపిడీ దొంగలను గెలిపించొద్దు

## బిసిలను వంచించిన కెసిఆర్

## టిపిసిసి వర్కింగ్ ప్రెసిడెంట్ మహేష్‌కుమార్‌గౌడ్

**హైదరాబాద్, ఆగస్టు 22, ప్రభాతవార్త:** బిఆర్ఎస్ దోపిడి దొంగలను గెలిపించ వద్దని టిపిసిసి వర్కింగ్ ప్రెసిడెంట్ మహేష్ కుమార్‌గౌడ్ పిలుపు నిచ్చారు. బిఆర్ ఎస్ నేతల బాగోతం హరీష్‌రావు రబ్బర్ చెప్పుల కథ ఇపుడు లక్షల కోట్లు ఎలా వచ్చాయో వాళ్ళ నేత మైనంపల్లి హన్మంతరావు చెప్పారని ఆయన అన్నారు. మంగళవారం గాంధీభవన్‌లో విలేఖరులతో మాట్లాడుతూ తెలంగాణ రాజకీయాలు డబ్బు చుట్టే తిరగడానికి కారణం కెసిఆర్ అని నిందించారు. బిఆర్ఎస్ శాసనసభ ఎన్నికల అభ్యర్థుల ఎంపిక విషయంలో వెనుకబడిన తరగతుల నాయకులను తీవ్రంగా వచించారుని 54,55శాతం వున్న బిసిలకు కేవలం 23 సీట్లు మాత్రమే కేటాయించారని టిపిసిసి వర్కింగ్ ప్రెసిడెంట్ మహేష్ కుమార్‌గౌడ్ ఆరోపించారు. రెండు టర్ములు ఎమ్మెల్యే లుగా ఉన్న బిఆర్ఎస్ నేతలు అరాచకంగా సంపాదించారు. వందల కోట్లు ఖర్చుచేయడానికి సిద్దంగా వున్నారు. అందుకే వారికే తిరిగి టికెట్లు ఇచ్చారని మహేష్ గౌడ్ వివరించారు. బిఆర్ఎస్ నాయకులకు భూమి వున్న చోట్లనే కలెక్టరేట్లు, ఎస్‌పి కార్యాలయాలు స్టేడియంలు కట్టారని ఆయన ఆరోపించారు. వేలాది ఎకరాలు కొల్లగొట్టారు.




# థాయ్‌లాండ్ వర్క్‌షాప్‌లో డిసిసిబి చైర్మన్ గొంగిడి మహేందర్‌రెడ్డి

**నల్లగొండటౌన్ ఆగస్టు 22, ప్రభాతవార్త:** అంతర్జాతీయ కో ఆపరేటివ్ బ్యాంక్ అసోసియేషన్ ఆధ్వర్యంలో వ్యవసాయ సహకార సంఘాల కోసం సుస్థిర అభివృద్ధి లక్ష్యాలను (ఎస్‌డిజిఎస్) ఫైనాన్సింగ్ సాధించడంపై మంగళవారం నుండి ఈనెల 25వరకు థాయిలాండ్‌లో ఎన్ఈడిఏసి ఏర్పాటు చేసిన వర్క్‌షాప్‌లో నల్లగొండ జిల్లా డిసిసిబి చైర్మన్, తెలంగాణ రాష్ట్ర సహకార అపెక్స్ బ్యాంక్ వైస్ చైర్మన్ గొంగిడి మహేందర్‌రెడ్డి పాల్గొని మాట్లాడారు. పర్యావరణ స్పృహతో కూడిన వ్యవసాయ పద్ధ తులను రూపొం దించడానికి శిక్షణ, సహకార రైతులను శక్తివంతం చేసే లక్ష్యంతో ఈ వర్క్‌షాప్ నిర్వహిస్తున్నట్లు తెలిపారు. స్థిరమైన ఫైనాన్సింగ్ పద్ధతులపై, వ్యవసాయ సహకారాలలో ఎస్‌డిజిఎస్ లను సాధించడానికి, వ్యూహాలను నేర్చుకోవడానికి పరిశ్రమ నిపుణులు ధాయ్‌లాండ్‌లోని తోటి సహకార రైతులతో నెట్‌వర్క్, ఆర్థిక నిర్వహణను మెరుగుపరచడానికి, ఆచరణాత్మక నైపుణ్యాలను సంపాదించడానికి అనువైన అవకాశం అన్నారు. వ్యవసాయ సహకార సంఘాల కోసం స్థిరమైన ఫైనాన్సింగ్ ఎంపికలను అన్వేషించడం, సహకార వ్యాపార నమూనాలలో డిఓలను సమగ్రపరచడం వర్క్‌షాప్ ముఖ్య ఉద్దేశ్యమన్నారు. ఆర్థిక అక్షరాస్యత, నిర్వహణ నైపుణ్యాలను పెంపొందించడం, సహకార నెట్‌వర్క్‌లు, సహకార సంఘాలను బలోపేతం చేయడమే అని తెలిపారు. విజయవంతమైన స్థిరమైన వ్యవసాయ సహకార సంఘాల కేస్ స్టడీస్, వర్క్‌షాప్ కార్యకలాపాలలో ఇంటరాక్టివ్ సెషన్‌లు, గ్రూప్ డిస్కషన్‌లు ఉంటాయని పేర్కొన్నారు. ఈ వర్క్‌షాప్‌లో ఐసిబిఏ బీమా చైర్మన్ సుబ్రహ్మణ్యం, జనరల్ సెక్రటరీ ప్రసన్నకుమార్, కొండూరు రవీంద్రరావు, నిజామాబాద్, ఆదిలాబాద్, హైద్రాబాద్, వరంగల్, ఖమ్మం చైర్మన్లు పాల్గొన్నారు.

# తెలంగాణ అమరుల రక్తపుకూడు తింటున్న కెసిఆర్

- ధరణి భూమాఫియాపై సిబిఐ విచారణ జరిపించాలి
- ఓటమి అంగీకరించిన కెసిఆర్: మాజీమంత్రి జూపల్లి

**హైదరాబాద్, ఆగస్టు 22, ప్రభాతవార్త:** తెలంగాణ అమరవీరుల రక్తపు కూడు కెసిఆర్ కుటుంబం తింటుందని మాజీ మంత్రి కాంగ్రెస్ నాయకుడు జూపల్లి కృష్ణారావు విమ ర్శించారు. మంగళవారం గాంధీభవన్‌లో మీడియాతో మాట్లాడుతూ మేనిఫెస్టో భగవద్గీత, ఖురాన్, బైబిల్ అని వ్యాఖానించే కెసిఆర్ గతంలో మేనిఫెస్టోను ఎందుకు ఆచరించలేదని నిలదీశారు. అక్టోబర్ 16న విడుదల చేసే మేనిఫెస్టోలో సింఎం కెసిఆర్ మాటలు కోటలు దాటుతాయని చేతలు మాత్రం గడపదాటవని జూపల్లి నిందించారు. రాష్ట్రప్రజలకు ముందుగా కెసిఆర్ క్షమాపణలు చెప్పాలని ఆయన డిమాండ్ చేశారు. ధరణి,భూమాఫియాపై సిబిఐతో విచారణ జరింపించాలని ఆయన డిమాండ్ చేశారు. ఉప ఎన్నికలలో మీరు ఖర్చుపెట్టినంతగా ప్రపంచంలో ఎవరూ ఖర్చుపెట్టరనని ఇదీ మీ ఆదర్శం అని ఆయన అన్నారు. రైతుకు తెలంగాణ ప్రభుత్వం చేసింది రుణమాఫి కాదని కేవలం వడ్డీ మాత్రమే 9 ఏళ్ళలో చేశారని ఆయన ఎద్దేవా చేశారు. మీరు కాంగ్రెస్ ట్రైలర్ చూశారని కారును గుద్దుగుద్దితే అప్పడం కావాలి ఈనెల 26న ఏఐసిసి అధ్యక్షుడు మల్లికార్జున ఖార్గే వస్తున్నారు ఎస్సీ ఎస్టీ డిక్లరేషన్ చేస్తారు అని ఆయన అన్నారు. కొల్లాపూర్ నుంచి పోటీ చేసేందుకు దరఖాస్తు చేసుకున్నానని ఆయన తెలిపారు. కల్వకుర్తి భీమా నెట్టంపాడు కాంగ్రెస్ పూర్తి చేసింది. పాలమూరు రంగారెడ్డి ప్రాజెక్టు వెంటనే పూర్తిచేయాలి. సిఎం కెసిఆర్ 115 సీట్లకు అభ్యర్థులు ప్రకటించి ఎక్కడ వేసిన గొంగళి అక్కడే అనే చందంగా వుందని అన్నారు. గతంలో పోటీ చేసినవాళ్లు ఎలాంటి వారో యావత్ రాష్ట్రం చూసిందని ఆయన అన్నారు. మైనంపల్లి హన్మంతరావు వెంకన్న సాక్షిగా డబ్బాపెట్టే స్లిప్పర్ చెప్పులతో వచ్చిన హరీష్‌రావు వేల కోట్లు ఎలా వచ్చాయో వివరించారు. ఆయన కెసిఆర్‌కు ఆత్మగౌరవం రోషం పౌరుషం రుచి చూపారని అన్నారు. పట్నం మహేందర్‌రెడ్డి పౌరుషం చూపాలన కెసిఆర్‌కు దిమ్మతిరిగేలా చేయాలని కోరారు. మంత్రులు ఎమ్మెల్యేలను ప్రగతి భవన్ వచ్చినా గేట్లు తెరుచుకోవడంలేదని ఇక్కడ ప్రజాస్వామ్యం లేదని ఆయన అన్నారు. గాంధీ, నెహ్రూ కుటుంబంకంటే మీరు గొప్పనా అని ప్రశ్నించారు. కెసిఆర్ గజ్వేల్ కాదని కామారెడ్డికి పారిపోవడం ఆయన ఓటమిని అంగీకరించడమే అని జూపల్లి భాష్యం చెప్పారు.

## ప్రజల మానప్రాణాలను గాలికొదిలేసిన

# ప్రభుత్వాన్ని తరిమికొడదాం

## 'ఎక్స్' వేదికగా టిపిసిసి చీఫ్ రేవంత్‌రెడ్డి ధ్వజం

**హైదరాబాద్, ఆగస్టు 22, ప్రభాతవార్త:** ప్రజల మానప్రాణాలను గాలికి వదిలేసిన బిఆర్ఎస్ పాలనపై తిరుగబడుదాం తరిమికొడుదాం అని టిపిసిసి అధ్యక్షుడు రేవంత్‌రెడ్డి 'ఎక్స్'లో ట్వీట్ చేస్తూ ధ్వజమెత్తారు. విశ్వనగరం చేశామని కెసిఆర్ గప్పాలు కొట్టే మన హైదరాబాద్ బిఆర్ఎస్ పాలనలో గంజాయికి, మత్తు పదార్థాలకు అడ్డాగా మారింది. నిన్న సింగరేణి కాలనీలో నేడు మీర్‌పేటలో ఆడబిడ్డలపై అఘాయిత్యాలు కలచివేస్తున్నాయి, పోలీసు వ్యవస్థను రాజకీయ ప్రయోజనాలకు వాడుకుని ప్రజల మాన ప్రాణాలను గాలికి వదిలేశారు. ఇలాంటి పాలనపై తిరగబడదాం–తరిమికొడుదాం అని రేవంత్ ట్వీట్ చేశారు. మీర్‌పేటలో బాలికపై సామూహిక అత్యాచారం జరిగింది. కొందరు యువకులు ఇంట్లోకి దౌర్జన్యంగా వెళ్ళి బాలికను ఎత్తుకెళ్ళి అఘాయిత్యానికి పాల్పడ్డారు. బాధితురాలి ఫిర్యాదు మేరకు నిందితులను పోలీసులు అరెస్టు చేశారు, మరోవైపు నిందితులకు కఠినంగా శిక్షించాలంటూ ప్రతిపక్ష పార్టీల నేతల ఆందోళనలు చేపట్టారు. బాధితురాలికి న్యాయం చేయాలని డిమాండ్ చేశారు.

# జంతర్‌మంతర్ వద్ద కాదు ప్రగతిభవన్‌లో పోరాటం చెయ్

- కవితకు హితవు పలికిన టిపిసిసి అధికార ప్రతినిధి పాల్వాయి స్రవంతి

**హైదరాబాద్, ఆగస్టు 22, ప్రభాతవార్త:** మహిళా రిజర్వేషన్ కోసం భూటకపు పోరాటం జంతర్‌మంతర్ వద్ద చేయడం కాదు సందర్భం వచ్చింది ఇపుడు ప్రగతి భవన్‌లో మహిళా ప్రాతినిధ్యం పెంచుమని పోరాటం ఎమ్మెల్సీ కల్వకుంట కవిత చేయాలని టిపిసిసి ఉపా ధ్యక్షురాలు శోభరాణి, అధికార ప్రతినిధి పాల్వాయి స్రవంతి, కల్వల సుజాతలు హితవు చెప్పారు. గాంధీ భవన్‌లో మీడియాతో మాట్లాడుతూ మీ అయ్య మహిళల పట్ల చూపిన వివక్షపై పోరాటానికి కవిత నీవు సిద్దమా అని వారు ప్రశ్నించారు. కాంగ్రెస్ పార్టీపై నిందలు



మంగళవారం గాంధీభవన్‌లో మీడియాతో మాట్లాడుతున్న టిపిసిసి అధికార ప్రతినిధి పాల్వాయి స్రవంతి

వేస్తున్న కవిత మీ నాయన కూడా కాంగ్రెస్‌లోనే రాజకీయాల ఓనమాలు దిద్ది రాజకీయాలు చేశారు ఆసంగతి ముందు తెలుసుకో అని వారు హితవు చెప్పారు. మహిళలకు స్థానిక సంస్థలలో రిజర్వేషన్ కల్పించిన ఘనత కాంగ్రెస్‌దే. మహిళలకు రిజర్వేషన్ బిల్లు రాజ్యసభలో ఆమోదించిన ఘనత కాంగ్రెస్‌దే అని వారు అన్నారు. లిక్కర్ కుంభకోణంలో పరువు కోల్పోకుండా జంతర్‌మంత్ వద్ద భూటకపు ధర్నా చేశావ్ అని మహిళా నాయకురాళ్ళు ఆరోపించారు. ఎంపిగా ఏనాడైనా మహిళా రిజర్వేషన్ గురించి మాట్లాడావా అని వారు నిలదీశారు. మోడీతో అంటకాగడమే మీకు తెలిసిన విద్య అని కాంగ్రెస్‌ను ప్రశ్నించే నైతికత బిఆర్ఎస్ కు కవితకు లేదని వారు అన్నారు. సిగ్గువుంటే మోడి కెసిఆర్‌పై పోరాటంకు రా లేదంటే మూసుకొని వుండు అని కవితకు హెచ్చరిక చేశారు. హైదరాబాద్‌లో బాలికలపై మహిళలపై తాగుబోతులు అత్యాచారాలు చేస్తూ వుంటే కవిత ఏం చేస్తుందని ప్రశ్నించారు. మహిళా స్వావలంభపై ఆసక్తి వుంటే కాంగ్రెస్‌పై కాదు బిఆర్ఎస్‌పై పోరాటం చేయాలని వారు కోరారు. బిఆర్ఎస్ మహిళలకు కేటాయించచిన ఏడు సీట్లపై నిరసన తెలపడానికి నిరసన వేదిక ఫామ్‌హౌజా, ప్రగతిభవనా ముందు తేల్చుకో. మహిళలకు అత్యున్నత పదవులు ఇచ్చింది కాంగ్రెస్ మాత్రమే.

# కులవృత్తులను ప్రోత్సహిస్తున్న సిఎం కెసిఆర్

## ఎంపిపి గండ్రకోట శ్రీదేవి సుధీర్‌యాదవ్



**ములుగు, ఆగస్టు 22, ప్రభాతవార్త :** ముఖ్యమంత్రి కేసీఆర్ కులవృత్తులను ప్రోత్సహిస్తూ సామాన్యులను సైతం ఆదుకుంటున్నారని ములుగు ఎంపీపీ గండ్రకోట శ్రీదేవి సుధీర్ యాదవ్ అన్నారు. ఎంపీడీఓ కార్యాలయంలో 14 కులాలకు చెందిన 59 మంది లబ్దిదారులకు బీసీ బంధు చెక్కులను అందజేశారు. ఈ సందర్భంగా ఎంపీపీ మాట్లాడుతూ ఉమ్మడి రాష్ట్రంలోని ప్రభుత్వాలు నిర్లక్ష్యం కారణంగా కులవృత్తుల వారు ఎన్నో ఇంబ్బందులు పడ్డారని, కులవృత్తులను ప్రోత్సహించకపోవడంతో అవి కనుమరుగయ్యాయని అన్నారు. కేసిఆర్ ప్రభుత్వం వచ్చాక కులవృత్తులను ప్రోత్సహించేందుకు ఒక్కో లబ్దిదారుడికి రూ. 1 లక్ష చొప్పున ఇస్తున్నారని ఆమె తెలిపారు. తెలంగాణ రాష్ట్రంలో ప్రభుత్వం సంక్షేమ పథకాల కారణంగా ప్రజలు ఎంతో సంతోషంతో ఉన్నారని అన్నారు. కేసిఆర్ కలలు కన్న బంగారు తెలంగాణ వచ్చినట్లేనని, రాబోయే రోజుల్లో మరిన్ని సంక్షేమ పథకాలు రూపొందించి పేద ప్రజలను ఆదుకుంటారని ఆమె తెలిపారు. కేసిఆర్ ప్రభుత్వంలో కులవృత్తుల మీద ఆధారపడి జీవించే వివిధ కులాల వారికి ప్రోత్సహకంగా లక్ష రూపాయలు బ్యాంకు లింకేజీతో సంబంధం లేకుండా రుణాలు అందిస్తున్నారని వివరించారు. గౌడ కులస్తుల కోసం ఈత, తాటి వనాలు నాటి, చెట్టు పన్ను మాఫీ చేయడం, చెట్టుపై నుండి ప్రమాదవశాత్తు పడి గాయపడిన గీత కార్మికులకు ఎక్స్‌గ్రేషియా పెంచడం జరిగిందని ఆమె తెలిపారు. చేనేత కార్మికులను ఆదుకోవడానికి పెన్షన్ ఇవ్వడం, 50 శాతం సబ్సిడీపై నూలు అందజేయడం, బ్రతుకమ్మ పండుగ చీరల పంపిణీ కార్యక్రమంలో భాగంగా చేనేత కార్మికులకు చీరలు నేయడం వల్ల ఉపాధి కల్పించి ఆదుకోవడం జరుగుతుందని ఎంపీపీ తెలిపారు. రాష్ట్రంలో బిఆర్ఎస్ పార్టీ చేసిన అభివృద్ధి పనులు, సంక్షేమ పథకాలు దేశంలో ఏ రాష్ట్రంలో లేవని ఎంపీపీ అన్నారు.


**104 మంది దివ్యాంగులకు 177 ఉపకరణాలు**

దివ్యాంగుల సంక్షేమానికి ముఖ్యమంత్రి కేసీఆర్ కృషిచేస్తున్నారని ములుగు ఎంపీపీ గండ్రకోట శ్రీదేవి సుధీర్ యాదవ్ అన్నారు. ఎంపీడీఓ కార్యాలయంలో విద్యాశాఖ తరపున 104 మంది దివ్యాంగులకు రూ. 9,25,000 లు ఖర్చుతో 177 ఉపకరణాలు జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ పోరిక గోవింద్ నాయక్‌తో కలిసి పంపిణీ చేశారు. ఇదే వేదిక పైన ఎంపీపీ 107 మంది వంట కార్మికులకు తన స్వంత ఖర్చులతో ఏకరూప రంగు కలిగిన చీరలు ఇస్తానని ప్రకటించగా మహిళలందరు చప్పట్లతో హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఎంపీపీ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో విద్యా వ్యవస్థను పటిష్టం చేసేందుకు ప్రభుత్వం ఎన్నో సంక్షేమ పథకాలు ప్రవేశపెడుతుందని అన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో మన ఊరు మన బడి పథకంలో పాఠశాల భవనాలు, మరమ్మతులు, మరుగు దొడ్లు, వంటశాలలు నిర్మిస్తున్నారని తెలిపారు.

# బాలిక అత్యాచార ఘటనపై రోడ్డెక్కిన కాంగ్రెస్, బిజెపి

- రోడ్డుపై బైఠాయింపు.. పోలీసుల అరెస్టు

**హైదరాబాద్ (సరూర్‌నగర్), ఆగస్టు 22, ప్రభాతవార్త:** బాలికపై సామూహిక అత్యాచార సంఘటన నేపథ్యంలో మంగళవారం ప్రతిపక్షాల ఆందోళనలతో నందనవనం అట్టుడికింది. బాలిక కుటుంబానికి న్యాయం చేయాలనీ, డ్రగ్స్, గంజాయి అమ్మకాలు, బెల్టు షాపుల నిర్మూలన విషయంలో ప్రభుత్వ వైఫల్యాలను నిరసిస్తూ ప్రధాన ప్రతిపక్షాలైన కాంగ్రెస్, బిఆర్ఎస్ పార్టీ నాయకులు రోడ్డెక్కారు. ఈ మేరకు మహేశ్వరం, ఎల్‌బినగర్ నియోజక వర్గాల నుండి పెద్ద సంఖ్యలో ఆయా పార్టీల నాయకులు కార్యకర్త లతో కలిసి నందనవనం రోడ్డుపై బైఠాయించి ప్ల కార్డులతో నిరసన వ్యక్తం చేశారు. మహేశ్వరం నియోజకవర్గం నుండి టిపిసిసి ప్రధాన కార్యదర్శి, బడంగ్‌పేట్ మున్సిపల్ కార్పొరేషన్ మేయర్ చిగిరింత పారిజాత నర్సింహారెడ్డి, కాంగ్రెస్ ఫ్లోర్ లీడర్ వంగేటి ప్రభాకర్‌రెడ్డి, మహేశ్వరం నియోజకవర్గ బిజెపి ఇంఛార్జి అందెల శ్రీరాములు యాదవ్, ఎల్‌బినగర్ నియోజకవర్గం నుండి సీనియర్ కాంగ్రెస్ నాయకులు మల్‌రెడ్డి రాంరెడ్డి, జక్కిడి ప్రభాకర్‌రెడ్డి, కార్పొరేటర్ దర్పల్లి రాజశేఖర్‌రెడ్డి, రంగారెడ్డి బిజెపి అర్బన్ అధ్యక్షుడు సామ రంగారెడ్డిలతో పాటు టిపిసిసి అధికార ప్రతినిధి బొజ్జ సంధ్యారెడ్డి నందనవనం రోడ్డుపై బైఠాయించి ఆందోళన చేశారు. ఈ సందర్భంగా వారు సిఎం కెసిఆర్‌కు వ్యతిరేకంగా నినాదాలు చేశారు. ధర్నాలో వారు మాట్లాడుతూ బాధిత బాలికకు న్యాయం చేయాలనీ, రూ.50 లక్షల ఎక్స్‌గ్రేషియా, బాధిత కుటుంబానికి ప్రభుత్వ ఉద్యోగం, డబుల్ బెడ్ రూం ఇల్లు ఇవ్వాలని డిమాండ్ చేశారు. అయితే భారీ సంఖ్యలో ఉన్న పోలీసు బలగాలు వారిని బలవంతంగా అరెస్టు చేసి అబ్దుల్లాపూర్‌మెట్ పిఎస్‌కు తరలించారు. వారితో పాటు బడంగ్‌పేట్ కార్పొరేటర్ పెద్దబావి సుదర్శన్‌రెడ్డి, మహేశ్వరం నియోజకవర్గ యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు బోయపల్లి రాఘవేందర్‌రెడ్డి, బడంగ్‌పేట్ మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు అమృతానాయుడు, పెద్దబావి మౌనిక సుదర్శన్‌రెడ్డి తదితరులు ఉన్నారు. కాగా అరెస్టులను కాంగ్రెస్, బిజెపి నాయకులు ఖండించి బిఆర్ఎస్ ప్రభుత్వంపై ఫైర్ అయ్యారు.



నందనవనం రోడ్డుపై బైఠాయించి ఆందోళన చేస్తున్న కాంగ్రెస్, బిజెపి నాయకులు



గ్రామానికి చేరుకున్న వీరజవాన్ చంద్రశేఖర్ ముదిరాజ్ పార్థివదేహం

# అధికార లాంఛనాలతో ఆర్మీ జవాన్ అంత్యక్రియలు

## హాజరైన ఎమ్మెల్యే అంజయ్యయాదవ్, నాయకులు

**కొందుర్గు, ఆగస్టు 21, ప్రభాతవార్త :** జమ్ముకాశ్మీర్ సమీపంలోని లద్దాఖ్‌లో ట్రక్ బోల్తాపడిన ప్రమాదంలో మృతి చెందిన ఆర్మీ జవాన్ నీరటి చంద్రశేఖర్ (30) అంత్యక్రియలు సోమ వారం రాత్రి అధికార లంచనాలతో తిర్మన్ దేవునిపల్లిలో నిర్వహించారు. సోమవారం రాత్రి 9 గంటలకు మండల కేంద్రానికి స్వర్గీయ చంద్రశేఖర్ పార్థివదేహాన్ని ప్రత్యేక ఆర్మీ వాహనంలో చేరుకున్నది. స్థానిక రైస్ మిల్ వద్దకు వాహనం రాగానే యువకులు, మండల ప్రజలు జాతీయ జెండాలతో నినాదాలు చేస్తూ స్వాగతం పలికారు. ఆ వాహనంపై పూలు చల్లుచకుంటూ ఊరేగింపు తీశారు. దాంతో మండల కేంద్రంలో అమర్‌హై చంద్రశేఖర్, భారతమాతాకి జై అంటూ నినాదాలతో మారుమ్రోగిపోయింది. అనంతరం యువకులు ఆర్మీ వాహనం ముందు ర్యాలీగా తిర్మన్‌దేవునిపల్లి వరకు వెళ్లారు. చంద్రశేఖర్ భౌతికదేహం గ్రామానికి చేరుకోవడంతో కుటుంబసభ్యులతోపాటు బంధుమిత్రుల రోదనాలు మిన్నం టాయి. సంప్రదాయం ప్రకారం అన్ని కార్యక్రమాలు జరిపిన గ్రామస్థులు అనంతరం చంద్రశేఖర్ వ్యవసాయ పొలంలోనే ఆర్మీ సిబ్బంది స్థానిక అధికారులు కలిసి అధికార లాంచనాలతో అంత్యక్రియలు నిర్వహించారు.

**తండోపతండాలుగా జనం..**

చివరి సారిగా చంద్రశేఖర్ మృతదేహాన్నిచూడానికి చుట్టు పక్కల మండలాలతో పాటు వివిధ గ్రామాల ప్రజలు, యువకులు సోమవారం ఉదయం నుంచే తిర్మన్‌దేవునిపల్లికి చేరుకొని రాత్రి అంత్యక్రియాలు పూర్తయ్యే వరేకు ఉన్నారు. ఎవ్వరిని చూసిన కంట తడి కన్పించింది. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే అంజయ్యయాదవ్, తహసీల్దార్ రమేష్‌కుమార్, పోలీస్ ఉన్నతాధికారులు, స్థానిక ఎస్సై కృష్ణయ్య, పీసీసీ ప్రధాన కార్యదర్శి వీర్లపల్లి శంకర్, బీజేపీ నాయకులు మిథున్‌రెడ్డి, అందెబాబయ్య, శ్రీవర్ధన్‌రెడ్డి, పాలమూరు విష్ణువర్ధన్‌రెడ్డి, వైస్ ఎంపీపీ రాజేష్ పటేల్, జడ్పీటీసీ ఎదిరా రాగమ్మతో పాటు వివిధ పార్టీల నాయకులు, స్నేహితులు, కార్యకర్తలు, వివిధ గ్రామాల ప్రజలు, తదితరులు పాల్గొన్నారు.

# 50 యేళ్లలో కాంగ్రెస్ ఏం చేసిందో సిఎం కెసిఆర్‌కు తెలియదా?

## కాంగ్రెస్ ఎంపి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి ప్రశ్న

**హైదరాబాద్, ఆగస్టు 22, ప్రభాతవార్త:** 50 యేళ్లలో కాంగ్రెస్ ఏం చేసిందో సిఎం కెసిఆర్‌కు తెలియదా అని భువనగిరి ఎంపి కొమటిరెడ్డి వెంకటరెడ్డి ప్రశ్నించారు. సూర్యాపేట సభలో సిఎం కెసిఆర్ చేసిన వ్యాఖ్యలతో పాటు భారస మొదటి విడుత అభ్యర్థుల జాబితా పై వెంకటరెడ్డి స్పందించారు. కెసిఆర్ రాజకీయ జీవితం మొదలైంది కాంగ్రెస్ పార్టీ నుంచేనని, నాగార్జున సాగర్ ప్రాజెక్టు నిర్మించింది. కాంగ్రెస్ హయాంలోనే అని కెసిఆర్‌కు తెలియదా అని ఎద్దేవా చేశారు.కర్నాటకలో కూర్గ్ లో జరుగుతున్న బొగ్గగనుల ఉక్కు ఆధారిత పరిశోధన కోసం ఏర్పాటు చేసిన పార్లమెంట్ స్టాండింగ్ కమిటీ స్టడీ టూర్‌లో కోమటిరెడ్డి మాట్లాడినారు. గత 50 యేళ్లలో కాంగ్రెస్ చేసి అభివృద్ధిని వివరించారు. కెసిఆర్ ప్రకటించిన 115 మంది అభ్యర్థుల ఆస్తులు ఎమ్మెల్యేలు కాకముందు ఎంత? పదవి పొందాక ఎంత పెరిగింది వివరాలు సేకరించి సోషల్ మీడియాలో షేర్ చేయాలని కార్యకర్తలను ఉద్యమకారులను నిరుద్యోగులను కోరారు.

# అత్యాచార ఘటనపై పోలీసు శాఖ సీరియస్

## నిందితుల వేటలో పోలీసు బృందాలు



మీడియాతో మాట్లాడుతున్న ఎల్‌బినగర్ డిసిపి సాయిశ్రీ


**హైదరాబాద్ (సరూర్‌నగర్), ఆగస్టు 22, ప్రభాతవార్త:** నందనవనంలో మైనర్ బాలికపై సామూహిక అత్యాచారం ఘటనను పోలీసు శాఖ సీరియస్‌గా తీసుకున్న దని ఎల్‌బినగర్ డిసిపి సాయిశ్రీ వెల్లడించారు. మీర్‌పేట్ పోలీస్ స్టేషన్‌లో ఆమె విలేకరులతో మాట్లాడుతూ బాధిత బాలికను వైద్య పరీక్షల నిమిత్తం ఆసుపత్రికి తరలించి చికిత్స అందించడం జరిగిందని అన్నారు. బాలిక ఫిర్యాదు మేరకు అత్యాచారానికి పాల్పడిన వారిపై కేసులు నమోదు చేశామనీ వారిని అరెస్టు చేయడానికి కమీషనర్ ఆదేశాల మేరకు ఏడు బృందాలతో గాలిస్తున్నట్లు తెలిపారు. అత్యాచార ఘటను అన్ని కోణాల నుండి దర్యాప్తు చేస్తున్నట్లు ఆమె స్పష్టం చేశారు. అత్యాచారానికి పాల్పడింది ముగ్గురని బాలిక పేర్కొన్నదనీ అయితే ఈ ఘటనలో ఎనిమిది ఉన్నారని ఆరోపణలు వస్తున్న నేపథ్యంలో ఎంక్వైరీ చేస్తున్నామని ఆమె పేర్కొన్నారు. నిషేధిత గంజాయి, డ్రగ్స్ తదితర మత్తు పదార్థాలపై పోలీసు శాఖ ఉక్కుపాదం మోపుతుందని డిసిపి స్పష్టం చేశారు.



# నాగజ్యోతికి ఎన్నికల ఖర్చు కోసం రూ.1.50 లక్షలు

## నెల జీతాన్ని అందించిన రెడ్కో చైర్మన్ సతీష్‌రెడ్డి

**ములుగు, ఆగస్టు 22, ప్రభాతవార్త :** ములుగు నియోజకవర్గ బిఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థిగా సిఎం కేసిఆర్ బడే నాగజ్యోతి పేరు ప్రకటించడంతో తెలంగాణ రెడ్కో చైర్మన్ ఏరువా సతీష్ రెడ్డి శుభాకాంక్షలు తెలిపారు. పేదిం టి బిడ్డ అయినందున ఆమె ఎన్నికల ఖర్చుకు తనవంతు సాయంగా నెల జీతం రూ. 1 లక్ష 50 వేల చెక్కును రాష్ట్ర స్త్రీ శిశు, గిరిజన సంక్షేమ శాఖ మంత్రి సత్యవతిరాథోడ్ చేతుల మీదుగా అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ములుగు ప్రజల ఆశీర్వాదంతో నాగజ్యోతి ఎమ్మెల్యే అవ్వాలని ఆయన ఆకాంక్షించారు. నాగజ్యోతి నిరుపేద కుటుంబంలో పుట్టి పెరిగిందని, కటిక పేదరికాన్ని చూసిన ఆమె ప్రభుత్వ స్కూల్లో, హాస్టళ్లలో ఉండి ఉన్నతచదువులు చదివారని తెలిపారు. అమ్మ నాన్న కూడా లేని ఆమెకు నియోజకవర్గ ప్రజలే అమ్మానాన్నలై, అన్నాదమ్ములై, అక్కాచెల్లెళ్లయి అండగా నిలిచారని సతీష్ రెడ్డి పేర్కొన్నారు. ఓ పేదింటి బిడ్డ, అందులోను మహిళ రాజకీయాల్లోకి రావడం చాలాఅరుదు. కానీ బడే నాగజ్యోతి సమాజానికి మంచి చేయాలనే ఉద్దేశ్యంతో కష్టపడుతున్నారని అన్నారు. ప్రస్తుతం జడ్పీ చైర్మన్‌గా ప్రజలకు సేవచేస్తున్నారని సతీష్‌రెడ్డి వివరించారు. సిఎం ఆశీస్సులతో సర్పంచ్ నుండి జడ్పీ చైర్ పర్సన్‌గా ఎదిగిన నాగజ్యోతి ములుగు నియోజకవర్గ ప్రజలంతా అండగా ఉండి, తమ ఇంటి బిడ్డగా భావించి ఎమ్మెల్యేగా గెలిపించి అసెంబ్లీకి పంపించాలని ఆయన కోరారు.



# ఉప్పల్ మ్యాచ్‌ల రీషెడ్యూలుకు బిసిసిఐ తిరస్కృతి

**హైదరాబాద్:** ఉప్పల్ వేదికగా ఐదురోజుల్లో మూడు వన్డే వరల్డ్‌క్యాప్‌మ్యాచ్‌లనిర్వహణ కష్టం అని మార్చాలని కోరిన హైదరాబాద్ క్రికెట్ అసోసియేషన్‌కు బిసిసిఐ వీలు కాదని స్పష్టంచేసింది. అక్టోబరు ఆరున పాకిస్థాన్‌నెదర్లాండ్స్, అక్టోబరు తొమ్మిదిన న్యూజిలాండ్ నెదర్లాండ్స్, అక్టోబరు పదిన పాకిస్థాన్ శ్రీలంక జట్లమధ్య మ్యాచ్‌లు ఉప్పల్ వేదికగా జరుగనున్నాయి. దీనితో వరుస రోజుల్లో మ్యాచ్‌లు నిర్వహించాలంటే సెక్యూరిటీ సమస్యలు వస్తాయని హైదరాబాద్ పోలీసులు హెచ్‌సిఎకు తెలపడంతో అదే బిసిసిఐకి పంపించింది. అయితే హెచ్‌సిఎ విజ్ఞప్తిని బిసిసిఐ తిరస్కరించింది. ఎట్టిపరిస్థితుల్లోను వన్డే వరల్డ్‌కప్ మ్యాచ్‌లు షెడ్యూలు మార్చే ప్రసక్తిలేదని వివరించింది. మెగా టోర్నీ ఆరంభానికి సమయం దగ్గరపడుతున్న ప్రస్తుతపరిస్థితుల్లో షెడ్యూలు మార్చడం కుదరదని తేల్చిచెప్పింది. ఎలాంటి మార్పులుచేయలేమని బిసిసిఐ ఉపాధ్యక్షుడు రాజీవ్‌శుక్లా తెలిపారు. నిజానికిముందు షెడ్యూలును మార్చాలని పలు రాష్ట్రాలుకోరాయి. తొమ్మిది మ్యాచ్‌ల షెడ్యూలును మార్చి కొత్త షెడ్యూలును ఐసిసి విడుదలచేసింది. మళ్లీ హెచ్‌సిఎ షెడ్యూలు మార్పుకోరడంతో వీలుకాదని బిసిసిఐ వెల్లడించింది. దీనితో హెచ్‌సిఎకు ఇపుడు మ్యాచ్‌ల నిర్వహణ కష్టతరంగా భావిస్తోంది. హెచ్‌సిఎ అధికారులు భద్రతా ఏర్పాట్లపై దృష్టిపెట్టారు. నగరపోలీసు కమిషనర్‌తోమాట్లాడారు. భద్రత పరంగా కమిషనర్ హామీ ఇచ్చినట్లు హెచ్‌సిఎ వర్గాలుతెలిపాయి.

## ఆ ఇద్దరినీ అలా ఎలా ఎంపిక చేస్తారు?

### రాహుల్, అయ్యర్ల ఎంపికపై మదన్‌లాల్ చురకలు



**న్యూఢిల్లీ:** ఆసియాకప్ టోర్నీకోసం పూర్తిగా ఫిట్‌నెస్‌లేని ఆటగాళ్లను ఎంపికచేయడంపై మాజీ ప్రపంచకప్ హీరోమదన్‌లాల్ మండిపడ్డాడు. ఈ ప్లేయర్ల ఫిట్‌నెస్‌పూఐ పూర్తి అవగాహన లేకుండా వాళ్లను టీమ్‌లోకి ఎలా తీసుకున్నారని ఈ ఎంపిక ఎంతమాత్రం సరైనది కాదని నిలదీశాడు. ఆసియాకప్ వంటి టోర్నీలో ఇలాంటి నిర్ణయాలు తీసుకోవడం ఏంటన్నాడు. అసలు రాహుల్‌కు ఏమైందో అయినాఅగార్కర్‌ప్రకటించి ఉండాల్సిందన్నాడు. కెఎల్‌రాహుల్ ఫిట్‌గా ఉన్నాడా లేదా అని సెలక్టర్లు, మేనేజ్‌మెంట్ కచ్చితంగాచెప్పలేనిస్థితి ఉందన్నాడు. నెట్స్‌లో బ్యాటింగ్ చేయడానికి, గ్రౌండ్‌లోకి దిగి ఆడటానికి చాలా తేడా ఉందన్నాడు. కనీసం మ్యాచ్‌ఫిట్‌నెస్‌ప్రూవ్‌చేసుకున్న తర్వాత వాళ్లను టీమ్‌కు సెలక్ట్‌చేయాల్సింది అని మదన్‌లాల్ అన్నాడు. శ్రేయస్ అయ్యర్‌ణు కూడా తీసుకున్నారని, ఆతడి ఫిట్‌నెస్‌గురించి కూడా కచ్చితంగా ఏమీ తెలియదని అన్నాడు. వాళ్లిద్దరూ కూడా ఎలాంటి పోటీ క్రికెట్ ఆడలేదు. అలాంటి వాళ్లను ఎలా తీసుకుంటారని మదన్‌లాల్ ప్రశ్నలతో సెలక్షన్‌టీమ్‌ను ఏకిపారేశాడు.



## గిల్‌పేరును మిస్‌చేసిన స్టార్‌స్పోర్ట్స్

### క్రీడాఛానల్‌పై ఫ్యాన్స్ ఫైర్

**న్యూఢిల్లీ:** ఆసియాకప్ జట్టులో గిల్‌పేరులేకుండా అధికారిక బ్రాడ్‌కాస్టర్ స్టార్‌స్పోర్ట్స్ జట్టును ప్రసారంచేయడంపై ఫ్యాన్స్ ఆగ్రహావేశాలు వ్యక్తంచేసారు. 17 మందితో ఆసియా కప్‌టోర్నీకి బిసిసిఐ జట్టునుప్రకటించిన సంగతి తెలిసిందే. పాల్గొనబోయే జట్టు ఇదే అంటూ తొలుత ఛానల్ విడుదలచేసిన జాబితాలో టీమిండియా యువ బ్యాటర్‌శుభ్‌మన్‌గిల్ పేరు కనిపించలేదు.

దీనితో ఫ్యాన్స్ అంతా ఒక్కసారిగా షాక్‌కు గురయ్యారు. ఆసియా కప్‌లో చోటులేకపోతే వన్డే వరల్డ్‌కప్‌కు సైతం గిల్ లేనట్లేనా అలాంటప్పుడు ఏసియన్‌గేమ్స్‌కోసంఎ ంపికచేసిన జట్టులోనైనా చోటు ఇవ్వాలి కదా అని ప్రశ్నలు లేవనెత్తారు. అభిమానులంతా షాక్‌లో ఉండగానే చీఫ్‌సెలక్టర్ అజిత్ అగార్కర్‌మాత్రం శుభ్‌మన్‌గిల్‌జట్టులో ఉన్నాడనిప్రకటించాడు. టీమిండియా ప్రధాన ఓపెనర్ గిల్ అని అగార్కర్ స్పష్టంచేసాడు. రోహిత్‌శర్మతో కలిసి ఓపెనింగ్‌చేస్తాడని వెల్లడించాడు. దీనితో ఫ్యాన్స్‌లో నెలకొన్న అయోమయానికి తెరపడింది. ఇక స్టార్‌స్పోర్ట్స్‌పై నెట్టింట మీమ్స్ పేలాయి. శుభ్‌మన్‌గిల్‌పేరుప్రకటించకపోవడంమళ్లీ ఎందుకు ఎంపికచేసారన్న విషయమై నెట్టింట కుప్పలు తెప్పలుగా మీమ్స్ పేల్చారు.

## బెన్‌స్టోక్స్‌ను వదిలేస్తున్న సీఎస్కే



**న్యూఢిల్లీ:** ఐపిఎల్ 2024 సీజన్ కోసం చెన్నై సూపర్‌కింగ్స్ సంచలన నిర్ణయం తీసుకుంది. మినివేలంలో 16.25 కోట్ల భారీ ధరకు కొనుగోలుచేసిన ఇంగ్లండ్ స్టార్ ఆల్‌రౌండర్ బెన్‌స్టోక్స్‌ను వదులుకునేందుకు సిఎస్కే సిద్ధం అయింది. కేవలం రెండు మ్యాచ్‌లు మాత్రమే ఆడిన స్టోక్స్ ఘోరంగా విఫలం అయ్యాడు. రెండు ఇన్నింగ్స్‌ల్లో 15పరుగులే చేసాడు. బౌలింగ్‌లోనూ ఒకే ఒక్క ఓవర్ బౌలింగ్‌వేసాడు. తర్వాత గాయంతో జట్టుకు దూరం కాగా ఆతనిస్థానంలో బరిలోకి దిగిన అజింక్యారహానే అద్భుతప్రదర్శన చేసాడు. దాంతోస్టోక్స్‌కు మళ్లీ ఛాన్స్‌రాలేదు. గాయం కారణంగా ఆతడు చాలారోజులుగా బ్యాటింగ్‌కు మాత్రమేపరిమితం అయ్యాడు. ఆల్‌రౌండర్‌గా జట్టుకు కీలకసేవలందించడంతోపాటు ధోనీ అనంతరం జట్టును నడిపించగలడనే నమ్మకంతోసిఎస్కే కోట్లు కుమ్మరించింది. ఆతడు మాత్రం దారుణంగా విఫలం అయ్యాడు. వన్డే ప్రపంచకప్‌కోసం తన రిటైర్మెంట్‌ను వెనక్కి తీసుకున్న బెన్‌స్టోక్స్ వచ్చే ఏడాది భారత్‌పర్యటించే ఇంగ్లండ్‌జట్టులోకూడా ఉంటుంది. ఆతర్వాత మూడు టెస్టుల సిరీస్ ఉండటంతో ఐపిఎల్ 2024కు దూరంగా ఉండాలని స్టోక్స్‌కూడా నిర్ణయించుకున్నాడని సమాచారం. అయితే ఆతడి స్థానంలో ప్యాట్‌కమిన్స్‌ను తీసుకునేందుకు వ్యూహాలువేస్తోంది. తీరికలేని షెడ్యూలుకారణంగా ఆతడు గత ఏడాది ఐపిఎల్ ఆడలేదు. గతంలో కెకెఆర్‌కు ఆడిన ఆతడు అసాధారణ బౌలింగ్, బ్యాటింగ్‌తో ఆకట్టుకున్నాడు.



## ముగ్గురు లెఫ్టాండర్లన్నది చెత్త ఆలోచన!

### రవిశాస్త్రికి గౌతమ్ గంభీర్ కౌంటర్

**న్యూఢిల్లీ:** మెగా టోర్నీల్లో భారత్ తుదిజట్టులోముగ్గురు లెఫ్టాండర్లు ఉండాలన్న ఆలోచనను టీమిండియా మాజీ ఓపెనర్ గౌతం గంభీర్ కొట్టిపారేసాడు. ఇంతకంటే చెత్తసలహా మరోటి లేదంటూ ఘాటు వ్యాఖ్యలుచేసాడు. భ్యాటర్‌ది ఏడమచేతి వాటమా, కుడిచేతి వాటమా అన్న తీరుతో సంబంధంలేదని, మంచి ఫామ్‌లో ఉన్న వారినే ఎంపికచేస్తే బాగుంటుందని సూచించాడు. టీమిండియా మాజీ హెడ్‌కోచ్ రవిశాస్త్రి జట్టుకూర్పు గురించి తమ అభిప్రాయాలు పంచుకున్నాడు. తుదిజట్టులోకనీసం ముగ్గురు లెఫ్టాండర్లు ఉంటే బావుంటుందన్నాడు.గత ఎనిమిది నెలలుగా ఇషాన్ ఆటతీరు గమనించండి బ్యాటింగ్‌తొఓపాటు ఆతడు వికెట్‌కీపింగ్‌కూడా చేస్తున్నాడని చెప్పాడు. ఆతడితోపాటు మరో ఇద్దరు జడ్డాను కూడా కలిపితే టాప్-7లో మొత్తం ముగ్గురు ఎడమచేతి వాటం బ్యాటర్లు అవుతారన్నాడు. జట్టుకు ఇది ఎంతో ఉపయోగమని అన్నాడు. అయితే రవిశాస్త్రి ఐడియాపై గంభీర్ స్పందించాడు. ఆటగాడు లెఫ్టాండరా, రైట్ హ్యాండరా అన్నది పనిలేదని జట్టులోముగ్గురు ఎడమచేతివాటం బ్యాటర్లు ఉండాలన్నది చెత్త ఆలోచన అన్నాడు.ప్లేయర్లు ఫామ్‌లో ఉన్నారా లేదా అన్నదే ముఖ్యమని అంతేకానీ సరిగ్గా ఆడకపోయినాసరే లెఫ్టాండర్లకు చోటివ్వాలి కాబట్టి సెలక్ట్‌చేయాలనడం తప్పు అన్నాడు. దీనితో రవిశాస్త్రికి దిమ్మతిరిగేలా గంభీర్ కౌంటర్ ఇచ్చినట్లయింది.

## ప్రపంచనంబర్‌వన్‌తో ప్రజ్ఞానంద ఢీ



**బాకు(అజర్‌బైజాన్):** ప్రపంచ చెస్‌టోర్నీ ఓపెన్ విభాగంలో 18 ఏళ్ల పిన్నవయస్కుడు ప్రజ్ఞానంద ఫైనల్‌కు చేరుకున్నాడు. ప్రపంచ నంబర్3నిఓడించి ఫైనల్‌పోరులో ప్రపంచ నంబర్‌వన్‌గా ఉన్న మాగ్నస్ కార్ల్‌సన్‌మధ్య పోటీ జరుగుతోంది. అంతకుముందు ప్రపంచ మూడోర్యాంకర్ ఫాబియానో కరువానాతో జరిగిన సెమీఫైనల్‌లో ప్రజ్ఞానంద 3.5-2.5తో విజయం సాధించాడు. దీనితో ఫైనల్‌చేరి వచ్చే ఏడాదిజరిగే క్యాండిడేట్ టోర్నీకి అధికారికంగా అర్హత సాధించాడు. ఇక భారత చెస్ దిగ్గజం విశ్వనాథన్ ఆనంద్‌తర్వాతప్రపంచకప్‌టోర్నీలో ఫైనల్‌చేరిన రెండో భారతీయ ప్లేయర్‌గా 18 ఏళ్లప్రజ్ఞానంద చరిత్ర సృష్టించాడు. క్యాండిడేట్‌టోర్నీలో చోటు దక్కించుకున్న బాబి ఫిషర్, కార్ల్‌సన్‌తర్వాత మూడో పిన్న వయసు ఆటగాడిగా నిలిచాడు. అంతేకాకుండా 2005లో ప్రపంచకప్‌లో నాకౌట్‌ఫార్మాట్‌ప్రవేశపెట్టిన తర్వాత ఫైనల్‌చేరిన భారత తొలిఆటగాడు ఆతడే. అంతకుముందు లీగ్‌కమ్ నాకౌట్ పద్ధతిలో జరిగిన ప్రపంచకప్‌లో ఆనంద్ 2000, 2002లో టైటిల్‌నెగ్గాడు. ప్రజ్ఞానంద ఫైనల్‌చేరి ఇపుడు చెస్ క్రీడాభిమానులకు ఉత్సాహం రేకెత్తించాడు. చెస్‌ఛాంపియన్ ఆనంద్‌విశ్వనాథన్‌కూడా ప్రజ్ఞానంద ప్రతిభను కొనియాడాడు.

## జిఎస్‌టిపై కస్టమర్లకు లాటరీ.. రూ.కోటి ప్రైజ్ మనీ

వాణిజ్యం



**న్యూఢిల్లీ, ఆగస్టు 22:** వస్తు, సేవల పన్ను ఎగవేతను నిరోధించేందుకు కేంద్రం వ్యాపారులకు పలు నిబంధనలను అమలు చేస్తోంది. ఈ ప్రక్రియలో ఇప్పుడు కస్టమర్లను కూడా భాగస్వాములను చేస్తోంది. త్వర లోనే 'మేరా బిల్ మేరా అధికార్' పేరుతో సరికొత్త ఇన్‌వాయిస్ ప్రోత్సా హక పథకాన్ని ప్రారంభించనుంది. ఈ రివార్డు స్కీమ్‌తో కస్టమర్లు రూ.10వేల నుంచి రూ.కోటి వరకు నగదు బహుమతి పొందొచ్చు. కస్టమర్లు తాము కొనుగోలు చేసిన ప్రతి వస్తువుకు విక్రయ దారుల నుంచి బిల్లు అడిగేలా వారిని ప్రోత్సహించేలా కేంద్ర ప్రభుత్వం ఈ కొత్త పథకాన్ని ప్రవేశపెడుతోంది. సెప్టెంబరు 1 నుంచి మూడు రాష్ట్రాలు, మూడు కేంద్ర పాలిత ప్రాంతాల్లో ఈ స్కీమ్‌ను ప్రారంభించనున్నట్లు కేంద్ర పరోక్ష పన్నులు, కస్టమ్స్ బోర్డు (సిబిఐసి) మంగళవారం వెల్లడిం చింది. కస్టమర్లు తాము కొనుగోలు చేసిన వస్తువుల జిఎస్‌టి ఇన్‌వాయిస్‌లను చూపించి రివార్డులు గెలుచుకోవచ్చని తెలిపింది. ఇందుకోసం 'మేరా బిల్ మేరా అధి కార్' పేరుతో మొబైల్ యాప్‌ను అందుబాటులోకి తీసుకురానున్నారు. కస్టమర్లు తాము కొనుగోలుచేసిన వస్తువులకు సంబంధించిన ఇన్‌వాయిస్‌లను ఇందులో అప్‌లోడ్ చేయాల్సి ఉంటుంది. ఈ ఇన్ వాయిస్‌లపై విక్రేతల జిఎస్‌టిఐఎన్ నంబరు, ఇన్‌వాయిస్ నంబరు, చెల్లించిన మొత్తం, ట్యాక్స్ అమౌంట్ కచ్చితంగా ఉండాలి. కేవలం జిఎస్‌టి నమోదిత సప్లయర్లు విక్రయించిన వస్తువులు, సేవలకు సంబంధించినబిల్లులకు మాత్రమే ఈరివార్డు వర్తిస్తుంది. ఈ స్కీమ్ కింద నెలా వారీ, లేదా మూడు నెలలకోసారి లక్కీడ్రా తీసి విక్రేత లను ప్రకటిస్తారు. డ్రాలో గెలిచిన వారు రూ.10వేల నుంచి రూ.కోటి వరకు నగదు బహుమతి గెలుచుకునే అవకాశముంటుంద ని సిబిఐసి ఎక్స్(ట్విట్టర్)లో వెల్లడించింది. కనీసం రూ. 200 అంతకంటే ఎక్కువ మొత్తం వెచ్చించిన ఇన్ వాయిస్‌లను లక్కీ డ్రాకు పరిగణిస్తారు. ఒక కస్టమర్ నెలకు గరిష్ఠంగా 25 ఇన్‌వాయిస్ లను అప్‌లోడ్ చేసుకునే వీలుంటుంది. ఈ మొబైల్ యాప్ ఆండ్రాయిడ్, ఐఒఎస్ వెర్షన్ల లో అందుబాటులో ఉండనుంది. సెప్టెంబర్ 1న అస్సోం, గుజరాత్, హర్యానా, పుదుచ్చేరీ, దమన్ దయ్యూ, దాద్రా నగర్ హవేలీ ప్రాంతాల్లో ఈ స్కీమ్‌ను ప్రారంభించనున్నారు. త్వరలోనే దేశవ్యాప్తంగా దీన్ని అందుబాటులోకి తీసుకురానున్నట్లు తెలుస్తోంది. వినియోగదారులు తాము కొన్ని వస్తువులకు విక్రేతల నుంచి వాస్తవమైన ఇన్‌వాయిస్‌లను అడిగే విధంగా వారిని ప్రోత్సహించేలా ఈ రివార్డు స్కీమ్‌ను తీసుకొస్తున్నట్లు అధికారులు తెలిపారు.






Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., and printed at Sy No.658/A , NH-5, Ankireddy Palem, Guntur Dist-522005. Ph:2355939, 2512322(0863), 9848812526. RNI No : APTEL / 2004 / 13725, Editor : *Damerla Sai Baba, Postal Licence/AP/Vj/GTR/57/08-10 *Responsible for selection of News under the PRBAct. Regd.: No.H/SD/337/12-14